

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

17-2-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 17, పేజీలు : 10+6 వెల : 6.50


పాక్‌లో ఒకేసారి రూ. 22 పెరిగిన పెట్రోలు 5లో

ఉక్రెయిన్‌పై మళ్లీ విరుచుకుపడిన రష్యా

# రాష్ట్ర భవిష్యత్ బంగారు బాట

## గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్‌కు విశాఖనగరం

## గ్లోబల్ టెక్ సమ్మిట్లో మంత్రి అమర్నాథ్ వెల్లడి



గురువారం విశాఖలో జరిగిన గ్లోబల్‌టెక్ సమ్మిట్ సదస్సులో మాట్లాడుతున్న మంత్రి గుడివాడ అమర్నాథ్

**విశాఖపట్నం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** విశాఖలో వచ్చేనెల 3, 4, తేదీలలో జరగనున్న గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సదస్సు రాష్ట్ర భవిష్యత్తుకు బంగారు బాట వేయనుందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ చెప్పారు. పల్సస్ సంస్థ రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి దేశంలోని పలు ప్రధాన నగరాలలో గ్లోబల్ టెక్ సమ్మిట్లు నిర్వహిస్తూ వస్తోంది ఇందులో భాగంగా విశాఖ నగరంలో రెండు రోజులు పాటు నిర్వహిస్తున్న గ్లోబల్ టెక్ సమ్మిట్ స్థానిక విఎంఆర్‌డిఎ చిల్డ్రన్ ఎరీనాలో గురువారం ప్రారంబమైంది ఈ సదస్సుకు సుమారు వందల మందికి పైగా ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సదస్సులో మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ దేశ విదేశాల్లోని దిగ్గజ ఐటి కంపెనీలు ఆంధ్రప్రదేశ్ మరీ ముఖ్యంగా విశాఖలో తమ కార్యకలాపాలు ప్రారంభించేందుకు ఆసక్తి చూపుతున్నాయని అన్నారు. సమీప భవిష్యత్తులో విశాఖ నగరం ఐటీ గమ్యస్థానం కాబోతుందని మంత్రి అమర్నాథ్ చెప్పారు. కాస్మోపలిటన్ సిటీగా పేరొందిన విశాఖ నగరంలో ఐటీతోపాటు ఇతర పరిశ్రమల స్థాపించేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు పుష్కలంగా ఉన్నాయని ఆయన చెప్పారు. ఈ ప్రాంతంలో ఐటీ విభాగంలో శిక్షణ పొందిన యువకులు కూడా పుష్కలంగా ఉన్నారని ఆయన చెప్పారు.

ఇప్పటికే పలు ఐటీ కంపెనీలు విశాఖలో కార్యకలాపాలు నిర్వహిస్తుండగా వచ్చే రెండు నెలల్లో ఇన్ఫోసిస్ వంటి కంపెనీలు ఇక్కడ నుంచి విధులు నిర్వహించే అవకాశం ఉందని ఆయన చెప్పారు. జి20, అమెరికా వంటి దేశాలలో పనిచేస్తున్న ఐటీ ఉద్యోగులలో ప్రతి నలుగురిలో ఒక తెలుగు వాడు ఉన్నారంటే ఇక్కడ యువకుల నైపుణ్యత గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదని మంత్రి అమర్నాథ్ అన్నారు. పలు దేశ ఆర్థిక అభ్యున్నతిలో తెలుగు వారి పాత్ర కీలకంగా ఉందని ఆయన చెప్పారు. రాష్ట్రంలో మరిన్ని టెక్ కంపెనీలను ఏర్పాటు చేసేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కృషి చేస్తు ≫2

## 'సుప్రీం' బెంచి హాంటింగ్‌పై సిఎం జవాబివ్వాలి

### టిడిపి నేత వర్ల రామయ్యడిమాండ్

**మంగళగిరి, ఫిబ్రవరి 16,ప్రభాతవార్త :** భారతి సిమెంట్స్ ఆస్తుల సీజ్ తాలూకా కేసు విచారణ వ్యవహారంలో సుప్రీంకోర్టు బెంచ్‌లో బెంచ్ హాంటింగ్ జరిగిందని ఇన్వేస్టిగేటివ్ జర్నలిస్ట్ సౌరవ్‌దాస్ ఆధారాలతో బయటపెట్టారని దానిపై భారతి సిమెంట్స్ ఆస్తుల సీజ్‌కు సంబంధించిన కేసు విచారణలో సుప్రీంకోర్టులో బెంచ్ హాంటింగ్ ఎలా జరిగిందో ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా బెంచ్ హాంటింగ్‌పై చర్చ జరుగుతోందని, దానిపై ముఖ్యమంత్రి ఎందుకు ప్రకటన చేయరంటూ ప్రశ్నించారు. న్యాయస్థానాలపై తనకు ఏమాత్రం గౌరవమర్యాదలున్నా జగన్మోహనరెడ్డి సుప్రీంకోర్టు బెంచ్ హాంటింగ్‌పై తక్షణమే ప్రకటన చేయాలన్నారు.

## ఒక ఎస్సై, ముగ్గురు కానిస్టేబుళ్లకు జైలు

### గిరిజనుడిని నిర్బంధించిన కేసు

**విశాఖపట్నం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** గిరిజన యువకుడిని అక్రమంగా పోలీస్‌స్టేషన్‌లో నిర్బంధించి అకారణంగా చిత్రహింసలకు గురిచేసిన ఎస్సై బిబి గణేష్, కానిస్టేబుళ్ల ఎ.గణేష్, టి.సంతోష్‌కుమార్, పివివి రామకృష్ణలకు కోర్టు ఏడాది జైలుశిక్ష, జరిమానాతో పాటు నష్టపరిహారం చెల్లించాల్సిందిగా ఆదేశించింది. నగర పోలీస్‌వర్గాల్లో కలకలం సృష్టిస్తున్న ఈ కేసు వివరాలల్లోకి వెళ్తే... నగరంలో నివాసం ఉంటున్న అదరశెట్టి చంద్రశేఖర్‌అనే గిరిజన యువకుడిని 2013, అక్టోబర్ 6న రాత్రి 9 గంటల సమయంలో అప్పటి నాల్గో పట్టణ పిఎస్ ఎస్ఐ.బిబి గణేష్‌పైన పేర్కొన్న ముగ్గురు కానిస్టేబుళ్ల కలిసి అదుపులోకి తీసుకుని స్టేషన్‌కుతరలించారు. చంద్రశేఖర్‌పై ఎటువంటి ఫిర్యాదు, కేసు లేకుండా పోలీసులు మరుసటి రోజు వరకు లాకప్‌లో ఉంచి చిత్రహింసలకు గురిచేశారు. రెండు రోజులు కావస్తున్నా కుమారుడు ఇంటికి చేరకపోవడంతో అనుమానం వచ్చిన తండ్రి, చంద్రశేఖర్ చిన్నాన్న డాక్టర్ ఎ.గోపాలరావుకు ఫోన్‌చేసి, కుమారుడు ఇంటికి రాలేదని చెప్పాడు. దీంతో చిన్నాన్న గోపాలరావు పోలీసులను నిలదీయగా, వెంటనే చంద్రశేఖర్‌ను వదిలేసారు. గాయాలపాలైన చంద్రశేఖర్ని చికిత్స నిమిత్తం కెజిహెచ్‌కు తరలించారు. వైద్యులు కెజిహెచ్‌లో చంద్రశేఖర్‌కు సర్జరీతోపాటు, ప్లాస్టిక్ సర్జరీ చేశారు. ఈ నేపథ్యంలో పౌరహక్కుల నేత ఎన్‌హెచ్ అక్బర్ సహాయంతో ఫస్ట్ ఎడిషనల్ ఛీఫ్ మెట్రోపాలిటన్ కోర్టులో బధితుడు పిటిషన్ దాఖలు చేశారు. దీంతో ఈ విషయం ≫2



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర జెఎసి ఛైర్మన్ విఎస్ దివాకర్

## విఆర్‌ఎ సంఘం కొత్త కమిటీ

**విజయవాడ,ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం రాష్ట్ర కమిటీ ఎన్నిక తాడేపల్లి పూజిత కాన్ఫరెన్స్ హాల్లో రాష్ట్ర జెఎసి ఛైర్మన్ విఎస్ దివాకర్ మరియు ఏపి ప్రభుత్వ ఉద్యోగుల ఫెడరేషన్ అధ్యక్షుడు కాకర్ల వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఆ క్రమంలో రాష్ట్రంలో 26 జిల్లాల సభ్యులు హాజరైన సమావేశంలో విఎస్ దివాకర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూ సహాయ సంఘం అధ్యక్షుడిగా కడపకు చెందిన జి.ధైర్యం, కార్యదర్శిగా కర్నూలుకు చెందిన కె.సత్యరాజు, కార్యనిర్వాహణ అధ్యక్షుడిగా శ్రీకాకుళంకి చెందిన వై.అప్పలరాజు, కోశాధికారిగా నెల్లూరుకి చెందిన జి.హజరత్, ఉపాధ్యక్షుడిగా గుంటూరుకు చెందిన పి.ప్రభాకర్‌రావు, కార్యవర్గ సభ్యులుగా డి.చిన అప్పారావు, పి.అచ్చమ్మ, డి.పేలేసు, పి.సుబ్బయ్య, బి.మినర ≫2

## సోమేశ్ కుమార్‌కు ఇక విఆర్‌ఎస్!

**విజయవాడ,ఫిబ్రవరి16,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ క్యాడర్‌కు చెందిన సీనియర్ ఐఏఎస్ అధికారి, తెలంగాణా ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్ స్వచ్ఛంధ పదవి విరమణ చేయనున్నారు. ఆ దిశలో ఆయన పెట్టుకున్న దరఖాస్తును సీఎం జగన్ ఆమోదించినట్లు సమాచారం. సోమేశ్‌కుమార్ ఆంధ్రప్రదేశ్ క్యాడర్‌కు వెళ్లాలని తెలంగాణా హైకోర్టు ఇటీవల ఆదేశించింది. ఆయనను ఆ రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి పదవి నుంచి తొలిగించింది.

ఆయన జనవరి 12న అమరావతికి వచ్చి ఏపీ క్యాడర్‌లో రిపోర్టు చేసి, సీఎం జగన్‌ను మర్యాద పూర్వకంగా కలిసారు. ఇది జరిగి నెల అవుతున్నా ఆయనకు ప్రభుత్వం పోస్టింగ్ ఇవ్వలేదు. అయితే సోమేశ్ తనకు ఏ పదవి ఇచ్చినా ఆ బాధ్యతలు స్వీకరిస్తానని అప్పట్లో ప్రకటించారు. తరువాత ఆయన నిర్ణయం మార్చుకుని స్వచ్ఛంధ పదవి విరమణకు దరఖాస్తు పెట్టుకున్నట్లు అధికార వర్గాల సమాచారం. ఇందుకు సీఎం జగన్ సుదీర్ఘ తర్జన,భర్జన అనంతరం ఆమోదం తెలిపినట్లు చెబుతున్నారు. సోమేశ్ స్వచ్ఛంధ పదవి విరమణ అంశాన్ని నేడో రేపో అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది.

## బిజెపికి కన్నా గుడ్‌బై

### టిడిపి వైపు అడుగులు!

### సోము విధానాలు నచ్చకపోవడమే కారణం

### కన్నా ఆరోపణలను ఖండించిన జివిఎల్



**విజయవాడ,ఫిబ్రవరి16,ప్రభాతవార్తప్రతినిధి:** భారతీయ జనతాపార్టీ (బిజెపి) పూర్వాధ్యక్షుడు, మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణ ఆ పార్టీ ప్రాథమిక సభ్యత్యానికి రాజీనామా చేసారు. గురువారం ఆయన తన ముఖ్య అనుచరులతో చర్చించిన మీదట మీడియాకు నేరుగాను, ప్రకటన రూపంలోను ఈ విషయాన్ని వెల్లడించారు. ఆయనతో పాటు ఆయన అనుచరులుకుడా బిజెపిని వదిలిపెడుతున్నట్లు ప్రకటించారు. కొంత కాలం నుంచి ఏపీ బిజెపి అధ్యక్షుడు సోము వీర్రాజుపై నిప్పులు చిమ్ముతూ అసంతృప్తిని వ్యక్తం చేసిన కన్నా ఎట్టకేలకు పార్టీని విడిచిపెడుతున్నామని ప్రకటించారు. కేవలం రాష్ట్ర నాయకత్వంపై అసంతృప్తితో తాను ఈ నిర్ణయం తీసుకున్నానని ఆయన ప్రకటించారు. తన రాజీనామా లేఖను పార్టీ అధ్యక్షుడు జెపీ నడ్డాకు పంపినట్లు తెలిపారు. వ్యక్తిగత కారణాలతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తన రాజీనామా లేఖలో కన్నా ప్రస్తావించారు.

బిజెపి రాష్ట్ర నాయత్వంలోని ఓ కోటరీ కన్నాను లక్ష్యంగా చేసుకుని చేసుకుందని ఈ సందర్భంగా కన్నా వర్గీయులు ఆరోపించారు. ఆ కోటరీ చర్యలు పార్టీకి నష్టం చేసే విధంగా ఉన్నా అధినాయకత్వం జోక్య చేసుకుకోవడం, వారి చర్యలకు మరింత ఊతమిచ్చినట్టమవుతోందన్న అసంతృప్తి కన్నా శిబిరంలో ఉండేదన్నారు. వాని చర్యలు మరింత ఊతమిచ్చినట్టవుతుందన్న అసంతృప్తి కన్నా శిభిరంలో ఉండేది కన్నాను రాజకీయంగా దెబ్బతీసే క్రమంలోనే. ఆయన హయంలో నియమించిన పార్టీ జల్లా అద్యక్షులు ఆరుగురిని అర్ధాంతరంగా తొలిగించారని కన్నా సన్నిహితులు తెలిపారు. ఆ విషయంలో కన్నా బహిరంగంగానే పార్టీ రాష్ట్రఅధ్యక్షుడు సోము వీర్రాజుపై ఆరోప ≫2

## జలజీవన్ మిషన్‌తో జాతీయ గుర్తింపు



### గ్రామీణ ప్రాంతాల్లో నీటి ఎద్దడి రాకుండా చర్యలు

### నీటికోసం రూ. 10,947 కోట్లు కేటాయింపు : సిఎం జగన్

**విజయవాడ,ఫిబ్రవరి16,ప్రభాతవార్తప్రతినిధి:** జలజీవన్ మిషన్ అమలులో రాష్ట్రలక్ష్యాలకు మించి పనిచేస్తోందని. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు. జాతీయ స్థాయిలో మన రాష్ట్రంలోని పలు జిల్లా ర్యాంకులు సాధిస్తుందన్నారు. గ్రామాల్లో మంచినీటి ఎత్తడి తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వేసవి రాకముందే గ్రామాల్లో మంచినీటి ససమస్యలు తెలత్తకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గ్రామాల్లో ఇంటింటికి కుళాయి కనెక్షన్లు ద్వారా మంచినీటి సరఫరా చేసేందుకు ఉద్దేశించిన పథకం జలజీవన్ మిషన్.

ఈకార్యక్రమంఅమలులో రాష్ట్రం జాతీయ స్థాయిలో ముందంజన నిలిచింది. రాష్ట్ర కేంద్ర ఉమ్మడి నిధులతో ఈ పథకం అమలు జరుగుతుంది. రాష్ట్రాల వారిగా పథకం అమలు జరుగుతున్న తీరుపై కేంద్రం ర్యాంకులు ప్రకటిస్తోంది. కేంద్రజలశక్తి శాఖ పరిధిలోని మంచినీరు, శుద్దీకరణ విభాగం జలజీవన్‌మిషన్ సర్వేక్షణ్ బులిటిన్ పేరుతో ఎప్పటికప్పుడు తాజా ప్రగతిని విడుదల చేస్తోంది. గత ఏడాది చివరినెలల్లో సంబంధించి దేశవ్యాప్తంగా జీలజీవన్ మిషన్ పథకం అమలు జరిగిన తీరుపై ఇచ్చిన సమాచారాన్ని అనుసరించి దేశంలోనే రాష్ట్రం ప్రథమ స్థానంలో నిలిచింది. విశాఖ దేశంలో రెండో ర్యాంకు, అంబేద్కర్ కోనసీమ జిల్లా 5వ ర్యాంకు, అనకాపల్లి జిల్లా 10వ ర్యాంకు సాధించాయి. ఈ సందర్భంగా మంచినీటి వ్యవస్థ నిర్వాహణాధికార యంత్రాంగాన్ని సిఎం జగన్ అభినందించారు. రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో మంచినీటి ఎద్దడి అనేది తలెత్తకుండా ప్రభుత్వం చేపట్టిన ప్రతి కార్యచరణ ప్రణాళిక అమలు సత్వరం జరగాలని ఆదేశాలు జారీ చేసారు. పల్లెప్రాంతాల్లో ప్రతి ఇంటికి మంచినీరు అందేవిధంగా చర్యలు తీసుకుంటూ ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వుల అమలులో జాప్యం జరుగకూడదన్నారు. ఈ ఉత్తర్వులను అనుసరించినట్లు గ్రామీణ ప్రాంతంలో మంచినీటికి కటకట ఉండకూడదనే లక్ష్యంతో రూ.10,974 కోట్లును కేటాయింపు జరిగినట్లు సమాచారం ఆయా, ఆయా అంశాలో అధికారులకు పలు మార్గదర్శకాలు జారీ చేసారు. గ్రామీణ ప్రాంతాల్లో మంచినీటి వ్యవస్థలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలకమార్పులు తీసుకొని వస్తోంది. గ్రామాల్లో మంచినీటి ఎద్దడిలేకుండా చర్యలు చేపట్టింది. గ్రామీణ ప్రాంతాల్లో అన్ని తరుణాల్లో మంచినీటికి ఇబ్బంది పడాల్సిన పరిస్థితులే ఉంటున్నాయి.

భూగర్భజలాలు అడుగంటో, సరైన నిర్వాహణలేనందు వలన మంచినీటికి బోర్లుకూడా సహకరించని పరిస్థితులున్నాయి. ఈ క్రమంలో గ్రామీణ ప్రాంతాల్లో మంచినీటి అవసరాలను తీర్చేందుకు తగిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి జగన్ పలు పర్యాయాలు వెల్లడించారు. ప్రతి ఇంటికి మంచినీరు అందాలని జగన్ ఆదేశాలను అధికారులు జారీ చేసారు. మంచినీటిని మెరుగైన రీతిలో గ్రామీణ ఇళ్ళకు అందించాలన్నది ప్రభుత్వ ఉద్దేశం. ఇందులో భాగంగా ఇంటింటికి కుళాయి కనెక్షను ఇచ్చేందుకు జలజీవన్ మిషన్‌కింద ఏర్పాట్లు సంసిద్ధం చేస్తోంది. గ్రామాల్లోని అన్ని ఇళ్లకు 2024నాటికి కల్లా మంచినీటి కుళాయిలు అమర్చి, ప్రతి రోజు ఒకొక్కక్క వ్యక్తికి 55లీటర్లు చొప్పున నీటి సరఫరా చేయాలన్నా లక్ష్యంతో జలజీవన్ మిషన్‌ను అమలు చేయాలని సీఎం జగన్ స్పష్టం చేసారు. కేంద్రప్రభుత్వ సహకారంతో ఈ పథకాన్ని అమలు చేస్తారు. ఇందులో సగం రాష్ట్ర ప్రభుత్వం వ్యయం చేస్తుంది. ≫2

## సాగీసాగని 'శ్రీనివాస సేతు'

### రూ. 684 కోట్ల ఖర్చుతో 68 కి.మీ. పొడవున నిర్మాణం

### 18 నెలల్లో పూర్తికి ప్రణాళిక

### 2019లో ప్రారంభమైనా ఇంకా నత్తనడక



**పి.పద్మనాభమ్/తిరుమల**

ప్రపంచ ప్రసిద్ధిగాంచిన హిందూ పుణ్యక్షేత్రం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి నిత్యం వస్తున్న లక్షమందికిపైగా భక్తులు సాఫీగా కొండకుచేరుకునేందుకు వీలుగా తిరుపతినగరంలో నిర్మాణంలో ఉన్న "శ్రీనివాససేతు" ఫ్లయిఓవర్ (సీతకోకచిలుక నమూనాలో)పనులు ఇంకా సాగుతున్నాయి. దాదాపు684కోట్ల రూపాయలు బడ్జెట్‌తో సుమారు 6కిలోమీటర్లు పొడవున సులభంగా భక్తులు, యాత్రికులు తిరుమలకు చేరుకునేలా ప్రణాళికలు రూపొందించారు. ఈ పనులు 2019 జనవరిలో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ ఫ్లయిఓవర్ పనులు 18నెలల్లో పూర్తి చేయాలనిఅప్పట్లో ప్రతిపాదనలు సిద్దం చేసి నిర్ణయించారు. తిరుచానూరురోడ్డులోని మార్కెట్‌యార్డు నుంచి కపిలతీర్థం నందికూడలి సమీపం వరకు (ఎలివేటెడ్ స్మార్ట్ కారిడార్ పేరుతో) ఫ్లైఓవర్ నిర్మించేందుకు తిరుపతి స్మార్ట్‌సిటీ కార్పొరేషన్, తిరుమల తిరుపతి దేవస్థానం సంయుక్తంగా ఒప్పందం చేసుకున్నాయి.

ఇందులో తిరుమల తిరుపతి దేవస్థానం వాటాగా 458.28 కోట్లు రూపాయలు, స్మార్ట్‌సిటీ ప్రాజెక్టు నుండి 225.72కోట్లరూపాయలు నిధులు వ్యయం చేయాలని నిర్ణయించారు. ఈఫ్లైఓవర్ నిర్మాణం పనులను ఆఫ్కాన్స్ సంస్థ టెండర్ చేజిక్కించుకుని పనులు మొదలుపెట్టింది. ఈ సమయంలో రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో నిధులు కొరత సమస్య ఎదురైంది. స్మార్ట్‌సిటీప్రాజెక్టు నిధులతో తొలుతకొంతదూరం వరకు ఫ్లయిఓవర్ 36 స్తంభాలు నిర్మాణంతో పనులు ప్రారంభించారు. ఈ స్తంభాలు తిరుపతి ఆర్టీసిబస్టాండ్ సమీపం నుంచి కపిలతీర్థం నంది కూడలి ముందువరకు నిర్మించారు. దాదాపు పూర్తికావడంతో స్తంభాలపై వెంకన్న నామాలను అచ్చువేశారు. ఇదీ కొంతకాలం వివాదంగా మారింది. ఆ తరువాత నామాలు తొలగించి స్మార్ట్‌సిటీ లోగోను వేయించారు. 2020నాటికి ఈ ఫ్లయిఓవర్ తిరుపతి నగరంలో అందుబాటులోకి తీసుకురావలసి వుంది. అయితే 2020,2021 వరకు కరోనా వైరస్ ప్రభావంతో బాటు నామాల వివాదంతో ఆరేడునెలల వరకు పనులు ఆగిపోయాయి. దీనిపై అప్పట్లో తిరుపతి వాసులనుంచి వ్యతిరేకత, విమర్శలు వ్యక్తమవడంతో ఈ పనులు చేపట్టేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి కూడా అంగీకరించింది. టిటిడి వాటాగా అందించాల్సిన నిధులు తొలుత 50కోట్లు, ఆ తరువాత విడతల ≫2

## శిథిలాల్లో అద్భుతం.. 228 గంటల తర్వాత ప్రాణాలతో బయటపడిన వైనం 5లో



## కెజిహెచ్‌లో ఇంత దారుణమా?

### బిడ్డ శవంతో పాడేరుకు పేరెంట్స్

### అంబులెన్స్ కావాలంటే వేలకు వేలు డిమాండ్

### కానరాని కెజిహెచ్ సూపరింటెండెంట్, ఆర్‌ఎంఒలు

**జ్ఞానాపురం (విశాఖపట్నం), ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** బిడ్డ శవాన్ని చేత్తో పట్టుకుని కంట తడిని కళ్లల్లోనే నింపుకుని పయనమైన తల్లిదండ్రులు 100 కిలోమీటర్ల పైన ప్రయాణించి ఎంత ఆవేదన చెంది ఉంటారో. కెజిహెచ్‌లో మృతి చెందిన బిడ్డను తరలించడానికి అంబులెన్స్ యజమానులు వేలాది రూపాయలు డిమాండ్ చేస్తే చెల్లించుకోలేని దుస్థితి... ఆదుకునే వారికోసం ఎదురు చూసినా కనిపించని కనికరం... చివరకు తల్లిదండ్రులే బిడ్డ మృతదేహాన్ని ద్విచక్రవాహనంపై తరలించి మానవత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. చిన్నారి మరణిస్తే అంబులెన్స్ ఇవ్వకుండా ... వేలాది రూపాయలు డిమాండ్ చేసిన ప్రైవేట్, కెజిహెచ్ సిబ్బంది... చేసేదిలేక గిరిజన బాధితుడు బిడ్డ శవాన్ని టూవీలర్‌పై మోసుకుంటూ అడవుల్లోకి పయనమయ్యాడు. వైద్యశాఖ మంత్రి పేద, మధ్యతరగతి రోగులను అక్కున చేర్చుకుని నాణ్యమైన వైద్యం అందిస్తున్నామంటూ విశాఖలో అనేకసార్లు ధాంబికాలు పలికారు. వాస్తవాలకు దూరంగా మంత్రి వాఖ్యాలు ఉండటంతో విశాఖ వాసులు మండిపడుతున్నారు. కెజిహెచ్ ఆసుపత్రిలో చేరాలంటే వణికిపోతున్నారు. దీంతో రోగులు ప్రైవేటుబాట పడుతున్నారు. కెజిహెచ్‌లో గురువారం వెలుగులోకి వచ్చిన సంఘటన హృదయ విదారకంగా మారింది. అల్లూరి జిల్లా ≫2

17-02Pg2exHMNWJQE:Layout 1 2/17/23 12:37 AM Page 1





గురువారం న్యూఢిల్లీలో జరిగిన ఆదివాసి ఎగ్జిబిషన్‌లో వారు అల్లిన వస్త్రాలను పరిశీలిస్తున్న ప్రధాని మోడీ

# సాగీసాగని 'శ్రీనివాస సేతు'

≫వారీగా 100 కోట్లు, మరో 100కోట్లు ఇలా నిధులు విడుదలచేసింది. ఇంకా శ్రీనివాససేతు ఫ్లయిఓవర్‌కు టిటిడి వాటాగా మరో 200 కోట్లు రూపాయలు పైగానే విడుదల కావలసి వుందనేది సమాచారం. ఈ నిధులను 2023-24 వార్షిక బడ్జెట్‌లో విడుదల చేసే అవకాశం ఉందని స్మార్ట్‌సిటీ ప్రాజెక్టు వర్గాలు ,ఆప్కాన్స్ సంస్థ వర్గాలు కూడా భావిస్తున్నాయి. అయితే మండలి ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున తాజాగా జరిగిన టిటిడి పాలకమండలి బడ్జెట్ సమావేశంలో ఈ నిధుల కేటాయింపు ఊసు ఉందా!లేదా? అనేది ఇప్పుడు తిరుపతి మేధావుల్లోనూ చర్చమొదలైంది. శ్రీనివాససేతు ఫ్లయిఓవర్ మొదటి దశను ఆర్టీసి బస్టాండ్ శ్రీనివాసం వద్ద నుంచి కపిలతీర్థం సమీపం వరకు పూర్తిచేసి వాహనాల రాకపోకలకు అనుకూలంగా 2021లో అందుబాటులోకి తీసుకువచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. అప్పటి నుంచి తిరుమలకు వెళ్ళేవాహనాలతో బాటు చిత్తూరు, బెంగుళూరు, అనంతపురం వైపు వెళ్ళే ఆర్టీసి బస్సులు ఫ్లయి ఓవర్‌పై రాకపోకలు సాగిస్తుండటంతో తిరుపతి నగరంలో ట్రాఫిక్ సమస్య తగ్గుముఖం పట్టింది. గత ఏడాది సెప్టెంబర్‌లో ఫ్లయిఓవర్ రెండోదశ పనులు పూర్తవడంతో లీలామహల్ కూడలి నుంచి కరకంబాడి మార్గం వరకు అందుబాటులోకి వచ్చింది. హైదరాబాద్, కడప,కర్నూలు ,విజయవాడ వైపునుంచి రేణిగుంట విమానాశ్రయంలో దిగిన ప్రయాణీకులు, భక్తులు తిరుమలకు వచ్చే యాత్రికులు సులభంగా ట్రాఫిక్ తలనొప్పులు లేకుండా ప్రయాణం సాగిస్తున్నారు.

**మార్చినెలాఖరుకు మూడవదశ మార్గం అందుబాటులోకివచ్చేనా**


శ్రీనివాససేతు ఫ్లయిఓవర్ మూడవదశ పనులు ఇంకా సాగుతున్నాయి. నిత్యం వేలాదిమంది యాత్రికులతో కిటకిటలాడే రైల్వేస్టేషన్,ఆర్టీసి బస్టాండ్ వద్ద నుంచి రేణిగుంట వెళ్ళే మార్గంలో, తిరుచానూరు వైపు వెళ్ళే మార్గంలో పనులు జరుగుతున్నాయి. ఈ పనులన్నీ పూర్తిచేసి, ర్యాంప్‌లు ఏర్పాటుకు ఇంజనీరింగ్ అధికారులుచర్యలు తీసుకుంటున్నారు. ఇందుకు రామానుజకూడలి వద్ద అద్భుతంగా రింగురోడ్డు తరహాలో ఫ్లయిఓవర్ నిర్మాణం చేస్తున్నారు. అటు రేణిగుంట వైపునుంచి తిరుచానూరుకెళ్ళే యాత్రికులకు సౌకర్యంగా ర్యాంప్‌లను తీర్చిదిద్దుతున్నారు. చెన్నై, పుత్తూరు మార్గంలో వచ్చిన యాత్రికులు తిరుచానూరు వైపు గానీ, ఆర్టీసి బస్టాండు మీదుగా తిరుమలకు చేరుకోవాలన్నా రామానుజకూడలి కీలకంగా మారనుంది. ఈ పనులు మార్చినెలాఖరుకు పూర్తిచేయాలని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, స్మార్ట్‌సిటీ ప్రాజెక్టు పర్యవేక్షిస్తున్న తిరుపతి నగరపాలకసంస్థ కమిషనర్ అనుపమఅంజలి సంబంధిత టిటిడి సిఇ నాగేశ్వరరావు, తిరుపతి నగరపాలక ఎస్ఇ మోహన్ నేతృత్వంలో ఆప్కాన్స్ సంస్థ ఇంజనీర్లకు ఆదేశించారు. ఈ పనులు జోరుగా జరుగుతున్నా మరీ టిటిడి నుంచి శ్రీనివాససేతుకు విడుదల కావలసిన నిధులు మంజూరుచేస్తే ఈ పనులు ఏప్రిల్ రెండవ వారంలో పూర్తయ్యే సూచనలు ఉన్నాయి. ఈ శ్రీనివాససేతు ఫ్లయిఓవర్ పూర్తయ్యి మొత్తం అందుబాటులోకి వస్తే తిరుపతినగరానికి తలమానికంగా నిలిచిపోతుంది.

# జాతీయ గుర్తింపు

≫ రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో 95,66, 332 ఇళ్ళు ఉండగా వీటిలో 31,93,400 ఇళ్ళకు మాత్రమే ఇప్పటి వరకు మంచినీటి కుళాయిలున్నాయి.మిగిలిన 63,72,932 ఇళ్ళకు వచ్చే నాలుగేళ్లలో జలజీవన్ మిషన్ పథకం ద్వారా కుళాయి సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పిస్తోంది.ఈ పథకానికి సంబంధించి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయించిన నిధులు ఆర్‌డబ్ల్యుఎస్‌శాఖ వద్ద ఇప్పటికి రూ.976కోట్లు అందుబాటులో ఉన్నాయి,అంతేకాకుండా ఈ పథకానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 2020-21 ఆర్థిక సంవత్సరానికి ఉమ్మడిగా మరో రూ.1,581 కోట్లు కేటాయించాయి. 2021-24 ఆర్థిక సంవత్సరాల్లో ఈ పథకానికి రూ.8,417కోట్లు కేటాయింపులు జరుగుతాయని అధికారిక అంచనా.మొత్తంగా ఈ పథకానికి రూ.10,974కోట్లు వ్యయం చేయాల్సి వుంటుంది. ఇందుకు అనుగుణం చేపడుతున్న చర్యలన్ని ప్రణాళికాబద్దంగా జరగాలని ముఖ్య మంత్రి జగన్ అధికారులకు కీలక మార్గదర్శకాలు జారీ చేసారు.గ్రామీణ ప్రాంతాల్లో మంచినీటి సరఫరా లేనందు వలన ప్రజలు తప్పనిసరి పరిస్థితులు కలుషిత నీరు తాగుతున్న పరిస్థితులకు స్వస్తి చెప్పాలని ముఖ్యమంత్రి జగన్ వ్యాఖ్యానించారు, జలజీవన్ మిషన్ పరధిలోనే కాకుండా మంచినీటి వ్యవస్థను మరింత పట్టిష్టంగా అమలు చేసే దిశలో ఇరిగేషన్ ప్రాజెక్టులను అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంద న్నారు.ఇదే సందర్భంలో వాతావరణ పరిస్థితులు మారుతున్న నేపథ్యంలో ప్రజలందరి ఆరోగ్య సమస్యలు,వైద్య అవసరాలు ఉన్నా,కరోనా అనుమానిత లక్షణాలున్నా అత్యవసర సేవలు అందించడానికి వీలుగా వారికి అత్యవసరంగా చేసే కాల్‌సెంటర్లు నెంబర్లు పట్ల పూర్తి స్థాయిలో అవగాహన కలిగించాలనా న్నరు.104,14410, 1902 నెంబర్లుకు ఫోన్ చేసినా వెంటనే వెళ్ళి కరోనా నిర్ధారణ పరీక్షలు చేయడం జరిగింద న్నారు.వైద్య సేవలందించడ వంటి ప్రకియలు సజావుగా జరిగే విధంగా యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలన్నారు. పరిస్థితుల్లో విలేజీ,వార్డు క్లినిక్ వ్యవస్థను మనం పటిష్ట చేసుకోవాల్సి వుం దన్నారు. టెలిమెడిసిన్,విలేజీ,వార్డు క్లినిక్‌లు, ఆరోగ్య ఉపకేంద్రాలు, పిహెచ్‌సీలు, సిహెచ్‌సీలు, ఏరియా ఆస్పత్రులు,జిల్లా ఆస్పత్రులు.జీజీహెచ్‌లు ఇతరత్రాలన్ని ఒక వ్యవస్థగా సమన్వయంగా ముందుకు సాగాలన్నారు.ఈ వ్యవస్థలో దిగువ స్థాయి నుంచి కోవిడ్ పరీక్షలతో సహా, ఏలాంటి వైద్యపరీక్షలైనా జరిపే పరిస్థితి ఉండాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యుల సంఖ్యను పెంచి వారిలో కొందరికి వైఎస్సార్ విలేజీ క్లినిక్కులనే కేటాయించాలన్నారు.

ఈ క్లినిక్కులు 27కిపైగా వైద్యసేవలను అందించడమే కాకుండా,తరుణవ్యాధులకు సంబంధించిన మందులతో పాటుగా, మధుమేహం,రక్తపోటు వంటి వ్యాధులకు మందులు ఇచ్చే స్థితిలో ఉంటాయన్నారు.పరిపాలనా వ్యవస్థను ప్రజల ముంగిటకు తీసుకుని వెళ్ళాలన్న లక్ష్యంతోనే గ్రామ,వార్డు సచివాలయ వ్యవస్థను ప్రభుత్వం అమలు చేస్తోందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన రెడ్డి స్పష్టం చేసారు.ఈ లక్ష్యానికి అనుగుణంగా కార్యనిర్వాహణ ఉండాలన్నారు,వ్యవస్థ లక్ష్యాలను ఇబ్బంది కలిగించే రీతిలో వ్యవహరించే సిబ్బంది పట్ల ఉపేక్ష ఉండదన్నారు. సచివాలయాల ఉద్యోగులు,గ్రామ,వార్డు వాలంటీర్లు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. గ్రామ, వార్డు సచివాల యాలు మరింత మెరుగ్గా, సమర్ధవంతంగా పనిచేసేలా చూడండి. సచివాలయాల సిబ్బంది పనితీరుపై కచ్చితమైన మానిటరింగ్ ఉండాలని సిఎం జగన్ అధికారులకు మార్గ దర్శకాలు జారీ చేసారు. ప్రభుత్వం అమలులోకి తీసుకుని వచ్చిన ప్రతి సంక్షేమ పథకాన్ని సచివాలయ వ్యవస్థ ద్వారానే అమలు చేస్తున్నామన్నారు.ఆయా పథకాలను గురించి ప్రజలకు వివరించడం,లబ్దిదారులనుంచి దరఖాస్తులను ఆహ్వానించడం దగ్గరనుంచి అనేక కీలక బాధ్యతలు సచివాలయాల సిబ్బందిపై ఉంచామన్నారు. ఈ బాధ్యతను ఏ మాత్రం విస్మరించినా వ్యవస్థ అమలులో ఇబ్బంది ఉంటుంద న్నారు. అయితే గ్రామ సచివాలయ సిబ్బంది ఈ బాధ్యతను కచ్చితంగా నిర్వహిస్తున్నారన్నారు..ప్రతి సంక్షేమ పథకానికి సంబంధించి క్షేత్రస్థాయిలో సామాజిక ఆడిట్ విషయంలోను శ్రద్ధ ఉండాలన్నారు.

పథకాల ప్రయోజనం పారదర్శకంగా అందరికి అందాలన్నారు.లబ్దిదారుల్లో అర్హులకు ఏ కారణం చేతనైనా ఆ పథకాల ప్రయోజనం వర్తించ కుంటే తిరిగి వారికి ఆ ప్రయోజనం కల్పించా లన్నారు. ప్రతి గ్రామ, వార్డు సచివాలయాల వద్ద 1902 నంబరునుకచ్చితంగా డిస్‌ప్లే చేయాల న్నారు. అలాచేయడం వలన ప్రజలు నేరుగా ఆయా పథకాల లబ్ది,ఇతర అంశాల్లో తమకు ఏలా ప్రయోజనం కలుగుతున్నది తెలుసుకునే వీలు కలుగుతుందన్నారు. ప్రతి అంశంలోను జవాబు దారితనం అత్యంత కీలకమన్నారు. విలేజ్, వార్డు సెక్రటేరియట్‌లలో ప్రజల సమస్యలు, గ్రీవెన్స్ కోసం కూడా ఈ ఏర్పాటు. ఇది సచివాల యాల సిబ్బంది పనితీరుపై ఫీడ్‌బ్యాక్‌కు ఉపయోగ పడుతుందన్నారు.



చాగంటిని సత్కరిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్

# సిఎం జగన్‌తో చాగంటి భేటీ

**విజయవాడ,ఫిబ్రవరి16,ప్రభాతవార్తప్రతినిధి :** ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్త, చాగంటి కోటేశ్వరరావు గురువారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసారు. ఇటీవలే ఆయన టిటిడి ధార్మిక సలహాదారులుగా నియమితులయ్యారు.నేటి సామాజిక పరిస్థితులకు అన్వయిస్తూ ఆయన చేసే ఆధ్యాత్మిక ప్రవచనాలకు మంచి ఆదరణ ఉంది.శాంతా బయోటెక్స్ లిమిటెడ్ వ్యవస్థాపకులుకెఐ వర ప్రసాద్‌రెడ్డితో సీఎం జగన్‌ను ఆయన వ్యక్తిగత మజిలీ కార్యాలయంలో కలిసారు.తనకు గౌరవ ప్రదమైన బాధ్యతను అప్పగించినందుకు చాగంటి సిఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.తన పట్ల ప్రేమాభిమానాలకు ధన్యవాదులు చెప్పారు.చాగంటి రాక పట్ల సీఎం జగన్ సంతోషాన్ని వ్యక్తం చేసారు.ఆయనను ఘనంగా సత్కరించారు.ఆయన శ్రీవెంకటేశ్వరుని జ్ఞాపికను అందించారు. సిఎం జగన్‌కు చాగంటి ఆశీస్సులు అందజేసారు.

సిఎం జగన్‌ను కలిసిన అనంతరం చాగంటి, వరప్రసాద్‌రెడ్డితో కలిసి ముఖ్యమంత్రి ఇంటి ప్రాంగణంలోని గోశాలను సందర్శించారు.గోశాల నిర్వహణ తీరును ఆయన ప్రశంసించారు. గోశాల చక్కగా,మంచి వాతావరణంలో ఉందని ఈ సందర్భంగా చాగంటి వ్యాఖ్యానించారు.

## కానిస్టేబుళ్లకు జైలు

≫ అప్పట్లో వెలుగులోకి వచ్చింది. అప్పటి సిపి దీనిపై శాఖాపరమైన విచారణ చేపట్టినప్పటికి, ఈ ఘాతుకానికి పాల్పడిన పోలీసులపై చర్యలు తీసుకోకపోవడం విశేషం. ఈ తరుణంలో కోర్టులో వాదోపవాదాలు జరిగిన 8 మంది సాక్షులను విచారించగా నేరం రుజువు అయ్యింది. ముఖ్యంగా చంద్రశేఖర్‌ని పోలీసులు నిర్బంధించి చిత్రహింసలు గురైనట్టు ఆధారాలు లభించడం, సర్జరీలు చేసిన నలుగురు వైద్యులు కోర్టులో తమ వాంగ్మూలాలను ఇవ్వడం కేసుకు బలం చేకూరింది. ఈ నేపథ్యంలో మంగళవారం మధ్యాహ్నం ఫస్ట్ అడిషనల్ ఛీఫ్ మెట్రోపాలిటన్ జడ్జి యుగంధర్ తీర్పునిస్తూ ఎస్సై గణేష్, ముగ్గురుకానిస్టేబుళ్లకు ఏడాది జైలుశిక్ష, జరిమానా విధించారు. ఐపిసి 326సెక్షన్‌కింద గణేష్‌కు ఏడాదిజైలు, పదివేలు జరిమానా, 342 సెక్షన్ల కింద నలుగురికిఏడాది జైలు, జరిమానా,మరో రెండు సెక్షన్ల కింద నలుగురికి ఏడాది జైలు, జరిమానాలు విధిస్తూ ఆయన తీర్పు వెల్లడించారు. మొత్తంగా ఎస్సైకి మూడుసంవత్సరాలు, కానిస్టేబుళ్లకురెండు సంవత్సరాలు జైలు శిక్ష విధించారు. జరిమానాలుకట్టనిపక్షంలో మరో నెలరోజులుజైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుంది. బాధితుడికి రూ.50వేలు నష్టపరిహారం చెల్లించాలని న్యాయమూర్తి ఆదేశించారు.

## కొత్త కమిటీ

≫ ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారం అనంతరం విఎస్ దివాకర్, కాకర్ల వెంకటరామిరెడ్డి'లు నూతన కార్యవర్గం సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అధికారంలోకి రాగానే అన్న మాట ప్రకారం 4వేల మంది విఆర్ఏలకు విఆర్వోలుగా పదోన్నతి కల్పించిందని, అలాగే విఆర్వోలకు సీనియర్ సహాయకులుగా పదోన్నది కల్పించిందని, దానికి మేమంతా రుణపడి ఉంటామన్నారు. తదుపరి కార్యవర్గ సభ్యులు కార్యాచరణ పత్రంలో ముఖ్య సమస్యలు పరిష్కారానికై ప్రభుత్వంతో సామరస్యంగా చర్చించి సాధించే దిశగా అందరూ ఏకతాటిపై నిలవాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్రంలోని విఆర్ఏ సభ్యులు నాయకులు, పాల్గొన్నారు.

# బిజెపికి కన్నా గుడ్‌బై

≫ఇలు చేసారు.ఆయన జనసేన నేతలను సమన్వయం చేసుకోవడంలో విఫలమయ్యారనే అభియోగాలు చేసారు.అయితే గతంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షునిగా ఉన్న కన్నా లక్ష్మీనారాయణ నేరుగా తెలుగుదేశం పార్టీ ఎజెంటుగా వ్యవహరించారనే అనుమానాలు వచ్చాయి.ఆయన టీడీపీ లీడరు రాసిన స్క్రిప్ చదివేవారనే అభియోగాలు వచ్చాయి.పార్టీలో సాధారణ క్యాడరు నుంచి సుదీర్ఘ కాలం నుంచి పార్టీని నమ్ముకున్న వారు ఇదే ఆరోపణ చేసిన క్రమంలో సోము వీర్రాజును అధ్యక్షుడిగా నియమించారు.నిజానికి కన్నాను అధ్యక్షునిగా నియమించే సందర్భంలో ఆ పార్టీలోకి సోమును అధిష్టానం నియమిస్తుందని భావించారు.అది జరుగలేదు,తన ఆశించిన పదవికి భిన్నమైన పదవి వచ్చినా అందులోనే ఉంటూ సోము రాష్ట్ర అధ్యక్షుడిగా అధిష్టానాన్ని ఒప్పించి ఎంపికయ్యారు.అప్పటి నుంచి పార్టీలో సోము వర్సెస్ కన్నా వర్గపోరు అంతర్గాతంగా సాగింది.ఒక దశలో ఆయన పార్టీలో వ్యవహరిస్తున్న తీరు గమనించి జనసేన మధ్యవర్తిత్వం చేయడానికి ప్రయత్నించింది.ఆ సమయంలో కన్న ఘాటుగానే స్పందించారు.ఈ క్రమంలో కన్నా బిజెపి ఏపీ విభాగంపై అసహనం వ్యక్తం చేస్తూ పార్టీకి రాజీనామా చేసారు. ప్రస్తుతం ఆయన సైకిల్ ఎక్కేతుందుకు సన్నద్ధమవుతున్నారు.10రోజుల కిందటనే ఆయన ఆ దశలో హైదారాబాద్‌లో టిడిపి అధినేతలతో చర్చలు జరిపినట్లు సమాచారం.ఈ నెల 22,24తేదిలో ఎదొక రోజు చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరే అవకాశం ఉంది.ఈ పరిణామాల నడుమ కన్నా మీడియాతో మాట్లాడుతూ2014లో నరేంద్ర మోడీ నాయకత్వానికి ఆకర్షితుడిని అయి బిజెపిలో చేరానన్నారు.పార్టీకి 2019లో అభ్యర్థులను తానే ఎంపిక చేసానన్నారు. తాను కేవలం సోము వైఖరికి విసిగిపోయానని,ఆయన నాయకత్వంలో పార్టీ ముందుకు నడవదన్నారు.ఆయన కక్షసాధింపులు కారణంగానే పార్టీ నుంచి బయటకు వచ్చానన్నారు.ఇదీలా ఉంటే సోముపై కన్నా విమర్శలను ఎంపీ జీవీఎల్ నరసింహారావు తీవ్ర ఖండించారు. ఆడలేక మద్దల దర్వు అన్నట్లు కన్నా వ్యవహార సరళీ ఉందన్నారు.సోము అధిష్టానం ఏదీ చెబితే అది చేసారన్నారు.

# కెజిహెచ్‌లో ఇంత దారుణమా?

≫కుమడ గిరిజన తండాకు చెందిన దంపదులకు ఇటీవల బిడ్డ జన్మించాడు. ఆరోగ్యం బాగోలేకపోవడంతో తల్లిదండ్రులు విశాఖలోని కెజిహెచ్ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రి పిడియాట్రిక్ వార్డులో చేర్చిన బాలుడిని అక్కడ వైద్యులు సిబ్బంది నిర్లక్ష్యధోరణితో వ్యవహారించడంతో బిడ్డ మరణించినట్టు బాధితులు చెబుతున్నారు. విశాఖకు సుమారు 110 కిలోమీటర్ల దూరంలో ఉన్న గిరిజన ప్రాంతం నుంచి కెజిహెచ్‌కు తీసుకొచ్చిన బిడ్డ ఆరోగ్య రక్షణపై వైద్యులు చూపించిన నిర్లక్ష్యమే బిడ్డ మరణానికి కారణమంటూ బాధితులు కెజిహెచ్ యాజమాన్యంపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వైద్యంమాటెలా ఉన్నా బిడ్డ ఆసుపత్రిలో తనువు చాలించాడు. వాస్తవానికి గత తెలుగుదేశం ప్రభుత్వం వంద కిలోమీటర్ల దూరం వరకు మరణించిన మృతదేహాన్ని తరలించేందుకు మహాప్రస్థావం అనే అంబులెన్స్‌ను ఏర్పాటు చేశారు. కాని వాటి నిర్వహణపై అనేక ఆరోపణలు ఉండటంతో వాటిపై బాధితులు వెళ్లలేక అంబులెన్స్‌లు మూలకు చేరాయి. దీంతో కెజిహెచ్ మార్చురీ, భవనగర్, క్యాజువాలిటీ తదితర వార్డులను ఆసరాగా చేసుకుంటూ ఆంబులెన్స్ యజమానులు, డ్రైవర్లు అజమాయిషీ చేస్తున్నారు. వీరు కోరినంత డబ్బులిస్తేనే శవాన్ని కదిలిస్తుంటారు. వీరికి నాలుగో శ్రేణి ఉద్యోగులు అత్యంత సన్నిహితంగా వ్యవహరిస్తున్నారు. దీంతో మరణించిన వారి బంధువులు ఆంబులెన్స్ సిబ్బంది కోరినంత ఇవ్వకపోతే కెజిహెచ్ సిబ్బంది కూడా బాదితులకు సహకరించడం లేదు. ఈ కోవలోనే గురువారం ఆసుపత్రిలో మరణించిన బిడ్డను తరలించడానికి అంబులెన్స్ సిబ్బంది సుమారు రూ. 25 వేల వరకు అడిగినట్టు తెలుస్తుంది. అంత సొమ్ము తాము ఇచ్చుకోలేమని... ఎంతగా బతిమిలాడినా ఆంబులెన్స్ సిబ్బంది కనికరించకపోవడంతో దిక్కులేని మృతుని పేరెంట్స్ టూవీలర్‌పై బాబును వేసుకుని పాడేరు వరకు కన్నీరు మున్నీరవుతూ పయనమయ్యారు. పాడేరు చేరేసరికి విషయం అక్కడి ఆసుపత్రికి తెలియడంతో అక్కడి నుంచి ఆంబులెన్స్‌ను కుమడ వరకు అందుబాటులో ఉంచారు. ఇదండి ఘనత వహించిన మన కెజిహెచ్ నిర్వాకం.

వేలకు వేలు వేతనాలు పొందుతూ పర్యవేక్షణ లేని అదికారులు రాజ్యమేలుతున్నారు. రోగులకు ఎల్లవేళల అందుబాటులో ఉండేందుకు సూపరంటెండెంట్‌తో పాటు ఇద్దరు ఆర్ఎంఒలు ఉన్నారు. సాధారణంగా ఈ తరహా వ్యవహారాలన్నీ ఆర్ఎంఒ పర్యవేక్షిస్తుంటారు. ఆర్ఎంఒలు వారి విదులు సక్రమంగా నిర్వహిస్తే ఈ తరహా సంఘటనలు జరిగవు. కాని నాలుగో తరగతి సిబ్బంది డ్యూటీలు వేయడం, వారిపై పర్యవేక్షణ మినహా ఆర్ఎంఒలు రోగులకు అవసరమైన ఏర్పాట్లు చేయడంలో పూర్తిగా విఫలం చెందుతున్నారు. ఆర్ఎంఒలకు ఎవరైనా పిర్యాదు చేయాలంటే అసలు సీట్లలో కనిపించరు. ఎవరైనా పిర్యాదు చేయాలంటే ఆర్ఎంఎల నెంబర్లు అందుబాటులో ఉండవు. ఎవరికైనా అడిగినా వారు వైద్యుల నెంబర్లు ఇవ్వరు. ఇలా విసుగుచెందుతున్న బాధితులు ఫిర్యాదులు చేయకుండానే వెళ్లిపోతున్నారు. కెజిహెచ్‌కు ఇన్‌ఛార్జి సూపరింటెండెంట్‌గా విధుల్లో చేరిన డాక్టర్ అశోక్‌కుమార్ పర్యవేక్షణా బాధ్యతలు పూర్తిస్థాయిలో నిర్వహించలేకున్నట్టు సిబ్బంది చెబుతున్నారు. రోగులకు అంబులెన్స్‌లను కూడా అందుబాటులో ఉంచలేని యజమాన్యం రోగులకు మంచి వైద్యం ఎలా అందిస్తుందన్న ఆరోపణలు లేకపోలేదు. బిడ్డ అనారోగంతో ఆసుపత్రిలో చేరితే పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహారించిన వైద్యులపై ఎలాంటి చర్యలు ఉండవు, నిర్లక్ష్య వైఖరితో ఉన్న నర్సులది తప్పుకాదు. ఇలా ఎవరికి వారు తప్పించుకుంటే రోగులు ఆసుపత్రిలో ఎలా బతికి బట్టకడతారో కలెక్టర్‌కే తెలియాలి. ఇలాగేనా జిల్లా పరిపాలన సాగించేది ... కలెక్టర్ నిత్యం స్థలాల పరిశీలన, ఆక్రమణలు పెద్దలకు అందివ్వడం వంటి కార్యక్రమాలు మినహా వైద్య ఆరోగ్యంపై ఎలాంటి శ్రద్ధ కనబర్చడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా కెజిహెచ్‌ను ప్రక్షాళన చేయకపోతే బాదితులు రోడెక్కె పరిస్థితి వచ్చే అవకాశాలు లేకపోలేదు.

## వారం - వర్జ్యం

**17-2-2023 శుక్రవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, మాఘ మాసం, కృష్ణ పక్షం, కారి ధనిష్ఠ

ద్వాదశి రా.08-32; పూర్వాషాఢ సా.05-41

వర్జ్యం రా.01-08 ల 02-37

రా.కా.ఉ.10-30-12.00

యమగండం మ.3-00 ల 4-30 వ

దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ

మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** బ్యాంకు రుణాలు మంజూరు. ఆకస్మిక ప్రయాణం లాభిస్తుంది.

**వృషభం:** కుటుంబంలో స్వల్ప మనర్ధలకు అవకాశం. చర్చలు విఫలం.

**మిథునం:** విలువైన వస్తువులు కొనుగోలు. ఉద్యోగులకు స్థాన చలనం.

**కర్కాటకం:** ప్రత్యర్థుల వ్యూహాలను చాకచక్యంతో ఎదుర్కొంటారు.

**సింహం:** వాక్చాతుర్యంతో అన్ని పనులు పూర్తి చేస్తారు. నూతన వాహన యోగం.

**కన్య:** వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు. స్త్రీలకు శుభ యోగం. చర్చలు వాయిదా.

**తుల:** సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది. బ్యాంకు రుణాలు తీర్చడంలో ఇబ్బందులు.

**వృశ్చికం:** సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు. దేశాంతర ప్రయాణ సూచనలున్నాయి.

**ధనుస్సు:** వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు. ఆకస్మిక ధన లాభం.

**మకరం:** ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఆరోగ్యం కుదుటపడుతుంది.

**కుంభం:** చిరు వ్యాపారులకు లాభం. కుటుంబంలో ఐకమత్యం లోపిస్తుంది.

**మీనం:** శుభ కార్యాలకు హాజరవుతారు. వ్యాపారులకు పోటీ అధికంగా ఉంటుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:16/02/23

DAY - SINGAM SERIES Dr No:174
1st Prize Rs.100000/- 855826
2nd Prize Rs.7000/- 72827
3rd Prize Rs.3500/-
30336 42502 58378 58993 67307
70420 70438 72754 78198 86027
4th Prize Rs.200/-
0619 1338 1378 1567 4568 4664 5256
6771 9098 9355
5th Prize Rs.100/-
0148 0377 0467 1954 2822 4228 5539
5965 7142 7827
6th Prize Rs.50/-
0050 1309 2855 4304 6161 7658 9347
0251 1334 2898 4408 6225 8140 9378
0289 1435 3110 4453 6460 8321 9388
0383 1487 3207 4454 6494 8365 9417
0403 1639 3219 5156 6537 8700 9451
0538 1746 3335 5273 6608 8726 9503
0545 1770 3364 5640 6610 8753 9652
0837 1966 3414 5758 6614 8982 9690
0908 2018 3752 5857 6809 9002 9896
0926 2021 3843 5938 6820 9023 9965
0952 2236 3963 6036 6909 9089
0993 2442 3980 6075 7013 9122
1020 2455 4101 6136 7228 9212
1049 2692 4152 6141 7295 9261
1251 2795 4276 6153 7564 9290

DAY - KUIL SERIES Dr No:174
1st Prize Rs.100000/- 272132
2nd Prize Rs.7000/- 84752
3rd Prize Rs.3500/-
24635 35018 49579 52213 57769
68019 69726 76206 85077 91800
4th Prize Rs.200/-
0229 0801 1915 3615 4428 5255 5593
5875 7721 9768
5th Prize Rs.100/-
0279 1229 1251 2145 2293 3068 5802
7237 8192 9573
6th Prize Rs.50/-
0131 1672 2502 4481 5636 7161 9043
0151 1750 2507 4551 5653 7173 9063
0215 1756 2648 4574 5752 7753 9180
0256 1794 3009 4761 5777 7853 9356
0412 1838 3020 4789 5898 7898 9376
0515 1945 3057 4869 5924 7907 9394
0590 1981 3096 5118 5944 8052 9575
0992 2091 3116 5284 6167 8090 9743
1052 2107 3265 5286 6213 8339 9793
1115 2170 3730 5310 6233 8436 9926
1197 2203 3797 5311 6292 8467
1205 2296 3957 5312 6365 8754
1220 2403 4193 5365 6482 8951
1562 2411 4214 5383 6561 8991
1664 2429 4385 5436 6740 9040

## ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:16/02/23

DAY - ROSA SERIES Dr No:174
1st Prize Rs.100000/- 195787
2nd Prize Rs.7000/- 26282
3rd Prize Rs.3500/-
09518 25899 29652 46297 53025
73039 74781 81469 88670 99828
4th Prize Rs.200/-
1114 2245 2616 2634 4580 5159 5629
5694 7580 8120
5th Prize Rs.100/-
0376 1315 1363 1837 2808 3422 4373
4938 5271 8526
6th Prize Rs.50/-
0116 1343 3017 4369 6114 8031 9308
0280 1380 3154 4600 6402 8077 9409
0345 1416 3168 4910 6518 8095 9546
0349 1577 3212 4933 6642 8296 9626
0369 1713 3628 4973 6856 8297 9687
0597 1776 3641 5030 6956 8457 9741
0717 2139 3709 5080 7139 8545 9769
0763 2141 3892 5372 7196 8623 9801
0773 2222 3960 5616 7376 8702 9808
0872 2322 4024 5715 7516 8710 9819
0931 2345 4042 5739 7684 8766
1045 2534 4088 5778 7737 8879
1052 2781 4197 5843 7788 8896
1112 2951 4208 5898 7957 9102
1149 2960 4221 5985 8017 9135

DAY - DEAR SERIES Dr No:174
1st Prize Rs.100000/- 777978
2nd Prize Rs.7000/- 28322
3rd Prize Rs.3500/-
05435 22191 32015 32020 42896
45015 48094 53650 58561 70837
4th Prize Rs.200/-
0367 4584 5892 6785 7952 8117 8404
8488 9252 9581
5th Prize Rs.100/-
5175 5996 6058 6314 6518 7662 8524
8588 9187 9669
6th Prize Rs.50/-
0205 1599 2676 3840 5304 6974 8609
0263 1627 2701 3969 5375 7028 8633
0319 1643 2732 4044 5601 7177 8747
0327 1810 2792 4059 5609 7186 8775
0333 1869 2926 4278 5836 7381 8790
0504 2160 3071 4301 5883 7411 9002
0597 2166 3088 4417 5886 7449 9034
0686 2186 3173 4442 5957 7654 9057
1251 2299 3212 4679 6258 7824 9109
1335 2358 3345 4769 6359 7988 9115
1447 2426 3374 4772 6553 8218
1458 2435 3391 5011 6632 8427
1503 2491 3770 5187 6833 8505
1568 2539 3831 5208 6908 8572
1595 2663 3833 5216 6934 8578

## THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:16/02/23

DAY - THANGAM SERIES Dr No:174
1st Prize Rs.100000/- 648915
2nd Prize Rs.7000/- 32677
3rd Prize Rs.3500/-
09612 10505 29669 36357 40219
42419 63870 70944 83721 93866
4th Prize Rs.200/-
0433 1039 1273 1279 4671 4842 6037
7142 7230 8517
5th Prize Rs.100/-
0593 0735 1688 2981 3822 6559 6641
8866 9032 9298
6th Prize Rs.50/-
0223 1250 2728 4677 6464 7943 9152
0507 1270 2794 4915 6576 7959 9180
0602 1329 2840 5013 6586 8045 9190
0615 1594 2910 5061 6633 8056 9192
0619 1756 2942 5102 6734 8220 9197
0708 1844 3190 5164 6883 8328 9568
0760 1892 3420 5209 6907 8379 9651
0797 2036 3538 5522 6922 8418 9695
0803 2134 3673 5709 7005 8436 9739
0831 2140 3714 5794 7083 8549 9872
0950 2177 3742 5878 7492 8658
0990 2267 3835 6000 7567 8746
1045 2438 3921 6219 7721 8943
1178 2541 3991 6238 7733 8966
1197 2664 4529 6428 7751 9119

DAY - VAIRAM SERIES Dr No:33
1st Prize Rs.50000/- 361824
2nd Prize Rs.7000/- 94515
3rd Prize Rs.3500/-
03656 05239 05467 11120 21120
57975 59795 64727 71858 87308
4th Prize Rs.200/-
1248 3343 3841 4653 6395 6420 7827
8205 8605 9112
5th Prize Rs.100/-
0927 1935 2242 2337 2963 4519 5011
5791 8479 9082
6th Prize Rs.50/-
0155 2261 3994 5541 7392 8859 9505
0507 2483 4025 5732 7459 8968 9574
0666 2534 4039 5945 7463 8982 9690
0730 2609 4296 5968 7760 9011 9854
0837 2689 4587 6069 7778 9056 9855
0978 3017 4620 6237 7862 9125 9866
1071 3038 4693 6293 7867 9126 9900
1086 3172 4762 6668 7997 9182 9922
1200 3330 4822 6705 8082 9212 9954
1287 3390 4916 6794 8112 9238 9966
1426 3644 5034 6852 8296 9330
1509 3762 5083 6885 8346 9372
1566 3926 5179 7030 8403 9376
1815 3939 5194 7206 8658 9420
2062 3979 5475 7226 8806 9446

## NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:16/02/23

DAY - NALLANERAM SERIES Dr No:174
1st Prize Rs.50000/- 252833
2nd Prize Rs.7000/- 79846
3rd Prize Rs.3500/-
06633 12383 28329 35376 46281
46445 60621 80976 88369 93097
4th Prize Rs.200/-
1979 2747 3414 4297 4308 4478 5768
7233 7627 9139
5th Prize Rs.100/-
1229 1678 3531 4517 4673 4784 4903
4921 8461 9380
6th Prize Rs.50/-
0018 1810 3999 5534 6603 7736 8814
0079 2282 4235 5551 6641 7815 8931
0179 2360 4469 5621 6717 7946 8952
0254 2368 4473 5708 6767 7976 9240
0372 2382 4726 5856 6805 8071 9398
0401 2520 4793 5895 6919 8249 9519
0454 2709 4907 6000 7023 8284 9588
0637 2842 4969 6067 7141 8355 9743
0649 2902 5094 6123 7165 8368 9863
0888 3014 5112 6255 7202 8473 9918
0922 3117 5167 6277 7217 8512
1380 3188 5378 6303 7450 8577
1520 3297 5388 6331 7539 8664
1532 3579 5434 6335 7662 8665
1646 3932 5516 6581 7693 8694

DAY - MANI SERIES Dr No:33
1st Prize Rs.50000/- 482778
2nd Prize Rs.7000/- 49353
3rd Prize Rs.3500/-
03595 10521 12647 14207 20158
47698 65051 78167 79229 80565
4th Prize Rs.200/-
0242 0634 2738 3260 3520 4092 4235
6881 7207 9457
5th Prize Rs.100/-
0385 1207 1551 2160 2373 3781 6648
6749 7799 7817
6th Prize Rs.50/-
0009 1447 2679 4202 6036 7784 9268
0142 1539 2770 4427 6228 7974 9276
0145 1574 2845 4474 6341 8162 9280
0497 1591 2989 4600 6361 8357 9592
0552 1743 3044 4807 6511 8416 9706
0570 1868 3535 4921 6748 8661 9730
0608 1997 3539 5033 6858 8843 9800
0681 2211 3634 5050 6907 8905 9810
0691 2412 3801 5321 6913 8987 9874
0773 2425 3807 5377 6951 9057 9904
0799 2435 3919 5510 7039 9068
0992 2485 4008 5586 7054 9124
1251 2508 4017 5604 7372 9157
1276 2534 4067 5734 7694 9187
1344 2635 4111 5790 7780 9253

## KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:16/02/23

DAY - KUMARAN SERIES Dr No:174
1st Prize Rs.50000/- 227282
2nd Prize Rs.7000/- 76325
3rd Prize Rs.3500/-
02962 05093 06255 14172 42459
44815 48567 50301 51288 57114
4th Prize Rs.200/-
1592 1624 4170 4903 5259 5796 5967
6290 8419 9378
5th Prize Rs.100/-
1445 1876 3867 5965 6957 7669 8726
8774 9342 9563
6th Prize Rs.50/-
0313 1410 2737 3944 5773 7741 8854
0369 1424 2830 4019 5793 7840 8912
0424 1494 2860 4120 5802 7930 9020
0492 1516 2874 4164 6093 8011 9311
0507 1900 3009 4333 6105 8016 9347
0558 1995 3063 4382 6118 8023 9637
0728 2002 3158 4611 6345 8043 9650
1081 2327 3214 4656 6352 8048 9928
1109 2427 3258 4916 6425 8086 9947
1124 2527 3266 5013 6573 8113 9969
1169 2558 3449 5118 6870 8128
1247 2562 3554 5315 6965 8225
1290 2673 3615 5488 7195 8249
1339 2706 3630 5492 7276 8411
1379 2718 3861 5697 7640 8579

DAY - VISHNU SERIES Dr No:174
1st Prize Rs.50000/- 635835
2nd Prize Rs.7000/- 46290
3rd Prize Rs.3500/-
06369 16845 28913 31097 39326
44302 53697 56814 60671 68056
4th Prize Rs.200/-
2063 2338 2353 3870 4306 5892 6175
8434 9511 9857
5th Prize Rs.100/-
0036 0527 0597 1647 2345 4230 4543
7579 7704 9447
6th Prize Rs.50/-
0038 2028 3401 4887 6128 7231 9129
0101 2038 3771 4939 6155 7314 9327
0111 2409 3814 4980 6167 7351 9340
0176 2426 3861 5009 6227 7535 9450
0189 2479 4103 5167 6311 7551 9485
0216 2601 4124 5231 6498 7651 9577
0546 2609 4158 5260 6512 7772 9601
0648 2673 4324 5297 6581 8237 9622
1050 2703 4462 5612 6635 8284 9725
1128 2719 4510 5656 6651 8335 9952
1414 2750 4609 5773 6688 8474
1508 3068 4623 5929 6697 8578
1518 3109 4645 6010 6796 8883
1667 3209 4650 6076 7146 8922
1965 3353 4876 6113 7201 8953

## SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:16/02/23

SWARNALAXMI SERIES Dr No:174
1st Prize Rs.50000/- 598737
2nd Prize Rs.7000/- 65903
3rd Prize Rs.3500/-
19555 21295 32643 43345 43723
54333 65592 76635 87525 87984
4th Prize Rs.200/-
1289 1549 2931 4722 4769 4808 5441
5917 9247 9742
5th Prize Rs.100/-
0036 1063 1884 2421 3006 6201 6336
8247 9266 9440
6th Prize Rs.50/-
0086 1404 2849 4367 5855 7177 8426
0277 1487 3003 4487 6003 7240 8459
0406 1548 3023 4589 6058 7349 8510
0554 1577 3038 4626 6108 7403 8747
0652 1651 3175 5010 6346 7497 9402
0739 1735 3739 5052 6381 7544 9578
0872 1801 3740 5077 6444 7756 9622
0933 1952 3897 5395 6720 7768 9708
0966 1980 3924 5428 6723 7866 9731
1010 2149 3970 5455 6740 7890 9814
1022 2206 4087 5456 6758 7968
1030 2275 4107 5468 6810 7985
1043 2807 4116 5534 6857 8186
1047 2812 4223 5628 6944 8347
1301 2843 4346 5692 7051 8412

DAY - LION SERIES Dr No:33
1st Prize Rs.50000/- 742680
2nd Prize Rs.7000/- 75334
3rd Prize Rs.3500/-
18515 29111 29850 31343 42132
53399 64315 75610 86446 97584
4th Prize Rs.200/-
0675 0916 0956 1214 4735 4977 6127
8086 8178 8870
5th Prize Rs.100/-
0006 1048 3280 4954 5653 7468 8375
8741 8825 9695
6th Prize Rs.50/-
0040 1692 3177 4987 6407 7456 8684
0086 1878 3428 5086 6426 7497 8923
0140 1905 3525 5350 6512 7501 9050
0344 2124 3689 5389 6550 7574 9147
0400 2167 3710 5459 6605 7739 9222
0471 2219 3775 5478 6671 7842 9291
1032 2513 3940 5518 6674 7887 9328
1292 2549 3987 5625 6725 8138 9401
1421 2759 4418 5797 6746 8166 9682
1447 2804 4533 6015 6804 8267 9986
1517 3015 4586 6038 6875 8308
1522 3126 4624 6049 6906 8430
1580 3127 4646 6088 7203 8472
1618 3150 4773 6166 7215 8481
1656 3165 4928 6297 7216 8577

# శివదీక్షకు పెరుగుతున్న ఆదరణ



కొట మండపం వద్ద శివమాల ధరించిన భక్తులు

## వేలాది మంది మాలధారణ

## ఎంఎల్ఎచే వినూత్న ప్రయోగం

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి ప్రాంతంలోని రాజకీయ ద్వితీయశ్రేణి నాయకుల్లో భక్తి భావం అలవాటు చేయటానికి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి విన్నూత్న ప్రయోగం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో గురువారం ఆయన 'శివమాల' ధరించారు. తాను ముందు ఆచరించి తరువాత ఎదుటి వారికి సూచించాలనే సిద్ధాం తంతో శాసనసభ్యుడు మధుసూధనరెడ్డి ధార్మిక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. వేలాది మందిచే 'శివమాల'ను ధరింపజేసారు. భక్తి భావాన్ని ఉట్టిపడేటట్లు చేసారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో గత రెండు సంవత్సరాలుగా శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి 'శివమాల దీక్షను' ధరిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయనతో పాటు ఈ ఏడాది తమపార్టీకి చెందిన అనుయాయులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, జడ్‌పిటిసిలు, యువ కులు కూడా మాల ధరించాలని పిలుపు నిచ్చారు. గురువారం ఉదయం సూర్యో దయానికి ముందే శాసనసభ్యుడు బియ్యపు మధు సూధనరెడ్డి తన తనయుడు బియ్యపు ఆకర్షరెడ్డితో కలసి శ్రీకాళహస్తీశ్వరాలయానికి చేరుకున్నారు. అక్కడ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఇఒ వికె సాగర్‌బాబులు ధర్మకర్తల మండలి సభ్యులు స్వాగతం పలికారు. ఆయన మందీ మార్బలంతో భక్తిశ్రద్ధలతో కాషాయం బట్టలు ధరించి దక్షిణ గోపురం గుండా ఆలయంలోనికి ప్రవేశించారు. ఎంఎల్ఏ బియ్యపు మధుసూధన రెడ్డి, చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు శంఖం ఊదుతూ డమరుకం వాయిస్తూ ఆలయంలో ప్రవేశించారు. ఆలయంలోనిఅలంకార మండపంలో వారి స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను దర్శించు కొని మాలను ధరించారు. ఐదు రోజుల పాటు భక్తిభావంతో స్వామి అమ్మవార్ల తీరునాళ్లకు వచ్చే భక్తులను ఆదరించాలని సేవలందించాలని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి సూచిం చారు. ఆయన పిలుపుతో ఆలయానికి చెందిన పలువురు ఉద్యోగులు కూడా మాలధరించారు. స్వామి అమ్మవార్లను దర్శించుకున్న వారికి కొంత సేపు నాలుగుకాళ్ల మండపం వద్ద ధార్మికతను గురించి వివరించారు. ధార్మికత మనిషిలో శాంతిని నింపుతుందని సహానాన్ని ప్రసాదిస్తుందని, మానసిక ప్రశాంతను కల్గిస్తుందని వివరించారు. ప్రతి రోజూ ఉదయాన్నే చన్నిటి స్నానమాచరించి మన ఇష్టదైవమైన శివయ్యను దర్శించి ప్రార్థిస్తే మన కొర్కెలను తీర్చుతారని శాసనసభ్యుడు మధుసూధనరెడ్డి తన అనుచరులకు బోధ చేసారు.

**ఆదరణ పెరుగుతున్న శివమాల దీక్ష:**

దక్షిణ కైలాసంగా, పంచభూత లింగాల్లో వాయులిం గేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయం ఈదివ్యక్షేత్రంలో రెండేళ్లుగా శివమాల ధరిస్తున్న భక్తుల సంఖ్య పెరుగుతుంది. గత కొంత కాలంగా అయ్యప్పమాలను ధరించే భక్తులు అదే తరహాలో 'శివదీక్ష'ను కూడా ఆచరి స్తున్నారు. శక్తిమాలను కూడా ధరించి జాతర సంద ర్భంగా తమ ధార్మికతను చాటుతున్నారు. అలాగే కొందరు శివమాలను ధరించి శ్రీశైలం వెళ్లేవారు. గత ఏడాది మూడు రోజుల పాటు మాల ధరించి మార్గదర్శకమైన శాసనసభ్యుడు బియ్యపు మధు సూధనరెడ్డి ఈ ఏడాది ఐదు రోజులు చేసారు. ఇలాగే మండలం అర్ధమండలం మాల ధరింప జేయుటకు తన అనుచరులను మానసికంగా సిద్ధం చేస్తున్నారు.



హంస, యాళీ వాహనాలపై స్వామి అమ్మవార్లు

# హంస, యాళీ వాహనాలపై స్వామి అమ్మవార్ల గ్రామోత్సవం

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీ శ్వరాలయంలో నిర్వహిస్తున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో గురువారం ఉదయం స్వామి అమ్మవార్లు హంస,యాళీవాహనాలపై భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవాల్లో ఏర్పాట్లలో ఆలయాధి కారులు సిబ్బంది నిమగ్నమై ఏర్పాట్లను చురుగ్గా చేస్తున్నారు. శుక్రవారం పలు ప్రారంభోత్సవాలకు శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి, చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అధికారులు, సిబ్బం దిని పరుగులు తీయిస్తున్నారు. అయితే కార్యాల యంలో శాఖలమధ్య సమన్వయం కుదరటం లేదు. ఎవరు ఏ పని చేస్తున్నారో అంతా అయోమయంగా మారింది. గురువారం ఉదయం స్వామి అమ్మ వార్లను అలంకార మండపంలో చక్కగా అలంకరిం చారు. రాజేష్, సూరి గురుకుల్స్ స్వామి అమ్మ వార్లతో పాటు పంచమూర్తులను చక్కగా ముస్తాబు చేయగా శాసనసభ్యుడు బియ్యపు మధుసూధన రెడ్డి, చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఆలయ ఇఓ వికె సాగర్‌బాబులు హారతులిచ్చి గ్రామోత్సవా నికి తరలించారు. వివిధ వాయుద్య బృందాలతో భక్తుల్ని గగుర్పాటు కల్పిస్తూ ఉత్సవాన్ని శివయ్య గోపురం, రాజగోపురం గుండా వాహనాల మండపం వద్దకు చేర్చారు. స్వామి వారిని బంగారు హంస వాహనంపై, అమ్మవారిని బంగారు యాళీ వాహనంపై ప్రతిష్ఠించారు. ఆలయ ఇఒ వికె సాగర్ బాబు హారతులిచ్చి ఊరుగింపును ప్రారంభించారు. స్వామి అమ్మవార్ల ముందు వినాయకుడు, వల్లిదేవ సేన సమేత సుబ్రమణ్యం స్వామి, కన్నప్ప వెళుతుండగా కోలాటాల బృందాలు కోలాటాలతో భక్తులను ఆకర్షించారు.

ఓ వైపు తప్పెట్ల మోత, మరోవైపు బ్యాంకు మేళాలు, ఇంకొక వైపు సంప్ర దాయ సన్నాయి, డోలు, ఇంకో వైపు శాక్స్, బ్యాంకు మేళాలతో ఊరేగింపు దద్దరిల్లింది. ఉత్సవాలను ఆలయ ఎఇఒ లోకేష్‌రెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ హరి యాదవ్‌లు పర్యవేక్షించారు. ఊరేగింపు సందర్భంగా పట్టణ సిఐ అంజూ యాదవ్ సూచనలతో ట్రాఫిక్ ఎఎస్ఐ రియాజ్‌బాషా, బాలాజి, వెంకటరెడ్డిలు ఎలాంటి ఇబ్బంది లేకుండా వాహనాలను దారి మళ్ళించారు. గ్రామోత్సవం తేరువీధి, నెహ్రూవీధి, సినిమావీధి, బాబూ అగ్రహారం, నగరి వీధి, బజారువీధుల గుండా సాగింది.



గాలేరు-నగరి సుజల స్రవంతి శిలాఫలకం వద్ద నినాదాలు చేస్తున్న రామకృష్ణ, తదితరులు

# రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులు నిర్వీర్యం!

### మీ ప్రభుత్వంలో ఒక్క ప్రాజెక్టయినా కట్టారా?

### సిఎం జగన్‌కు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ సూటి ప్రశ్న

**తిరుపతి ప్రెస్‌క్లబ్,ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులన్నీ నిర్వీర్యం అవుతున్నాయని, పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేసేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు సుదీర్ఘ పోరాటం చేస్తామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సిపిఐ బృదం ఆధ్వర్యంలో చేపట్టిన ప్రాజెక్టుల సందర్శనలో భాగంగా నాలుగవ రోజు తిరుపతికి చేరుకున్నారు. స్థానిక బైరాగిపట్టెడ నుండి కరకంబాడి తారకరామనగర్ వరకు పార్టీ కార్య కర్తలు భారీస్కూటర్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తారకరామనగర్ వద్దనున్న గాలేరు-నగరి సుజల స్రవంతి శిలాఫలకాన్ని పరిశీలించారు. అనంతరం మల్లెమడుగు బాలాజి రిజర్వాయర్‌ను సందర్శించారు. తెలుగు గంగ ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షించి, ప్రాజెక్టు పనుల గురించి ఆరా తీశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రామకృష్ణ మాట్లాడుతూ గత నాలుగేళ్ల మీ వైఎస్సార్సీ ప్రభుత్వ పాలనలో ఒక్క ప్రాజెక్టు అయినా కట్టారా? ఒక్క కాలువైనా నిర్మిం చారా అని సిఎం జగన్‌మోహన్‌రెడ్డిని సూటిగా ప్రశ్నించారు. రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టులు, పంట కాలువలకు రానున్న బడ్జెట్‌లో నిధులు కేటాయించి పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 13 నుండి 22 తేదీ వరకు రాష్ట్రం లోని ప్రాజెక్టులన్నీ పరిశీలించి, తరువాత ఒక నివేదిక రూపొందిస్తామన్నారు. త్వరలో విజయ వాడలో ఇరిగేషన్ ఇంజనీర్లు, మేథావులు, వివిధ రాజకీయ పార్టీల నేతలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తామన్నారు. రాయలసీమ ప్రాంత ప్రయోజనాలను దెబ్బతీసేవిధంగా కర్ణాటక ఎన్నికలలో లబ్ధి పొందేందుకు ఆ రాష్ట్రంలోని ఎగువ భద్రకు కేంద్రం నిధులు కేటాయించిందని, దీనిపై సిఎం జగన్ నోరు మెదపడం లేదని, ఎంపిలు సైతం నిద్రపోతున్నారని దుయ్యబట్టారు.

# ఎస్తేర్‌రాణి హత్యపై నేషనల్ ఎస్సీ కమిషన్‌లో ఫిర్యాదు

**మంగళగిరి, ఫిబ్రవరి 16,ప్రభాతవార్త :** తాడేపల్లి దివ్యాంగురాలు ఎస్తేర్ రాణి హత్యపై నేషనల్ ఎస్సీ కమిషన్‌లో ఫిర్యాదు చేసినట్లు టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య పేర్కొన్నారు. మంగళగిరి టిడిపి కేంద్ర కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య మాట్లాడుతూ...తాడేపల్లి సిఎం నివాసం, డిజిపి ఆఫీసులు ఉన్నప్పటికీ మహిళ లకు రక్షణ కరువైందన్నారు. డ్రగ్‌తో ప్రజల భద్రతకు ముప్పు వాటిల్లుతునా పోలీసులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహారిస్తున్నారని ఆరోపించారు. పోలీసుల ఉదాసీన వైఖరితో తాడేపల్లిలో గతంలో అనేక దారుణమైన సంఘటనలు జరిగాయని అన్నారు. ఫిబ్రవరి 12న నిందితుడు దివ్యాంగురాలు ఎస్తేరు రాణిని చిత్రహింసలకు గురిచేశాడని, బాధితురాలి తల్లి నిందితుడి తల్లిదండ్రులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోయిందన్నారు. దివ్యాంగురాలిపై రాజు దాడిచేసి తలపై కత్తితో నరికాడని, హాస్పటల్‌కు తీసుకెళ్లే క్రమంలో దివ్యాంగురాలు మృతి చెందిందని ఆవేదన వ్యక్తంచేశారు. నిందితుడు రాజు నేరచరిత్ర ఉన్నవాడు, పోలీసుల ఉదాసీన వైఖరే దివ్యాంగురాలి హత్యకు కారణమన్నారు. నిందితుడు రాజు డ్రగ్స్‌కు బానిసైనట్లు తెలుస్తుందని, డ్రగ్స్ దందాపై అనేకమార్లు ఫిర్యాదులు చేసినా పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు. దివ్యాంగురాలిని అత్యంత దారుణంగా హతమార్చిన రాజుపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు.

# ఎపిలో విద్యా ప్రమాణాలు భేష్..

## పలు పాఠశాలలను సందర్శించిన న్యూఢిల్లీ బృంద సభ్యులు



కొత్తపేటలోని బాలికల పాఠశాలలో విద్యార్థినులతో మాట్లాడుతున్న న్యూడిల్లీ బృందం ఎస్‌సిఈఆర్‌టి సభ్యులు

**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లో విద్యాప్రమాణాలు ఎంతో మెరుగ్గా ఉన్నాయని న్యూడిల్లీ రాష్ట్ర కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ మరియు డిల్లీ ప్రభుత్వ ఎస్‌సిఈఆర్‌టి జతీయ మెంటర్ టీచర్స్ మరియు సభ్యులు ఈనెల 12 నుంచి 18 వరకు ఏపిలో పర్యటించి పలు పాఠ శాలల్లో విద్యాప్రమాణాలపై ఆరాతీశారు. కార్యక్రమానికి నోడల్ అధికారిగా తొండమనాడు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్ వ్యవహరించగా, పిఠాపురం డైట్ అసిస్టెంట్ ప్రొసెసర్ మృదుల భరద్వాజ్ కోఆర్డినేటర్ మరియు అసిస్టెంట్ ప్రొపెసర్ మరియు నోడర్ అధికారి, అంతర్జాతీయ, జాతీయ ఎక్స్‌పోజర్ విజట్ ఎస్‌సిఈఆర్‌టి అసిస్టెంట్ ప్రొపెసర్ ప్రీతిలతో పాటు మరో 28మంది బృంద సభ్యులు విచ్చేశారు. వీరికి ఎంఈవో భువనేశ్వరి సాదర స్వాగతం పలికారు. ఈసందర్భంగా డైట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ మృదుల భరద్వాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యాప్రమాణాలు ఎంతో మెరుగ్గా ఉన్నా యని సంతృప్తిని వ్యక్తం చేశారు. తరగతి గదుల్లోని విద్యార్థులతో మాట్లాడారు. ఏపి పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న వివిధ పథకాలైన అమ్మఒడి, జగనన్న గోరుముద్ద, జగనన్న విద్యాకానుక తదితర అంశాలు నోడల్ అధికారి వివరించారని దీంతో సంతృప్తివ్యక్తం చేశారమన్నారు. ఇటీవలే కొత్తగా 8వ తరగతి విద్యార్థులకు బైజూస్‌తో ఒప్పందం కుదుర్చుకుని ట్యాబ్‌లు రూ.36వేలు విలువచేసే ట్యాబ్‌లు పంపిణీచేసి అందులో 8,9 తరగతులకు చెందిన పాఠ్యాంశాలు మాత్రమే ఉండడం గమనార్హం అన్నారు. తాము విజయవాడలో రెండు రోజులు, తిరుపతి, రేణిగుంట పాఠశాలలను సందర్శించిన అనంతరం శ్రీకాళహస్తిలోని కొత్తపేటలో ఉన్న జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలను సందర్శించడం ఎంతో అభినందనీయంగా ఉందన్నారు. ఇక్కడి విద్యావిధానాన్ని పూర్తిగా అవగాహన చేసుకుని తమ రాష్ట్రంలో కూడా అమలుచేసేందుకు చర్యలు తీసుకుంటామని వివరించారు. రుషివ్యాలీ పాఠశాలలను సందర్శించిన అనం తరం తాము ఢిల్లీకి బయలుదేరి వెళ్లనున్నట్లు తెలిపారు. నోడల్, మరియు లైజనింగ్ అధికారి సురేష్ మాట్లాడుతూ గత ఏడాది ఏపిలో పలు జిల్లాల నుంచి ఉపాధ్యాయుల బృందం ఢిల్లీకి వెళ్లి అక్కడి పాఠశాలల్లో విద్యార్థుల నాణ్యతా ప్రమాణాలను పరిశీలించామని ప్రస్తుతం ఏపిలో అమలు చేస్తున్న విద్యాప్రమా ణాలను తెలుసుకునేందుకు ఢిల్లీ నుంచి ప్రత్యేక బృందం పర్యటిస్తోందన్నారు. అనంతరం తెలుగుసంస్కృతి, సంప్రదాయాలు ఎంతో బాగున్నాయని విద్యార్థులు చేసిన నృత్యప్రదర్శనలకు వారిని అభినందించారు.

**విద్యార్థినులతో మాటా మంతి**

న్యూఢిల్లీ నుంచి వచ్చిన ఎస్‌సిఈఆర్‌టి బృందం పాఠశాలల్లో విద్యార్థులతో మాట్లాడారు. ఎలా చదువుతున్నారు. ఇక్కడి విద్యాప్రమాణాలు, ప్రభుత్వం పంపిణీచేసిన ట్యాబ్‌లు ఎవరెవరు ఎంతమేరకు వాడుతున్నారో తెలుసుకున్నారు. ట్యాబ్‌లో ఉన్న 8,9 తరగతులకు చెందిన పాఠ్యాంశాలు ఎంతోచక్కగా ఉన్నా యని వాటిని సరిగ్గా అర్థం చేసుకుని చదువుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుం దన్నారు. ముఖ్యంగా విద్యార్థులకు పౌష్టికాహారం ఎంతో అవసరమని దీనితోనే విద్యార్థినులు ఆరోగ్యంగాఉంటారన్నారు. ప్రతి రోజు కొత్తకొత్త కూరలతో విద్యార్థి నులకు భోజనం అందించడం సంతోషకరంగా ఉందన్నారు. అంతే కాకుండా విద్యార్థినులకు ప్యూరిఫయర్ వాటర్‌ను ఏర్పాటును పరిశీలించారు. ప్రతి ఒక్కరు ప్రత్యామ్నాయ బోధనల గురించి బహిర్గతం మరియు జ్ఞానాన్ని పెంచడం, జీవితనైపుణ్యాలు, నాన్‌అకడమిక్ నైపుణ్యాలుపై ప్రాముఖ్యత అవగాహన పెంచు కోవడం, పిల్లల సర్వతోముఖాభివృద్ధికి మరియు విజయానికి సృజనాత్మక పరిష్కారం, 21వ శతాబ్దపు నైపుణ్యాల అభివృద్ధి ఉపాధ్యాయులు ప్రేరణ మరియు ఉత్సాహాన్ని మెరుగుపరచడం వంటి అంశాలను పరిశీలించారు. వారితోపాటు ఎంఈవో భువనేశ్వరి, బుచ్చినాయుడుకండ్రిగ ఎంఈవో రవీంద్ర నాథ్, హెచ్ఎం చంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఇ-ఆఫీస్ విధానాన్ని పూర్తిగా అమలు చేయాలి

## ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహార్ రెడ్డి



**సచివాలయం, ఫిబ్రవరి16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన జిల్లాల్లో గ్రామ, వార్డు సచివాలయాలు సహా వివిధ విభా గాల్లో ఖాళీలను ప్రస్తుతం ఉన్న సిబ్బంది రేషనలై జేషన్ లేదా పదోన్నతులు కల్పించుట లేదా ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించడం ద్వారా త్వరిత గతిన భర్తీ చేసేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహార్‌రెడ్డి స్పష్టం చేశారు. గురువారం వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయాలం ఐదవ బ్లాకులో కలెక్టర్ల సమా వేశంలో సీఎస్ అధ్యక్షతన కార్యదర్శుల సమావేశం నిర్వహించారు. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలను మరింత మెరుగుపరచడం, డెలిగేషన్ ఆఫ్ పవర్స్, ఎపపిఎస్సీ ద్వారా గ్రూప్ 1,2 పోస్టుల ఖాళీల భర్తీ, ఇ-ఆఫీసు ద్వారా ఇ-రిసీప్ట్స్, ఇ-డిస్పాచ్ ఆపరేషనలైజేషన్, ఎసిబి, విజిలెన్స్ కేసుల పరిష్కారం, కలెక్టర్ల వీడియో సమావేశాల్లో వచ్చిన అంశాలపై ఫాలోఅప్ చర్యలు, అసెంబ్లీకి సంబం ధించి సత్వర సమాచారం అందించడం తదితర అంశాలపై కార్యదర్శులతో సమీక్షించారు. వివిధ శాఖల్లో పెండింగ్‌లో ఉన్న ఎసీబీ, విజిలెన్సు కేసులను నిరంతరం మానిటర్ చేస్తూ ఆయా కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించారు. వివిధ శాఖల్లో నమోదు అవుతున్న కోర్టు కేసుల్లో జాప్యం లేకుండా సకాలంలో చర్యలు తీసుకోవాలని అన్ని శాఖల కార్యదర్శులను ఆదేశిం చారు. దీనిపై త్వరలో జిపీలు, కార్యదర్శులతో ఒక వర్కు షాపు నిర్వహించడం జరుగుతుందన్నారు. గతంలో నిర్వహించిన ఉద్యోగ సంఘాల జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశాల్లో ఉద్యోగ సంఘాల నుంచి వచ్చిన డిమాండ్లలో ఆర్థికేతర అంశాలకు సంబంధించిన డిమాండ్లను త్వరితగతిన పరిష్కరిం చేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశానికి తొలుత సర్వీసెస్ శాఖ కార్యదర్శి పోలీ భాస్కర్ స్వాగతం పలుకగా సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు ప్రవీణ్‌కుమార్, సాయిప్రసాద్, రాజశేఖర్, అజయ్‌జైన్, రజత్ భార్గత తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా స్వర్ణరథోత్సవం

**చంద్రగిరి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** శ్రీనివాస మంగాపురంలో వెలసియున్న శ్రీకళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలలో గురువారం సాయంత్రం 4 గంటల నుండి 5 గంటల వరకు స్వామివారి రథరంగడోలోత్సవం కన్నుల పండు వగా సాగింది. ఆలయ కంకణ భట్టార్ బాలాజీ రంగాచార్యులు వాహన విశిష్టతను వివరిస్తూ శ్రీని వాసుడు, శ్రీదేవి (లక్ష్మీదేవి) బంగారు కాగా ఆమెను ధరించే స్వామికి బంగారు రథంలో ఊరేగడం ఎంతో ఆనందం. బంగారం శరీరాన్ని తాకుతుంటే శరీరంలో రక్తప్రసరణ సవ్యంగా సాగుతుంది. ఈ స్వర్ణరథంపై ఊరేగడం స్వామి వారికి ఇష్టం. స్వామి వారి మహోన్నతినీ, సార్వభౌమత్వాన్ని, శ్రీసతిత్వాన్నీ, భూదేవీనాథత్వాన్నీ సూచిస్తుంది. ఈ స్వర్ణరథోత్సవాన్ని దర్శించడంద్వారా లక్ష్మీదేవి కరుణతో సంపదలు, భోగభాగ్యాలు, భూదేవి కరుణతో సమస్త ధాన్యాలు, శ్రీవారికృపతో సర్వశుభాలు, సుఖాలు చేకూరతాయని అన్నారు.

# తిరుపతి సీటుపై జనసేన ఆసక్తి!




**తిరుపతి,ఫిబ్రవరి 16ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలు ఎప్పుడు వచ్చినా జనసేన పార్టీ తిరుపతి స్థానం నుంచి పోటీచేయడానికి ఆసక్తి చూపుతున్నట్లు ఆ పార్టీ వర్గాలు ఘంటాపథంగా చెబుతున్నారు. ఆ పార్టీ అధి నేత, సినీనటుడు పవన్‌కల్యాణ్ కూడా ఆ దిశగా టిడిపితో పొత్తు తప్పనిసరిగా ఉంటుందని జనసేన నేతలు తిరుపతిలో చెబుతున్నారు. దీంతో తిరుపతిలో పోటీచేసేదెవరనే అనుమానం అటు టిడిపివర్గాల్లోనూ సంచలనంగా మారింది. రాష్ట్రం విడిపోయిన తరువాత తొలిసారిగా 2014లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీనుంచి టిడిపిలోకి చేరిన ఎం.వెంకటరమణ తిరుపతి నుంచి టిడిపి టిక్కెట్‌పై ఎమ్మెల్యేగా పోటీచేసి గెలిచారు. కొంతకాలంలోనే అనారోగ్యంతో ఆయన డిసెంబర్‌లో హఠాత్తుగా మరణించడంతో 2015లో సానుభూతి పరంగా ఆయన కుటుంబంనుంచే సతీమణి ఎం.సుగుణమ్మ పోటీచేసి టిడిపి ఎమ్మెల్యేగా గెలిచారు. ఆ నాలుగేళ్లలో అధికారపార్టీ కావడంతో తిరుపతి అభివృద్ధికి తిరుగు లేని నాయకురాలుగా మారారు. పార్టీ నేతలు, ప్రజలకు అందుబాటులో ఉంటూ వచ్చారు. 2019 ఎన్నికల్లో తిరుపతిలో టిడిపి తరపున మళ్లీ సుగుణమ్మ పోటీచేశారు. వైఎస్సార్సీ అభ్యర్థి భూమన కరుణాకర్‌రెడ్డి పోటీ చేయడంతో స్వల్ప మెజార్టీతో సుగుణమ్మ (708 ఓట్లుతేడాతో) ఓడిపోయారు. గత నాలుగేళ్లుగా తిరుపతిలో టిడిపి శ్రేణులతో కలసి పనిచేస్తూ, ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలపై ప్రజలతో కలసి పోరాటం చేస్తున్నారు. అయితే తిరుపతి

**టిడిపితో పొత్తులేకుంటే పోటీ పరిస్థితి ఏంటో!?**

స్థానాన్ని చేజేతులా కోల్పోయిన టిడిపి నేతలు క్షేత్రస్థాయిలో కలసి గట్టిగా పనిచేయకుండా ఆధిపత్యపోరుతో పరస్పరం అధినేత చంద్రబాబుకు ఫిర్యాదు చేసుకుంటున్నారనేది టిడిపి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడు ఎన్నికలకు మరో 14నెలలు ఉండటంతో ప్రస్తుతం యువనేత, జాతీయ కార్యదర్శి నారాలోకేష్ పాదయాత్ర ఐదురోజుల్లో తిరుపతికి రానుంది. ఇక్కడ నాయకుల్లో ఐక్యత లేదని, కలసి పనిచయడంలేదనే అపవాదు చంద్రబాబు వద్దకు పార్టీ పరిశీలకులు తీసుకెళ్లారు. ఇదే సమయంలో చంద్రబాబు కూడా తిరుపతి సీటుపై ప్రత్యేక దృష్టి సారించి ఈ సారి ఖచ్చితంగా గెలవాలనే సంకేతాలు కూడా పార్టీ శ్రేణులకు ఇచ్చారు.

తిరుపతిలో తోలినుంచి టిడిపికి నమ్మకమైన ఓటు బ్యాంకు ఉంది. అంతేగాక బలిజ సామాజికవర్గానికి చెందిన ఓటర్లు అధికంగావుండటంతో రెడ్డి వర్గీయుల ఓట్లను టిడిపికి అనుకూలంగా మలచుకుంటే గెలుపు సునాయసమనేది పార్టీ నేతల సమాచారం. అయితే రాష్ట్రంలో రాజకీయంగా ప్రస్తుతం టిడిపి, జనసేన పొత్తు ఉంటుందని కూడా చర్చజరుగుతోంది. ఈ నేపథ్యంలో తిరుపతిలో పవన్‌కల్యాణ్ పోటీచేస్తారనేది జనసేన పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అయితే టిడిపి నేతలు కూడా తమ అభ్యర్థి రానున్న ఎన్నికల్లో పోటీచేస్తారని, టిడిపిజెండా తిరుపతిలో ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారు. అయితే తిరుపతిలో ప్రస్తుత పరిస్థితుల్లో జనసేన టిడిపితో పొత్తుకుదుర్చుకుంటే తప్ప ఇక్కడ గెలుపు సునాయాసం కాదనేది కూడా రాజకీయంగా విశ్లేషకులు చెబుతున్నారు. తిరుపతి టిక్కెట్‌పై జనసేన నేతలు ఒకరిద్దరు గట్టిగానే వాదనలు వినిపిస్తుండటంతో పొత్తులపై క్లారిటీ రానిదే చేసేదేమీలేదని టిడిపి శ్రేణులు కూడా పెదవి విరుస్తున్నాయి. ఇదిలా ఉండగా గతంలో ప్రజారాజ్యంపార్టీ స్థాపించిన తొలి రోజుల్లో సినీనటుడు, ఆ పార్టీ అధినేత చిరంజీవి 2009లో తిరుపతినుంచి పోటీ చేసి గెలిచారు. గెలిచిన తరువాత తిరుపతిపై ఆదరణ చూపక పోవడం, పార్టీని కాంగ్రెస్‌లో విలీనంతో 2012లో మధ్యంతర ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో మళ్ళీ కాంగ్రెస్ నుంచి భూమన కరుణాకర్‌రెడ్డి పోటీచేసి గెలిచారు. అప్పటికే చిరంజీవి తిరుపతి ఎమ్మెల్యేగా ప్రజాదరణ చూరగొనలేకపోయారనే విమర్శలు వెల్లువెత్తాయి.

# శ్రీవారి ఆశీస్సులతో ప్రజలు సంతోషంగా ఉండాలి

### ఎమ్మెల్యే వసంత వెంకటప్రసాద్



**తిరుమల, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో రాష్ట్రప్రజలు సంతోషంగాఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణప్రసాద్ తెలిపారు. కుటుంబ సభ్యులతో కలసి గురువారం ఉదయం ఆయన ఆలయంలోనికి చేరుకున్నారు. ఇష్టదైవమ్ శ్రీవేంకటే శ్వరస్వామిని దర్శించుకుని కానుకలు సమర్పిం చారు. రంగనాయకుల మండపంలో వేదపండి తులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆయనతో బాటు ప్రవాసాంధ్రులు లకిరెడ్డి హానిమిరెడ్డి, జయ ప్రకాష్‌రెడ్డి స్వామివారి దర్శనం చేసుకున్నారు.

# శ్రీవారి సేవాభాగ్యం అదృష్టం

**తిరుమల, ఫిబ్రవరి 16ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వర స్వామి సేవకుడిగా భక్తులకు సేవచేసేభాగ్యం కల గడం అదృష్టంగా భావిస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ దేవాదాయశాఖ ప్రిన్సిపల్‌కార్యదర్శి డాక్టర్ ఎం.హరి జవహర్‌లాల్ తెలిపారు. టిటిడి పాలకమండలితో కలసి, అధికారుల సహకారంతో భక్తులకు మెరుగైన సేవలందేలా కృషి చేస్తానన్నారు. ఇటీవల హరి జవహర్‌లాల్ దేవాదాయశాఖ ప్రిన్సిపల్ కార్య దర్శిగా బాధ్యతలు చేపట్టడంతో టిటిడి పాలక మండలి ఎక్స్‌అఫిషియో సభ్యుడుగా కూడా అవకాశం కలిగింది. గురువారం ఉదయం కుటుం బంతో కలసి తిరుమలకు చేరుకున్న ఆయన తొలుత ఆలయంలోనికి చేరుకున్నారు. రంగనాయ కుల మండపంలో టిటిడి జెఇఒ వీరబ్రహ్మాం ఆయనతో ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం ఆలయంలోనికి చేరుకుని తొలుత ధ్వజస్తంభం మొక్కారు. ఆనందనిలయంలో శ్రీవేంకటేశ్వర స్వామి మూలవిరాట్టును దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండ పంలో వేదాశీర్వచనం అందుకున్నారు. జెఇఒ వీరబ్రహ్మాం స్వామివారి తీర్థప్రసాదాలు, 2023 క్యాలండర్, డ్రైఫ్లవర్‌తో తయరుచేసిన శ్రీవారి ప్రతిమను అందజేశారు. ఈ కార్యక్రమంలో బోర్డు సెల్ డిప్యూటీ ఇఒ కస్తూరిబాయి, విజిఒ బాలిరెడ్డి, అర్చకులు ఉన్నారు.

XVII Additional Motor Accident Claims Tribunal, District Court, Bhopal
Presiding Officer:- Rakesh Jamra
Summons/Notice for Service by Advertisement in a Newspaper (Order 5, Rule 20)
(MACC/2646/2019)
Rudricharan Sharma & others
VS
M. Ramanna babu & others
Process Id -168/2023
To Next hearing Date 23/03/2023
1.M Ramanna Babu father S. Ramanna Address-Salur Police Station Salur Tehsil Salur, District Vijayanagar, Andhra Pradesh
2. Jagan Mohan father Nagar Sundarrao Address-Court Road Officers Colony Salur Vijayanagar, Andhra Pradesh
That the applicant Rudricharan Sharma has instituted an application against you under section 166 of the Motor Vehicles Act, 1988, you are hereby summoned to appear in this Court to answer the suit within 30 days from the date of publication of the notice you may appear in the Court in person or by a pleader (advocate) who has been duly instructed and who can answer all the material statements in the suit. you are also directed to submit a written statement of your defense on that day and to produce on that day all documents in your possession or power on which your defense or claim or counter-claim of set-off is based and if you have any other Make an entry in the list to be provided along with the written statement of all such documents, whether in your possession or power, to be relied upon as evidence in support of your defense or claim or counter-claim of set-off You are informed that if you do not appear in this Court within the period mentioned above, then the subsequent ex parte hearing will be done in your absence. Along with this, it is also informed that if you are willing to settle the matter through mediator, then inform the presiding Officer. Given under my hand and the seal of the Court, This 13. Day of Febuary 2023
Rakesh Jamra
सत्रहवे अतिरिक्त मो. दुर्घटना दावा अधिकरण भोपाल म.प्र.

17-2Pg4 :Layout 1 2/17/23 12:35 AM Page 1



వార్త

కోకిలమ్మ చేసుకున్న పుణ్యమేమి, కాకి చేసుకున్న ఖర్మమేమి? మధురభాష వల్లనే మర్యాద వస్తుంది.


–కరుణ శ్రీ

# ఇకనైనా ధరణి కష్టాలు తొలిగేనా?

భూ హక్కుల రికార్డులను పక్కాగా నిర్వహించడంతోపాటు భూమిబదలాయింపు జరిగిన వెంటనే రికార్డుల్లో మార్పులు చేసి భూయజమానులకు హక్కుపత్రం ఇచ్చి, భరోసా కల్పించడానికి తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కొత్తరెవెన్యూ చట్టం ఇన్నాళ్లయినా ఇంకా బాలారిష్టాల నుంచి బయట పడలేకపోతున్నది. ఫలితంగా రాష్ట్రవ్యాప్తంగా ఎంతోమంది భూయజమానులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. కార్యాలయాల చుట్టూ నెలలకొద్దీ తిరుగుతున్నా సమస్యలకు పరిష్కారం ఎప్పుడు దొరుకుతుందో? ఎవరు పరిష్కరిస్తారో? తెలియని మీమాంసలోకొట్టుమిట్టాడుతున్నారు. దీనిని ఆసరాగా తీసుకొని కొందరు దళారులు, మరి కొందరు అవినీతి అధికారులు లంచాలకు అలవాటుపడుతున్నారు. వాస్తవంగా రెవెన్యూ శాఖలో పేరుకుపోయిన అవినీతికి చెక్‌పెట్టి పారదర్శకతతో కార్యకలాపాలు నిర్వహించాలనే ఆశయంతో తలపెట్టిన ధరణిపోర్టల్ సమస్యల వలయంగా మారిపోతున్నది. ఈవిషయం ప్రభుత్వ దృష్టికి రావడంతో సమస్యలు గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశాలు ఇచ్చినా అవి ఇప్పటికీ అమలు కాలేదనే చెప్పొచ్చు. తాజాగా భూపరిపాలన ప్రధాన కమిషనర్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన నవీన్ మిత్తల్ దృష్టిసారించడంతో భూయజమానుల్లో ఆశలు రేకెత్తుతున్నాయి. క్షేత్రస్థాయిలో కమిషనర్ పర్యటించి సమస్యలను గుర్తించేందుకు ప్రయత్నం చేస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం యాదాద్రిజిల్లాలో పర్యటించి కొంతమేరకు సమాచారం సేకరించారు. ఇప్పుడే కాదు ఇంతకుముందు కూడా సమ స్యల గుర్తింపునకు ప్రయత్నం జరిగినా పూర్తిగా పరిష్కా రంవైపు అడుగులు పడలేదని చెప్పొచ్చు. మెదక్‌జిల్లా ములుగు గ్రామంలో ఆర్థికమంత్రి అప్పటిప్రభుత్వ ప్రధాన కార్యదర్శితోపాటు పలువురు ఉన్నతాధికారులు రైతులతో సమావేశమై సమస్యలను సమగ్రంగా చర్చించి దరఖాస్తులు తీసుకున్నారు. ఆ ఒక్కగ్రామం నుండి దాదాపు 270కి పైగా దరఖాస్తులు వచ్చాయి. పరిశీలించి, పరిష్కరిస్తామని హామీలు ఇచ్చారు. కానీ నేటికీ అవన్నీ పూర్తిగా పరిష్కారానికి నోచుకోలేదు. సంస్కరణలు, చట్టాలు, ఏమి తెచ్చినా అవి ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలి. కష్టనష్టాలను సమగ్రంగా అధ్యయనం చేసిఆచరణకు సాధ్యమవుతుందా? అందుకు తగిన సిబ్బంది ఉందా? వారికి ఆ మేరకు నైపుణ్యం ఉందా? తదితర అంశాలను పరిగణనలోకి తీసుకొని చట్టాలు చేయాలి. అంతేకాదు వీటివల్ల కొత్త సమస్యలు ఉత్పన్నమవుతున్నాయా? అయితే ఎవరు పరిష్కరించాలి? తదితర కోణాల్లో కూడా ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలి. కానీ చట్టం తెచ్చేముందు రాబోయే సమస్యల గురించి అంతగా పట్టించుకున్నట్లు లేదు. రెవెన్యూ రికార్డుల విషయంలో ఆది నుంచి భూయజమానులు ఇబ్బందులు ఎదుర్కొంటూనే ఉన్నారు.

ఇప్పుడే కాదు గత పాలకులు కూడా ఎన్నో చట్టాలు చేశారు. కానీ సమస్యలు పెరుగుతున్నాయే తప్ప తగ్గలేదని చెప్పొచ్చు. దశాబ్దాల తరబడి వేలాదికేసులు న్యాయస్థానాల్లో కొనసాగుతూనే ఉన్నాయి. అయితే తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త చట్టం (ధరణిపోర్టల్) రికార్డుపరంగా ఎంతో ప్రయోజనకరంగా కన్పిస్తున్నా ఆచరణలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. క్షేత్రస్థాయిలో అధికారులు చేసిన చిన్నచిన్న పొరపాట్లకు భూయజమానులు నెలలతరబడి కార్యాలయాల చుట్టూ తిరిగి సమయాన్ని వృధా చేసుకోవడమే కాదు. ఎంతో వ్యయం చేసుకుంటున్నారు. రికార్డుల్లో జరిగిన పొరపాట్లకు ఇప్పటికీ కొందరు రైతులు ప్రభుత్వం నుంచిపొందాల్సిన రైతుబంధు లాంటి పథకాల ప్రయోజనాలు కూడా పొందలేకపోతున్నారు. వాస్తవంగా భూముల విషయంలో నిజాం కాలం నుండి పటిష్టమైన చట్టంలేదనే చెప్పొచ్చు. తెలంగాణ ప్రాంతంలో 1936 నుంచి రికార్డ్స్ ఆఫ్ రైట్స్ నిర్వహించడం ప్రారంభించారు. నిజాం పరిపాలనలో హక్కుల రికార్డు నిర్వహణ కోసం భూమి హక్కుల రికార్డుచట్టం, 1346ఫస్లీ రూపొందించారు. ఆ తర్వాత హైదరాబాద్ రాష్ట్రంలో భూహక్కుల రికార్డు రెగ్యులేషన్, 1358 ఫస్లీ పేరుతో మరో చట్టాన్ని తీసుకువచ్చారు. ఇలా ఎన్నో మార్పులు చేర్పులు చేస్తూ 1971లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భూమి హక్కుల పట్టాదారు పాసుపుస్తకాలను చేశారు. ఇన్ని చేసినా ఖచ్చితమైన రికార్డులు తయారు చేయలేకపోయారనేచెప్పొచ్చు. అందుకే ఇప్పటికీ దేవుళ్ల భూములతోసహా వేలాది ఎకరాలు అన్యాక్రాంతమైనా ఏమి చేయలేని నిస్సహాయకస్థితి. శాసనసభలో కూడా ఈ విషయం ఎన్నోసార్లు చర్చకు వచ్చింది. భూముల విషయంలో రాజుల మధ్య కొంత కాలం, జాగీర్దారుల మధ్య కొంతకాలం, ఆ తర్వాత భూకమాంధుల మధ్య చివరకు వారిపై తిరగబడ్డ సన్నజనం కూడా ఈ పోరాటంలో పాలుపంచుకున్నారు. నక్సలిజం ఆవిర్భావానికి ఇప్పటికీ కొనసాగడానికి ప్రధాన సమస్యల్లో భూమి ఒకటనేది నిర్వివాదం. రాజకీయ అవసరాల కోసం పేదల జీవితాలతో భూమిని చూపి ఆటలాడుకుంటున్నారనే విమర్శలు ఏనాటి నుంచో వినిపిస్తున్నాయి. మొత్తానికి అస్తవ్యస్తంగా ఉన్న భూరికార్డుల హక్కులను పటిష్టం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త రెవెన్యూ చట్టం ఆహ్వానించదగినదే. భూరికార్డుల నిర్వహణలో అధునాతనమైన పరిజ్ఞానాన్ని వినియోగించి పట్టాదారు పాసుపుస్తకాల జారీలో జాప్యాన్నినివారించడం, అవినీతి నిర్మూలించే లక్ష్యంగా చట్టాన్ని తీసుకువచ్చిన మాట వాస్తవమే కావచ్చు. కంప్యూటర్ సాంకేతిక పరిజ్ఞానం పట్ల గ్రామాల్లో ఉన్నరైతులకు అంత అవగాహన లేకపోవడంతో కొత్త దళారులు పుట్టుకొచ్చారు. రకరకాల సమస్యలు సృష్టిస్తున్నారు. పాలకులు శ్రద్ధ తీసుకొని క్షేత్ర స్థాయిలో జరుగుతున్న వాస్తవాలను సేకరించి పరిష్కారం వైపు అడుగులు వేస్తే రైతులకు ఎంతో మేలు జరుగుతుంది.

మనలోని ప్రతిభను గుర్తించి, దానిని వెలికితీసి రాణింపునకు తీసుకురావడానికి ప్రయత్నించేవారే మంచి మిత్రులు.



హెన్రీఫోర్డ్

ప్రతి ఒక్కడూ ఇది చెడు అని చెప్పగలడు. అయితే అందులో నుంచి బయటపడే మార్గం చెప్పగలిగినవాడే నిజమైన ఆప్తుడు.



స్వామి వివేకానంద

## ప్రజావాక్కు



### ప్రభుత్వ పాఠశాలల్లో ఇంటర్నెట్

ప్రభుత్వ పాఠశాలల్లో ఇంటర్నెట్ సదుపాయం కల్పనలో ఆంధ్రప్రదేశ్ దక్షిణాది రాష్ట్రాల్లో రెండోస్థానం పొందడం అభినందనీయం. కేరళ 94 శాతంతో మొదటిస్థానంలో ఉండగా, 45 శాతంతో రాష్ట్రం రెండోస్థానంలోఉంది. మిగతా దక్షిణాది రాష్ట్రాలు మరీ తక్కువ శాతాలతో కొనసాగుతున్నాయి. ప్రత్యేక శ్రద్ధతో శరవేగంగా అభివృద్ధిపరుస్తున్న కారణంగా ఆంధ్రప్రదేశ్ కొద్ది మాసాలలోనే అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఇంటర్నెట్ సదుపాయం అందుబాటులోకి తెచ్చి మొదటిస్థానంలో నిలిచే అవకాశం ఉంది. ఈ ఘనత సాధించిన రాష్ట్రాలు ఢిల్లీ, పాండిచ్చేరిలసరసననిలిచేలా రాష్ట్రప్రభుత్వం చేస్తున్నకృషి అభినందనీయం. విద్యలో నాణ్యతకు ప్రపంచస్థాయిలో విద్యార్థులు నైపుణ్యాలను అందుకునేందుకు ఇంటర్నెట్ సదుపాయం, ట్యాబ్‌లు అందుబాటులోకి రావడం అన్నది ప్రాథమిక అవసరం.

–డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### ఊసరవెల్లులా?

విశాఖ ఒక్కటే రాజధాని అని బుగ్గన ఏ సందర్భంలో అన్నారో తెలియదని సలహాదారు సజ్జల గారి వివరణ? అంటే న్యాయస్థానం పరిధిలో ఉన్నఅంశాలు కూడా సందర్భాన్ని బట్టి, ప్రాంతాన్ని బట్టిమార్పులు చేర్పులతో ప్రకటనలు చేస్తారా? న్యాయస్థానాల్లో ఒకమాట, చట్టసభలలో వేరేమాట, బహిరంగవేదికలపైమరోమాట? ముఖ్యమంత్రి, మంత్రి సలహాదారులది తలోమాట? మరలా మమ్మల్నే నమ్మమంటారు? అసలు వీళ్లదిఒక రాజకీయ పార్టీయేనా? లేక మరేదైననా?

–గరిమెళ్లరామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### వ్యవసాయ బోర్లకు మీటర్ల బిగింపు

ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం పెట్టిన షరతులతో రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ బోర్లకు మీటర్లు బిగించే ప్రయత్నం పట్ల రైతుల నుండి తీవ్ర వ్యతిరేకత ఎదురవుతున్నా ఈ ప్రక్రియలో ముందుకు వెళ్తూనే ఉంది. తాజాగా అమృత్ జల్ పేరుతో మున్సిపల్ సంస్కరణల్లో భాగంగా విజయవాడ పట్టణంలో పలు ప్రాంతాలలో ఇంటి కుళాయిలకు మీటర్లు బిగించడం ప్రారంభమైంది. ఈ పైలట్ ప్రాజెక్టు విజయవంతం అయితే, వచ్చే రెండేళ్లలో రాష్ట్రమంతటా ఈ మీటర్ల బిగింపు ప్రక్రియ పూర్తి చేస్తామనిపురపాలక శాఖామాత్యులు ఇటీవలే ప్రకటించారు. నీటి మీటర్ల బిగింపు ప్రక్రియ పట్ల తీవ్ర స్థాయిలో వ్యతిరేకత ఎదురవుతున్నా ప్రభుత్వం వెనుకడుగు వేయకపోవడం బాధాకరం.

–సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### స్వార్థ రాజకీయాలు విడనాడాలి

భారతదేశంలో స్వాతంత్య్రం రాకముందు ఎంతో మంది భారతీయులు నిస్వార్థంగా స్వాతంత్య్ర పోరాటం చేసి అమరులయ్యారు. వారు బ్రిటిష్ కొలువులో ఉద్యోగాలు చేసి ఉండి ఉంటే లక్షలు సంపాదించేవారేమో కానీ వారు అలాచేయలేదు. కాని నేడు మనదేశంలో రాజకీయ నాయకులు పదవులు అడ్డం పెట్టుకొని రాబందుల్లా ప్రజల సొమ్ము తింటున్నారు. బాబాసాహెబ్‌అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచిస్తే ఆయన పొందుపరిచిన రాజ్యాంగ సూత్రాలు తుంగలో తొక్కిస్వార్థ పూరితంగా కోట్లు సంపాదిస్తున్నారు. ఇదే ఇలాగేపోతే ప్రజాస్వామ్యం అంతరించిపోయే అవకాశం ఉంది. కావునా రాజకీయ నాయకులు, పార్టీలు తమ పద్ధతులు మార్చుకోవాలి.

–సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

### చేజేతులా జీవితం నాశనం

మానవ జీవితంలో వైవాహిక, దాంపత్యజీవితం ఎంతో మధురమైంది. అది పెద్దలు కుదిర్చిన పెళ్లా, ప్రేమ వివాహమా అనేది పక్కన పెడితే, అన్నింట్లో ఆలుమగలు సర్దుకుపోతేనే సంసారం సంతోషంగా సాగుతుంది. అయితే ఈ మధ్యకాలంలో చాలా జంటలు పెళ్లయిన ఏడాదిలోపే మనస్పర్థలతో దూరంగా ఉండటం, విడిపోతున్నవి సమాజంలో చాలా కన్పిస్తున్నాయి. ఇందులోఇరువురి తప్పొప్పులు ఉంటున్నాయి. అయినా పంతాలకు పోయి వాటిని ఒప్పుకోకుండా తన మాట, చేత గెలవాలని పట్టుపడుతున్నారు. ఇందులోఎక్కువగా భర్తపైభార్యకు, భార్యపై భర్తకు అనుమానం. ఇతరులతో ఫోన్‌లో సన్నిహితంగా మాట్లాడుతున్నారని, పలుసంబంధాలున్నాయనే అనుమానంతో భార్యలు ఈ సమస్యను మరింత తీవ్రం చేస్తున్నారు. నిజనిజాలు తెలుసుకోకుండానే వారిజీవితాలను నాశనం చేసుకుంటున్నారు. అక్కడక్కడ పురుషుల తప్పులూ కన్పిస్తున్నాయి. ఇలాంటి సమస్యలను ఎవరికి వారు సామరస్యంగా పరిష్కరించుకోవాలి.

–తలారి గణేష్, వెల్లంకి, యాదాద్రిజిల్లా

### కేసుల పరిష్కారం సాధ్యమేనా?

ప్రజాప్రతినిధుల అవినీతి బాగోతాలు, వారిపై కేంద్ర దర్యాప్తు, నిఘాసంస్థల అభియోగాల నమోదు నిత్యం మీడియాలో వస్తున్నాయి. అయినా, దశాబ్దాలు గడిచినా, కేసులు పరిష్కారం కావడం లేదు. పరిస్థితి ఎక్కడి వరకు వచ్చిందంటే ఇలా అవినీతికిపాల్పడినవారు, బాహాటంగానసవాళ్లు విసురుతున్నారు. నిజానికి ఇది మనప్రజాస్వామ్యవ్యవస్థకు ప్రమాదకర హెచ్చరిక. ఈదురదృష్టకర పరిణామానికి మేధావులుపరిష్కారం చూపాలి.

–జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఆకలి కేకలే దేశాభివృద్ధా!

*మింగ మెతుకు లేదు మీసాలకు సంపంగి నూనె' అన్న చందంగా ఉంది ప్రభుత్వ శైలి. దీనితో ఏదో ఒక రూపంలో ప్రజలపై భారం పడుతూనే ఉంది. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు నిధులు లేవు. ప్రతిపక్షాలు నిలదీసినా సరైన జవాబు లేదు. కుంటిసాకులు చెప్పడమే సరిపోతుంది. వాస్తును నమ్మి జ్యోతిష్యానికి మంగళహారతులు పట్టి, ఆధ్యాత్మికత పేరుతో ప్రజల సెంటిమెంటును ఆసరా తీసుకొని దేవాలయాలకు కోట్లు కుమ్మరించి సుంద రీకరణ చేయడం అవసరమా? ఎంకి పెళ్లి సుబ్బి చావుకువచ్చినట్లు ఉంది నేటి రాజకీయ చదరంగం. ప్రజల స్థితిగతులకు స్కానింగ్ చేసితగిన చికిత్స చేయాలి. అప్పుడే ప్రభుత్వం ప్రజలచే బేష్ అనిపించుకుంటుంది. మానవీయ విలువలు చిగురులు తొడిగి మనిషి మనిషిగా బతుకుతాడు. ఆ దిశగాపాలకులు పరుగులు పెడతారని ఆశిద్దాం.*



పూసాల సత్యనారాయణ

ప్రజాస్వామ్యంలో పాలకులు ప్రజలకు ప్రాథమికంగా అందించాల్సింది ఇల్లు, తిండి, గుడ్డ ఆ తర్వాతనే అన్ని హైటెక్ సదుపాయాలు. దేశ స్వాతంత్య్రం వచ్చి ఏడు దశాబ్దాలు గడిచినా అవేమీ మచ్చుకైనా కానరావు. సాంకేతికత, నవ నాగరికత పెరిగిన దేశంలో ఆకలికి అలమటించేవారి సంఖ్యగణనీయంగా పెరుగుతుంది అనిసోషల్ మీడియా కోడై కూస్తుంది. ఇది ఆందోళన కలిగించే విషయమే మరి! ప్రపంచ ఆకలి సూచిక 2022లో పరిశీలిస్తే 121 దేశాల్లో మనదేశం 107 ర్యాంక్‌లో ఉన్నది. నేపాల్ 81, శ్రీలంక 64, పాకిస్థాన్ 99, బంగ్లాదేశ్ 84. చిన్న దేశాలతో పోలిస్తే మనదేశంలో ఆకలికేకలు మిన్నంటుతున్నాయని స్పష్టంగా తెలుస్తూనే ఉంది. చిన్న పిల్లల్లో పోషకాహార లోపాలు, వయసు తగినట్లుగా ఎత్తు బరువు లేకపోవడం దారిద్య్ర దిగువరేఖలో ఉన్నవారికి ప్రభుత్వ సంక్షేమఫలాలు అందకపోవడం కూడా ఒక కారణమే. భేటీ బచావో నినాదం చిరునామా లేకుండాపోయింది. అజమాయిషీ అంతకన్నా లేదు. మతానికి ముడివేసుకున్న ఏ పార్టీ అయినా దేశాన్ని అన్ని కోణాల్లో అభివృద్ధి చేయలేకపోతుంది. మూఢనమ్మకాలకు పుట్టినిల్లు అయిన భారతదేశంలో దేవుని పేర బాబాలు, జ్యోతిష్యులు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నారు. ప్రజలను మోసం చేసి విలాసవంతమైన జీవనం సాగిస్తున్నారు. ఆధ్యాత్మిక ముసుగులో స్త్రీలపై లైంగిక వేధింపులే కాకుండా రేప్‌లు చేసి హత్యలు చేస్తున్నారు. పాలకులు వారి అడుగులకు మడుగులొత్తి నేరస్తులను పెంచి పోషించుతున్నారు. ఇది చదువుకున్న మూర్ఖత్వం కాక మరేమిటి? మానవత్వం మంట గలుపుతున్నారు. రాజకీయాల్లో పెరుగుతున్న నేర చరితులు కారణంగా ప్రజాస్వామ్య ఉనికి ప్రశ్నార్థకంగా మారింది. 'గొర్రెల మందలో తోడేలు పడ్డట్టు ఉంది' శాస్త్రీయ దృక్పథం లేకుండా సాగించే పరిపాలన. చైనాతో పోటీపడేనా ! అగ్రరాజ్యాలకు ధీటుగా సవాలు విసిరే సత్తా ఉందా! సంశయమే మరి! ప్రపంచ యుద్ధం వల్ల కలిగే నష్టం కంటే అవినీతి వల్ల జరుగుతున్న నష్టమే ఎక్కువగా ఉంటుందనిన్యాయస్థానాలు నొక్కి వక్కాణించినా ఫలితం లేకుండాపోయింది. ఇంకెప్పుడు మారేది ప్రభుత్వ వైఖరి. అవినీతికి పాల్పడే వారిపై కఠిన శిక్షలు ఎక్కడా? అవినీతి నిరోధక అధికారులు కేసులు నమోదు చేసి కోర్టులో దాఖలు చేసినప్పటికీని సాక్ష్యాలను ఎందుకు ప్రవేశపెట్టలేకపోతున్నారు? ప్రభుత్వం నుండి ఒత్తిడికి గురి అవుతున్నారా? ఎసిబి సిబ్బంది అభియోగం మోపిన అధికారితో ఎందుకు కుమ్మక్కు కావాలి? కోర్టులో కూడా ఎక్కువ కేసులు పరిష్కారంకాకుండా ఎందుకు ఉంటాయి? కోర్టులో సిబ్బంది కొరతను తీర్చే ప్రభుత్వం ఎందుకు జాప్యం చేయాలి? ఉన్నత న్యాయస్థానాలు తమ పని దినాలను పని గంటలు ఎందుకు



పెంచడం లేదు? సంక్రాంతి, దసరా సెలవులు కోర్టు వారికెందుకు? న్యాయవ్యవస్థలో మార్పులు అత్యంత అవసరం. బూజు పట్టిన చట్టాలు ప్రక్షాళన చేసేదెప్పుడు? కేంద్ర ప్రభుత్వం దీనిపై దృష్టి ఎందుకు పెట్టడం లేదు. 'ఉట్టి కెగరనమ్మ స్వర్గానికి ఎగిరినట్టు' ఉంది. నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వ తీరు. పంచభూతాలు కాలుష్యం కాకుండా చర్యలు తీసుకుంటు్న దాఖలాలు ఎక్కడ? అడవులు మాయం కాకుండా తీసుకున్న చర్యలేవి? పారిశ్రామీకరణ వల్ల పొంగి పొరలే కర్బన్ ఉద్గారాలపై కళ్లెంవేసేది ఇంకెప్పుడు? నదులు సముద్రాలు కలుషితం అయి జలచరాలు అదృశ్యమైపోతున్నాయి. కాలుష్యం సృష్టించే శిలాజ ఇంధనాన్ని కరిగించడం మానుకున్నారా? యూస్ అండ్ త్రో ప్లాస్టిక్ వస్తువుల వలన భూమి జీర్ణించుకోలేకపోతుంది. ప్లాస్టిక్ ఉత్పత్తి నిషేధిస్తే గాని కొలిక్కిరాదు. లేని యెడల మానవాళి మూల్యం చెల్లించుకోక తప్పదు. మరో దిక్కు భూమి అధికంగా వేడెక్కితే మంచు పర్వతాలు కరిగిపోవడమే కాకుండా సముద్ర జలాలు వేడెక్కి ఎల్‌నినో సంభవిస్తుందని దాని వలన అతివృష్టి, అనావృష్టి ఏర్పడవచ్చని వాతావరణ శాస్త్రజ్ఞులు హెచ్చరించిన పరిశోధనలు ఎక్కడ? వారికి నిధులు సమకూర్చుతున్నారా? ప్రభుత్వం నుండి స్పందన లేకపోవడం గమనించదగిన విషయం. దేశం ఎటువైపు ప్రయాణం చేస్తుంది? సాంకేతికతతో మేధస్సు ఉపయోగించకుండా సోమరిగా తయారై కొత్త ఆలోచనలకు సృజనాత్మకతకు మెరుగులు పెట్టడం లేదని తెలుస్తుంది. నూతన శాస్త్రీయ పద్ధతులు అవలంబించాలని ఆరాటం అంతకన్నా లేదు. యువత సోమరితనం మాని ఆరోగ్య జీవనశైలితో పరిశోధనలు చేసి కొత్త ఆవిష్కరణలకు పిలుపు నివ్వాలి. దానికి ప్రభుత్వం కీలకపాత్ర వహించాలి. ఆర్థికమాంద్యంతో సాఫ్ట్‌వేర్ కంపెనీలు ఉద్యోగులను బలవంతంగా బయటకు పంపి వేస్తున్నారు. ప్రభుత్వాలు దుబారా ఖర్చులకు పెద్దపీట వేస్తున్నాయి. ఆర్థికపరమైన క్రమశిక్షణ లేకుంటే సగటు మనిషిపై అధిక భారంపడి బతికి బట్టకట్టలేడు. తెలంగాణ ప్రభుత్వ విషయానికి వస్తే ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు చెల్లించే పరిస్థితి లేదు. ఉద్యమాలు హోరెత్తుతున్నాయి. ప్రభుత్వ ఆస్తులు బ్యాంక్‌లలో తాకట్టుపెట్టి లక్షల కోట్ల అప్పులు తెచ్చి బహుబలి ప్రాజెక్టులు కట్టి దశాబ్దాలు గడిచినా కూడా అప్పులు తిరిగి చెల్లించే పరిస్థితి లేదు. మింగ మెతుకు లేదు మీసాలకు సంపంగి నూనె' అన్న చందంగా ఉంది ప్రభుత్వ శైలి. దీనితో ఏదో ఒక రూపంలో ప్రజలపై భారం పడుతూనే ఉంది. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు నిధులు లేవు. ప్రతిపక్షాలు నిలదీసినా సరైన జవాబు లేదు. కుంటిసాకులు చెప్పడమే సరిపోతుంది. వాస్తును నమ్మి జ్యోతిష్యానికి మంగళహారతులు పట్టి, ఆధ్యాత్మికత పేరుతో ప్రజల సెంటిమెం టును ఆసరా తీసుకొని దేవాలయాలకు కోట్లు కుమ్మరించి సుంద రీకరణ చేయడం అవసరమా? ఎంకి పెళ్లి సుబ్బి చావుకువచ్చినట్లు ఉంది నేటి రాజకీయ చదరంగం. ప్రజల స్థితిగతులకు స్కానింగ్ చేసితగిన చికిత్స చేయాలి. అప్పుడే ప్రభుత్వం ప్రజలచే బేష్ అనిపించుకుంటుంది. మానవీయ విలువలు చిగురులు తొడిగి మనిషి మనిషిగా బతుకుతాడు. ఆ దిశగాపాలకులు పరుగులు పెడతారని ఆశిద్దాం. ●

# ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలి!

ఆళవందార్ వేణు మాధవ్

ఇరవై మూడు సంవత్సరాల క్రితం అప్పటి వాజ్‌పేయి ప్రభుత్వం, ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరించడం ద్వారా ప్రభుత్వ యాజమాన్యంలోని మోడరన్ ఫుడ్స్ ఇండియా లిమిటెడ్ (ఎమ్ఎఫ్ఐఎల్)ని హిందుస్తాన్ లీవర్ అనే ప్రైవేట్ బహుళజాతి కంపెనీకి విక్రయించాలని నిర్ణయించింది. పార్లమెంటు ముందు నిరసన ప్రదర్శనలు, పార్లమెంటు సభ్యులకు, ఢిల్లీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం, కోర్టుకు వెళ్లడం వంటి వివిధరకాల పోరాటాలను ఉపయోగించి కార్మికులు సుదీర్ఘమైన, కష్టతరమైన ఏడు సంవత్సరాలు పాటు కొనసాగారు. దాదాపు రెండేళ్లపాటు ఫ్యాక్టరీ గేటు వద్ద ధర్నాకూడా చేశారు. అయినప్పటికీ వారి ప్రయత్నాలన్నీ ఫలించలేదు. చివరికి మోడరన్ ఫుడ్స్ బహుళజాతి సంస్థకు విక్రయించబడ్డాయి. ఈ పోరాటం విజయంతో ముగియనప్పటికీ, కార్మికుల ఉద్యమంలో ఇది ఒక పెద్ద మార్గనిర్దేశకం, మరొకలక్ష్య సంస్థ అయిన బాల్కో (భారత్ అల్యూమినియం కంపెనీ) కార్మికులతోపాటు వివిధ విద్యుత్ బోర్డు కార్మికుల కార్మిక సంఘాలకు స్ఫూర్తినిచ్చింది. ప్రైవేటీకరణ కార్యక్రమానికి వ్యతిరేకంగా రాష్ట్రాలు ఉద్యమంలో పాల్గొనాలి. ఈ వ్యతిరేకత నేపథ్యంలో వాజ్‌పేయి ప్రభుత్వం అక్టోబర్ 2002లో ప్రైవేటీకరణ పరిణామాలను పరిశోధించడానికి ప్రధాన మంత్రి ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాల్సి వచ్చింది. సెప్టెంబరు 2004లో ప్రత్యేకకమిటీ తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించే సమయానికి ఎన్డీయే ప్రభుత్వంపోయి యూపిఏ అధికారంలోకి వచ్చింది. నివేదికను పార్లమెంటు ముందు ఉంచి చర్చించాలని యూనియన్ డిమాండ్ చేసింది. అయితే ప్రధాని మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని ప్రభుత్వం ఈ డిమాండ్‌ను పట్టించుకోలేదు. మోడరన్ ఫుడ్స్‌ను అమ్మకానికి పెట్టినప్పుడు, రొట్టెలు తయారు చేయడం ప్రభుత్వ వ్యాపారం కాదు అని ప్రభుత్వం పేర్కొంది. నేడు ప్రభుత్వం అన్ని ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మకానికి పెట్టింది. వ్యాపారంలో ఉండటం ప్రభుత్వ వ్యాపారం కాదు అని ప్రకటించింది. మోడరన్ ఫుడ్స్ లాస్ మేకింగ్ అని పేర్కొంటూ పెట్టుబడిదారీ మీడియా అమ్మకాన్ని సమర్థించడానికి ప్రయత్నించింది. ఈ సమర్థన నేడు కూడా ఉపయోగించబడుతోంది. ఉదాహరణకు ఎయిర్ ఇండియా ఇటీవలి విక్రయంలో ఈ రెండు అంశాలలో మనం పాలక వర్గాన్ని, దాని ప్రభుత్వాలను సవాలు చేయాలి. ముందుగా ఏదైనా పెట్టుబడిదారులు నష్టానికి దేనినైనా కొనుగోలు చేస్తారా?




ఏ పెట్టుబడిదారుడి ఏకైక లక్ష్యం తన లాభాలను పెంచుకోవడమే. అమ్మకాలను సమర్థించడం కోసం సంస్థ ఉద్దేశ్యపూర్వకంగా నష్టపోయేలా మార్చబడింది. (ఉదాహరణకు ఎయిర్ ఇండియా) పెట్టుబడిదారీ నిజమైన ఆసక్తి ఏమిటంటే అన్ని ఆస్తులను తక్కువ ధరకు సంపాదించడం. కంపెనీ మొత్తం ఆస్తులు, దీని విలువ రూ.2000కోట్లు. బహుళజాతి హిందూస్థాన్ లీవర్‌కు కేవలం రూ. 124 కోట్లకు అమ్మకం జరిగింది. ప్రభుత్వం పన్నులు వసూలు చేసే అధికారం కలిగి ఉంది. ప్రజల శ్రేయస్సు, భద్రతను నిర్ధారించే బాధ్యత ప్రభుత్వానికి ఉంది. కాంగ్రెస్, బిజెపి, ఇతర పార్టీలతో సహా వివిధ పార్టీలు ఏర్పాటు చేసిన సర్కార్‌ల రికార్డు ఏమిటి? నేటి భారత దేశంలో మనకు రాజులకు బదులుగా ఈ ప్రభుత్వాలు ఉన్నాయి. ప్రజల నుండి పెరుగుతున్న పన్నులను వసూలు చేయడంలో ప్రభుత్వాలు చాలా వేగంగా, శక్తివంతంగా ఉండటం మనం చూస్తున్నాం. కానీ ప్రజల సుఖం, సురక్ష బాధ్యత విషయానికి వస్తే నిజజీవితంలో ప్రభుత్వాలు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నాయి. మరోవైపు వారు బడా కార్పొరేట్‌లకు అనుకూ లంగా పోటీపడుతున్నారు. వారికి లెక్కలేనన్ని పన్ను ప్రయోజనాలను ఇస్తారు. వారి రుణాలను మాఫీ చేస్తారు. ముందుకు సాగడానికి ఉద్దేశించిన చట్టాలు, విధానాలను ఆమో దించారు. 1947 దశాబ్దాల తర్వాత భారతదేశం ప్రపంచంలోని అత్యంత పేద దేశాలలో ఒకటిగా గుర్తించబడింది. భారతదేశం అంటే మీరు బిలియనీర్ పెట్టుబడిదారుల కంటే దాని ప్రజలను ఉద్దేశించినట్లయితే, ఈ రోజు దృశ్యం నిజంగా భిన్నంగా లేదు. మానవాభివృద్ధికి సంబంధించిన ప్రతి గణనలో భారతదేశం ప్రపంచంలోని దేశాలలో అట్టడుగున ఉంది. మనం పేదరికం, ఆకలి, పోషకాహార లోపం, శిశుమరణాలను తీసుకున్నా, జాబితా అంతులేనిది. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమిస్తున్న మనం ప్రభుత్వ సేవలు లాభదాయకంగా ఉండాలని అంగీకరించే సమయం ఇది. ప్రజల కనీస అవసరాలైన ఆహారం, నీరు, పారిశుద్ధ్యం, విద్య, ఆరోగ్యం, విద్యుత్, రవాణా మొదలైన వాటిని నెరవేర్చడం ప్రభుత్వ కర్తవ్యం. మోడరన్ ఫుడ్స్, ప్రైవేటీకరణకు సంబంధించిన ఇతర ఉదాహరణలతో అనుభవం మనకు బోధిస్తుంది. ఏదైనా సంస్థను ప్రైవేటీకరించడం కోసం నష్టాన్ని కలిగించడాన్ని అంగీకరించలేం. మొదటిగా అమ్మకాలను సమర్థించడం, అమ్మకం ధరను తగ్గించడం కోసం ఇటువంటి అనేక సంస్థలు ప్రభుత్వంచే నష్టదాయకంగా మారాయి. లాభదాయకంగా లేదా లాభదాయకంగాలేని ప్రభుత్వ సంస్థను స్వాధీనం చేసుకోవాలని ఏ పెట్టుబడిదారుడు కోరుకోడు. ప్రజల అవసరాలు అతి ముఖ్యమైనవి. ఆ అవసరాలను తీర్చడం ప్రభుత్వ బాధ్యత. లాభాల పరిగణనలు ఉండకూడదు. ●

# దేశంలో ఎటు చూసినా హత్యలే!




మునిగంటి శతృఘ్నచారి

ఏ దినపత్రిక చదివినా దేశంలో ఎక్కడో ఓ చోట ప్రతిరోజూ జరుగుతున్న హత్యల సమాచారాలు తప్పనిసరిగా ఉంటున్నాయి. రాజకీయ హత్యలు, భూమి కోసం, ఆస్తిపాస్తుల కోసం అయిన వారినే చంపుకుంటున్నారు. ప్రేమికుల హత్యలు, మద్యం మత్తులో క్షణికావేశంతో హత్యలు, సర్వసాధారణమైనాయి. ఇవేకాకుండా కొత్తగా అక్రమసంబంధాల హత్యలు, అనగా భర్తను ప్రియుడిచేత, భార్య చంపించడం, తనకు అడ్డు తగులుతుందని భార్యను భర్త చంపడం ఈ మధ్య బాగా ఎక్కువైపోయాయి. ఈ సృష్టిలో 84 లక్షల రకాల కోటాను కోట్ల జీవరాశులు ఉన్నాయి. ఇందులో ఏ జీవి కూడా తమ సజీవులను చంపుకోవు. క్రూరమృగాలైన సింహాలు, పులులు కూడా తమ వాటిని చంపుకోవు. ఈజీవరాసులలో మానవజాతి కూడా ఒకటి. మాట్లాడే గుణం, నవ్వే అదృష్టం, అపురూపమైన అందమైన రూపం, అమితమైన తెలివితేటలు ఈ మానవ జాతికే ఉన్నాయి. కానీ దురదృష్టం ఏమిటంటే మనిషి మరో మనిషిని చంపుకునే నీచమైన, నికృష్టమైన గుణం మనిషికే ఉంది. రోజురోజుకు మనిషి తెలివితేటలు ఎంత అభివృద్ధి చెందుతున్నాయో ఒకరినొకరు చంపుకునే రాక్షసగుణం కూడా అంతే అభివృద్ధి చెందుతుందనే చెప్పొచ్చు. ప్రతిరోజూ దినపత్రికలలో వచ్చే హత్యల విషయాలను పరిశీలిస్తే అయిదు రకాలుగా విభజించవచ్చు. రాజకీయ హత్యల గురించి చర్చిస్తే ఆశ్చర్యకర విషయం ఏమిటంటే ఈ రాజకీయ హత్యలు మనదేశంలో రుజువు కావు. నేరస్తులకు శిక్షలు పడవు. ఉదాహరణకు 70 ఏళ్లు దాటినా సుభాష్‌చంద్రబోస్‌ది తెలలేదు. 1966లో రష్యాలో తాష్కంట ఒప్పందం అనంతరం మరణించిన శాస్త్రిది కూడా మిస్టరీ హత్యనే అంటారు. మెడచుట్టూ నల్లబడిందని భార్యను కూడా దగ్గరకు అనుమతించలేదు. ఇలా రాజకీయ హత్యలు పకడ్బందీగా జరుగుతుంటాయి. రాజకీయ పలుకుబడిని ఉపయోగించి నేరస్తులు తప్పించుకుంటారు. మరొక రకం హత్యలు ఆస్తిపాస్తుల కోసం జరుగుతున్న హత్యలు. యాభై, అరవై ఏళ్ల క్రితం ఎకరం భూమి విలువ వేలలోపే ఉండేది. కానీ నగరాలకు సమీపంలో ఉండే భూముల విలువ, రహదారులు, పక్కన ఉండే భూముల విలువ ఎకరం కోట్లలోకి వచ్చింది. అందుకే గజం భూమికోసం ఒకరికొకరు హత్య చేసుకుంటున్నారు. ఇక ఆస్తులు పంచుకునే విషయంలో గొడవపడి సొంత అన్నదమ్ములు కూడా చంపుకుంటున్నారు. ఆస్తుల కోసమే సొంత తల్లిదండ్రులను చంపుకుంటున్నారు. అలాగే మద్యం మత్తులో విచక్షణాజ్ఞానాన్ని కోల్పోయి క్షణికావేశంలో హత్యలు చేసుకుంటున్నారు. తాగడానికి డబ్బులివ్వడం లేదనో, భార్యను భర్త చంపిన సంఘటనలు, తల్లిదండ్రులు డబ్బులు ఇవ్వడం లేదని కొడుకు చంపిన సంఘటనలు సర్వసాధారణమైపోయాయి. స్నేహితులతో కలిసి షాప్‌లపక్కనే ఓపెన్‌బార్‌లలో



తాగుతారు. తాగిన మద్యం మత్తులో వారు ఏం చేస్తున్నారో వారికే తెలియకుండాపోతుంది. మద్యంమత్తులో మహిళలను వేధించడం, హత్యలు చేయడం వంటివి చేస్తుంటారు. ఇక ప్రేమ హత్యల గురించి ప్రస్తావిస్తే ముఖ్యంగా అమెరికా, ఆస్ట్రేలియా దేశాలలో యుక్త వయసు రాగానే తల్లిదండ్రులకు చెప్పకుండానే తమకు ఇష్టమైనవారితో సహజీవనం చేస్తారు. ఒకవేళ మనస్పర్థలు వస్తే విడిపోతారు. మనదేశంలో ప్రియుడు ప్రేమిస్తున్నాని, పెళ్లి చేసుకుంటానని నమ్మించి వశపరుచుకుంటాడు. కొన్ని రోజుల తర్వాత కట్నకానుకల కోసం తల్లిదండ్రులు వేరే సంబంధం చూస్తారు. పెళ్లికి సిద్ధపడుతాడు ప్రియుడు. ఇది తెలిసి ప్రియురాలు నిలదీస్తే తప్పించుకోవడానికి హత్య చేసి, కాల్చడమో, పూడ్చడమో చేస్తున్నారు. 'దిశ' సంఘటన తర్వాత వారం రోజులకే హన్మకొండలో ఇలాంటి సంఘటన ఒకటి జరిగింది. ఒక అబ్బాయి దళిత అమ్మాయి ప్రేమించుకున్నారు. కానీ అబ్బాయి వేరే పెళ్లి ప్రయత్నంలో ఉండగా అమ్మాయి నిలదీసింది. మాయమాటలు చెప్పి అమ్మాయిని రేప్ చేసి గొంతుకోసి, చంపి హన్మకొండ పోలీసు స్టేషన్‌లో లొంగిపోయాడు. మూడు సంవత్సరాల క్రితం ఓ దళిత అబ్బాయి ఓ అమ్మాయి ప్రేమించుకొని పెళ్లి చేసుకున్నారు. వారికి ఓ కొడుకు కూడా జన్మించాడు. అమ్మాయి తండ్రి కిరాయి గుండాల చేత అల్లుడిని చంపించాడు. అప్పట్లో ఈ సంఘటన రాష్ట్రంలో సంచలనం రేపింది. శిక్ష తప్పదనుకొని తండ్రి ఆత్మహత్య చేసుకున్నాడు. ఇలాంటి ప్రేమికుల హత్యలు ప్రతిరోజూ దేశంలో ఎక్కడో ఓ చోట జరుగుతూనే ఉన్నాయి. అక్రమ సంబంధాల హత్యలు ఇప్పుడివి జోరుమీదున్నాయి. ప్రతిరోజు దిన పత్రికలలో వస్తున్నాయి. ఇతర స్త్రీతో కొనసాగిస్తున్న అక్రమ సంబంధానికి భార్య అడ్డువస్తుందో అని, లేక విషయం తెలిసి నిలదీస్తే భర్త భార్యను హత్య చేస్తున్నాడు. ఇంకోరకం వారు భర్త ఉన్నా భార్య మరొకరితో అక్రమ సంబంధం కొనసాగిస్తుంది. భర్త అడ్డు ఉన్నాడని ఆ ప్రియుడి సహాయం తీసుకొని భర్తను హత్య చేయిస్తుంది. ఇటువంటివి నిత్యకృత్యమైపోయయి. మన హిందూ వివాహ వ్యవస్థ ఎంతో ఉన్నతమైంది. పవిత్రమైంది. ప్రపంచ దేశాల వాళ్లు కూడా ఎంతో గౌరవిస్తారు. పూర్వకాలంలో భార్య ముప్పైఏళ్ల వయసులో భర్త ప్రమాదవశాత్తు మరణిస్తే పిల్లల కోసం తన జీవితాన్ని అంకితం చేసేది. భర్త కూడా నలభై ఏళ్ల వయసులో భార్యపోతే పిల్లల కోసం మరో పెళ్లి చేసుకునేవాడు కాదు. మరిప్పుడు అక్రమ సంబంధాలకు ఎగబడుతున్నారు. మరి ఈ హత్యలు అంతం కావాలంటే, కనీసం తగ్గాలంటే రెండు మార్పులు జరగాలి. విచారణ త్వరగా అయి నేరస్తులకు శిక్షలుపడడం, మొబైల్ ద్వారా గంటల వ్యవధిలోనే నేరస్తులు దొరుకుతున్నారు. మరి విచారణ సంవత్సరాల కాలం ఎందుకు అవుతుంది. మూడు నెలల క్రితం అత్త కొడలితల నరికి తలతో పోలీసు స్టేషన్‌లో లొంగిపోయింది. ఇంకా ఈ సంఘటనకు సాక్ష్యాలు రుజువులు ఎందుకు? గంటల వ్యవధిలోనే శిక్షలు విధించవచ్చు కదా!అలాగే శిక్షలు కఠినతరం చేయాలి. ముస్లిం దేశాల్లో అక్రమ సంబంధాలకు పాల్పడి దొరికితే తలనరికేస్తారు. అంతటి క్రూరమైన శిక్షకాకపోయినా శిక్షలు కఠినంచేయాలి. 70 ఏళ్ల క్రితం మన న్యాయవ్యవస్థ రూపొందించుకున్నాం. అప్పట్లో పోలీసు స్టేషన్లు, జైళ్లు అంటే భయపడేవారు. మరి ఇప్పుడు జైలు శిక్ష అనుభవించి విడుదలై కాలర్లు ఎగరేసుకుంటూ తిరుగుతున్నారు. అదేదో గొప్ప అనుభవంగా భావిస్తున్నారు. అందుకే ఈ హత్యల విచారణ రెండు, మూడు వారాలలోనే పూర్తికావాలి. నేరస్తులకు శిక్షలు మరింత కఠినం చేయాలి. అప్పుడే ఈ హత్యలు కొంతలో కొంతైనా తగ్గుతాయి. ●

## ఆసుపత్రిలో మందులు లేక రోగుల అవస్థలు: ఎంపిపి లక్ష్మి



వి.ఆర్.పురం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

జీడిగుప్ప ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవసరమైన మందులు అందుబాటులో లేక, రోగులు అవస్థలు పడాల్సి వస్తుందని ఎంపిపి కారం లక్ష్మి ఆరోపించారు. గురువారం ఎంపిపి లక్ష్మి సిపిఎం నాయకులతో కలిసి జీడిగుప్ప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి రోజారాణితో ఎంపిపి మాట్లాడారు. కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి మలేరియా కేసులు ఎక్కువ వస్తున్నాయని, మందులు లేక రోగులను రిఫర్ చేయాల్సి వస్తుందని వైద్యాధికారి అన్నారు. అదే విధంగా డెంగ్యూ కిట్స్ సైతం అందుబాటులో లేవని ఆమె ఎంపిపికి వివరించారు. దీనిపై స్పందించిన ఎంపిపి, ఆసుపత్రిలో వైద్యాధికారి, సిబ్బంది ఉండాలనే సరిపోదని, రోగులకు అవసరమయ్యే అన్ని మందులు అందుబాటులో ఉంచాల్సిన బాధ్యత ప్రభుత్వానిది, సంబంధిత శాఖ ఉన్నతస్థాయి అధికారులదని ఆమె గుర్తు చేశారు. జిల్లా కమిటీ సభ్యులు సత్యనారాయణ, మండల కార్యదర్శి సోయం చిన్నబాబు, ఆసుపత్రి సిబ్బంది ఆదిలక్ష్మి, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## శబరినది పరివాహ లంక భూముల్లో పొగాకు కోతలు ప్రారంభం



వి.ఆర్.పురం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

లంకపొగాకు సాగుకు ప్రసిద్ధి గాంచిన మండల పరిధిలోని శబరినది పరివాహక లంక భూముల్లో లంకపొగాకు కోతలు ప్రారంభమయ్యాయి. దీంతో వేకువ జాము నుండే రైతు, కూలీలతో పొగాకు తోటల్లో సందడి నెలకొంటుంది. తెల్లవారే సరికి తోటలకు చేరుకుంటున్న కూలీలు, ఎండకాయక ముందే ఆకు కోత పనులు పూర్తిచేస్తున్నారు. మధ్యాహ్నం వేళల్లో పాకల్లో నీడపట్టున పొగాకును కుట్టి మండెలపై ఆరబెడుతున్నారు. పొగాకు కోత పనులు తేలికపాటి పనులు కావటంతో, పిల్లలు, పెద్దలు సైతం పనుల్లో చురుగ్గా పాల్గొంటున్నారు.

**లంకపొగాకు సాగుకు సారవంతమైన భూములు.....**

లంకపొగాకు సాగుకు ఇక్కడి గోదావరి, శబరినదుల పరివాహకంలోని భూములు అనువైనవిగా చెప్తుంటారు. అందుకు తోడు ఈ ప్రాంత భూములన్ని ప్రతిఏటా గోదావరినది వరదలకు మునిగి పండ్రుపడుతుంటాయి. దీంతో ఈ భూముల్లో రైతులు సాగుచేసిన పొగాకు నాణ్యతో దిగుబడి వస్తుంటుంది. అంతే కాక ఇక్కడి నేలలో పండించిన లంకపొగాకు మంచి ఘాటుగాను, సువాసనగా ఉంటుందని రైతులు చెప్తుంటారు. అందుకే ఈ ప్రాంతంలో పండించిన పొగాకుకు మార్కెట్లోను డిమాండ్ ఎక్కువే. లంక పొగాకు నిషేధించబడిన పంట అయినప్పటికి, ఇక్కడి భూములు లంకపొగాకు అనుకూలమైనవి కావటం, ఆశించినమేర దిగుబడి వస్తుండటం, మార్కెట్లోను ఇక్కడ పండించిన పొగాకుకు డిమాండ్ ఉంటుండటంతో, స్థానిక రైతులు దశాబ్దాలుగా ఇక్కడ లంకపొగాకు సాగుచేస్తున్నారు.

**పొగాకు సాగుకు దిగుబడి, పెట్టుబడి ఇలా......**

లంకపొగాకు సాగుకు దిగుబడి ఎకరాకు రెండు గరిసెలమేర దిగుబడి వస్తుంటుంది. గరిసెకు 24 చట్టలు కాగా, ఒక్కొక్క చట్ట 30 కేజీలు ఉంటుంది. ఇది కేజీల లెక్కల్లో గరిసె 720 కేజీలు ఉంటుంది. ప్రస్తుత ధరను చూస్తే పొగాకు రూ.90వేల నుండి రూ.1లక్ష వరకు ధర పలుకుతుంది. ఇక ఖర్చు విషయానికి వస్తే ఎకరా లంకపొగాకు సాగుకు రైతుకు రూ.1లక్ష నుండి రూ.1లక్షా 50 వేల వరకు అవుతుందని రైతులు చెప్తున్నారు.

**కూలీలకు శ్రమకు తగ్గ ప్రతిఫలం**

పొగాకు కోతల్లో పాల్గొంటున్న కూలీలకు శ్రమకు తగ్గ ప్రతిఫలం అందుతుందని కూలీలు చెప్తున్నారు. పొగాకు కోత, కుట్టు పనులు చేస్తున్న కూలీలకు ఆడవారికి రూ.400, మగవారికి రూ.500 చొప్పున రైతులు చెల్లిస్తున్నారు. ఈ పనులు మరో 15రోజుల వరకు సాగవచ్చని రైతు, కూలీలు చెప్తున్నారు.


## ఉపాధ్యాయురాలు ఆకస్మిక మృతి



నర్సీపట్నం ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

నర్సీపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (మెయిన్)లో తెలుగు భాష ఉపాధ్యాయురాలు బివిఎల్ సత్యవాణి ఆకస్మిక మరణం చెందారు. 1968లో జన్మించిన ఈమె 30 సంవత్సరాలకు పైబడి ఉపాధ్యాయ వృత్తిలో సేవలు అందించారు. అంకిత భావంతో విద్యను బోధిస్తూ సహోద్యోగులతో మంచి స్నేహభావాన్ని పాటిస్తూ ఆకస్మాత్తుగా మరణం చెందడం ఆమె జీర్ణించుకోలేకపోతున్నామని ప్రధానోపాధ్యాయిని, సహచర ఉపాధ్యాయులు వాపోయారు. విద్యార్థులంతా ఈమె మరణ వార్త విని హతాశులై కన్నీటి పర్యంతమయ్యారు. గురువారం సాయంత్రం విద్యార్థులు సహఉద్యోగులు సంతాపాన్ని ప్రకటించారు. అంత్యక్రియలు వారి స్వస్థలం కోటవురట్లలో శుక్రవారం జరుగుతాయని తెలియజేశారు.

## అరకులోయ పోలీసుల ఆధ్వర్యంలో స్టాప్ అండ్ ఫేస్ వాష్




అరకులోయ ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

అరకులోయ పట్టణంలో గురువారం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.డి.బాబు ఆధ్వర్యంలో స్టాప్ అండ్ ఫేస్ వాష్ కార్యక్రమం నిర్వహించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ చేపట్టిన స్టాప్ అండ్ ఫేస్ వాష్ కార్యక్రమంలో భాగంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జీడి బాబు, తన పోలీస్ సిబ్బందితో ఉదయం రెండు గంటల నుండి 7 గంటల వరకు అరకులోయ ప్రధాన రహదారిలో స్టాప్ అండ్ ఫేస్ వాష్ అనే కార్యక్రమం నిర్వహించి, వాహనం నడుపుతున్న డ్రైవర్లను ఫేస్ వాష్ చేయించి వాళ్లకు ఉదయం పూట ప్రమాదాలు జరగకుండా ఉండటకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఉదయం పూట అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని, ఈ నేపథ్యంలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఉండటకు గాను జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ప్రత్యేకంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ సిబ్బంది ప్రతిరోజు ఉదయం రెండు గంటల నుండి ఏడు గంటల వరకు ప్రతి ఒక్క వాహనదారులను స్టాప్ అండ్ ఫేస్ వాష్ చేయించి పంపడం జరుగుతుందన్నారు. ఎస్పీ చేపట్టిన స్టాప్ అండ్ ఫేస్ వాష్ కార్యక్రమానికి ప్రశంసాలు వస్తున్నాయన్నారు. ప్రమాదాల నివారణ కోసం స్టాఫ్ అండ్ ఫేస్ వాష్ కార్యక్రమం చేపట్టిన జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని ప్రజలు అభినందిస్తున్నారు.

## జగనన్నపై అభిమానాన్ని చూపిద్దాం

### ఉత్తరాంధ్ర వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి సుధాకర్‌ను గెలిపిద్దాం : ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ



అరకులోయ ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

రాష్ట్రంలో సంక్షేమ ప్రజాపాలనను కొనసాగిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిపై మనకున్న అభిమానాన్ని చూపించుకునే అవకాశం వచ్చిందని, సీఎం బలపరిచిన ఉత్తరాంధ్ర పట్టభద్రుల వైసిపి అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ను గెలిపించుకుందామని అరకులోయ శాసనసభ్యులు చెట్టి పాల్గుణ అన్నారు. గురువారం మండలంలోని పద్మాపురం ఓ రిసార్ట్లో అరకు నియోజకవర్గ పరిధిలోని 6 మండలాల జెడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపిటిసిలు, సర్పంచ్లు, మండల, సచివాలయం కన్వీనర్లు, గృహసారథులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలకు అరకు నియోజకవర్గంలోని శాసన సభ్యుల చెట్టి పాల్గుణ ఆధ్వర్యంలో ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎన్నికల నిర్వాహణ కొరకు అవగాహన అలాగే ఎమ్మెల్సీ అభ్యర్థి పరిచయ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సమష్టిగా పని చేసి ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బలపరిచిన వైసీపీ పార్టీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కి మొదటి(1) ప్రాధాన్యత ఓటు వేసే విధంగా కృషి చెయ్యాలని, గిరిజనలంతా వైసీపీ పార్టీ వైపే అని మరొక్కసారి నిరూపించాలని, జగనన్నపై అభిమానాన్ని చూపించుకుందామని కోరుతూ ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ను అందరికీ పరిచయం చేశారు. ప్రతి ఒక్కరూ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ సభ్యురాలు గొట్టేటి మాధవి, ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర, అరకు నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు పైడితల్లి కొండబాబు, మాజీమంత్రి పసుపులేటి బాలరాజు, గిరిజన సహకార సంస్థ చైర్పర్సన్ శోభాస్వాతి, వైసిపి సీనియర్ నాయకులు శెట్టి గంగాధర్ స్వామి, శెట్టి అప్పాలు సమర్థి రఘునాథ్, ఎంపిపి రంజపల్లి ఉషారాణి, నియోజకవర్గం పరిధిలో గల జెడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపిటిసిలు, సర్పంచ్లు, పార్టీ ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మండల, సచివాలయం కన్వీనర్లు, గృహసారథులు తదితరులు పాల్గొన్నారు.

## జాలంపల్లి పంచాయితీలో గొర్రెలు మేకలకు వ్యాధి నిరోధక టీకా కార్యక్రమం





మాడుగుల ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

మాడుగుల మండలం జాలంపల్లి పంచాయితీ మేడ వీధి, రావిపాలెం, గొప్పులపాలెం, అవురువాడ పంచాయితీ తుమ్మవాని పాలెం, శంకరం పంచాయితీ రావి పాలెం గ్రామంలో మొత్తంగా గురువారం 580 జీవాలకు పి.పి.ఆర్. వ్యాధి నిరోధక టీకాలు వేశారు. మాడుగుల ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు డా.వి.చిట్టినాయుడు ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమంలో మండలంలో ఇప్పటివరకు 6295 జీవాలకు పి.పి.ఆర్. వ్యాధి నిరోధక టీకాలు వేయడం జరిగిందని తెలియజేశారు. ప్రతి గొర్రెలు, మేకల పెంపకం దారులు ఈ కార్యక్రమం వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## భవిష్యత్తు ఎన్నికలకు ఎమ్మెల్సీ ఎన్నికలు దిక్సూచి

### వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థి సుధాకర్






అరకులోయ, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

రాష్ట్రంలో వచ్చే నెలలో జరగబోయే ఉత్తరాంధ్ర పట్టభద్రుల (ఎమ్మెల్సీ) ఎన్నికలు భవిష్యత్తులో జరగబోయే ఎన్నికలకు దిక్సూచి వంటివని వైసిపి బలపరిచిన ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతమ్మ రాజు సుధాకర్ అన్నారు. గురువారం మండలంలోని ఓ ప్రైవేటు అతిథి గృహం వద్ద ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ ఆధ్వర్యంలో అరకు నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాల జడ్పిటిసిలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, మండల, సచివాలయం కన్వీనర్లు గృహ సారథలు వైసిపి నాయకులు, కార్యకర్తలకు ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎన్నికల నిర్వహణ కొరకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైసీపీ ఉత్తరాంధ్ర పట్టపద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సుధాకర్ మాట్లాడుతూ వచ్చే నెలలో జరగబోయే ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు, భవిష్యత్తులో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలకు దిక్సూచి వంటివని చెప్పారు. ప్రజలు మెచ్చే జగనన్న బలపరిచిన తనను అత్యధిక మెజార్టీతో గెలిపించే విధంగా పార్టీ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. రాష్ట్రాభివృద్ధే ముఖ్యమంత్రి జగనన్న లక్ష్యమని, దీనిలో భాగంగానే మూడు రాజధానులని తెలిపారు. విశాఖను రాజధాని చేస్తే ముఖ్యంగా గిరిజన ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని, ఇక్కడి సమస్యలను నేరుగా సీఎంతో ప్రస్తావించే అవకాశాలు నాయకులకు ఉంటుందన్నారు. అదేవిధంగా ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే ప్రతిపక్షాలు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయని, వాటిని పార్టీ నాయకులు కార్యకర్తలు తిప్పికొట్టాలన్నారు. వచ్చే నెలలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికలలో ప్రతి ఓటరు తమ ఓటును వినియోగించుకునేలా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ బలపరిచిన అభ్యర్థి సుధాకర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించే లా ప్రతి ఒక్కరూ ఐకమత్యంతో పని చేయాలన్నారు. అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలతో సహా ఇప్పటివరకు జరిగిన అన్ని ఎన్నికలలో ప్రజలు వైసీపీకి బ్రహ్మరథం పట్టారని, వచ్చే నెలలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా వైసిపి బలపరిచిన అభ్యర్థిని గెలిపించుకొని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనపై తమకున్న నమ్మకాన్ని, అభిమానాన్ని నిరూపించుకుందాం అన్నారు. అరకు పార్లమెంట్ సభ్యురాలు జి మాధవి, ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్పర్సన్ సుభద్ర, అరకు నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు పైడితల్లి కొండబాబు, మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు, జిసిసి చైర్పర్సన్ శోభస్వాతిరాణి, అరకులోయ నియోజక వర్గంకు చెందిన పార్టీ జెడ్పిటిసిలు ఎంపీపీలు ఎంపీటీసీలు, నాయకులు, సచివాలయం కన్వీనర్లు గృహసారథులు పాల్గొన్నారు.

## కాఫీ రైతుల కష్టాన్ని దోచుకోవద్దు

### 60 కోట్లు బకాయి వెంటనే చెల్లించాలి: కాఫీ రైతు సంఘం



పాడేరు, ఫిబ్రవరి16, ప్రభాతవార్త

పాడేరు ఐటీడీఏ చెల్లించవలసిన కాఫీ బకాయిలను వెంటనే చెల్లించాలని గురువారం గుత్తులపుట్టు వారపుసంతలో కాఫీ రైతు సంఘం ప్రచారం చేపట్టింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గిరిజన కాఫీ రైతు సంఘం నాయకులు పాలికి లక్కు మాట్లాడుతూ ఈ నెల 17న జరగ బోయే ఆంధ్రప్రదేశ్ గిరిజన కాఫీ రైతు సంఘం మహా ధర్నాకు వేలాది మంది తరలిరావాలని గుత్తులు పుట్టు సంతబైల్లో సంతకు వచ్చిన కాఫీ రైతులందరికీ తెలియజేశారు. 2018 నుండి 2023 వరకు చెల్లించవలసిన బకాయిలు 60 కోట్లు వరకు ఉన్నాయని వాటిని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తు న్నామన్నారు. గతంలో 526 కోట్లతో కాఫీ ప్రాజెక్టు ఐదు సంవత్సరాలకు కొనసాగించి ఏవైతే బిల్లులు చెల్లించాలో వాటిని చెల్లించకుండా నిధులు లేవు అని ప్రభుత్వం చెప్పటం కాఫీ రైతుల కష్టాన్ని మింగేటమేనని, కొత్త ప్రాజెక్టుని 920 కోట్ల తో ప్రణాళిక తయారుచేసి రాబోయే ఐదు సంవత్సరాలకి కాఫీ ప్రాజెక్టును కొనసాగించడాన్ని కాఫీ రైతులందరూ స్వాగతిస్తున్నామని కానీ కాఫీ రైతులకు ఉపయోగపడే టాస్కులను, పనులను గుర్తించి రైతు కాఫీ తోటలను కాపాడే విధంగా, ఉపయోగపడే విధంగా ప్రణాళిక ఉండాలని కాఫీ రైతు సంఘం కోరు తుందన్నారు. రైతులకు బ్యాంకు నుండి రుణాలు ఇవ్వాలని సబ్సిడీ కింద ఇనుప కంచె ఇవ్వాలని, కాఫీ, మిరియాలను ప్రభుత్వమే కొనాలని, తోటలకు ఇన్సూరెన్స్ కల్పించాలన్న డిమాండ్స్‌తో చేస్తున్న ధర్నాకు రైతు సోదరులు అందరూ కదిలి రావాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన కాఫీ రైతు సంఘం కోరుతుందని తెలిపారు. గిరిజన సంఘం పాడేరు మండల అధ్యక్షులు సోమేలి చిట్టిబాబు, దురు బుజ్జన్న, కాఫీ రైతులు గెమ్మిలి నానాజీ, కుర్ర మోహన్ బాబు, మత్స్యరాజు అలాగే సంతకు వచ్చిన రైతులు పాల్గొన్నారు.

## గోపాలరావు కుటుంబాన్ని ఆదుకున్న తోటి ఉద్యోగులు, అల్లూరి జిల్లా కలెక్టర్




పాడేరు, ఫిబ్రవరి16,ప్రభాతవార్త

అల్లూరి జిల్లా పెదబయలు మండలం కిముడు పల్లి ఆరోగ్య ఉప కేంద్రంలో పనిచేస్తున్న కాంట్రాక్టు పారామెడికల్ హెల్త్ అసిస్టెంట్ కోడా గోపాల్‌రావు ఈ నెల 7న ఆకస్మాత్తుగా మరణించారు. దీంతో గోపాలరావు కుటుంబం ఆర్థిక పరిస్థితిని దీనవస్థను గమనించిన యూనియన్ నాయకులు శెట్టి నాగ రాజు, లక్ష్మణ్‌రావు వాట్సాప్ ద్వారా తోటి మిత్రులకు సమాచారం ఇవ్వడంతో సుమారుగా రూ.76,504 వేలను తోటి ఉద్యోగ మిత్రులు, దాతల ద్వారా సేకరించి గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు పి.అప్పల నర్స ఆధ్వర్యంలో అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ చేతుల మీదుగా గోపాలరావు కుటుంబానికి అందించారు. గిరిజన సంఘం నాయకులు అప్పల నరసయ్య, పాలికి లక్కు గోపాలరావు కుటుంబం దీన పరిస్థితిని పూర్తిగా వివరించి చెప్పడం జరిగిందని గోపాలరావు కుటుంబ దీన పరిస్థితిని గమ నించిన జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ వెంటనే స్పందించి రూ.50 వేలు ఆర్థిక సహాయాన్ని అందిస్తూ కొద్దిరోజుల కాలంలోనే తాత్కాలిక ఉద్యోగం ఎక్కడైనా ఇప్పించే ఏర్పాటు చేస్తానని లేదా రెండు లక్షల నుండి 5 లక్షల వరకు బ్యాంకు ద్వారా రుణం ఇప్పిస్తానని దాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు శెట్టి నాగ రాజు మాట్లాడుతూ కేవలం వాట్సాప్ మెసేజ్ ద్వారా స్పందించి గోపాల్‌రావు కుటుంబానికి సహాయం అందించిన హెల్త్ అసిస్టెంట్ మిత్రులకు, దాతలకు విలేకరులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నామని అలాగే అప్పటికప్పుడు స్పందించి ఆమెకు ఆర్థికంగా ఉద్యోగ భద్రత పరంగా స్పందించిన జిల్లా కలెక్టర్ సమిత్‌కుమార్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నామని ఆయన తెలిపారు. అన్ని విధాలుగా సహాయం చేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని గోపాలరావు సతీమణి లక్ష్మీ తెలిపారు. నాయకులు శెట్టి నాగరాజు, లక్ష్మణరావు, గిరిజన సంఘం నాయకులు అప్పలనరస, పాలికి లక్కు పాల్గొన్నారు.

## వెలుగు సిబ్బంది పనితీరు మెరుగుపడాలి : ఐటిడిఏ పిఓ రోణంకి గోపాలకృష్ణ

పాడేరు ఫిబ్రవరి 16 ప్రభాతవార్త



స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేయాలని ఐటిడిఏ పిఓ రోణంకి గోపాలకృష్ణ ఆదేశించారు. వెలుగు అధికారులు, సిబ్బంది పనితీరు మెరుగుపరుచుకోవాలని స్పష్టం చేశారు. స్వయం సహాయక సంఘాలు ఏర్పాటులో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించనని హెచ్చరించారు. స్థానిక కాఫీ హౌస్ సమావేశ మందిరంలో 11 మండలాల వెలుగు క్షేత్ర స్థాయి అధికారులు, సిబ్బందితో గురువారం సమావేశం నిర్వహించారు. కొత్త సంఘాలు ఏర్పాటు, స్వయం సహాయ సంఘాల గ్రేడ్లు, బుక్ కీపింగ్, బ్యాంకు లింకేజీ, రైతు ఉత్పత్తి దారుల సంఘాల పనితీరు, విడివికెల నిర్వహణ, స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న ఉత్పత్తులపై మండలాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటిడిఏ పరిధిలో కొత్తగా 1100 స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా నిర్దేశిస్తే 467 ఏర్పాటు చేశారన్నారు. మిగిలినవి 633 సంఘాలను ఈనెలాఖరు నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. వెలుగు క్షేత్ర స్థాయి సిబ్బంది పనితీరు మెరుగు పరుచుకోవాలన్నారు. ఎన్ని సంఘాలున్నాయి? ఎన్ని సంఘాలకు బ్యాంకు లింకేజీ ఇచ్చారు? అంటూ వెలుగు సిబ్బందిని ప్రశ్నించారు. ప్రతీ సంఘానికి బ్యాంకు లింకేజీ అందించాలని చెప్పారు. మంజూరు చేసిన విడివికెలను ప్రారంభించాలని సూచించారు. ఇంకా యంత్ర పరికరాలు అవసరం ఉంటే మంజూరు చేస్తామని అన్నారు. జి.మాడుగుల, జి.కె.వీధి మండలాల్లో నిర్మిస్తున్న ఎకోపల్పింగ్ యూనిట్‌లో మహిళా సంఘాలు భాగస్వామ్యం కావాలన్నారు. వెలుగు ఎపిడి మురళి, ఎల్‌డిఎం రవి తేజు, పిఎంయు ప్రోగాం అధికారులు ప్రేమ్‌కుమార్, అంజనా, ఆర్.రాంగోపాల్, పి.మల్లి ఖార్జున జిసిసి డిఎ కె.పార్వతమ్మ, 11 మండలాల ఎసిలు, డిపిఎంలు, ఎపిఎంలు, ఎసిలు, ఎఫ్‌పిఓలు పాల్గొన్నారు.

## ప్రారంభమైన శివరాత్రి మహోత్సవాలు




చోడవరం ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

చోడవరంలో వేంచేసియున్న స్వయంభూ శ్రీ గౌరీశ్వర స్వామి వార్షిక కళ్యాణ మహోత్సవం లో భాగంగా గురువారం 6గం.కు దేవస్థానం చైర్మన్ దంపతులు, ధర్మకర్తలు మండా శ్రీరామూర్తి అత్తిలి జగన్ కుంబేరు కన్నమ్మ లకుందాసు సూర్యకుమారి బంగారు లక్ష్మీ శ్రీనుచే విఘ్నేశ్వర పూజ పుణ్యాహావాచనం సంప్రోక్షణ జరిగింది. అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ ఏరువాక సత్యారావు దంపతులచే మహన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు. తదుపరి గుంటూరు పేర్రాజు దంపతులచే రుద్ర హోమం నిర్వహించారు. దేవా దాయ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 21 వరకు స్వామివారి సన్నిధిలో మహాశివరాత్రి ఉత్సవాలు స్వామివారి కల్యాణోత్సవం నిర్వహిస్తారని జయప్రదం చేయాలని కోరారు.

## 57 రోజుల కార్యచరణ ప్రణాళికా పక్కాగా అమలు

### ఐటిడిఏ పిఓ రోణంకి గోపాలకృష్ణ ఆదేశం



పాడేరు ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

పది విద్యార్థుల యాభై ఏడు రోజుల కార్యాచరణ ప్రణాళిక పక్కాగా అమలు చేయాలని ఐటిడిఏ పిఓ రోణంకి గోపాలకృష్ణ ఆదేశించారు. పది పరీక్షల్లో ఉత్తీర్ణతా శాతం పెంచడానికి తగిన శిక్షణ అందించాలన్నారు. సహాయ గిరిజన సంక్షేమాధికారులు, మండల విద్యాశాఖాధికారులు, 11 మండలాల ఆశ్రమ పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో గురువారం ఐటిడిఏ సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది విద్యార్థులకు ఉపయోగపడే విధంగా మాదిరి ప్రశ్నాపత్రాలు తయారు చేయడం జరిగిందని ప్రతీ రోజు టెస్టులు నిర్వహించాలని చెప్పారు. పరీక్షా పత్రాలను మ్యూల్యాంకన చేసి విద్యార్థుల సామర్థ్యాలు గుర్తించి తగిన విధంగా శిక్షణ అందించాలన్నారు. ఏప్రిల్ మూడవ తేదీ నుండి పదవ తరగతి పరీక్షలు జరుగుతాయన్నారు. పాడేరు డివిజన్ పరిధిలో 39 పది పరీక్షా కేంద్రాలలో 153 పాఠశాలల విద్యార్థులు పదప తరగతి పరీక్షలు రాస్తారన్నారు. మాల్ ప్రాక్టీస్‌కు అవకాశం లేకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పది పరీక్షా కేంద్రాలు ఉన్న పాఠశాలల్లో మన బడి నాడు నేడు పనులు త్వరతగతిన పూర్తి చేసి విద్యార్థులకు తగిన విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. పది సిలబస్ పూర్తి చేయాలన్నారు. 331 శాతం మంది ఉపాధ్యాయులు ముఖ హాజరు వేయడం లేదని అన్నారు. గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ.కొండలరావు, డి.ఇ.ఓ డా.పి.రమేష్, ఎటిడబ్యూఓలు ఎల్.రజని, మల్లిఖార్జునరావు, కాంతికుమార్, ఎం.ఇ.ఓలు, 11 మండలాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## గ్రామ స్థాయిలో ఆర్థిక సమలీకృత కార్యక్రమాలపై అవగాహన కల్పించండి

### : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

పాడేరు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా యాస్పిరేషన్ జిల్లాగా ఎంపికైనందున గ్రామ స్థాయిలో ఆర్థిక, డిజిటల్ కార్యక్రమాలపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. గురువారం తన ఛాంబర్ నుండి జిల్లాలోని ఎంపిడిఒలు, వెలుగు అధికారులు, బ్యాంకు మేనేజర్లు, కంట్రోలర్ల తో నిర్వహించిన జూమ్ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ చాలా గ్రామాలలో ప్రజలకు బ్యాంకు ఖాతాలు లేనందున వారిచే బ్యాంకు ఖాతాలు ప్రారంభింప చేయాలని వారిని డిజిటల్ అక్షరాస్యులుగా తీర్చిదిద్ది, వారికి జీవనోపాధికి అవసరమైన రుణాలు మంజూరు చేయాలని సూచించారు. భారత ప్రభుత్వ ఆర్థిక శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 15 నుండి ఆగస్టు 15 వరకు ప్రత్యేకంగా జరుగు ఈ కార్యక్రమంపై గ్రామాలలో అవగాహన కల్పించాలన్నారు. బ్యాంకర్లు ఎంపిడిఓ, వెలుగు అధికారులతో సమావేశమై వారి సహకారంతో వివిధ పథకాలలో లబ్ధిదారులను నమోదు చేయాలన్నారు. ముఖ్యంగా పిఎం జీవన్ జ్యోతి బీమ యోజన, పిఎం సురక్షా భీమ యోజన, అటల్ పెన్షన్ యోజన, కిసాన్ క్రెడిట్ కార్డ్, ముద్ర యోజన తదితర పథకాలపై అవగాహన కల్పించాలని, ఖాతాలు ప్రారంభించి ఆయా పథకాలలో నమోదు చేయాలని కలక్టర్ ఆదేశించారు. గ్రామాల వారీగా, బ్యాంకుల వారీగా ముందస్తు షెడ్యూల్ తయారుచేసి షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. జిల్లా లీడ్ మేనేజర్ రవి తేజ, మండలాల నుండి బ్యాంక్ మేనేజర్లు, కంట్రోలర్లు, ఎంపిడిఒలు, వెలుగు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గుత్తులపుట్టు గ్రామంలో ఫ్యామిలీ ఫిజిషియన్ ప్రోగ్రామ్

పాడేరు, ఫిబ్రవరి16, ప్రభాతవార్త



పాడేరు డివిజన్, మినుములూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి గుత్తుల పుట్టు గ్రామంలో ఫ్యామిలీ ఫిజిషియన్ ప్రోగ్రామ్ ద్వారా నిర్వహించిన వైద్య శిబిరాన్ని పరిశీలించడం జరిగిందని పాడేరు అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.కే.లీలాప్రసాద్ తెలియజేశారు. ఫ్యామిలీ ఫిజిషియన్ ప్రోగ్రామ్ ద్వారా వైద్య శిబిరాలు నిర్వహించిన్నపుడు గ్రామ పరిధిలోని గర్భిణులు, అనారోగ్యంతో బాధపడుతున్న రోగులు దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు ఈ వైద్యసేవలను వినియోగించుకోవాలని సూచించారు. గుత్తులపుట్టు గ్రామంలోని వై.ఎస్.ఆర్ విలేజ్ హెల్త్‌క్లినిక్‌ను సందర్శించడం జరిగిందని వై.ఎస్.ఆర్ విలేజ్ హెల్త్‌క్లినిక్‌లో రోగులకు, గర్భిణులకు, శిశువులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. కాన్పునకు సిద్ధంగా ఉన్న గర్భిణులను బర్త్ వెయిటింగ్ హోమ్‌లలో చేర్పించి ప్రభుత్వ ఆసుపత్రిలో సుఖప్రసవాలు జరుగునట్లు చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. తల్లిపాల ప్రాముఖ్యత గూర్చి, తల్లి పాలు పట్టే విధానం గూర్చి, వ్యాక్సినేషన్ల గూర్చి అవగాహన కల్పించారు. మాతృ, శిశు మరణాల నివారణకై వైద్య ఆరోగ్య శాఖ, అంగన్వాడీ ద్వారా తీసుకోవలసిన చర్యలను వివరించారు. వై.ఎస్.ఆర్ విల్లెజ్ హెల్త్ క్లినిక్ గుత్తులపుట్టులో వ్యాధుల నిర్ధారణ కొరకు జరిపే 14 రకాల పరీక్షలు, కన్ను, ముక్కు, చెవి, మానసిక వ్యాధులు, కాలినపుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, గాయాలు, అత్యవసర వైద్య చికిత్సలు, బి.పి, షుగర్ టి.బి, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల పర్యవేక్షణ, చికిత్సలు మున్నగు వాటిపై ఎం.ఎల్.హెచ్.పిని అడిగి తెలుసుకున్నారు. అందుబాటులో ఉన్న మందులను పరిశీలించారు. అనంతరం లోచలిపుట్టు ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల (బాలురు-1)ను సందర్శించారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు జిల్లా ఆసుపత్రి వైద్యాధికారులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మినుములూరు సిబ్బందితో ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని మొత్తం 458 మంది విద్యార్థులకు గాను 452 మందికి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని వీరిలో రక్తహీనత, చర్మ వ్యాధులు, దగ్గు, జలుబు, తక్కువబరువు, కంటి చూపు, చెవి, దంత సమస్యలు మున్నగు వ్యాధులతో బాధపడుతున్న 56 మందికి పరీక్షించి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగిందని 5 మంది విద్యార్థులకు ఇతర పరీక్షల కొరకు జిల్లా ఆసుపత్రి పాడేరులో తరలించి తదుపరి పరీక్షలు చేయనున్నట్లు తెలిపారు. అత్యవసర వైద్యం అవసరమైన వారిని గుర్తించి జిల్లా ఆసుపత్రి పాడేరులో తరలించి మెరుగైన వైద్యం అందించాలని వైద్యాధికారులకు ఆదేశించారు. అనుమానిత 4 సికిల్ సెల్ అనీమియా కేసులను గుర్తించి తదుపరి పరీక్షల కొరకు జిల్లా ఆసుపత్రి పాడేరు తరలించి నిర్ధారణ పరిక్షలు జరిపించి తదుపరి చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాలలో చదువుచున్న విద్యార్థులకు అందిస్తున్న పౌష్టికాహారంను పరిశీలించారు. కిచెన్, సిక్‌రూమ్‌ను పరిశీలించారు. వేసివి కాలం ప్రారంభం అగుచున్నందున నీటి ద్వార సంక్రమించు వ్యాధులు అనగా డయేరియా, డిసెంట్రీ, టైఫాయిడ్, కామెర్లు మున్నగు వ్యాధులు ప్రభలే అవకాసం ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలని, నిలువ ఉంచిన ఆహార పదార్థాలు తినరాదని, వేడిగా ఉన్నప్పుడే ఆహారం భుజించాలని తెలియజేశారు. పరిశుభ్రమైన కాచి చల్లార్చిన నీటిని మాత్రమే త్రాగాలని విద్యార్థులకు త్రాగేనీటి గూర్చి, అంటువ్యాధుల గూర్చి, పరిసరాల పరిశుభ్రత గూర్చి ఆరోగ్య విద్యను బోధించారు. ఈ శిబిరానికి జిల్లా లెప్రసి, ఎయిడ్స్, టి.బి అధికారి డా.టి.విశ్వేశ్వరరావు, జిల్లా ఆసుపత్రి పాడేరు వైద్యాధికారి డా.కె.బాబ్జి, ఫిజియోథెరిపిస్టు డా.మౌనిక, పాడేరు ఎపిడమిక్ సెల్ ఆరోగ్య విస్తరణ అధికారి గుల్లేలి సింహాద్రి పాడేరు పి.ఓ డి.టి.టి కార్యాలయ ఆరోగ్య విస్తరణ అధికారి బి.లక్ష్మణ్, ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ (బాలురు) పాఠశాల లోచలిపుట్టు ఉపాధ్యాయులు, జిల్లా ఆసుపత్రి పాడేరు ఇతర టెక్నిషియన్లు, పి.హెచ్.సి సిబ్బంది సి.హెచ్.ఓ అన్నపూర్ణ, బి.ఎలిషారావు, ఇతర ఆరోగ్య సిబ్బంది, 104 సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్తంభం పడి విద్యార్థి దుర్మరణం సంఘటనలో ముగ్గురిపై చర్యలు

పాడేరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

హుకుంపేట మండలం తాడిపుట్టు పంచాయితీ ఉగ్రాడ బోడ్డాపుట్టు ప్రాథమిక పాటశాలలో విద్యుత్ స్తంబం పడి విద్యార్థి మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్న జిల్లా కలక్టర్ సుమిత్ కుమార్ అందుకు బాధ్యులను చేస్తూ ముగ్గురు సిబ్బందిపై చర్యలు తీసుకున్నారు. హుకుంపేట మండల విద్యాశాఖాధికారి ఎస్.రామచంద్రరావు, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు జంప రంగి ప్రసాద్, తాడిపుట్టు సచివాలయం ఇంజనీరింగ్ సహాయకులు కె.శ్రీలక్ష్మిలను సస్పెండ్ చేస్తూ కలక్టర్ ఉత్తర్వులు జారీ చేశారని ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి రోణంకి గోపాలకృష్ణ తెలిపారు.

## వైభవంగా శ్రీ సుబ్రహ్మణ్యం స్వామి, అయ్యప్పస్వామి విగ్రహాల ప్రతిష్ట

### ఘనంగా శివపార్వతుల కళ్యాణం, సారె ఉరేగింపు





పాడేరు,ఫిబ్రవరి16,ప్రభాతవార్త

పట్టణంలోని ఉమా నీలకంఠేశ్వర స్వామి వారి ఆలయంలో గురువారం మహాశివరాత్రి మహోత్సవాలు ప్రారంభమయ్యాయి. శివపార్వతుల కళ్యాణం నిర్వహించేందుకు భక్తులు ఉదయాన్నే పూజా సామాగ్రితో సిద్ధమై ఆలయానికి తరలివచ్చారు. నూతన వస్త్రాలతో శివపార్వతులను అలంకరించి పూజలు జరిపి కళ్యాణ మహోత్సవాన్ని కనుల పండుగ నిర్వహించారు. మోదకొండమ్మ అమ్మవారి ఆలయం తరపు నుంచి స్వామివారికి పట్టు వస్త్రాలను ఆలయ కమిటీ చైర్‌పర్సన్ శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ మెంబర్ తమర్బ నర్సింగ్‌రావు దంపతులతో పాటు భక్తులు మేళ తాళాలతో ఊరేగింపుగా తీసుకువచ్చి స్వామివారికి సమర్పించారు. అలాగే పద్మశాలి, కాపు, సంక్షేమ సంఘాలు, వాసవి క్లబ్ సభ్యులు పలువురు భక్తులు స్వామివారికి సారే ఊరేగింపుగా తెచ్చి సమర్పించారు. ఉమా నీలకంఠేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో భక్తులు స్వామి వారి భక్తులు శ్రీకాకుళం జిల్లా తాడివాడ గ్రామానికి చెందిన బమ్మిడి ఆనంద్‌రావు నాగావళి దంపతులు, కర్రీ రామారావు అమరావతి దంపతులు, పాడేరుకు చెందిన సాధనాల గోపినాయుడు ఈశ్వరమ్మ దంపతులు, చిత్తలూరు శ్రీనివాసరావు సీతారత్నం దంపతులు, కొట్టగుల్లి సింహాచలం నాయుడు రమాదేవి దంపతుల ఆర్థిక సహకారంతో ఆలయ ప్రాంగణంలో నూతనంగా నెలకొల్పిన సుబ్రహ్మణ్యం స్వామి వారి నిలువెత్తు విగ్రహం అయ్యప్ప స్వామి వారి విగ్రహాలను దంపతులు విగ్రహ దాతల సమక్షంలో ఆవిష్కరణ చేశారు. ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమం వేద పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ద కొట్టగుల్లి సుబ్బారావు, ఉప సర్పంచ్ బూరెడ్డి రామునాయుడు, పేరూరి రామకృష్ణ, కె.రమేష్ నాయుడు, ఆధ్యాత్మిక సేవా బృందం సభ్యులు ఆలయ కమిటీ సభ్యులు ఉప్పల వెంకటరత్నం, కొట్టగుల్లి రామారావు, పోతురాజు, సత్యవరపు సోమరాజు, రోబ్బి మధు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి రాక



విశాఖపట్నం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

విశాఖపట్నం, అనకాపల్లి, విజయనగరం జిల్లాల ఇంచార్జి, టీటీడీ చైర్మన్ వై.వి. సుబ్బారెడ్డి ఈనెల 17వ తేదీన విశాఖ నగరానికి రానున్న నేపథ్యంలో ఆయనకు ఘన స్వాగతం పలికేందుకు వైసీపీ శ్రేణులు హాజరు కానున్నారు. శుక్రవారం ఉదయం 9 గంటలకు విశాఖపట్నం విమానాశ్రయం చేసుకుంటారని తెలిపారు.

## మహాశివరాత్రి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

### కేంద్ర మాజీ మంత్రి డా.టి.సుబ్బరామిరెడ్డి



విశాఖపట్నం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

ప్రతి ఏటా మాదిరిగానే మహాశివరాత్రి ఉత్సవాలను విశాఖ బీచ్ తీరంలో వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని కేంద్ర మాజీమంత్రి డా.టి.సుబ్బరామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా జరిగే ఆధ్యాత్మిక కార్యక్రమానికి విశ్వగురు పీఠం పీఠధిపతి శ్రీ విశ్వయోగి విశ్వంజీ మహారాజ్, ముక్కామల పీఠాధిపతి శ్రధర్ స్వామి తిరుమల తిరుపతి దేవస్థానం మిగతా 5లో

## సీఎం జగన్‌కు దేశ వ్యాప్తంగా ప్రశంసలు

### ఎంపీ విజయసాయిరెడ్డి



విశాఖపట్నం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి డైనమిక్ నిర్ణయాలు పాలనాపరమైన సంస్కరణల కారణంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందనని రాష్ట్రాన్ని సందర్శించిన అనేక ఇతర రాష్ట్రాల ప్రముఖులుకూడా ఆయనపై ప్రశంసలు జల్లు కురిపిస్తున్నారని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి అన్నారు. సీఎం జగన్ సారథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంస్కరణలు పథకాలు నుంచి స్ఫూర్తి పొంది ఇతర రాష్ట్రాలోనూ ఆయా ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయని అన్నారు ట్విట్టర్ వేదికగా గురువారం ఆయన పలు అంశాలపై తనదైన శైలిలో స్పందించార ముఖ్యమంత్రి చిత్తశుద్ధి వల్లే కడప స్టీల్‌ప్లాంట్ కార్యరూపం దాల్చిందని రాష్ట్రంలో స్పీడ్ గ్రోత్ సాధ్యపడుతోందని రాష్ట్ర సమగ్రాభివృద్ధిపై ఆయన స్పష్టమైన విధానంతో ముందుకు దూసుకుపోతున్నారని జెఎస్ డబ్ల్యూ గ్రూప్ చైర్మన్ సజ్జన్ జిందాల్ కొనియాడిన విషయాన్ని గుర్తచేశారు.

**పోలవరం దిగువ కాపర్ డ్యాం పనులు పూర్తి :** పోలవరం దిగువ కాపర్ డ్యాం పనులు విజయవంతంగా పూర్తయ్యామని దీంతో గోదావరి ఎంత వరద వచ్చినా ఇక ప్రజలు నిశ్చింతగా ఉండోచ్చని విజయసాయిరెడ్డి తెలిపారు. దిగువ కాపర్ డ్యాం పనులు పూర్తవడంతో మిగతా 5లో

## గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సదస్సుతో రాష్ట్ర భవిష్యత్‌కు బంగారు బాట

### -గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ విశాఖనగరం-గ్లోబల్ టెక్ సమ్మిట్లో మంత్రి అమర్నాథ్ వెల్లడి








విశాఖపట్నం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

విశాఖలో వచ్చేనెల 3, 4, తేదీలలో జరగనున్న గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సదస్సు రాష్ట్ర భవిష్యత్తుకు బంగారు బాట వేయనుందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ చెప్పారు. పల్సస్ సంస్థ రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి దేశంలోని పలు ప్రధాన నగరాలలో గ్లోబల్ టెక్ సమ్మిట్లు నిర్వహిస్తూ వస్తోంది ఇందులో భాగంగా విశాఖ నగరంలో రెండు రోజులు పాటు నిర్వహిస్తునున్న గ్లోబల్ టెక్ సమ్మిట్ స్థానిక వి ఎం ఆర్ డి ఏ చిల్డ్రన్ ఎరీనాలో గురువారం ప్రారంబమైంది ఈ సదస్సుకు సుమారు వందల మందికి పైగా ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సదస్సులో మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ దేవ విదేశాల్లోని దిగ్గజ ఐటి కంపెనీలు ఆంధ్రప్రదేశ్ మరీ ముఖ్యంగా విశాఖలో తమ కార్యకలాపాలు ప్రారంభించేందుకు ఆసక్తి చూపుతున్నాయని అన్నారు. సమీప భవిష్యత్తులో విశాఖ నగరం ఐటీ గమ్యస్థానం కాబోతుందని మంత్రి అమర్నాథ్ చెప్పారు. కాస్మోపలిటన్ సిటీగా పేరొందిన విశాఖ నగరంలో ఐటీతోపాటు ఇతర పరిశ్రమల స్థాపించేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు పుష్కలంగా ఉన్నాయని ఆయన చెప్పారు. ఈ ప్రాంతంలో ఐటీ విభాగంలో శిక్షణ పొందిన యువకులు కూడా పుష్కలంగా ఉన్నారని ఆయన చెప్పారు. ఇప్పటికే పలు ఐటీ కంపెనీలు విశాఖలో కార్యకలాపాలు నిర్వహిస్తుండగా వచ్చే రెండు నెలల్లో ఇన్ఫోసిస్ వంటి కంపెనీలు ఇక్కడ నుంచి విధులు నిర్వహించే అవకాశం మిగతా 5లో

## విశాఖ కేజీహెచ్ వైద్య సిబ్బంది నిర్వాకం

### అంబులెన్స్ ఇవ్వకపోవడంతో 120 కి.మీ బిడ్డ మృతదేహంతో స్కూటీపై ప్రయాణం -ప్రాధేయ పడినా కనికరించని కేజీహెచ్ వైద్య సిబ్బంది




ముంచంగిపుట్టు/ జ్ఞానాపురం/ విశాఖ క్రైం, ప్రభాతవార్త

విశాఖ కేజీహెచ్ వైద్య సిబ్బంది నిర్వాకంతో 120 కి.మీ పసిబిడ్డ మృతదేహంతో స్కూటీపై ప్రయాణించిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. మృతి చెందిన పసిబిడ్డ తల్లిదండ్రులు చెండా మత్స్యరాజు, మహేశ్వరి అందించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ముంచంగిపుట్టు మిగతా 5లో

### కేజీహెచ్ నుంచి శిశువు మృతదేహాన్ని స్కూటర్‌పై తీసుకెళ్లిన ఘటనపై వాస్తవాలు

ముంచంగిపుట్టు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

కేజీహెచ్ నందు మరణించిన శిశువు మృతదేహాన్ని అంబులెన్స్ సమకూర్చలేదన్న ఆరోపణ పూర్తిగా అవాస్తవమని కింగ్ జార్జి ఆసుపత్రి సూపరింటెండెంట్ అన్నారు. కేజీహెచ్ లో ఎవరైనా మరణించిన పిదప మరణానంతరం అప్పగింత ప్రక్రియ సుమారు అర్ధగంట సమయం పడుతుందని ఈ క్రమంలో ఉదయం 7.05ని.లకు శిశువు చనిపోతే 8.30గం.కు అప్పగింత కార్యక్రమం ముగిసిందని మిగతా 5లో

## నగర పరిశుభ్రతకు సహకరించండి

### - వ్యాపార ప్రకటనలు గోడలపై అతికిస్తే చర్యలు తప్పవు : నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి


5లో

## రక్తదానంతో ప్రాణదాతలుగా నిలవండి

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్


10లో

## శాసన మండలి ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించుకొనేలా పగడ్బందీ చర్యలు

### జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున


11లో




## ఆల్‌ఇండియా ఇంటర్ యూనివర్సిటీకి స్కేటింగ్ పురుషుల మహిళల పోటీలు

### -ముఖ్యఅతిధిగా ఏయూ వీసీ ప్రసాదరెడ్డి-క్రీడల్లో పాల్గొనే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహం చాలా గొప్పది




విశాఖపట్నం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

ఏయూ వేదికగా ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ స్కేటింగ్ పోటీలు శివాజి పార్క్ రింక్‌లో గురువారం ఉదయం జరిగాయి. ఈ పోటీలను ఏయూ వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం వివిధ యూనివర్సిటీలు నుంచి వచ్చిన క్రీడాకారులు, టీమ్ మేనేజర్లు కోచ్‌లు దగ్గరికి వెళ్ళి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముందుకు వివిధ యూనివర్సిటీ లు నుంచి మిగతా 5లో

## నియోజకవర్గం క్రియాశీలక సభ్యత్వం వాలంటీర్ల సమావేశం



విశాఖపట్నం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

అనకాపల్లి జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి నియోజకవర్గం క్రియశీలక సభ్యత్వం వాలంటీర్ల సమావేశం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి నియోజకవర్గం ఇంచార్జి పరుచూరి భాస్కరరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 28నాటికి ఉత్తరాంధ్రలో అత్యధిక సభ్యత్వాలు చేయాలని వాలంటీర్లను కోరారు. ఈ నేపథ్యంలో ఆయన జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీని మరింత పటిష్టంగా చేయాలని కోరారు.

## గ్లోబల్ టెక్ససమ్మిట్ ఏపీ ప్రగతికి ఉపయోగపడుతుంది

### ఓత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా తయారువుతారు -వివిధ దేశాల నుంచి విదేశియులు హాజరు



విశాఖపట్నం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

మన దేశానికి వున్నటువంటి యూత్ ఫవర్ అని ఏయూ వీసీ పివిజిడి ప్రసాదరెడ్డి అన్నారు. యూత్ గతంలో హైయిర్ ఎడ్యుకేషన్ కోసం వెల్లటం అన్నాది ఉపాధి కోసం ఎదురుచ ాసేవారని మనికి తెలిసి మోడల్స్‌ని చూసాము. కాని ఇప్పుడు కొత్త జనరేషన్ స్టార్ట అయ్యిందన్నారు. కాని ఈ రోజు యుత్ వారే ఎంప్లాయ్ మెంట్ ఇచ్చే న్యూ జనరేషన్ మొదలైందని తెలిపారు. ఈ సమ్మిట్ లు నిర్వహిండం వల్ల విద్యుర్ధులను భాగస్వాములను చేయాల్సిన అవసరం వుందన్నారు. టెక్స్ సమ్మిట్ వలన వారికి అవగాహన మిగతా 5లో

## ట్రాలీపై గ్యాంట్రీ బోటు... తప్పిన ప్రమాదం

### శ్రమించిన హైవే సిబ్బంది



నక్కపల్లి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

జాతీయ రహదారిపై ఒక గ్యాంట్రీ బోటు భారీ ట్రాలీపై ఉన్న దృశ్యాన్ని చూపిన ప్రతీ ఒక్కరూ ఆశ్చర్యానికి లోనయ్యారు. విశాఖ నుంచి నక్కపల్లి మీదుగా ముంబాయి వెళుతున్న గ్యాంట్రీ బోటు భారీ ట్రాలీపై అమర్చి తీసుకువెళుతుండగా రహదారిపై అతిభారీ ఎత్తున ఉండడంతో వెనుకన వస్తున్న వాహనాలు పెద్ద ఎత్తున నిలిచిపోతున్నాయి. ఊరు దాటిన తరువాత ప్రక్కకు మళ్ళించడంలో వాహనాలకు అవకాశం దొరుకుతుంది. అనేపద్యంలో ట్రాలీపై ఉన్న గ్యాంట్రీ బోటు కాగిత వద్దకు వచ్చే సరికి టోల్ ప్లాజా ఏర్పాటు చేసిన 16.5 మీటర్ల ఎత్తు గల భారీ బోర్డున తాకింది అంతే ఈ ట్రాలీ వెళ్లేందుకు అవకాశం లేకుండా పోయింది. అంతే భారీగా ఉన్న జాతీయ రహదారి క్రేన్‌ను ఢీకొట్టింది. అంతే ఒక్కసారిగా అటు హైవే మెంటినెన్స్ సిబ్బంది, నేషనల్ హైవే పోలీసులు అప్రమత్తమయ్యారు. హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని రెండు క్రేన్‌లు మిగతా 5లో

## శివరాత్రి మహోత్సవానికి ముస్తాబైన పంచారామాలు



క్షీరారామం, పాలకొల్లు

ఆంధ్రప్రదేశ్‌లో 5 శివక్షేత్రాలు పంచారామాలుగా పేరుపొందాయి. సుబ్రమ్మణ్యస్వామి తారకాసురుని సంహరించినప్పుడు ఆ రాక్షసుని గొంతులోని శివలింగం ముక్కలై 5 ప్రదేశాల్లో పడిందని, ఆ 5 క్షేత్రాలే పంచారామాలని కథనం. అవి కోనసీమ జిల్లాలోని ద్రాక్షారామం, కాకినాడ జిల్లాలోని కుమారరామం, పశ్చిమ గోదావరి జిల్లాలోని క్షీరారామం, భీమారామం, పల్నాడు జిల్లాలోని అమరారామం.



భీమారామం, భీమవరం



కుమరాభీమారామం, సామర్ల కోట



భీమేశ్వరాలయం, ద్రాక్షారామం


5లో

## జీవిఎంసి కమిషనర్‌తో మారథాన్ సమావేశం



11లో

## ఘనంగా శ్రీఆంజనేయస్వామి వారి తీర్థం



కశింకోట, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

మండలంలోని జి.భీమవరం గ్రామంలో శ్రీఆంజనేయస్వామివారి తీర్థ మహోత్సవం గురువారం ఘనంగా జరిగింది. స్వామివారి ఆలయంలో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం భారీఎత్తున అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ హనుమంతు వెంకట్, మాజీ సర్పంచ్ పచ్చికూర విజయ్,కరణం లోవరాజు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సచివాలయ సిబ్బందితో ఎంపిడిఓ సమీక్ష




కశింకోట, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

మండలంలోని ఎస్సీ పాలెం, జడ్.తుని గ్రామాలను కశింకోట ఎంపిడిఓ కొంకి అప్పారావు సందర్శించారు. అనంతరం సచివాలయ సిబ్బంది, వాలంటీర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయుష్మాన్ భారత్ కార్డు, రిజిస్ట్రేషన్లు, ఎన్‌డిడిబి సర్వేలు గురించి సమీక్ష నిర్వహించారు.

## పివిటిజి అనే గిరిజన తెగవారి జీవన పరిస్థితులపై సర్వే చేసి వెంటనే ఇవ్వండి

### రాజవొమ్మంగి ఎంపిడిఓ కోసు బాపన్నదొర



రాజవొమ్మంగి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

కొండరెడ్డి (పివిటిజి) అనే గిరిజన తెగకు చెందిన వారి యొక్క అన్ని రకాల జీవనపరిస్థితులపై అన్ని శాఖల వారు సమగ్ర సర్వే చేసి రెండు రోజులు నివేదికను ఇవ్వాలని రాజవొమ్మంగి యంపిడిఓ కోసు బాపన్నదొర సూచించారు. గురువారం రాజవొమ్మంగి మండల పరిషత్ కార్యాలయంలో అన్ని శాఖలకు చెందిన మండలస్థాయి అధికారులతో సమావేశం జరిగింది. విద్య, వైద్యం, రహదారులు, విద్యుత్, తాగునీరు, గ్యాస్ సౌకర్యం, మరుగుదొడ్లు, ఇళ్లు, మహిళా సంఘాలు ప్రగతి, అంగన్‌వాడీ కేంద్రాలు సేవలు, భూములు, మత్స్యసంపద, పశుసంపద, టెలిఫోన్, మొబైల్ సౌకర్యాలు వంటి అన్ని అంశాలు ఆ గ్రామాల్లో ఉన్నాయా లేదా ఇంకా ఏమైనా సౌకర్యాలు కావాలని కోరుతున్నారన్న విషయాలను గ్రామాల్లో వెళ్ళి సమగ్రంగా సర్వే చేసిన పిదప నమోదు చేసి దానిని అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు వై.వి.సుబ్రమణ్యాచారి, యంపిడిఓ కోసు బాపన్నదొర, యంఈఓ కె.తాతబ్బాయిదొర, గిరిజన సంక్షేమశాఖ ఏఇ యార్ల వీరభద్రరావు, ఆర్‌డబ్ల్యుయస్ ఏఇ మణికంఠ, ఏపిఓ సురేష్‌కుమార్, ఏపియం ఆదినారాయణ, విద్యుత్ లైన్‌ఇన్స్‌పెక్టర్ వెంకట్రావు, పశువైద్యాధికారి డా.తరుణ్, జెడ్డంగి పిహెచ్‌సి డా.యామిని ప్రియదర్శిని, హెల్త్‌ఎడ్యుకేటర్ సుధాకర్, వీఆర్వోలు, సచివాలయ కార్యదర్శులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## కిర్రాబులో మహాశివరాత్రికి సిద్దమవుతున్న నీలకంఠేశ్వరస్వామి



రాజవొమ్మంగి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

ఈనెల 18 తేదీన జరిగే మహా శివరాత్రి సందర్భంగా రాజవొమ్మంగి మండలం కిర్రాబు పంచాయతీ కిర్రాబు, తాళ్ళపాలెం గ్రామాల మధ్య మదేరువాగు ఒడ్డున ఏడాది క్రితం నెలకొన్న నీలకంఠేశ్వరస్వామి ఆలయం వద్ద మహాశివరాత్రి సందర్భంగా ఐదురోజుల పాటు జరిగే పూజలకు సిద్దమవుతోంది. కిర్రాబు గ్రామపంచాయతీ సర్పంచ్ బొర్రా బుజ్జమ్మ ఆధ్వర్యంలో పంచాయతీలో అన్ని గ్రామాలవారు ఆలయానికి రంగులు వేసి సిద్దం చేస్తున్నారు. ఈకార్యక్రమంలో బొర్రా బుజ్జమ్మ, బొర్రా నరేంద్ర, కొట్టే పెద్దబ్బాయి, బచ్చల వెంకట్రావు, లోసుల రాజబాబు, పంచాయతీలో అన్ని గ్రామాలకు చెందినవారు ఉత్సవ పనుల ఏర్పాట్లలో నిమగ్నమైనారు.

## కాగితాలకే సరి.. ఇంకా గోడలకెక్కని 'అల్లూరి'

### ప్రభుత్వ కార్యాలయాల బోర్డులలో పేరుమార్చని 'జిల్లా'



కొయ్యూరు, ఫిబ్రవరి16, ప్రభాతవార్త

జిల్లాల పునర్విభజన పూర్తై ఏడాదికావస్తున్నా ఇంకా పలుప్రభుత్వ కార్యాలయాల బోర్డులలో జిల్లాపేరు మార్చుకునేందుకు అల్లూరి సీతారామ రాజుకు బదులుగా విశాఖపట్నం దర్శనమిస్తూండటంతో సామాన్యప్రజలు అయోమయానికి గురవుతున్నారు. సీఎంజగన్ తన ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీమేరకు గతేడాది రాష్ట్రంలోని 13 జిల్లాలను 26 జిల్లాలుగా మార్పుచేసిన విషయం విధితమే. ఈ జిల్లాల పునర్విభజనతో ప్రజలకు పాలన మరింత అందుబాటులోకి వచ్చింది. రెండు,మూడుశాఖలు మినహా మిగతా అని ప్రభుత్వ శాఖలు, అందరి అధికారులు నూతనజిల్లాల వారీగా విభజింపబడిన విషయం విధితమే. కేంద్రప్రభుత్వం కూడా సకాలంలోనే నూతనజిల్లాలను గుర్తించి, వాటికి ప్రత్యేకకోడ్ నెంబర్లను కూడా ప్రకటించింది. చివరికి ఆధార్ అప్‌డేట్‌లో కూడా నూతనజిల్లాలు ప్రత్యక్షమయ్యాయి. దీనితో కొంతమంది విశాఖపట్నంజిల్లా స్థానే అల్లూరిసీతారామరాజును ఆధార్‌కార్డుల్లో నమోదుచేసుకోవడం కూడా జరుగుతుంది. ఇలాజరుగుతున్నా కొంతమంది సామాన్యప్రజలు నూతనజిల్లాపై అయోమయానికి గురవుతున్నారు. సచివాలయాలు, మీసేవాకేంద్రాలకు ఇప్పటికూడా ఫారాలలో జిల్లా పేరును నింపడంలో తర్జనభర్జన పడుతున్నారు. దీనికి కారణం మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలపై ఉన్న బోర్డుల్లో ఇంకా జిల్లాపేరును అల్లూరి సీతా రామరాజు బదులుగా విశాఖపట్నం అని ఉండడమే. కావున ఉన్నతాధికారులు స్పందించి మండల, పంచాయతీకేంద్రాల్లోని ప్రభుత్వకార్యాలయాల నేమ్‌బోర్డుల్లో జిల్లాపేరు విధిగా మార్పుచేసేలా ఆదేశాలు జారీచేయాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## గిడుతూరు షిరిడిసాయి మందిరంలో వార్షికోత్సవ వేడుకలు



మాకవరపాలెం ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

మండలంలోని గిడుతూరు శ్రీశ్రీశిరిడి సాయి మందిర నిర్మాణంతోపాటు నూతన విగ్రహ ఆవిష్కరణ జరిగి 20సంవత్సరాలు పూర్తైనసందర్భంగా ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు. ప్రతి ఏడాది ఫిబ్రవరి 17తేదిన ఆలయ నిర్మాణ ప్రతిష్ఠా కార్యక్రమాలు చేపట్టడం ఆనవాయితీగా వస్తున్నట్లు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ వైసిపి సీనియర్ నాయకులు ముకల బాలకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గిడుతూరు గ్రామంలో వెంచేసిన శ్రీశిరిడి సాయినాధ్ ఆలయం నిర్మించి 20సంవత్సరాలు అయిన సందర్భంగా ప్రత్యేక హోమాలు పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఫిబ్రవరి 17 శుక్రవారం ఉదయం నుంచి వేద పండితుల సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు. శుక్రవారం ఉదయం 11గంటలకు ఆలయం ప్రాంగణంలో భారీ అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. మండలంలోని ప్రతి ఒక్కరూ వచ్చి షిరిడిసాయినాధుని దర్శించుకోవాలని బాలకృష్ణ స్వాగతిస్తున్నారు.

## ప్రమాదాలకు అడ్డాగా ఉన్న రత్నయ్యపేట సముద్రం జెట్టి

### మెరైన్ అధికారులు ఆదేశాలతో జెట్టీని కట్‌చేసిన పేచరీ యాజమాన్యం



పాయకరావుపేట, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

ప్రమాదాలకు అడ్డాగా మారిన రత్నయ్యపేటలో సముద్ర తీరంలో ఉన్న జెట్టీని మధ్యకు కట్‌చేసి ప్రమాదాల నివారణకు పేటపోలీసులు సిఐ అప్పలరాజు మెరైన్ అధికారులు నాది పరిశారు. వివరాలలోనికి వెళితే మండలంలోని రత్నయ్యపేట సముద్రతీరంలో సుమారు 20 ఏళ్ళక్రితం అప్పటిపేచరీ యాజమాన్యం సముద్రంలోనికి సుమారు 30 అడుగుల లోపలకు జెట్టీ నిర్మించారు. ఈ జెట్టీ నిర్మించి చాలాకాలం అవ్వడంతో శిథిలావస్థకు చేరుకుంది. ఇక్కడ బీచ్ కి వచ్చే పర్యాటకులు ఈ జెట్టీమీద అటూ ఇటూ తిరుగుతూ సెల్ఫీలతో సెల్ఫీలు తీసుకుంటూ చాలామంది సముద్రంలో పడి ప్రమాదం బారిన పడ్డారు. ఇందులో కొంతమంది ప్రాణాలతో బయటపడగా మరికొంతమంది ప్రాణాలు కోల్పోయారు. ఇటీవల ఇద్దరు వ్యక్తులు ఈ శిథిలమైన బ్రిడ్జిమీద సెల్ఫీలు దిగుతూ శిథిలాలు పెచ్చులూడి కాలుజారి జారిపడి మృతిచెందారు. మరికొంతమంది అత్యాహాళ్ళు ఈ బ్రిడ్జీ మీదకు వెళ్ళి చాలామంది ఆ సముద్రం లోనికి దూకుతున్నారు. ఈ ప్రమాదాలకు కారణం అవుతున్న ఈ జెట్టీని తొలగించాలని జెట్టీయాజమాన్యాన్ని మెరైన్ అధికారులు కోరినట్లు తెలిసింది. దీంతో జెట్టీయాజమాన్యం ముందుకు వచ్చి ఈ జెట్టీని మధ్యకు కటచేసి పర్యాటకులు ఈ బ్రిడ్జిమీద నుండి ప్రయాణించకుండా చర్యలు తీసుకున్నారు. ప్రమాదకరమైన శిథిలావస్థలో ఉన్న సముద్రంలోని జెట్టీని తొలగించడంతో చాలావరకు ప్రమాదాలు తగ్గేఅవకాశం ఉంది.

## శివరాత్రి ఉత్సవాలకు శ్రీఉమాధారమల్లేశ్వరుడు

### - ధాతలే ఆలయ అభివృద్ధి ప్రదాతలు - ధారమఠం విరాజిల్లుతున్నా.. పెరగని సౌకర్యాలు



గొలుగొండ, ఫిబ్రవరి 16,ప్రభాతవార్త

దారకొండ దిగువున జలపాతాల నడుమ కోలువై ఉన్న ధారమఠం శ్రీఉమాధారమల్లేశ్వరస్వామి వారి ఆలయం ఏంతో పురాతన ప్రాముఖ్యత కల్గిఉంది. పురాతన దేవాలయంగా ప్రామఖ్యత ఉన్న శివాలయం ఇక్కడి వచ్చిన భక్తులకు కోర్కెలు తీర్చే ధారమల్లేశ్వరుడుగా కోలుచుకుంటారు. ఏళ్ల తరబడి ధారకోండ ధిగువభాగంలో వెలసిఉన్న శివాలయం 19వ శతాబ్దంలో పూరిపాకలో ధారమల్లేశ్వరుడు పూజలు అందుకోనేవాడు. ఇక్కడికి చేరాలంటే కాలినడకే ఒకటే మార్గంగా ఉండేది. భక్తులు ఉధయం దేవాలయానికి వచ్చి స్నానం అచరించి దర్సినం అనతరం ఇక్కడే వంటలు వండి వనబోజనాలు గావించి సాయంత్రం ఇండ్లకు బయలు దేరేవారు. 2000 సంవత్సరంకు మునిపటి రోజులు. అప్పటి వరకు మండలంలో భక్తులుకు ధారమల్లేశ్వరుడు, పాతమల్లంపేట పంచాయితీ దారపాలెం గ్రామం పరిదిలో స్వామివారు వెలసి ఉన్నారు. 2001లో గొలుగొండ ఎస్‌బిహెచ్ శాఖ మేనేజర్‌గా వచ్చిన భోగరాజు శుబ్రమణ్యం అలయ స్థితి గతిని పరిశీలించి పెద్దతో మాట్లాడి అలయ పునర్ నిర్మాణానికి స్ధానిక నేతలతో కలసి పూర్తి చేసారు. తదనతర కాలంలో అలయానికి చేమార్గం తారురోడ్డుగా ఏర్పాటు జరగడంతో నిత్వం ధారమఠంకు భక్తులు తాకిడి పెరిగి ధారమల్లేశ్వరుడు మరితగా విరాజిల్లుతూ భక్తుల మనస్సుల్లో వెలుగోందాడు. జిల్లాల నుండి భక్తులు తరలిరావడం అధికమైయాంది. ధారమఠం శ్రీఉమాధారమల్లేశ్వరుడు భక్తులకు ధర్సనం ఇస్తున్నారు. అప్పటినుండి ధాతలు ముందుకువచ్చి అలయ ప్రాంగణంలో ఒక్కోటిగా నిర్మాణాలు పెరుగుతూ వచ్చాయి. ఇదే స్పూర్తితో రేంజ్ అధికారి పిట్ల అప్పారావు అలయం ఏదుట ధ్యానశివుని నిర్మాణం చేయించారు. అలాగే ధాతలు నాతిరెడ్డి వంశీ,ఉమా ధంపతులు తమ సోంతనిదులతో జలపాతాలకు మెట్లుమార్గాన్ని నిర్మిచారు. ప్రతీ ఏడాది భారీ అన్నసమారాదన ఏర్పాటు చేసి వచ్చిన భక్తులకు ప్రసాదాలు అందిస్తున్నారు. గత ఏడాది ధాతల దగ్గర నుండి విరాళాలు సేకరించి టైల్సు,క్యూలైన్ నిర్మించారు. ఇలా మరింత అభివృద్ధికి ధాతలు అభయహస్తం అందింస్తే మరింతా విరాజితంగా ధారమల్లేశ్వరస్వామి వెలుగొంది భక్తుల అభయం ఇవ్వాలని కోరుతున్నారు. ప్రకృతివడిలో దైవదర్సనంగా ధారమల్లేశ్వరస్వామి ధేవాలయానికి వస్తే ఒరోజు మెత్తం ఇక్కడి పచ్చని చెట్లు,గలగల పారే జలపాతాల మద్య అహల్లాధంగా గడవచ్చు అనే భరోసాతో భక్తులు పెరుంచు కుంటూ వచ్చారు. దారకొండ గుండెలను చీలుచ్చుకోని కీలోమీటరుమేర ప్రవహిస్తున్న జలపాతాల్లో పిల్లలు, పెద్దలు స్నానాలు అచరించేవిధంగా ఇక్కడి నీటి కోలనలు,ప్రవాహాలు దర్సనమిస్తాయి. ప్రకృతి నిర్మించిన రమనీయమైన అందాలు సోయగంగా ధారమఠంను వర్ణిచవచ్చు. ఏంతమంది భక్తులు వచ్చినా ఇక్కడి ప్రకృతి ఓడిలో అసౌక్యం అనే మాటే తలెత్తదు. గుడి ప్రాంగణంలో మహాశివరాత్రికి అన్ని సౌకార్యలు అలయ నిర్వహణ కమిటీ ఏర్పాటు చేసింది. శివ రాత్రికి వేలసంఖ్యలో భక్తులు తలివచ్చి స్నానం అచరించినా నీటికోరత వుండదు.ఇక్కడ మూడురోజలు మంచినీటిసౌకర్యం, ఉచిత బోజనం,వైద్యసేవలు, వుండేవిధంగా సౌకర్యాలు ఇప్పటికే సిద్ధం చేశారు. ఆర్‌టిసీ వారు భక్తుల సౌకర్యార్ధం విధింగా మూడురోజుల పాటు 15 బస్సులతో రాకపోకలకు సౌకర్యం కల్పించారు. రాకపోకలు,గుడివద్ద భక్తులకు ఏటువంటి అసౌకర్యం కల్గకుండా గొలుగొండ ఎస్సైఐ నారారయణరావు సిబ్బందితో గట్టి బందోబస్తు నిర్వహిస్తారు. కమిటీ సభ్యులు,పెద్దలు పర్యవేక్షణలో మూడు రోజులు పాటు తీర్ధ మహోత్సవం ఘనంగా సాగుతుంది.

## మహాశివరాత్రి ఉత్సవాలకు భారీ బందోబస్తు

### భక్తుల సౌకర్యమే ప్రదానం.. రూరల్ సిఐ రమణయ్య



గొలగొండ పిబ్రవరి 16, ప్రభాతవార్త

మహిశివరాత్రి ఉత్సవాల్లో భక్తులకు అన్ని విదాలా మేరుగైన సౌకర్యాలు కల్పించేందకు భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు నర్సీపట్నం రూరల్ సిఐ రమణయ్య అన్నారు. గురువారం ధారమఠం విచ్చేసిన అయన గొలుగొండ ఎస్ఐ నారాయణ రావు, కమిటీ సభ్యులతో కలిసి అలయ ప్రాంగణం, జలపాలను వద్ద సౌకర్యాలను పరిశీలించారు. భారీగా తరలివచ్చే భక్తులకు అన్ని విదాల తగిన ఏర్పాట్లు చేయాలని ఊటువంటి అసౌకర్యం కల్గకుండా చూడాలన్నారు. మహిళలకు ప్రత్యేక వసతులు కల్పించి వారికి మెరుగైన సౌకర్యాలు ఉండాలన్నారు. ఇష్టాను సారం భక్తులను కోండ పైవరకు వెళ్లకుండా సిబ్బందిని నియమించాలన్నారు. క్యూలైన్లు ఏర్పాటు మింత సౌకర్యంగా ఉండాలని వేల సంఖ్యలో వచ్చే భక్తులకు రెండు మార్గాల్లో దర్సినం కల్పించాలన్నారు. గర్భఉగిలోకి ఏవ్వరిని అనుమంతి ఇవ్వకుండా ద్వారం వద్ద నుండే దర్సనం చేసుకోవాలని అన్నారు. గుడి,జలపాతాలు, ప్రాంగణం, పార్కింగ్ అన్ని ఒక క్రమపద్దతిలో ఉండేలా చూడాలన్నారు. కార్యక్రమంలో మండల వైసిపి పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ,కమిటీ చైర్మెన్ అల్లు సత్యనారాయణ,మండలి సభ్యులు అదపురెడ్డి పెంటయ్యనాయుడు, పూజారి మణి పాల్గొన్నారు.

## జెడ్డంగిలో విస్తృతంగా వాహన తనిఖీలు



రాజవొమ్మంగి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం జెడ్డంగి గ్రామశివారున గురువారం జెడ్డంగి ఎస్ఐ కె.షరీప్ ఆద్వర్యంలో విస్రృతంగా పోలీసులు వాహన తనిఖీలను నిర్వహించారు. రికార్డులు లేకుండా నిబందనలను పాటించని వాహనదారులకు జరిమానాలను వేసారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్‌ను తప్పనిసరిగా ధరించాలన్నారు. ప్రయాణ వాహనాల్లో సామర్ధ్యానికి మించి ప్రయాణికులను ఎక్కించుకోరాదని ఎస్ఐ అవగాహన కల్పించారు. వేగం కన్నా ప్రాణం మిన్న అని తెలిపారు. 516 జాతీయ రహదారి పనులు జరుగుతున్న రీత్యా వాహనాలను జాగ్రత్తగా నడపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ కె.షరీప్, కానిస్టేబుల్ దుర్గాప్రసాద్‌రెడ్డి, ఎపియస్‌పి సిబ్బంది విధులను నిర్వహించారు.

## ఎంపి మాధవి పంచాయితీలోనే అభివృద్ధి శూన్యం

### జగన్ గిరిజన పక్షపాతి కాదు, కక్షపాతి-' ఇదేమిఖర్మ'లో మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి



కొయ్యూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

అరకు పార్లమెంట్ సభ్యురాలు గొడ్డేటి మాధవి సొంతపంచాయితీ శరభన్న పాలెంలోనే అభివృద్ధి శూన్యమని, అటువంటప్పుడు ఎంపి ఇక నియోజవర్గాన్ని ఎలా అభివృద్ధి చేయగలరంటూ? మాజీఎమ్మెల్యే, టిడిపి పాడేరు నియోజకవర్గ ఇన్‌చార్జి గిడ్డిఈశ్వరి ధ్వజమెత్తారు. గురువారం మండలంలోని శరభన్నపాలెం, నడింపాలెం, వెలగలపాలెం, బట్టపనుకుల పంచాయితీల్లోని వివిధగ్రామాల్లో టిడిపినేతలు ఇదేమిఖర్మ మనరాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ ఎంపి,ఎమ్మెల్యేల సొంత పంచాయితీల్లో తాగునీరు,రోడ్లు, విద్యుత్, వైద్యం తదితరసమస్యలపై ప్రజలు అసంతృప్తి వ్యక్తంచేస్తుంటే ఇక ఎంపి,ఎమ్మెల్యేలు అసెంబ్లీ,పార్లమెంటు నియోజవర్గాలకు ఏమి ఒరగబెడతారని వ్యంగ్యాస్త్రం విసిరారు. సిఎంజగన్ గిరిజనపక్షపాతి అంటూ ఎంపి,ఎమ్మెల్యేలు గొప్పలు చెప్పుకుంటున్నారని, నిజానికి సిఎం గిరిజనకక్షపాతి అన్నారు. ఏజన్సీలో అభివృద్ధి కుంటుపడిపోతున్నాసరే పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారని, బటన్‌నొక్కితే అభివృద్ధి జరిగిపోదని ఆమె ఎద్దేవా చేసారు. ఏజన్సీలో రోడ్లు, తాగునీరు. విద్యుత్‌లేక చాలాగ్రామాల గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓటుతోనే వైసిపికి గుణపాఠం చెప్పాలని ఆమె పిలుపునిచ్చారు. గ్రామాల్లో వీధివీధిని అభివృద్ధిచేయడంతో పాటు, సంక్షేమాన్ని అందించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుదేనన్నారు. చంద్రబాబుతోనే ఏజన్సీ అభివృద్ధి, తద్వారా గిరిజనాభివృద్ధి సాధ్యమన్నారు. అటుపై వివిధ పాఠశాలల్లోని ఉపాధ్యాయులను కలిసిన మాజీ ఎమ్మెల్యే గిడ్డిఈశ్వరి ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపిబలపర్చిన అభ్యర్ధి చిరంజీవిరావును అత్యధికమెజార్టీతో గెలిపించాలని అభ్యర్ధించారు. కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు గొలిసింగిసత్యనారాయణ, ప్రధానకార్యదర్శి తోట దొరబాబు, నేతలు కొర్రురామమూర్తి, సర్పంచ్ పనసలవెంకటలక్ష్మి, టిడిపి సీనియర్‌నేతలు దుచ్చరిచిట్టిబాబు, పొత్తూరుదేముడు, పల్లాబాబ్జీ, పనికిరి ప్రసాద్, సుమర్లసాంబశివరావు, ఏలూరిరత్నం, జంపావెంకటరమణ, పొటుకూరి సన్యాసిరావు, లింగేటిశంకర్రావు,దారకొండనారాయణమూర్తి, సాలెబుసన్యాసిరావు, పనసలరాము, వనగలస్వామి, బండెని సన్యాసిరావు, సిహెచ్‌ప్రసాద్, లోతాసింహాచలం పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా నల్లమారమ్మ పండుగ



మాకవరపాలెం ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

మండలంలోని కొండల అగ్రహారం సర్పానది సమీపంలో వేంచేసిన శ్రీశ్రీశ్రీ నల్లమారన్న పండుగ అత్యంత వైభవంగా జరిగింది. ఈమేరకు గురువారం మండంలంలోని కొండల అగ్రహారం ప్రదాన రహదారి అనుకొని ఉన్న నల్లమారమ్మ అమ్మవారి జాతర ఏటా అత్యంత సాంప్రతదాయ పద్దతిలో జరుగతుంది. దీనిలో భాగంగా ఈరోజు ఉదయం నుంచి కొండల అగ్రహారం గ్రామంతోపాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి పూజలు చేశారు. ప్రత్యేకంగా మహిళలు ఉదయం 7 గంటల నుంచే అమ్మవారి దర్శినంకోసం మహిళలు పసుపు కుంకుమలతో భారులు తీరారు. భారీగా తరలివచ్చిన భక్తులకు అలయ నిర్వహుకులు ప్రత్యేక ఏర్పాట్లుచేసారు. అమ్మవారి పండుగ సందర్భంగా గుడి సమీపంలో ఉన్న శారధాంబ ఏజన్సీస్(నాయుడుబంకు)వద్ద భక్తులకు ప్రత్యేకంగా పలు రకాల ప్రసాదాలు అందజేసారు. అమ్మవారి పండుగ సందర్భంగా బంకు యజమాని కన్నూరినాయుడు కుటుంబ సభ్యులతో కలిసి అలయానికి వచ్చేభక్తులకు తాగునీరు సరఫరాతో పాటు ప్రత్యేకమైన ప్రసాద వితరణ చేయడం అనవాయితీగా మారింది. దీనిలో భాగంగా గురువారం ఉదయం నుంచి కూడా భక్తులకు అవసరమైన మంచినీటి ఫ్యాకట్లుతోపాటు ప్రసాదాలు అందజేశారు. అమ్మవారి అలయ వద్ద మధ్యాహ్నం భక్తులకు నిర్వహుకులు అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు.

## మహా శివరాత్రి మహోత్సవాలకు ముస్తాబైన ప్రముఖ పుణ్యక్షేత్రం మత్స్యగుండం

### శివరాత్రి మహోత్సవాలకు వేలాదిగా తరలిరానున్న భక్తులు




పాడేరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర జిల్లాల్లో ప్రత్యేకత కలిగిన శైవక్షేత్రంగా అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలంలో ఉన్న మత్స్యగుండం ఎంతో పేరు ఖ్యాతి చెంది ఉంది. ప్రతీ మహాశివరాత్రికి మత్యగుండంలో జరిగే జాతరకు ఉత్తరాంధ్ర జిల్లాల నలుమూలల నుంచే కాకుండా ఆంధ్ర, ఒడిశా, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల నుంచి భక్తులు పెద్దఎత్తున హాజరై మత్స్యగుండంలో పుణ్యస్నానాలు ఆచరిస్తుంటారు. కోరికలు నెరవేర్చే మత్స్యగుండంగా పేరున్న గుండం వద్ద ప్రతీ శివరాత్రి పర్వదినంనా నిర్వహించే జాతరకు వేలాది సంఖ్యలో భక్తులు హాజరవుతారు. మహాశివరాత్రి రోజున రాత్రంత ఈ ఆలయం వద్ద జాగారాలు చేసి ఉదయాన్నే మత స్యగుండంలో నుండి పారే నీటిలో పుణ్యస్నానాలు చేస్తారు. ఈనెల 18వ తేదీన జరగనున్న మహాశివరాత్రి మహోత్సవాలను మత్స్యగుండంలో ఘనంగా నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ అన్ని ఏర్పాట్లు చేయడమే కాకుండా మత్స్యగుండాన్ని మహాశివరాత్రి మహోత్సవాలకు అందంగా ముస్తాబు చేశారు.

### మత్స్యగుండం ప్రాంతం గురించి ప్రాచుర్యంలో ఉన్న కథ వివరాలు

దినదినాభివృద్ధి చెందుతున్న ఈ మత్స్యగుండం ప్రాంతం విశిష్టత వెనుక పురాణ కథ ఒకటి ప్రాచుర్య ంలో ఉంది. పూర్వం మత్స్యరాజలు అనే చేపలకు సింగరాజులు అనే పాములకు మధ్య పెద్ద యుద్ధం జరిగినట్లు పూర్వీకులు ఇప్పటికీ చెబుతుంటారు. పాడేరు మండలానికి ఆనుకొని ఉన్న జి.మాడుగుల మండలం గెమ్మెలి గ్రామ ప్రాంతంలోగల మత్స్యగెడ్డలో మత్స్యరాజులనే చేపలకు సింగరాజులనే పాములకు మధ్య యుద్ధం జరిగిందంటారు. సింగరాజులుగా పిలిచే పాములు మత్స్యలు (చేపలు)లను తినివేస్తుండడంతో అవి క్రమంగా తగ్గిపోతూ అంతరించే ప్రమాదం రావడంతో ఈ యుద్ధం ప్రారంభమైందని పూర్వికులు చెబుతుంటారు. ఇలా జరుగుతుండగా తల్లి మత్స్యం(చేప) తన పిల్లలను మత్స్యగెడ్డ దిగువకు దూరంగా తీసుకువచ్చి మత్స్యగుండంగా పిలుస్తున్న నీటిగుండాలలో భద్రపరిచి, తల్లి మత్స్యం(చేప) మళ్ళీ యుద్ధానికి వెళ్ళినట్లు ప్రాచుర్యంలో ఉన్న కథ ద్వారా తెలుస్తుంది.



అప్పుడు జరిగిన యుద్ధంలో మత్స్యల దాటికి సింగరాజులనే పాములు తట్టులేక తోక ముడిచినట్టుగా చెబుతుంటారు. ఈ యుద్ధంలో మత్స్యం కన్ను పోవడంతో తనపిల్లలను భద్ర పరిచిన ప్రాంతాన్ని తెలుసుకోలేక గెమ్మెలి ప్రాంత మత్స్యగెడ్డలోనే ఉండి పోయినట్లు చెబుతారు. ఈ మత్స్యం ఇప్పటికీ గెమ్మెలి మత్స్యగెడ్డలో ఉన్నట్టు ఆ ప్రాంత గిరిజనులు నమ్మకంగా చెపుతారు. తల్లి మత్స్యం తన పిల్లలను దాచి ఉంచిన గుండంలో ఉన్న మత్స్యాలు నివశిస్తున్న ప్రాంతమే ప్రస్తుత మత స్యగుండం. ఆ యుద్ధం యుగాల తరబడి జరుగుతూ ఉంటుందని ఇక్కడి గిరిజనుల విశ్వాసం. ఈ యుద్ధంలోని తన సంతతిని కాపాడమని, తల్లి మత్స్యం పరమేశ్వరుణ్ణి వేడుకుందని ఆమె భక్తికి మెచ్చిన పరమేశ్వరుడు ఇక్కడ లింగ రూపంలో వెలిసాడని స్థల పురాణం చెబుతుంది. ఈ గుండాలలో మత్స్యాలు నివశిస్తుండడంతో దీనికి మత్స్యగుండంగా నాటి నుండి నామకరణం చేయడం జరిగింది. అప్పటి నుండి ఇక్కడ వెలసిన ఈశ్వరునికి స్వయంభూ మత్స్యలింగేశ్వరునిగా గిరిజనులు పిలుస్తుంటారు.



### శివరాత్రికి మత్స్యగుండంలో ఏర్పాట్లు పూర్తి

ప్రతీ ఏటా మహాశివరాత్రి సందర్భంగా మత్స్యగుండంలో ఉన్న మత్స్యాలను దర్శించుకోడానికి ఉత్తరాంధ్ర జిల్లాల నుంచే కాకుండా ఒడిశా, మధ్యప్రదేశ్ రాష్ట్రాల నుండి వేలాది మంది భక్తులు ఇక్కడకు వస్తుంటారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేందుకు ప్రతీ ఏటా మత్స్యగుండం ఉత్సవ కమిటీ అలాగే పాడేరు ఐటిడిఎ పలు ఏర్పాట్లను చేస్తూ రావడం అనవాయితీ. దీంతో భక్తులకు ఎటువంటి ఇబ్బందులకు కలగకుండా తాగునీరు అందుబాటులో ఉంచడం అలాగే ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాట్లను ఐటిడిఎ చేపట్టింది. అంతేకాకుండా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. మత్స్యగుండంలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా అన్ని చర్యలు చేపట్టింది. మత్స్యగుండానికి దర్శించుకోడానికి వెళ్లె భక్తుల కోసం పాడేరు ఆర్టీసి డిపో యాజమాన్యం ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేస్తుంది.మహాశివరాత్రి సందర్భంగా మత్స్యగుండంలో ఉన్న మత్స్యలింగేశ్వర స్వామి ఆలయానికి ప్రత్యేక రంగులు వేయడంతో ఆకర్షణీయంగా ఉంది. మత్స్యకన్య విగ్రహానికి రంగులు వేయడంతో ఆకర్షణీయంగా ఉంది. ఉత్సవాలకు వచ్చె భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని మత్సలింగేశ్వర స్వామి సమగ్ర గ్రామాభివృద్ధి సంఘం ఉత్సవ కమిటీ మహాశివరాత్రి ఉత్సవాల్లో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు ప్రత్యేక పోలీస్ బందో బస్తును ఏర్పాటు చేస్తున్నారు.మత స్యగుండంలో మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిం చడానికి ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసారు.ఈ ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులుగా సోమెలి శాంతి కుమారి, అప్పారావు,అధ్యక్షులుగా మఠం సింహచలంనాయుడు,,ఉపాధ్యక్షులుగా వంతాల ఈశ్వర్, ప్రధాన కార్యదర్శిగా మినుములు గోపాలపాత్రుడు, ఆర్గనైజింగ్ సెక్రటీరగా పాంగి మత్స్యకొండబాబు,కోశాధికారిగా మఠం రాజంబాబునాయుడు ఎన్నుకోగా ఈ కమిటీ ఆధ్వర్యంలో మత్స్యగుండంలో మహాశివరాత్రి మహోత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు. మహాశివరాత్రి పురష్కరించుకొని పాడేరు పట్టణంలో ఉన్న శ్రీ ఉమా నీలకంఠేశ్వరస్వామి ఆలయం పాతపాడేరులో ఉన్న శివాలయం అలాగే ఐటిడిఎ పిఒ బంగ్లా ఎదురుగా ఉన్న త్రిలింగేశ్వరుని శివాలయాలు మహాశివరాత్రి ఉత్సవాలకు ముస్తాబు అయ్యాయి.


## అక్రమంగా ఇసుక తరలిస్తున్న 5 ట్రాక్టర్లు సీజ్

మాకవరపాలెం ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

అక్రమంగా ఇసుక తరలిస్తున్న 5ట్రాక్టర్లును పట్టుకొని సీజ్ చేసినట్లు స్థానిక ఎస్సై పి.రామకృష్ణారావు తెలిపారు. గురువారు తెల్లవారున మండలంలోని తూటిపాల జాజిగెడ్డ సమీపంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లును స్వాధీనం చేసుకున్నట్లు అయన తెలిపారు. ఈసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలంలో ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తే వాటిని పట్టుకొని కేసునమోదు చేయడం జరుగుతుందన్నారు. మండలంలోని అక్రమ ఇసుక తరలింపు అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.

## 'అడవికి నిప్పు, మనుగడకు ముప్పు'కార్యక్రమం వేళ


### ఆర్.దొడ్డవరంలో అటవీశాఖ టేకు ప్లాంటేషన్ దగ్ధం



కొయ్యూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

'అడవికి నిప్పు, మానవమనుగడకే నిప్పు, చేయవద్దు ఎవరూ ఇటువంటి తప్పు' అంటూ ఒకవైపు అటవీశాఖ ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు స్థానిక అటవీశాఖ అధికారులు, సిబ్బంది గ్రామాల్లో ప్రత్యేక అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నవేళ మరోవైపు గురువారం మండలంలోని మంప పంచాయితీ, ఆర్.దొడ్డవరం గ్రామపరిధిలోని అటవీశాఖకు చెందిన టేకుప్లాంటేషన్ అగ్నికి ఆహుతైంది. సాధారణంగా వేసవికాలంలో అటవీప్రాంతాల్లో నిప్పురేగి అడవి కాలిపోవడం జరుగుతుంటుంది. కొన్ని సమయాల్లో కొంతమంది కొండపోడురైతులు చెలిపిన తుప్పలకు నిప్పుపెట్టిన సంధర్భంలో కూడా అడవిలో అగ్నిప్రమాదాలు సంభవించి అడవులు కాలిపోతూ ఉంటాయి. దీనిపై గిరిజనరైతులకు అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో ప్రతిఏడాది అటవీశాఖసిబ్బంది అడవుల్లోఅగ్నిప్రమాదాల నివారణ, తద్వారా అడవుల సంరక్షణకై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటారు. ఇందులోభాగంగా ఇటీవల కొయ్యూరుఅటవీసెక్షన్ పరిధిలోని మంపపంచాయితీలోని గంగవరం, కించవానిపాలెం గ్రామాల్లో ఈ కార్యక్రమాలు నిర్వహించిన విషయం విధితమే. అదే పంచాయితీలోని ఆర్.దొడ్డవరంలో గురువారం టేకుప్లాంటేషన్ దగ్ధమవడం విడ్డూరంగా మారింది. ఈ అగ్రిప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.


## ఆలయ నిర్మాణానికి లక్ష రూపాయల విరాళం



గాజువాక, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

జీవీఎంసీ 68వ వార్డు అక్కిరెడ్డిపాలెంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీకుంచమాంభ,శ్రీ దుర్గమాంభ అమ్మవార్ల ఆలయ నిర్మాణానికి అదే గ్రామానికి చెందిన వియ్యపు వెంకటరమణ, భాగ్యలక్ష్మీ దంపతులు లక్ష రుపాయల విరాళాన్ని ఆలయ కమిటీ ప్రతినిధులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవార్ల ఆలయానికి విరాళం ఇవ్వడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు సంగ్రాన నూకరాజు, కాద సత్యారావు, కాద గౌరీష్, సంగ్రాన నరసింగరావు పాల్గొన్నారు.

## ఆంధ్ర, తెలంగాణా రాష్ట్రాల ఇంటక్ ఉపాధ్యక్షుడిగా గొందేశి మహేశ్వరరెడ్డి నియామకం



గాజువాక, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ తెలంగాణా రాష్ట్రాల ఇంటక్ ఉపాధ్యక్షుడిగా గాజువాక నియోజకవర్గానికి చెందిన గొందేశి మహేశ్వరరెడ్డిని నియమిస్తున్నట్లు ఇంటక్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ జి.సంజీవరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నియామక పత్రాన్ని గాజువాక శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి, ఇంటక్ జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్ చేతుల మీదుగా గురువారం అందజేశారు. ఈయన 1981లో స్టీల్‌ప్లాంట్‌లో ఉద్యోగంలో చేరి కార్మిక సమస్యల పై అనేక పోరాటాలు చేసి ఇంటక్ అదనపు వర్కింగ్ అధ్యక్షులుగా, ఆర్గనైజింగ్ అధ్యక్షులుగా పని చేసి 1993లో స్టీల్ ఎన్నికల్లో ఇంటక్ అధ్యక్షులుగా పోటీ చేసి తర్వాత రాష్ట్ర ఇంటక్ కార్యదర్శిగా చేశారు. కార్యక్రమంలో గొందేశి ప్రభాకర్‌రెడ్డి, గొందేశి వెంకటరమణారెడ్డి, కారు రమణ, చిత్రాడ రమణ, గొందేశి సుమన్‌రెడ్డి, బొడ్డ గోవింద్, జి.మధుసూధన్‌రెడ్డి, కొరుబిల్లి అప్పారావు తదితరులు పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా గ్రీవెన్స్ నిర్వహించిన కె కె రాజు

విశాఖపట్నం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త



విశాఖ ఉత్తర నియోజకవర్గంలో ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు గురువారం విశాఖ ఉత్తర నియోజకవర్గం నుంచి పలువురు కార్యాలయంకు విచ్చేసి తమ సమస్యలను కె కె రాజుకి స్వయంగా వచ్చి విన్నవించారు. వారి వద్ద నుంచి సంబంధిత వినతిపత్రాలు దరఖాస్తులు తీసుకుని అధికారులతో మాట్లాడి కొన్ని వెంటనే పరిష్కరించారు. మరికొన్ని సంబంధిత అధికారులకు రిఫర్ చేసి త్వరలోనే పరిస్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, కార్పొరేటర్స్ కె అనిల్‌కుమార్ రాజు, వావిలపల్లి ప్రసాద్ , కంటిపాము,కామేశ్వరి మాజీ కార్పొరేటర్ బాక్సర్ రాజు, పైడి రమణ, రత్నాకర్, సీనియర్ నాయకులు, కిరణ్‌రాజు, బోడ్డేఇ కిరణ్ సానబోయిన సురేష్ కె చిన్న మువ్వల సంతోష్, శ్రావణ్, అశోక్, సూర్య తదితరులు పాల్గొన్నారు.



## హోమిబాబా క్యాన్సర్ హాస్పిటల్‌లో వరల్డ్ చైల్డ్ హుడ్ క్యాన్సర్ డే వేడుకలు

### -ఏబి చారిటబుల్ సొసైటీ ఆధ్వర్యంలో వినోద వేడుకలో పాల్గొన్న చిన్నారులు

### -మానవత్వం చాటుకున్న డాక్టర్ యంయస్ స్వరూప్




విశాఖపట్నం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

అగనంపూడి హోమి బాబా క్యాన్సర్ హాస్పిటల్‌లో ఏబి చారిటబుల్ సొసైటీ ఆధ్వర్యంలో వరల్డ్ చైల్డ్ హుడ్ క్యాన్సర్ డే సందర్భంగా నిర్వహించారు. క్యాన్సర్‌తో చికిత్స పొందుతున్న చిన్నారులని ఆనందింపచేయ దానికి మ్యాజిక్ షో మరియు పుప్పేట్ షో నిర్వహించారు. పిల్లలందరికీ అల్పాహారం ఏర్పాటు చేసి షోలో పాల్గొన్న చిన్నారులు అందరికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం అనంతరం హాస్పిటల్ కి వీల్ చైర్స్‌ను విరాళంగా డా. స్వరూప్ తన ఉనికిని చాటుకున్నారు. ఈనేపథ్యంలో ఆయన మాట్లాడుతూ చిన్నపిల్లల క్యాన్సర్ ను పూర్తిగా నిర్మూలించడానికి ప్రతి సంవత్సరం ఒక కొత్త నినాదంతో ముందుకు వెళ్తుంది అని తెలిపారు. ఈసదస్సులో పాల్గొనడం వల్ల క్యాన్సర్ చికిత్స పొందుతున్న వాళ్లకి ధైర్యంగా ఉంటారని కా య్సర్ కి చికిత్స ఎంత అవసరమో క్యాన్సర్ పట్ల అవగాహన కూడా అంతే ముఖ్యమని తెలిపారు. హాస్పిటల్లో ఉన్న వైద్యులకు, వైద్య సిబ్బందికి అభినందనలు తెలుపుతూ మెమెంటోల్లు అందజేశారు. కార్యక్రమంలో పీడియాట్రిక్ ఆంకాలజిస్ట్ డా.శ్వేత, ఏబీ చారిటబుల్ సొసైటీ గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

## ఎన్ఎడి ప్రధాన కూడలిలో శ్రీకృష్ణదేవరాయల విగ్రహం ఏర్పాటుకు కృషి

### డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్

జగదాంబ, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

శ్రీకృష్ణదేవరాయల 552వ జయంతి వేడుకలను గురువారం ఆర్కేబీచ్‌రోడ్డులోని శ్రీకృష్ణదేవరాయల విగ్రహం వద్దశ్రీకృష్ణ దేవరాయకళాపీఠం కళాపీఠం అధ్యక్షులు గంటానీ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జివిఎంసి డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ మాట్లాడుతూ కళల్ని, కళాకారులను పోషించిన మహానీయుడు కృష్ణదేవరాయులు అని కొనియాడారు.శ్రీకృష్ణదేవరాయ కళాపీఠం అధ్యక్షులు ఎన్ఆర్ గంటా మాట్లాడుతూ దేశ భాషలందు తెలుగులెస్స అనే పలుకుతో చరిత్రలో ఆయన నిలిచిపోయారన్నారు.ముందుగా శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి గోల్డెన్ ఫెక్స్ అధినేత ఎం.సురేష్‌బాబు, టిడిపి మహిళా నాయకురాలు ఈతలపాక సుజాత, ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు చెన్నా తిరుమలరావు,శ్యాంసుందర్,సంఘసేవకురాలు ఉషాకిరణ్,సుజాత, కరణం కళావతి, పెద్దమళ్ళ నవీన్, డివివి సత్యనారాయణ, కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినులకు భోజన వసతి పక్కాగా ఉండాలి

### కళాశాల ప్రిన్సిపాల్ సస్పెండ్

### -జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి

అనకాపల్లి/ ఎస్.రాయవరం ఫిబ్రవరి 16, ప్రభాతవార్త



ఇటీవల సోషల్ మీడియాలో వచ్చిన అంశంపై తనిఖీ చేసేందుకు జాయింట్‌కలెక్టర్ కల్పనా కుమారి లింగరాజుపాలెంలో ఉన్న జ్యోతిబాయి పూలే బాలికల గురుకుల పాఠశాలకు వెళ్ళితనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యాసంస్థలను అభివృద్ధి చేసేందుకు నాడు-నేడు పథకంలో అభివృద్ధి కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అన్ని పాఠశాలల్లోను, కళాశలల్లో విద్యారుథలకు సౌకర్యాలు పక్కాగా ఉండాలన్నారు. అక్కడ వసతులను గురించి , భోధన గురించి అన్ని తరగతుల విద్యార్థినులను అడిగి తెల్సుకున్నారు. పరిశుభ్రత, బాత్రూంల నిర్వహణ, భోజన సదుపాయం గురించి విద్యార్థులను విచారించారు. ఇటీవల సోషల్ మీడియాలో వచ్చిన అంశంపై అధికారులను ప్రశ్నించారు. ఆ హాస్టల్ నిర్వహణపై వారిని వివరణ అడిగారు. బోధన సిబ్బంది ఎంత మంది ఉన్నారు. వారి భోదన ఎలా ఉంది అన్నది కూడా ప్రశ్నించారు. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యాం కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఏ మాత్రం లోపాలు వచ్చినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రస్తుతం పాఠశాల తుఫాను భవనంలో నడుసుతన్నందువల్ల పక్కా భవనంలోనికి మార్పుపై గల అవకాశాలను గురించి తెల్సుకున్నారు. స్థానికంగా ఉన్న భవనాలను పరిశీలించారు.

**ప్రిన్సిపాల్ సస్పెన్షన్:**

అన్ని విషయాలు పరిశీలించిన అనంతరం అసౌకర్యాలకు కారణమైన ప్రిన్సిపాల్‌ను సస్పెండ్‌చేసినట్టు ఆమె తెలిపారు. అన్ని పాఠశాలల్లో, కళాశాలలో మెరుగైన భోజన వసతి సౌకర్యాలు కల్పించేలా అందరికి ఆదేశించినట్టు తెలిపారు.

## మింత్రా బ్రాండ్ రాయబారుల సమూహంలో పాన్-తమన్నా భాటియా

విశాఖపట్నం, ఫిబ్రవరి 16,ప్రభాతవార్త

నటి మింత్రా సరికొత్త బ్రాండ్ క్యాంపెయిన్‌లో కనిపించనున్నారు. దేశంలో ఫేవరెట్ అద్వానీ , విజయ్‌దేవరకొండ వరసలోకి చేరనున్న తమన్నాఈ బ్రాండ్ తో విజయ్‌దేవరకొండ భాగస్వామ్యం దేశంలోని అగ్రగామి ఫ్యాషన్ డెస్టినేషన్లలో ఒకటిగా బ్రాండ్‌కు ప్రాధాన్యత ఇవ్వనుంది. ఈ నటులు వారి నటనా ప్రతిభతో మింత్రాకు విశిష్ట పరిమాణమకారి బ్రాండ్ క్యాంపెయిన్‌ను సృష్టించేందుకు సిద్దమయ్యారు. సరికొత్త బ్రా ండ్ బి ఎక్స్‌ట్రార్డినరీ ఎవిరీ డే లో ఫ్యాషన్ ఎప్పుడూ కే ంద్ర స్థానంలో ఉంటుండగా ఇది దేశ వ్యాప్తంగా ఫ్యాసన్ కోసం వేసి చేసే కొనుగోలుదారులను దృష్టిలో ఉంచుకుని మింత్రాను ప్రజలకు వారి దైనందిక ఫ్యాషన్ స్టైల్‌ను ఉన్నతీకరించడం ద్వారా వారికి బ్రాండెడ్ ఫ్యాషన్‌లో అత్యుత్తమ మైన దాన్ని లభించేలా చేస్తుంది తమన్నా సామర్థ్యం నటనా శైలి ఆమె ఫ్యాషన్ వైలితో హార్ ్డ కోర్ అబిమానులను సంపాదించి పెట్టింది. రణబీర్‌కపూర్ కియారా ఆద్వానీ, విజయ్‌దేవరకొండ, తరహాలో తమన్నా కూడా మింత్రాకు ప్రతినిధిగా సూపర్ స్టార్ల జాబితాలో చేరుకుంటుండగా దేశంలోని సినిమా రంగంతో ఈ ప్లాట్‌ఫ్లారమ్ అనుసంధానానిన వృద్ధి చేయననున్నారు.

## ప్రముఖ సంఘ సేవకులు ఎంఎస్ హాక్‌కు ఘన నివాళులు

జగదాంబ, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త



ప్రముఖ సంఘసేవకులు, వివేకానంద స్వచ్ఛంద సంస్థ గౌరవ సభ్యులు ఎంఎస్ హాక్ స్వర్గస్తులైన కారణంగా ఈ సందర్భంను పురస్కరించుకుని శ్రీస్వామి వివేకానంద సంస్థలో సంస్థ గౌరవాధ్యక్షులు డాక్టర్ సిఎంఎ జహీర్ అహ్మద్ వారి తనయులు రౌండ్ టేబుల్ సంస్థ సభ్యులు మక్సుద్ అహ్మద్‌లు హాక్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. అనంతరం 300 మందికి మహాన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి స్వర్గీయ హాక్ కుటుంబ సభ్యులు సహాయ సహకారాలు అందించారు. ఈ సందర్భంగా డా.జహీర్‌అహ్మద్ వివేకానంద సంస్థకు హాక్ చేసిన సేవలను కొనియాడారు. వివేకానంద ఆశ్రమంలోని వృద్ధుల సహాయార్థం పలు సందర్భాల్లో ఆర్థిక సహాయాన్ని అందించారని, అటువంటి వ్యక్తిని కోల్పోవడం చాలా బాధాకరమని డాక్టర్ జహీర్ అహ్మద్ విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు అప్పారావు, సీనియర్ సభ్యులు గజపతిరావు, సత్తిబాబు, ఈశ్వరరావు, భానోజిరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై, ముగ్గురు కానిస్టేబుళ్ళకు జైలుశిక్ష

### -గిరిజనుడిని నిర్భంధించి చిత్ర హింసలకు గురిచేసినందుకు తీర్పు వెల్లడించిన మొదటి ఎడిసి జడ్జి యుగంధర్

### -ఎస్సై బిబి గణేష్, ముగ్గురు కానిస్టేబుళ్లకు జైలుశిక్ష, జరిమానా

విశాఖపట్నం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

గిరిజన యువకుడిని అక్రమంగా పోలీస్‌స్టేషన్‌లో నిర్బంధించి అకారణంగా చిత్రహింసలకు గురిచేసిన ఎస్సై బిబి గణేష్, కానిస్టేబుళ్ళు ఎ.గణేష్, టి.సంతోష్‌కుమార్, పివివి రామకృష్ణలకు కోర్టు ఏడాది జైలుశిక్ష, జరిమానాతో పాటు నష్టపరిహారం చెల్లించాల్సిందిగా ఆదేశించింది. నగర పోలీస్‌వర్గాల్లో కలకలం సృష్టిస్తున్న ఈ కేసు వివరాలల్లోకి వెళ్తే... నగరంలో నివాసం ఉంటన్న అదరశెట్టి చంద్రశేఖర్‌అనే గిరిజన యువకుడిని 2013, అక్టోబర్ 6న రాత్రి 9 గంటల సమయంలో అప్పటి నాల్గో పట్టణ పిఎస్ ఎస్ఐ.బిబి గణేష్ పైన పేర్కొన్న ముగ్గురు కానిస్టేబుళ్ళు కలిసి అదుపులోకి తీసుకుని స్టేషన్‌కుతరలించారు. చంద్రశేఖర్‌పై ఎటువంటి ఫిర్యాదు, కేసు లేకుండా పోలీసులు మరుసటిరోజు వరకు లాకప్‌లో ఉంచి చిత్రహింసలకు గురిచేశారు. రెండు రోజులు కావస్తున్నా కుమారుడు ఇంటికి చేరకపోవడంతో అనుమానం వచ్చిన తండ్రి, చంద్రశేఖర్‌చిన్నాన్న డాక్టర్ ఎ.గోపాలరావుకు ఫోన్‌చేసి, కుమారుడు ఇంటికి రాలేదని చెప్పాడు. దీంతో చిన్నాన్న గోపాలరావు పోలీసులను నిలదీయగా, వెంటనే చంద్రశేఖర్‌ను వదిలేసారు. గాయాలపాలైన చంద్రశేఖర్ని చికిత్స నిమిత్తం కెజిహెచ్‌కు తరలించారు. వైద్యులు కెజిహెచ్‌లో చంద్రశేఖర్‌కు సర్జరీతోపాటు, ప్లాస్టిక్ సర ్జ రీ చేశారు. ఈ నేపథ్యంలో పౌరహక్కుల నేత ఎన్‌హెచ్ అక్బర్ సహాయంతో ఫస్ట్ ఎడిషనల్ ఛీఫ్ మెట్రోపాలిటన్ కోర్టులో భాధితుడు పిటిషన్ దాఖలు చేశారు. దీంతో ఈ విషయం అప్పట్లో వెలుగులోకి వచ్చింది. అప్పటి సిపి దీనిపై శాఖాపరమైన విచారణ చేపట్టినప్పటికి, ఈ ఘాతుకానికి పాల్పడిన పోలీస్‌లపై చర్యలు తీసుకోకపోవడం విశేషం. ఈ తరుణంలో కోర్టులో వాదోపవాదాలు జరిగిన 8 మంది సాక్షులను విచారించగా నేరం రుజువు అయ్యింది. ముఖ్యంగా చంద్రశేఖర్‌ని పోలీసులు నిర్భందించి చిత్రహింసలు గురైనట్టు ఆధారాలు లభించడం, సర్జరీలు చేసిన నలుగురు వైద్యులు కోర్టులో తమ వాంగ్మూలాలను ఇవ్వడం కేసుకు బలం చేకూరింది. ఈ నేపథ్యంలో మంగళవారం మధా య్హ్నం ఫస్ట్ అడిషనల్ ఛీఫ్ మెట్రోపాలిటన్ జడ్జి యుగంధర్ తీర్పునిస్తూ ఎస్సై గణేష్, ముగ్గురుకానిస్టేబుళ్ళకు ఏడాది జైలుశిక్ష, జరిమానా విధించారు. ఐపిసి 326 సెక్షన్‌కింద గణేష్‌కు ఏడాదిజైలు, పదివేలు జరిమానా, 342 సెక్షన్ల కింద నలుగురకిఏడాది జైలు,జరిమానా,మరో రెండు సెక్షన్ల కింద నలుగురికి ఏడాది జైలు, జరిమానాలు విధిస్తూ ఆయన తీర్పు వెల్లడించారు. మొత్తంగా ఎస్సైకి మూడు సంవత్సరాలు, కానిస్టేబుళ్ళకురెండు సంవత్సరాలు జైలు శిక్ష విధించారు. జరిమానాలుకట్టనిపక్షంలో మరో నెలరోజులుజైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుంది. బాధితుడికి రూ.50వేలు నష్టపరిహారం చెల్లించాలని న్యాయమూర్తి ఆదేశించారు. ప్రస్తుతం గణేష్ పోలీస్ కమిషనరేట్ లోని ఇంటిలిజెన్స విభాగంలో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్నారు. తాము గతంలో విధులు నిర్వహించిన నాలుగో పోలీస్‌స్టేషన్‌లోనే ఇప్పుడు ముద్దాయిలుగా ఆ నలుగురు మారిపోయారు. శిక్షపడ్డ ఎస్సై, ముగ్గురు కానిస్టేబుళ్ళను అక్కడి సిబ్బంది సాయంత్రానికి అదుపులోకి తీసుకుని జైలుకు తరలించడం గమనార్హం.పై నలుగురికి కోర్టు శిక్ష విధించడంతో వారిని సిపి శ్రీకాంత్ సస్పెండ్ చేయనున్నట్టు తెల్సింది.

## ఘనంగా మరిడిమాంబ అమ్మవారి జాతర

అనకాపల్లి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త



అనకాపల్లి పట్టణంలో విజయరామరాజుపేటలో 116 సంవత్సరాల చరిత్రకల్గిన గ్రామ దేవత శ్రీమరిడిమాంబ అమ్మవారి జాతర మహోత్సవం గురువారం అమ్మవారిని దర్శించుకున్న అనకాపల్లి జిల్లా టిడిపి పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు బుద్దనాగజదీశ్వరరావు, ఆలయ కమిటి సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటి చైర్మన్ ఆళ్ళ శివరామ సత్యనారాయణ, ప్రధానకార్యదర్శి పలకరాము, వైస్‌చైర్మన్ బొబ్బిలి అప్పారావు, కోశాధికారి పిట్ల బుద్లేశ్వరరావు, టిడిపి నాయకులు దొడ్డి జగదీశ్వరరావు, ఎల్లంకి సత్తిబాబు,పోలారపు త్రినాధరావు, కాండ్రేగుల సత్యనారాయణ, దాడి జగన్, గణేష్, గ్రామ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక చైతన్యాన్ని పంచిన సంకీర్తనా గానం

జగదాంబ, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త




బీచ్‌రోడ్డు పాండురంగాపురం శ్రీరుక్మిణి ప్రసన్న పాండురంగ స్వామి దేవస్థానం సన్నిధిలో శ్రీశంకర విజయేంద్ర సరస్వతిస్వామి వారి పుట్టిరోజు సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన తమిళనాడు నుంచి విచ్చేసిన గాయకులు శ్రీజయకృష్ణదీక్షితార్ (శ్రీవిట్టల్దాస్ మహారాజ్) సంకీర్తన గానం ఆధాయత్మిక చైతన్యాన్ని దివ్యమైన అనుభూమతిని పంచింది. 15 మంది భక్తబృందం సభ్యులుసంగీత వాద్యాలతో పాల్గొని శ్రావ్యంగా సంకీర్తనలు ఆలపించారు. ఈ కార్య క్రమంలో శ్రీరుక్మిణి ప్రసన్న పాండురంగ స్వామి వారి దేవస్థానం ట్రస్టుబోర్డుచైర్మన్ మట్టపల్లి హనుమంతరావు ట్రస్టుబోర్డుసభ్యులు ఆలయ ఇఒ ఏ దేవులుళ, రపముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్, ఆలయ అర్చకులు,భక్తులు, సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం శ్రీజయకృష్ణ దీక్షాతార్ గాయకుని దేవస్థానం తరపున ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.


## నేటి నుంచి వైభవంగా జరగనున్న మాతాజీ నిర్మలాదేవి శత జయంతి ఉత్సవాలు

జగదాంబ, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త



నేటి నుండి మూడు రోజులపాటు సహజయోగ ప్రదాత మాతాజీ నిర్మలాదేవి శతజయంతి ఉత్సవాలు నగరంలో ఈనెల 17వ తేదీ నుండి మూడు రోజులపాటు అంగరంగ వైభవంగా జరగనున్నాయి. సహజయోగం ట్రస్టు సభ్యులు నిర్వహించే ఉత్సవంలో ఏడు రాష్ట్రాల నుంచి అనేకమంది హారవుతున్నారు. ఉత్సవాలకుసంబంధించి నిర్వాహక కమిటి ప్రతినిధులు రమేష్, సోంబాబు,కె.వెంకరెడ్డి, రోహిణి,పద్మావతి విలేకరుల సమావేశంలో తెలిపారు.ఈనెల 17,18,19 తేదీల్లో ఆంధ్రా యూనివర్శిటి కాన్వొకేషన్ మాల్లో మాతాజీ నిర్మలాదేవి శత జయంతి ఉత్సవాలు నిర్వహిస్తామన్నారు. ఉత్సవాల్లో భాగంగా సాగరతీరంలోని పార్క్ హోటల్‌జంక్షన్‌నుండి సిరిపురం వరకు అత్యంత వైభవంగా శోభాయాత్ర నిర్వహిస్తామన్నారు. అనంతరం ఎయు కాన్వొకేషన్ హాల్లో సహజయోగంపై అవగాహనకల్పిస్తామన్నారు.శ్రీమాతాజీ సహజయోగం దక్షిణ భారత సదస్సును నిర్వహించి సహజయోగం యొక్క విశిష్టత దీనిని సాధన ద్వారా కలిగేప్రయోజనాలను తెలియచేస్తారని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో నిర్వాహక కమిటి ప్రతనిధులురమేష్, సోంబాబు, కె.వెంకటరెడ్డి, రోహిణి,పద్మావతి పాల్గొన్నారు.

## అక్కినేని నాటకోత్సవాల కమిటీ కార్యదర్శి వి.కనకరాజు మృతి



జగదాంబ, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

అక్కినేని కళాసాగర్ అనుబంధ సంస్థ అక్కినేని నాటకోత్సవాల కమిటీ వ్యవస్థాపక కార్యదర్శి వి.కనకరాజు గురువారం మృతి చెందారు. పూర్ణామార్కెట్ దగ్గర గల రంగిరీజు వీధిలో నివాసం ఉంటున్న కనకరాజు కొద్దికాలంగా అనారోగ్యంతో బాధ పడుతూ బుధవారం రాత్రి ఒంటిగంట ప్రాంతంలో హాస్పిటల్‌లో తుదిశ్వాస విడిచారు. సాంస్కృతిక రంగ నిర్వాహకుడిగా పేరు పొందినాయనకు అక్కినేని నాగేశ్వరావు అంటే అమితమైన అభిమానం. అక్కినేని నాటకోత్సవాల కమిటిని పొన్నాడ మోహనరావు, రామకృష్ణ మహాపాత్రో, దెందేటి భూపతిరావులతో కలిసి స్థాపించి ఎన్నోసార్లు ఆహ్వానం నాటక ప్రదర్శనలు నిర్వహించడం, అక్కినేని పుట్టినరోజులు విశాఖలో నిర్వహిస్తు దాదాపు 12 సార్లు అక్కినేనిని విశాఖకు తెచ్చిన ఘనత కనకరాజుకు దక్కుతుందని రంగసాయి నాటక సంఘం వ్యవస్థాపకుడు బాదంగీరుసాయి కొనియాడారు. ఆయన అకాల మరణం విశాఖ కళాకారులకు తీరని లోటని నాటకాల సంఘ ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం రంగిరీజు వీధి నీలమాంబ అమ్మవారి గుడి వద్ద నుంచి జ్ఞానాపురంలోని హిందూ శ్మశాన వాటికలో అంత్యక్రియలు జరిగాయి.

## ఆహుతులను అలరించిన విద్వాన్ ప్రాత కృష్ణమూర్తి శ్యామశాస్త్రి కీర్తనలు

### 23న 200 మంది కళాకారుతో నవరత్నాల ఘోస్టిగానం

జగదాంబ, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త




మద్దిలపాలెం కళాభారతి ఆడిటోరియంలో జరుగుతున్న త్యాగరాజ ఆరాధన ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించిన సంగీత కచేరిలో విద్వాన్ ప్రాత కృష్ణమూర్తి చక్కటి రాగా లాపనతోను, స్వరకల్పనతో శ్యామశాస్త్రిగారి కీర్తనలు గానం చేయడంతో అందరి కరతాల ధ్వనులతో ఆడిటోరియం మారుమోగింది. ఈనెల 23న శ్రీరామదాసు జయంతి సందర్భంగా సుమారు 200 మంది కళాకారులు నవరత్నాలను ఘోస్టిగానం ఉంటుందని కళాభారతి కార్యదర్శి డా.గుమ్ములూరి రాంబాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులేనని తెలిపారు.

## రిలియన్స్ సెంట్రో ప్రారంభం

### డిప్యూటీ మేయర్ జియాని శ్రీధర్

విశాఖపట్నం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త



రిలియన్స్ సెంట్రో ఘనంగా ప్రారంభం అయ్యింది. అభివృద్ధి చెందుతున్న విశాఖకు ధీటుగా రిలియన్స్ సెంట్రోలో వస్త్రాలు, అలంకరణ సామాగ్రి ఉన్నాయి అని డిప్యూటీ మేయర్ జీయాని శ్రీధర్ అన్నారు. జగదాంబ పరిధి టర్నర్ చౌల్ట్రీ వద్ద రిలయన్స్ సెంట్రో షాపింగ్ మాల్ గురువారం ప్రారంభమైంది. ఇందులో ముఖ్యఅతిధిగా పాల్గొన్న జియ్యాని శ్రీధర్ జ్యోతి ప్రజ్వలన చేసి మాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిలయన్స్ సంస్థ వ్యాపారంతో పాటు ఎంతోమందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని ఆనందం వ్యక్తం చేశారు. సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ రిలయన్స్ సెంట్రో డిజైన్లతో కూడిన వస్త్రాలు, వివిద రకాల అలంకరణ సామాగ్రి బేగులు లభిస్తాయి అన్నారు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో 300 రకాల బ్రాండ్‌లకు వేదికగా రిలియన్స్ నిలుస్తుందన్నారు. ప్రారంభ ఆఫర్ కింద రూ 5వేలు షాపింగ్ చేస్తే ఐదు వేల రుపాయాలు గిఫ్ట్ వోచర్ అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపిపై పెద్దఎత్తున దాడి జరుగుతోంది

### -22న ఎమ్మెల్సీ నామినేషన్ దాఖలు - ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్




విశాఖపట్నం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

నగరంలోని లాసన్స్‌బే కాలనీలో గల బిజెపి కార్యాలయంలో గురువారం జరిగిన మీడియా సమావేశంలో బిజెపి రాష్ట్ర ప్రధానకార్యదర్శి, ఎమ్మెల్సీ పివిఎన్.మాధవ్ మాట్లాడుతూ బిజెపి పై పెద్దఎత్తున దాడి జరుగుతోందన్నారు. రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజుపై అసత్య ఆరోపణలు వచ్చాయని, ఒక ఎకరం ఇద్దరు వ్యక్తులు ఇచ్చారు. లీజుపై రిజిస్ట్రేషన్ కూడా చేసారని స్పష్టం చేసారు. కన్నా లక్ష్మీనారాయణ రాజీనామ దురదృష్టకరమన్నారు. పార్టీకి ఎటువంటి నష్టం లేదన్నారు.రాష్ట్రంలో ఏకతాటిపై ప్రయాణం సాగుతుందని తెలిపారు.యలమంచిలి బాలికల ఆశ్రమ పాఠశాలలో వాష్‌రూం తలుపులు లేవని వర్తలు రావడం విచరకరమన్నారు.ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిందన్నారు. ప్రభుత్వ అధికారులు, వాలంటీర్లు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారని, దీనిపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోలింగ్ బూత్‌ల ఏర్పాటు అస్తవ్యస్తంగా ఉందన్నారు. ఎన్నికల యంత్రాంగం వైసిపి కొమ్ముకాస్తున్నట్టు ఆరోపించారు. తాను 22వ తేదీన నామినేషన్ దాఖలు చేస్తానని పేర్కొన్నారు. జనసేన మద్దతుతోనే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.

## వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్ధి సీతంరాజు సుధాకర్‌ను గెలిపించాలంటూ ప్రచారం



గాజువాక, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ బలపరిచిన అభ్యర్ధి సీతంరాజు సుధాకర్‌కి ఓటు వేయాలని కోరుతూ 87వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వార్డు పరిధిలోని కణితికాలనీ, కాశీపాలెం, దుగ్గపు వానిపాలెంలో గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ఆదేశాల మేరకు వైసీపీ ఉమ్మడి ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం విస్తృతంగా చేశారు. సుధాకర్‌కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఆయనను గెలిపించాలని కోరుతూ ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు.కార్యక్రమంలో బొడ్డ గోవిండ్, చిత్రాడ వెంకటరమణ, పిన్నింటి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణదేవరాయులు 552వ జయంతి వేడుకలు

గాజువాక, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త



శ్రీకృష్ణదేవరాయులు జంక్షన్ చినగంట్యాడ వద్ద శ్రీ కృష్ణదేవరాయ గాజువాక కాపు సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణదేవరాయులు 552వ జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గాజువాక మెదటి శాసన సభ్యులు చింతలపూడి వెంకటరామయ్య పాల్గొని కృష్ణదేవరాయల విగ్రహంకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణదేవరాయులు పరిపాలనలో ప్రజలు ఎంతో సుఖ:శాంతులతో జీవనం సాగించేవారని అలాగే ఆయన అనేక దేవాలయాలు నిర్మించి తనలో ఉన్న ఆధ్యాత్మికతను చాటారని అన్నారు. తిరుమల దేవస్థానం అభివృద్ధికి ఎంతో కృషి చేశారని అన్నారు. ఇలాంటి మహానీయుడు కాపు సామాజిక వర్గంలో పుట్టినందుకు మన జాతి అదృష్టమని అన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ పాటించాలని కోరారు. జె.ముత్యాలు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో 71వ వార్డు కార్పొరేటర్ రాజాన రామారావు, సియ్యాద్రి సత్యారావు, కట్టా అప్పారావు, తాటికొండ కాశీ, సియ్యాద్రి అప్పారావు, రౌత్ గోవిండ్, జి.సాధురావు, సిరసపల్లి వరహాలు, మోటూరి మహాలక్ష్మీనాయుడు, సియ్యాద్రి పెంటి, ఇందల సోమునాయుడు, యలమంచలి సంజీవరావు, బాబు, రాజు, ఆనంద్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయంను సందర్శించిన కార్పొరేటర్ కొణతాల సుధ



గాజువాక, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

జీవీఎంసీ 61వ వార్డు మల్కాపురం గాంధీజీ వీధి సచివాలయంను ఆ వార్డు కార్పొరేటర్ కొణతాల సుధ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా సుధ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రతీ ఒక్కరికి అందించే విధంగా సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు రోజు అందుబాటులో ఉండాలని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ కార్యక్రమాలు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి అందించే విధముగా మనమందరం కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, సచివాలయ సెక్రటరీ సత్యనారాయణ, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణదేవరాయ సంక్షేమ సంఘం ఆత్మీయ కలయిక పోస్టర్ ఆవిష్కరణ

గాజువాక, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

శ్రీకృష్ణదేవరాయ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురువారం స్టీల్‌ప్లాంట్ ఎల్ఎంఎం పార్కు నందు స్టీల్ కెటీబీ ఆత్మీయ కలయిక పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ ఈనెల 26వ తేదీ ఆదివారం స్టీల్‌ప్లాంట్ నెహ్రూ పార్కులో శ్రీకృష్ణదేవరాయ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ ఆత్మీయ కలయిక ప్రతీ ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.


इंडियन बैंक ఇండియన్ బ్యాంక్ | మహారాణిపేట శాఖ 16-1-8, నావల్ కోస్ట్ బ్యాటరీ ఎదురుగా, మహారాణిపేట, విశాఖపట్నం

**బంగారు నగల వేలము నోటీసు**

ఈ దిగువ ఉదహరించిన వ్యక్తులు బంగారు నగల హామీపై మా బ్యాంకు తాలూక దిగువ దాఖలా నందు అప్పు తీసుకుని బ్యాంకు నిబంధనల ప్రకారం అప్పు తీర్చనందున, వారి బకాయి చెల్లించి వారి యొక్క నగలు విడిపించుకోవలసిందిగా కోరుచూ నోటీసు ద్వారా తెలియజేసినప్పటికీనీ వారు ప్రతిస్పందించనందున, సదరు బంగారు నగలు **ది.27-02-2023, సోమవారం సాయంత్రం గం॥ 4-00 లకు** మా బ్రాంచి ఆవరణలో బహిరంగ వేలము వేసి వారి పేరునయున్న బకాయిలకు జమకట్టుకొనబడును. వేలములో పాల్గొనదలచినవారు **ది.27-02-2023 మధ్యాహ్నం 3 గం॥లలోపు రూ.10,000/-లు** ధరావత్తుగా చెల్లించవలయును. ఎట్టికారణము చూపకనే వేలమును రద్దుచేయుటకు గానీ, వాయిదా వేయుటకు గానీ బ్యాంకు వారికి పూర్తి అధికారము కలదు. వేలము వేసినా కూడా బకాయిలు రద్దుకాని యెడల మిగిలిన బకాయి మరియు ఇతర ఖర్చుల కొరకు వారిపై చట్టరీత్యా తగుచర్య తీసుకొని మిగిలిన బకాయిలను వసూలు చేయబడును. ఈ దిగువ పేర్కొనబడిన ఖాతాదారులలో ఎవరైనా మరణించినయెడల వారి వారసులకు ఈ వేలము నోటీసు వర్తిస్తుంది.

| క్రమ సంఖ్య | ఖాతా నెంబరు/ శాఖ | ఖాతాదారుని పేరు మరియు చిరునామా | నిలువ తూకం మొత్తం గ్రాములలో |
|---|---|---|---|
| 1. | 7130723861 (మహారాణిపేట శాఖ) | పూలపల్లి అలివేలుమంగ తాయారు, డి.నెం.19-1-2/1, కొత్తసాలిపేట, మహారాణిపేట, విశాఖపట్నం. | 14.50 |
| 2. | 7018666471 (మద్దిలపాలెం శాఖ) | పూలపల్లి అలివేలుమంగ తాయారు, డి.నెం.19-1-2/1, కొత్తసాలిపేట, మహారాణిపేట, విశాఖపట్నం. | 20.00 |

ప్రదేశం : విశాఖపట్నం, తేది : 16-02-2023 సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్, మహారాణిపేట శాఖ

## 17న వల్లీనగర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

పీఎం పాలెం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

పోలాకి శ్రీనివాసరావు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆపరేషన్, జోన్-3, విశాఖపట్నం సూచనల మేరకు 17న శుక్రవారం ఉదయం 9 నుండి మధ్యాహ్నం 3గం.ల వరకు 11కెవి రేవాళ్ళపాలెం ఫీడర్, 11కెవి ఎన్టీఆర్ కాలనీ ఫీడర్, 11కెవి-1 ఫీడర్లపై మరమ్మత్తుల నిమిత్తం వల్లినగర్, మధురవాడ హైస్కూల్ ఏరియా, రేవాళ్ళపాలెం విలేజ్, రేవాళ్ళపాలెం పోలీస్‌స్టేషన్ బక్కన్నపాలెం 100 ఫీట్ రోడ్, కె1, కె2, కె3 కాలనీ, బక్కన్నపాలెంవిలేజ్, బక్కన్నపాలెం పోలీస్ బెటాలియన్ ఏరియా, ఎన్టీఆర్ కాలనీ, రైల్వే లేఔట్, లచ్చి రాజు లేఔట్, అయోధ్య నగర్, ఆర్‌టిసి కాలనీ, మానవాంజనేయ కాలనీ, సాక్షి పేపర్, నగరంపాలెం తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా మధురవాడ ఆపరేషన్-సబ్ డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎ.కిరణ్ కుమార్ తెలిపారు.

## శివుడి సేవలో గుడి -బడి బృందం



విశాఖపట్నం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

ఏలూరులోని ప్రణవ పీఠాధిపతి బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ ఆశీస్సులతో విశాఖలో ఆయన శిష్య బృందం గుడి-బడి కార్యక్రమం గురువారం నిర్వహించారు. నగరంలోని రైల్వే న్యూ కాలనీలో ఉన్న శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి వారి దేవస్థానంలో గుడి-బడి కార్యక్రమాన్ని కార్యక్రమాన్ని నిర్వహించారు. దాదాపు 15 మంది ఆలయ ప్రాంగణాన్ని శుభ్రం చేశారు. అనంతరం గోవింద నామాలు స్తుతించారు. మహా శివ రాత్రి ముందు, మాఘమాసంలో ఏకాదశి రోజున నిర్వహించడంతో ఆలయ నిర్వాహకులు అభినందించారు. గత ఏడాది జనవరి నుంచి ఈ కార్యక్రమం నిర్విఘ్నంగా కొనసాగుతోంది.

## సీతంలో ఫండ్ మేనేజ్‌మెంట్ ఫర్ సీనియర్ సిటిజన్స్‌పై కేనేచీ ఇషికావా అతిథి ఉపన్యాసం

మాధవధార, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త



విద్యార్థులలో ఆర్థిక నిధుల నిర్వహణపై అవగాహన కల్పించడానికి సీతంలో మేనేజ్‌మెంట్ విద్యార్థులకు ఫండ్ మేనేజ్‌మెంట్ ఫర్ సీనియర్ సిటిజన్స్ అనే అం శంపై అతిథి ఉపన్యాసం నిర్వహించారు. రామ్‌తేజ్ టెక్నా లజీస్, జపాన్ వ్యవస్థాపకుడు డా.ఎస్.సన్యాసిరావు ఆధ్వ ర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జపాన్‌కు చెందిన కురి నెట్వర్క్ కంపెనీ లిమిటెడ్ ప్రెసిడెంట్ కేనేచీ ఇషికావా ముఖ్యఅతిథిగా వచ్చారు. కేనేచీ ఇషికావా భారతదేశంలో అధిక వనరుల లభ్యత, వినియోగం, ఆర్థిక వృద్ధిని ఏ విధంగా సాధించాలి. నూతన వ్యవస్థాపన వనరుల గురించి క్లుప్తంగా తెలియజేశారు. వయో వృద్ధుల ఆర్థిక ప్రణాళిక, రిస్క్ మేనేజ్‌మెంట్ ఏ విధంగా ఉంటుంది. జపాన్ దేశంలో వయోవృద్ధులపై ఆర్థికమాద్యం ప్రభావం తదితర అంశాలపై కూలంకషంగా వివరించారు. సీతం డైరెక్టర్ డా.ఎం.శశి భూషణరావు, ప్రిన్సిపల్ డా.డి.వి.రామమూర్తి, మేనేజ్‌మెంట్ విభాగాధిపతి డా.ఎస్.వరూధిని, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రాంగణ నియామకాలు సాధించుట ఎలా అంశంపై సీతమ్‌లో అవగాహన సదస్సు



మాధవధార, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

సీతం ఇంజనీరింగ్ కళాశాలలో ప్రాంగణ నియామకాలు సాధించుట ఎలా అన్న అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన డా.వీజీ ప్రసూన చివరి సంవత్సర విద్యార్థులకు రెండు గంటల వ్యవధిలో పలు అంశాల మీద శిక్షణ ఇచ్చారు. ఇందులో ముఖ్యంగా ఏఏ అంశాల మీద పట్టు సాధించాలి అనేది ఆమె తెలియజేశారు. ప్రతి విద్యార్థి భావ వ్యక్తీకరణ నైపుణ్యాలు ఎలా మెరుగుపరచుకోవాలి అనే అంశంపై సుదీర్ఘ చర్చ కొనసాగించారు. విద్యార్థులకు ఎంతగానో ప్రేరణ కల్పించి వారు స్వశక్తితో ముందుకు నడవాలని సూచించారు. ఉద్యోగం సంపాదించడం చాలా తేలికని దానికి కావాల్సిన నైపుణ్యాలు మెరుగుపరుచుకోవాలని ఆమె సూచించారు. సీతం కళాశాల డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణ్‌రావు మాట్లాడుతూ నైపుణ్యాలు మెరుగుపరుచుకుంటే ఉద్యోగం సంపాదించడం తేలికని, ప్రతి విద్యార్థి ధైర్యంగా ముందడుగు వేయాలని ఆయన సూచించారు. డా.వీజీ ప్రసూనకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సీతం కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.వి.రామ్మూర్తి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల వల్ల విద్యార్థులకి ఎంతగానో మేలు జరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సిఎస్ఇ విభాగాధిపతి డా. వేణుమాధవ్, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ బికే రావు పాల్గొన్నారు.

## శివాజీనగర్ తదితర ప్రాంతాల్లో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాఖపట్నం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

11కెవి కూర్మన్నపాలెం విద్యుత్ ఫీడర్లో మరమ్మత్తు పనులు నిర్వహిస్తున్న కారణంగా శుక్రవారం ఉదయం 9గం. నుంచి మధ్యాహ్నం 2గం. వరకు శివాజీనగర్, కూర్మన్నపాలెం, ప్రశాంతినగర్, శాతవాహన నగర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని జోన్-2 ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.కె.నాయుడు తెలిపారు.

## నేడు షిరిడీ సాయి టెంపుల్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాఖపట్నం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

విద్యుత్ సరఫరాలో అంతరాయాలు తగ్గించే నిమిత్తం శుక్రవారం 17న ఆశీలమెట్ట సెక్షన్ ఆఫీస్ పరిధిలో 11కెవి వుడా చిల్డ్రన్ పార్క్ ఫీడర్ విద్యుత్ మరమ్మతులు చేయు నిమిత్తం, ఉదయం 9.30గం.ల నుండి సాయంత్రం 4.30గం. వరకు షిరిడీసాయి టెంపుల్ ఏరియా, సబ్బవరం ఇంటి దగ్గర ఏరియా డాల్ఫిన్ హైట్స్ అపార్ట్‌మెంట్ ఏరియా తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఈఈ జోన్-1 జి.సత్యనారాయణ తెలిపారు.

## ఇంటి పన్నులు వసూళ్లు చేయాలి : ఎంపీడీఓ

చింతపల్లి ఫిబ్రవరి 16 ప్రభాతవార్త



పంచాయితీ కార్యదర్శులు వచ్చే నెల 15 లోగా శతశాతం ఇంటి పన్నులు వసూళ్లు చేయాలని స్థానిక ఎంపిడిఓ లాలం సీతయ్య అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు గురువారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరం నందు పంచాయితీ కార్యదర్శులు, మహిళా పోలీసులు, ఏఎన్ఎంలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో పలు అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది ముఖ ఆధారిత హాజరు(ఎఫ్ఆర్ఎస్) ప్రభుత్వ సెలవు దినం తప్ప ప్రతి రోజు ఉ.10గం.లకు సా.గం.5:30ని. తప్పనిసరిగా వేయాలన్నారు. అలా చేయని వారి వేతనం నిలిపివేయడం జరుగుతుందన్నారు. ఫైబర్ నెట్ సౌకర్యం కావలసిన గ్రామాల వివరాలు పంచాయితీ కార్యదర్శులు నిర్ణీత ప్రొఫార్మాలో అందించాలని ఆయన ఆదేశించారు. జల్ జీవన్ మిషన్‌కు సంబంధించి రూ.5 లక్షల లోపు పనులను పంచాయితీ కార్యదర్శి, గ్రామ సర్పంచ్ కాంట్రాక్టర్లతో మాట్లాడి త్వరితగతిన పూర్తిచేసేలా తగుచర్యలు తీసుకోవాలన్నారు. వసతి గృహాలు, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలను వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు, మహిళా పోలీసులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు తప్పనిసరిగా సందర్శించాలన్నారు. పోషకాహార లోపం గల పిల్లలను గుర్తించి వారి వివరాలను ఏఎన్ఎంలు, మహిళా పోలీసులు సేకరించి ఒక రిజిస్టర్‌లో పొందుపరచాలన్నారు. ఆర్థిక సమ్మిళిత్వం కొరకు మారుమూల గిరిజన ప్రాంతాల్లోని ప్రజలందరికి ఆధార్ కార్డులు, బ్యాంక్ అకౌంట్లు సౌకర్యం కల్పించి బీమా సదుపాయం, సాంకేతిక అక్షరాస్యతను అందించుట కొరకు వెలుగు ఏపీఎం, పంచాయితీ కార్యదర్శులు కృషి చేయాలన్నారు. స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ్)లో భాగంగా వ్యక్తిగత మరుగుదొడ్లు, కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ నిర్మాణంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఎస్‌బిఎమ్(జి) కన్సల్టెంట్ షేక్ వహబ్ సాహెబ్ వివరించారు. ఆరడబ్ల్యూఎస్ ఎఈఈ సర్వేశ్వర, ఈఓపిఆర్‌డి కోరుప్రోలు శ్రీనివాస్, ఏఎంఆర్‌సి రాణి, జూనియర్ అసిస్టెంట్ జాన్ దయా నంద్, పంచాయితీ కార్యదర్శులు, మహిళా పోలీసులు, ఏఎన్ఎంలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## అల్లూరి జిల్లా గురుకుల కళాశాలల కన్వీనర్ ప్రిన్సిపాల్‌గా జి.మాడుగుల ప్రిన్సిపాల్

జి.మాడుగుల, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

అల్లూరి జిల్లా పరిధిలో ఉన్న అరకు (బాలుర) అరకు (బాలికల) పెదబయలు, పాడేరు, జి.మాడుగుల, చింతపల్లి, కొయ్యూరు, జి.కె.వీధి కళాశాలలకు కన్వీనర్ ప్రిన్సిపాల్‌గా స్థానిక జి.మాడుగుల కళాశాలలో ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్న యండమూరి పారయ్యను నియమిస్తూ గురుకులం జాయింట్ సెక్రటరీ ఎం.రమణమూర్తి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు.

## మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించిన మండల విద్యాశాఖాధికారిణి

భీమునిపట్నం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త



మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అల్లిపేటను భీమునిపట్నం మండల విద్యాశాఖాధికారిణి కె.వి.బాలామణి ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థులకు రెమిడియల్ తరగతులు నిర్వహించవలసిన ఉపాధ్యాయులను ఆదేశించారు. వర్క్ పుస్తకాలు, విద్యార్థుల నోట్స్, ఇంకా బాగా సరిదిద్దాలని సూచించారు. విద్యార్థులపై ఇంకా ప్రత్యేక శ్రద్ధ వహించాలని, తల్లిదండ్రుల, పేరెంట్స్ కమిటీ సభ్యుల సహకారంతో పాఠశాలను బాగా అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఐదు సంవత్సరాలు నిండిన విద్యార్థులను ఇప్పటినుండే వారి వివరాలను స్థానికంగా ఉండే అంగన్వాడీ సెంటర్ నుండి సేకరించి భద్రపరచుకోవాలని సూచించారు. పాఠశాల అనంతరం ఒక అరగంట ఎవరైతే వెనుకబడి ఉన్నారో ఆ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించమని సూచించారు. అదేవిధంగా లీడ్ (అభ్యసనాభివృద్ధి కార్యక్రమం) తరల్ కార్యక్రమాలను చక్కగా నిర్వహించమని తెలియజేశారు. విద్యార్థులు చదవడం, రాయడంలో లోపాలను అధిగమించేలా సరైన ప్రణాళికలు వేసుకోవాలని చెప్పారు. ప్రధానోపాధ్యాయులు ఆర్.ఆదియ్య, ఉపాధ్యాయులు ఇందిరా కుమారి, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ హాకీ పోటీలకు ఆడుతున్న యలమంచిలి క్రీడాకారులు



యలమంచిలి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

13వ హాకీ ఇండియా సీనియర్ ఉమెన్ జాతీయ ఛాంపియన్‌షిప్ టోర్నీలో యలమంచిలికి చెందిన ముగ్గురు క్రీడాకారిణులు ఆడుతున్నట్లు జిల్లా హాకీ అసోసియేషన్ కో-ఆర్డినేటర్ కొటారు నరేష్ తెలిపారు. కాకినాడలోని జిల్లా స్పోర్ట్స్ క్రీడామైదానంలో ఈనెల 15వ తేదీ నుంచి 26 వరకు జాతీయ హాకీ టోర్నమెంట్ జరుగు తుందని తెలిపారు. మొదటిసారిగా టర్ఫ్ ఫీల్డ్ మీద జరిగే ఈ టోర్నమెంటులో దేశంలోని సుమారు 30 రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులు ఆడుతున్నారని తెలిపారు. ఈ పోటీలలో పాల్గొను హాకీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టుకు అనకాపల్లి జిల్లా నుండి యలమంచిలికి చెందిన ముగ్గురు హాకీ క్రీడాకారిణులు లొట్ల మేరీ, లొట్ల కృప జి.గాయత్రీలో ఈ టోర్నీలో ఆడుతున్నట్లు తెలిపారు. జాతీయ సీనియర్ పోటీలకు కొత్త జిల్లా అనకాపల్లి నుండి ముగ్గురు ఎంపిక అవ్వడం పట్ల జిల్లా అసోసియేషన్ ప్రతినిధులు స్థానిక సీనియర్ క్రీడాకారులు అభినందనలు తెలిపారు.

## ప్రతి రైతు ఈ కేవైసీ నమోదు తప్పనిసరిగా చేసుకోవాలి : జిల్లా వ్యవసాయ అధికారి

యలమంచిలి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త



యలమంచిలి మండలంలో కృష్ణాపురం గ్రామంలో గురువారం పంట నమోదు ప్రక్రియను జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రావు పరిశీలించారు. మండలంలోని ఇప్పటి వరకు 1545 ఎకరాల్లో పంట వేయడం జరిగిందని తెలిపారు. పంట వేసిన ప్రతి రైతు ఈ కేవైసీ నమోదు తప్పనిసరిగా చేసుకోవాలని సూచించారు. పులపర్తి రైతు భరోసా కేంద్రంలో పనితీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ రవి ప్రకాష్, ఏవో ఉమాదేవి వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర రాజకీయాల భవిష్యత్‌ను మార్చేది యువతే : టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు



భీమునిపట్నం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

రాష్ట్ర అభివృద్ధికి, రాజకీయ చైతన్యానికి నాంది యువతేనని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కురుపాం నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు. భీమిలి నియోజకవర్గం నారా లోకేష్ యువజన ఫౌండేషన్ అధ్యక్షులు తుపాకుల సంతోష్ రాజ్ 37వ జన్మదినం సందర్భంగా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో లోకేష్ ఫౌండేషన్ సభ్యుల సమక్షంలో పూలమాలలు, శాలువాలతో సత్కరించి కేక్ కట్ చేయడమైనది. అనంతరం భవిత పాఠశాల విద్యార్థులకు స్నేక్స్ పంపిణీ చేశారు. ముఖ్య అతిథిలుగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, మాజీ జెడ్పిటిసి శరగడం అప్పారావు పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీకి భవిష్యత్ యువతేనని అన్నారు. రానున్నది తెలుగుదేశం పార్టీ పాలనేనని, అందరూ ఇప్పటినుండే ప్రణాళిక ప్రకారం అడుగులు వేయాలని, పార్టీ అధికారంలోకి వచ్చేందుకు కృషి చేయాలని అన్నారు. అదేవిధంగా నేడు పుట్టినరోజు జరుపుకుంటున్న సంతోష్ రాజు ఇలాంటి జన్మదినాలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కాసరపు నాగరాజు, పెంటపల్లి యోగీశ్వరావు, కనకల అప్పలనాయుడు, పాసి త్రినాద్ కుమార్, కొక్కిరి అప్పన్న, వాడమొదలు సత్యారావు, గండిబోయిన పోలిరాజు, రాజగిరి రమణ, జలగడుగుల మురళి, అప్పికొండ నూకరాజు, నారా లోకేష్ యువజన ఫౌండేషన్ సభ్యులు దౌలపల్లి హరీష్, రవి, హరీష్, కొయ్య రమేష్ రెడ్డి, సుందర్, కోరాడ రాంబాబు, రవి చరణ్, జి.కె యాదవ్, నాయకులు వాడమొదలు రాంబాబు, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌విఎల్‌ఎన్ఎస్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో ఓపెన్ డే కార్యక్రమం



భీమునిపట్నం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

కమిషనర్ ఆఫ్ కాలేజ్ ఎడ్యుకేషన్ ఆంధ్రప్రదేశ్ వారి ఆదేశానుసారం జూనియర్ కళాశాలలో విద్యనభ్యసించుచున్న విద్యార్థులకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ఉనికిని చాటుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉన్న మౌలిక వసతులను పరిచయం చేసి, తద్వారా వారు నాణ్యమైన విద్యావకాశాలను పొందుటకు అనుగుణమైన పరిస్థితులు కల్పించుటకు తలపెట్టిన ఓపెన్ డే కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎస్.వి.ఎల్.ఎన్.ఎస్. గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో ఈనెల 20న నిర్వహించనున్న ఓపెన్ డే కార్యక్రమానికి జూనియర్ కళాశాలలో ఇంటర్ చదువుతున్న విద్యార్థులను ఆహ్వానించుటకు, అధ్యాపకులు జూనియర్ కళాశాలను సందర్శించి అక్కడ అధ్యాపకులను విద్యార్థులను ఆహ్వానం పలికినట్లు కళాశాల అధ్యక్షులు డా.ఆర్.మంజుల తెలిపారు.

## విద్యార్థులకు హిమోగ్లోబిన్ టెస్టులు

భీమునిపట్నం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త



తగరపువలస ఒకటవ వార్డు, జివిఎంసి ప్రాథమిక పాఠశాల, బంగ్లా మెట్ట ప్రధానోపాధ్యాయుడు రెడ్డిపల్లి అప్పలరాజు ఆధ్వర్యంలో ఆశా వర్కర్ మాదాబత్తుల స్వాతి పాఠశాలలోని విద్యార్థులందరికీ ఐరన్ టాబ్లెట్లు వేశారు. ఎండ తీవ్రత దృష్ట్యా విద్యార్థులందరూ సరైన జాగ్రత్తలు తీసుకోవాలని అదే విధంగా విద్యార్థులకు అన్ని రకాలు టెస్టులు (పరీక్షలు) నిర్వహిస్తామని తెలియజేశారు. ఇప్పటికే చాలా మందికి హిమోగ్లోబిన్ టెస్టులు నిర్వహించామని అదేవిధంగా విద్యార్థులకు ఈమధ్య వస్తున్న జ్వరాలను దృష్టిలో ఉంచుకొని మిగతా టెస్టులు కూడా నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరహరశెట్టి రమేష్, బుగత మల్లిక, పిన్నింటి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలుకు 19న ఆఖరి రోజు

పద్మనాభం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా, పద్మనాభం మండలంలో ఉన్న రైతు భరోసా కేంద్రాలలో ఈనెల 19వ తేదీ లోపు చివరి రోజుగా గుర్తించి రైతు సోదరులందరూ ధాన్యమును కొనుగోలు సెంటర్ల వద్దకు అమ్మకానికి తీసుకువెళ్లాలని పద్మనాభం ఏవో ఎంవిఎస్ చలం తెలిపారు. 19వ తేదీ లోపు రైతులు ధాన్యం కొనుగోలు చేస్తున్న రైతు భరోసా కేంద్రాలలో పేర్లు నమోదు చేసుకోవాలని ఇది ప్రభుత్వ నిర్ణయం అని 19వ తేదీ దాటిన తర్వాత షెడ్యూలు చేయడం జరగదని రైతు సోదరులందరూ గమనించాలని తెలిపారు. పొట్నూరు, బాంధవపురం, కృష్ణాపురం, పాండ్రంగి, అనంతవరం గ్రామపంచాయతీలో ఉన్న రైతు భరోసా కేంద్రాలలో రైతులు ధాన్యం కొనుగోలుకు తమ పేర్లను తెలిపరచాలని ఈ సందర్భంగా తెలిపారు.

## 18న డే అండ్ నైట్ వాలీబాల్ పోటీలు

భీమునిపట్నం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని ఈ నెల 18న చిట్టివలస ఫుట్ బాల్ గ్రౌండ్‌లో జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలు డే అండ్ నైట్ ఒక్క రోజులో నిర్వహించనున్నట్లు చిట్టివలస భీమిలి వాలీబాల్ అసోసియేషన్ కన్వీనర్ బోర శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ పోటీలను 18న ఉదయం 9గం.కు వైఎస్ఆర్సిపి నాయకులు అక్రమాన రామునాయుడు చేతుల మీదుగా ప్రారంభించినునట్లు తెలిపారు. ఈ పోటీలు నాటౌట్, లీగ్ పద్ధతిలో నిర్వహించనున్నట్లు అన్నారు. పోటీలో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి రూ.10 వేలు, ద్వితీయ బహుమతి రూ.6వేలు, తృతీయ బహుమతి రూ.4వేలు నాలుగవ బహుమతి రూ.2వేలు ఇవ్వనున్నట్లు చెప్పారు. ఈ పోటీల్లో పాల్గొనుటకు ఆసక్తి కనబరిచిన వాలీబాల్ టీములు వారు తమ పేరును నమోదు చేసుకోవాలని తెలిపారు.

## అనుకోని విపత్కర సంఘటనలను ఎదుర్కోవడమే మానవ జీవితం



పీఎం పాలెం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

డా.బి.ఆర్.అంబేద్కర్ గురుకులం సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్, కొమ్మాదిలో కళాశాల ప్రిన్సిపాల్ టి.నాగమణి ఆధ్వర్యంలో విశాఖపట్నం జిల్లా తిమ్మాపురం నుంచి ఎన్‌డిఆర్ఎఫ్ ఇండియా, ప్రాంతీయ స్పందన కేంద్రం నుంచి ఆర్ ఆర్‌సి ఇన్‌స్పెక్టర్ గడే ఈశ్వరరావుతో కూడిన 10మంది బృందంతో విచ్చేసి సగటు మానవ జీవితంలో ఎదుర్కొను అనుకోని విపత్కర సంఘటనలను ఏవిధంగా ఎదుర్కోవలెనన్న విషయం పట్ల అవగాహన కలిగించారు. ఈ అవగాహన కార్యక్రమంలో కార్డియర్ పల్మినరీ రెస్క్యూ, బ్లీడింగ్ కంట్రోల్, తుఫానుల కారణంగా నీళ్లలో మునిగిపోతే ఎలా బయటపడాలి తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఉపాధ్యాయులు, ఎస్.వి. రమణ, ఆర్.రామప్రసాదరావు, కెవిఎల్ నర్సింహ రావు, టి.రాంబాబు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## రైతులకు వ్యవసాయ పరికరాలు

రంపచోడవరం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మన్యం కో-ఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో రైతులకు ఆర్ఎస్ స్వేచ్ఛ సొసైటీ చైర్మన్ కంటా స్వాతి చేతులమీదుగా వ్యవసాయ పరికరాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మాట్లాడుతూ ఆరోగ్యం పట్ల దృష్టిలో పెట్టుకొని ఆర్గానిక్ వ్యవసాయ ప్రోత్సహించాలని ముఖ్యంగా రైతులు పరికరాలు కోసం చాలా మంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇలాంటి తరుణంలో మన్యం సొసైటీ ద్వారా ఇచ్చే పథకాలు ఉపయోగించుకొని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు ఉదయ్ శ్రీనివస్, మగేశ్వరవు, శ్రీను, అనూషలోవ, అరుణ లింగరాజు, రాజు పాల్గొన్నారు.

## సబ్సిడీ రుణాలు అందేలా కృషి చేస్తున్నాం



భీమునిపట్నం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పరిధిలో ఉన్న అన్ని తెలుకుల కుటుంబాల వారికి సబ్సిడీ రుణాలు అందేలా కృషి చేస్తున్నామని విశాఖ నగర మాజీ డిప్యూటీ మేయర్, అఖిల గాండ్ల తెలుకుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు దాడి సత్యనారాయణ స్పష్టం చేశారు. గురువారం భీమిలి రూరల్ మండలం రాజులు తాళ్లవలసలో పీఎంఈజీపి రుణాలతో ప్రారంభమైన ఆయిల్ మిల్లులను ఆయన ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వ పథకమైన పీఎంఈజీపి రుణాలను ఇప్పటికే 20 మంది లబ్ధిదారులకు రెండు కోట్ల రుణాలను అందజేశామన్నారు. ట్రస్ట్ బోర్డు చైర్మన్ కల్లేపల్లి కూర్మనాథ్ మాట్లాడుతూ జిల్లాలో నూనె వ్యాపారాలు చేసుకుంటున్న వారందరికీ పక్కాగా ఆయిల్ మిల్లి పెట్టుకోవడానికి అధికారులతోనూ బ్యాం కు వారితో మాట్లాడడం జరిగిందన్నారు. ముందుగా ఆధ్యాత్మిక ప్రవచనకర్త రామకృష్ణ ఆనంద సత్య సాయి సేవా సమితి ఉభయ తెలుగు రాష్ట్రాల టెక్నో కో-ఆర్డినేటర్ రాంప్రసాద్ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిటీ తెలుకుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి జామి అప్పలరాజు, సంఘం నాయకులు గొట్టిపెల్లి సత్యనారాయణ, నరవ రాము పాల్గొన్నారు.

## పాండ్రంగి పంచాయితీలో నూతన బోరు తవ్వకం

### ప్రారంభించిన పాండ్రంగి పిఎసిఎస్ చైర్మన్ అముజురి అప్పారావు

భీమునిపట్నం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త



విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం పాండ్రంగి పంచాయితీలో కొయ్య కొండ వద్ద నిర్మిస్తున్న జగనన్న కాలనీలకు అదనపు బోరును పాండ్రంగి పిఎసిఎస్ చైర్మన్ అముజూర అప్పారావు బోరు తవ్వకాన్ని ప్రారంభించారు. జగనన్న కాలనీలో నిర్మాణాలను వేగంగా చేపట్టాలని ఉద్దేశంతో అదనపు బోరు వేయడం జరిగినదని దీనివలన పూర్తి స్థాయిలో గృహ నిర్మాణాలకు గృహ అవసరాలకు ఇబ్బంది కలగకుండా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మ నాభ మండలం హౌసింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్ ఢిల్లీశ్వరరావు స్థానిక ఎంపిటిసి ఎన్నింటి రమణ జగనన్న కాలనీ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మత్స్యగుండం మహాశివరాత్రి జాతరకు సర్వం సిద్ధం



హుకుంపేట, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం మత్స్యగుండం మహాశివరాత్రి జాతరకు సర్వం సిద్ధమని పాడేరు సబ్ కలెక్టర్ అభిషేక్ తెలిపారు. గురువారం మఠం పంచాయితీలోని మత్స్య గుండం దేవాలయం జాతర ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి చేశారని ఐటిడిఎ ఆధ్వర్యంలో రవాణా భద్రత తదితర ఏర్పాట్లు చేస్తున్నారని తెలిపారు. ఈ జాతరకు విచ్చేయు భక్తులు ఈ జాతర విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో హుకుంపేట ఎంపీడీవో ఆర్ వెంకట్రావు ఎమ్మార్వో రాజ్యలక్ష్మి ఎస్సై బి.సతీష్ శాంతకుమారి గౌరవ అధ్యక్షులు ఎన్.సూర్యనారాయణ వచ్చా కమిటీ అధ్యక్షులు ఎం సింహాచలం నాయుడు ఏం.గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## 17న మచ్చ లింగేశ్వర జాతర... గట్టి బందోబస్తు ఏర్పాటు

హుకుంపేట, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త



17వ తేదీ నుండి మత్స్యగుండంలో జరుగు మచ్చ లింగేశ్వర జాతరకు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశామని సీఐ సుధాకర్ తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గురువారం మత్యగుండం సందర్శించి అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం మూడు రోజులు జాతరకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 220 మంది పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జాతర సమయంలో జేబు దొంగతనాలు మత్స్యదర్శిని దగ్గర అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన జాగ్రత్తలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. అదీకాక మత్స్యలింగేశ్వర దర్శనం కోసం భక్తులు రద్దీని తట్టుకునే విధంగా ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారో ఆలయ కమిటీ సభ్యుని అడిగి తెలుసుకున్నారు. ఈ మూడు రోజులు జరిగే జాతరకు విచ్చేయుచున్న భక్తులు ఈ జాతరను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై బి.సతీష్ సర్పంచ్ శాంతకుమారి కమిటీ అధ్యక్షులు సింహా చలం నాయుడు ఎం.గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## బాలిక కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి



దేవీపట్నం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

దేవీపట్నం మండలం ముసుళ్ళ గుంట ఆశ్రమ పాఠశాలలో కచులురు గ్రామానికి చెందిన కనెం ఈశ్వరి ముసుళ్లగుంట పాఠశాలలో పదో తరగతి చదువుతున్నది. ఆమె ఆరోగ్య సమస్య రావడం వల్ల ఉపాధ్యాయులు కాకినాడ జిజిహెచ్ హాస్పిటల్లో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ మరణించింది. ఈ విషయం తెలుసుకున్న రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధన లక్ష్మి విద్యార్థి తల్లిదండ్రులను పరామర్శించారు. వాళ్లకు తగు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దేవీపట్నం ఎంపీపీ కుంజం మురళి జెడ్పిటిసి శిరసం సత్యవేణి పెద్దబ్బు పోచమ్మ చైర్మన్ కట్టా సత్తిబాబు చిన్న రమణయ్యపేట ఉపసర్పంచ్ బుడ్డిగా శ్రీనివాస్ వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముసుళ్లగుంట ఆశ్రమ పాఠశాల విద్యార్థినుల మృతిపై విచారణ జరపాలి

### జనసేన మండలి కన్వీనర్ సారపు రాయుడు

దేవీపట్నం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త



దేవిపట్నం మండలం ముసలిగుంట గిరిజన ఆశ్రమ పాఠశాలలో అసలు ఏం జరుగుతుందో అర్థం కావడం లేదని జనసేన మండలి కన్వీనర్ సారపు రాయుడు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారం రోజులు తిరగకుండా మరో పాప చనిపోవడం చాలా దారుణమని అసలు వ్యవస్థ ఎటువైపు వెళుతుందో తెలియడం లేదని పూర్తి స్థాయిలో ఒక కమిటీని నియమించి నివేదికను తయ్యారు చెయ్యాలని రోజుల వ్యవధిలోనే చిన్నారి మృతి చెందడం అనుమానాలకు దారితీస్తుందని అన్నారు. అసలు హాస్టల్లో పరిస్థితులు ఏంటో పూర్తిగా తెలియడం లేదని ఆయన మాట్లాడుతూ సరైన మెడికల్ రిఫరెన్స్ లేకుండా మొక్కుబడిగా వైద్యం అం దిస్తున్నారా లేక ప్రాణాలంటే లెక్కలేనట్టు కనిపిస్తుందని యజమాన్యానికి, జిల్లా కలెక్టర్‌కి, స్థానిక పిఓకి విషయాన్ని ఫోన్‌లో తెలుసుకుని చర్యలు తీసుకోమని ఆర్డర్స్ వేసి సరిపెట్టేస్తున్నారని మరో చిన్నారి ప్రాణం పోయిందని ప్రాణాలమీదకు వచ్చేంత వరకు ఎందుకు స్పందించట్లేదో అర్థం కావడం లేదని దీనిపై సమగ్ర నివేదికను తయ్యారు చెయ్యాలని దేవిపట్నం మండల జనసేనపార్టీ మండల కన్వీనర్‌గా డిమాండ్ చేస్తున్నామని ఆయన అన్నారు.

## 18న జీసీసీ ఖళాశీల జనరల్ బాడీ సమావేశం

జి.మాడుగుల, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

అరకువేలి మండల జీసీసీ గోడౌన్ ఆవరణలో ఈనెల 18న జీసీసీ ఖళాశీల సమస్యల పరిష్కారానికి జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించుటకు ఎఐటియుసి అల్లూరి జిల్లా ప్రధాన కార్యదర్శి వి.పండు బాబు, మేస్త్రీలు, నాయకులు నిర్ణయించడమైనదని తెలిపారు.

## ఉపముఖ్యమంత్రి బూడిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే



నర్సీపట్నం ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

ఉపముఖ్యమంత్రి, రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి బూడి ముత్యాలనాయుడును నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు విషయాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో గొలుగొండ మండల సచివాలయ కో-ఆర్డినేటర్ కొరుప్రోలు పాణి శాంతారాం, గుండుపాల ఎంపిటిసి సత్యనారాయణ, ఉప సర్పంచ్ వెంకట లోకేష్, రామలక్ష్మణ తదితరులు ఉన్నారు.

## రక్త దానంతో ప్రాణ దాతలుగా నిలవండి :జిల్లా కలక్టర్ సుమిత్ కుమార్

పాడేరు, ఫిబ్రవరి16,ప్రభాతవార్త

రక్తదానం చేయడం ద్వారా ప్రాణదాతలుగా నిలవాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పిలుపునిచ్చారు. గురువారం కలక్టరేట్ సమావేశ మందిరంలో రెడ్ క్రాస్ ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని కలక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రక్తదానం చేయటం వల్ల ఎటువంటి నష్టమూ లేదని, ఆరోగ్యవంతులందరూ రక్తదానం చేయవచ్చని సూచించారు. జిల్లాలో అవసరమైనంత రక్త నిల్వలు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. డిగ్రీ కళాశాలల వద్ద ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి రక్త సేకరణ గావించాలన్నారు. అదేవిధంగా పోలీస్, ఆర్‌టిసి కార్యాలయాల ఫరిధిలో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయటం ద్వారా ఎక్కువ యూనిట్ల రక్తం సేకరించటానికి వీలు పడుతుందన్నారు. రక్తదాన శిబిరంలో పది యూనిట్ల రక్తం సేకరించినట్లు రెడ్‌క్రాస్ కార్యదర్శి ఈశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేసి శివ శ్రీనివాసు, డిఆర్ఓ పి.అంబేద్కర్, రెడ్‌క్రాస్ కో-ఆర్డినేటర్ కోటేశ్వరరావు, సభ్యులు జయ, సూర్యారావు, పేతాలజిస్ట్ డా.జి.రూపకళ, తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల శాసన మండలి ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ గెలుపే లక్ష్యం పని చేద్దాం

### శ్రేణులకు పిలుపునిచ్చిన పాడేరు ఎమ్మెల్యే, ఏఎస్ఆర్ జిల్లా అధ్యక్షులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి

### -పార్టీ నాయకులు, కార్యకర్తలకు పరిచయం చేసుకున్న సీతంరాజు సుధాకర్




పాడేరు, ఫిబ్రవరి16,ప్రభాతవార్త

పట్టభద్రుల శాసన మండలి ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ గెలుపే లక్ష్యంగా పని చేయాలని పార్టీ శ్రేణులకు పాడేరు శాసన సభ్యులు, అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి పిలుపునిచ్చారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు నియోజకవర్గ శ్రేణులకు ఆ పార్టీ పట్టభద్రుల శాసనమండలి అభ్యర్థి సీతంరాజు సుధాకర్ గురువారం పాడేరులోని శ్రేణులతో పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు, ఏఎస్ఆర్ జిల్లా అధ్యక్షులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ శాసనమండలి ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి బలపరిచిన సీతంరాజు సుధాకర్ గెలుపే లక్ష్యంగా మనమంతా ఐక్యంగా పనిచేయాల్సి ఉందని ఆమె పేర్కొన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఉన్న ప్రతి పట్టభద్రులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పక్షాన నిలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఇదివరకు గిరిజన ప్రాంతంలో జరిగిన అభివృద్ధిని ఈ మూడున్నరేళ్లలో జరిగిన అభివృద్ధిని ఒక సారి బేరీజు వేసుకొని సీతంరాజు సుధాకర్‌కి మద్దతు ఇవ్వాలని కోరారు. నిరంతరం గిరిజనుల సంక్షేమమే లక్ష్యంగా వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అందుకనే శాసనమండలి ఎన్నికల్లో సీతంరాజు సుధాకర్‌ని గెలిపించమని గిరిజన పట్టభద్రులు అందరిని కోరడం జరుగుతుందని భాగ్యలక్ష్మి అన్నారు. గిరిజన ప్రజలంతా ఈ శాసనమండలి ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలిస్తేనే ఈ ప్రాంతంలో మరింత అభివృద్ధి కార్యక్రమాలు చేయడానికి ప్రభుత్వం, ముఖ్యమంత్రి మరింత ఆసక్తి చూపుతారని చెప్పారు. ప్రస్తుతం జరుగుతున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలను గాని, జిల్లాకు మంజూరైన వైద్య కళాశాల నిర్మాణం, ఇతరేతర అభివృద్ధి కార్యక్రమాలు గాని మరింత వేగవంతంగా జరిగేందుకు ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి గెలుపు మరింత ఉత్సాహాన్ని ఇస్తాయని చెప్పారు. ప్రతి కార్యకర్త ఓటర్ల వద్దకు వెళ్లి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత గిరిజలకు జరిగినటువంటి మేలును వివరించి సీతంరాజు సుధాకర్ గెలుపునకు కృషి చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. అనంతరం పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ మాట్లాడుతూ గిరిజనుల అభివృద్ధికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కృషిని ప్రశంసించారు. గిరిజన యువత సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని శాసనమండలిలో యువత గొంతుకై వారి సంక్షేమానికి పురాభివృద్ధికి కృషి చేయడానికి అవకాశాన్ని ఇవ్వాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా తాను పని చేస్తానని గిరిజన బిడ్డలందరికీ అందుబాటులో ఉంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ సభ్యులు గొడ్డేటి మాధవి, జల్లిపల్లి సుభద్ర మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఈ మూడున్నరేళ్ల కాలంలో గిరిజనులకు చేసిన మేలును వివరించి సీతంరాజు సుధాకర్‌ని గెలిపించుకుందామని వారు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పాడేరు నియోజకవర్గ పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర, జిసిసి చైర్‌పర్సన్ శోభా స్వాతిరాణి, ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు ఎమ్.వెంకటలక్ష్మి, మాజీ మంత్రి బాలరాజు, పాడేరు, జి.మాడుగుల, చింతపల్లి, కొయ్యూరు, జికె వీధి మండలాల ఎంపీపీలు, జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

### మాజీ మంత్రి కిడారి శ్రావణ్‌కుమార్ చొరవతో

## పాడేరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నుండి అంబులెన్స్ ఏర్పాటు



పాడేరు, ఫిబ్రవరి16,ప్రభాతవార్త

విశాఖపట్నం కేజీహెచ్‌లో 15రోజులుగా చికిత్స పొందుతూ శిశువు మరణించారని అల్లూరి సీతారామరాజు జిల్లా కుమడ గ్రామనికి వెళ్లాలని చెండ మహేశ్వరీ కుటుంబ సభ్యులు తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్‌చార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ క్యాంపు కార్యాలయంలో ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వగా వెనువెంటనే కేజీహెచ్ ఎస్టీ సెల్ సిబ్బందితో మాట్లాడటం జరిగిందని వారిలో స్పందన కరువైందని విశాఖలో ఉన్న స్మశాన వాటికలో వెళ్తే 1500 రూపాయలు మీరు చెలిస్తే దహన సంస్కారణ చేస్తారని చెప్పగా ఇదే విషయంపై అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ సుమిత్ర కుమార్ కార్యాలయానికి తెలియజేయడం జరిగిందని కేజీహెచ్ ఎస్టీ సెల్ సిబ్బంది స్పందించకపోవడంతో చెండా మహేశ్వరీ తన భర్తతో కలిసి విశాఖ నుండి స్కూటీ మీద మృతి చెందిన శిశువుతో ప్రయాణం సాగిస్తుండగా వెనువెంటనే కనీసం పాడేరు జిల్లా ఆసుపత్రి నుండి అయిన కుమడ గ్రామం వరకు అంబులెన్స్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సీసీ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.కృష్ణారావుతో మాట్లాడటం జరిగిందని ఇదే విషయంపై కలెక్టర్ కార్యాలయం నుంచి డిఎమ్ అండ్ హెచ్ఓ నుంచి వారికి అంబులెన్స్ ఏర్పాటు చేస్తామని చెప్పారని అయితే అప్పటికే వారు చోడవరం దాటి ఉన్నారని అధికారులకు తెలియజేసారని ఇదే శిశువుతో మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ పట్టుకుని ఆందోళన చేస్తామని అధికారులతో చెప్పగా పాడేరు నుండి కుమడా వరకు అంబులెన్స్ ఏర్పాటు చేశారని ఆదివాసీల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం ఎంత దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ డిమాండ్ చేశారు. ఇదే విషయమై ప్రభుత్వం ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నరని మాజీ మంత్రి శ్రావణ్ కుమార్‌తో పాటు సర్పంచులు బాకురు సర్పంచ్ వెంకటరమణ రాజు, దారెల సర్పంచ్ పాండురంగ స్వామి, అండిభ సర్పంచ్ సత్యనారాయణ, సాగర సుబ్బారావు ప్రభుత్వంపై ధ్వజమెత్తారు.

### శాసన మండలి ఎన్నికలు ప్రశాంతమైన

## వాతావరణంలో నిర్వహించుకొనేలా పగడ్బందీ చర్యలు

### జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున

విశాఖపట్నం, ఫిబ్రవరి 16ప్రభాతవార్త

విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, శాసన మండలి పట్టభద్రుల ఎన్నికల సందర్బంగా బుధవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్‌ను జిల్లా కలెక్టర్ డా.ఏ.మల్లిఖార్జున పోలీస్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఎంఎల్‌సీ ఎన్నికల విషయమై పాత్రికేయులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నేటి నుండి 23వ తేది వరకు అభ్యర్ధులు నామినేషన్ వేసుకోవచ్చున్నారు. ఉదయం 11గం.ల నుండి మధ్యాహ్నం 3గం.ల వరకు రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో నామినేషన్ పత్రాలు స్వీకరించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. రిటర్నింగ్ అధికారి ఛాంబర్ నుండి 100 మీటర్ల లోపు ఎటువంటి వాహనాలకు అనుమతి లేదని, అభ్యర్ధులతో పాటు నలుగురు వ్యక్తులను నామినేషన్ సమర్పించే సమయంలో ఉండవచ్చున్నారు. నేడు ఒక అభ్యర్ధి నామినేషన్ వేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. నామినేషన్ సమర్పించడానికి 23వ తేది వరకు గడువు ఉందని, 24న స్క్రూట్నీ చేయడం జరుగుతుందని, అదే విధంగా 27న నామినేషన్ ఉపసంహరణకు చివరి తేదీగా రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ తెలిపారు. మార్చి 13న పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని, 16న లెక్కింపు జరుగుతుందని విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి జిల్లా, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం జిల్లాలలో పోలింగ్‌కు సంబంధించి స్టాప్ డేటాను సేకరించడం జరిగిందన్నారు. విశాఖపట్నం స్వర్ణభారతి స్టేడియంలో ఎన్నికల సామాగ్రి పంపిణీకి ఏర్పాట్లు జరుగుతుందన్నారు. మొత్తం 331 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయడం జరిగిందని 2,87,258 మంది ఓటర్లుగా నమోదు చేసుకున్నట్లుగా తెలిపారు. ఈ నెల 13వ తేది వరకు ఓటరు నమోదు చేసుకున్న వారి దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారికి ఓటింగ్ అనుమతికి చర్యలు తీసుకుంటున్నామని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ తెలిపారు. పోలీసు కమిషనర్ సి.హెచ్. శ్రీకాంత్ మాట్లాడుతూ ఎం.ఎల్.సి ఎన్నికలకు సంబంధించి పూర్తి బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరుగుతోందన్నారు. నగరంలో 6 చోట్ల చెక్ పోస్టులను ఏర్పాటు చేశామని, జిల్లాలో 1200 మంది సిబ్బందిని వినియోగిస్తామన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కాండాక్ట్ అమలు చేయడం, ర్యాలీలు, సభలు పర్మిషన్ కొరకు ఎ.సి.పి. స్థాయి అధికారిని నియమించడం జరిగిందన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాసమూర్తి, సమాచార పౌర సంబంధాల శాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ వి.మణిరామ్ పాల్గొన్నారు.

## శివరాత్రి ఉత్సవాల పోస్టర్ని ఆవిష్కరించిన ఆలీ



చోడవరం ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

చోడవరంలో నిర్వహించనున్న మహా శివరాత్రి ఉత్సవాలు పోస్టర్ను సినీ నటుడు ఆలీ గురువారం ఆవిష్కరించారు. అంతకుముందు జ్యోతిప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభించారు. ప్రభుత్వ విప్పు స్థానిక ఎమ్మెల్యే ఆలయ గౌరవ అధ్యక్షులు కరణం ధర్మశ్రీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. తొలుత హాస్యనటుడు ఆలీకి ఆలయ మర్యాదలతో పూర్ణ కుంభంతో ఆలయ ప్రధాన అర్చకులు చలపతి ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. అనంతరం జరిగిన సభలో ఆలీ మాట్లాడుతూ 2 ఏళ్ల క్రితం తాను ఈ ఉత్సవాలకు హాజరయ్యానని ఆనాడు ధర్మశ్రీ స్థానిక ఎమ్మెల్యేగా ఉన్నారని, నేడు ప్రభుత్వ విప్ అయ్యారని, మరోసారి వచ్చేటప్పటికి ధర్మశ్రీ మంత్రిగా ఉండా లని ఆకాంక్షించారు. శివరాత్రి ఉత్సవాలను ప్రజలంతా ఘనంగా జరుపుకోవాలని కోరారు. తాను ఇప్పటివరకు 1200 చిత్రాలలో నటించాలని, సినీ రంగంలోకి ప్రవేశించి 42 సంవత్సరాల అయిందని చెప్పారు. సభకు అధ్యక్షత వహించిన ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు ధర్మశ్రీ మాట్లాడుతూ. శివరాత్రి ఉత్సవాలను ప్రజలంతా భక్తి శ్రద్ధలతో కలుపుకోవాలని కోరారు. తనకున్న అనుబంధంతో ఆహ్వానించిన వెంటనే విచ్చేసిన సినీ నటుడు ఆలీకి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆలీని, విప్పు ధర్మశ్రీని ఆలయ కమిటీ వారు, ముస్లిం సోదరులు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడువాక సత్యారావు,ముదెడ్ల శంకరరావు, ఓరుగంటి నెహ్రూ, ఈఓ సత్యనారాయణ మూర్తి, తదితరులు ఘనంగా సత్కరించారు.

## టీ.నగరపాలెంలో రచ్చబండ కార్యక్రమం

### పాల్గొన్న భీమిలి నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్ కోరాడ రాజబాబు



భీమునిపట్నం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గం పరిధి భీమిలి రూరల్ మండలం టీ.నగరపాలెం గ్రామంలో భీమిలి రూరల్ మండల పార్టీ అధ్యక్షులు డిఏఎన్ రాజు ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం భీమిలి నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోరాడ రాజబాబు ముఖ్య అతిథిగా పాల్గొని ఇంటింటి ప్రచారం నిర్వహించి ప్రజల నుంచి సమస్యలను సేకరించి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించి ప్రజల సమస్యలపై రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ కోరాడ రాజబాబు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులు దేశంలో ఏ రాష్ట్రానికి లేవని సంక్షేమం పేరుతో సంక్షోభంలోకి నెట్టేస్తున్న ఈ ప్రభుత్వాన్ని తక్షణమే గద్దె దింపి తెలుగుదేశం ప్రభుత్వాన్ని అధికారులకు తీసుకువచ్చే అవసరం మన రాష్ట్రానికి ఎంతైనా ఉందని అనుభవజ్ఞుడైన కష్టకాలంలో రాష్ట్రాన్ని నడిపించే సత్తా నారా చంద్రబాబు నాయుడుకి మాత్రమే వీలు పడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, రాష్ట్ర వాణిజ్య విభాగ ఉపాధ్యక్షులు కసిరెడ్డి దామోదర్ రావు, రాష్ట్ర బీసీ సెల్ వైస్ ప్రెసిడెంట్ గొల్లంగి ఆనందబాబు, విశాఖ పార్లమెంట్ ఉపాధ్యక్షులు బోయి వెంకటరమణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ పిట్టా సురేష్, కార్యదర్శి సోడిపల్లి నారాయణరావు ఒకటో వార్డు అధ్యక్షులు తమ్మిన సూరిబాబు, రెండో వార్డ్ అధ్యక్షులు బడిగంట నీలకంఠం నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు పతివాడ రాంబాబు, నియోజకవర్గ వాణిజ్య విభాగ జనరల్ సెక్రెటరీ గుండు చిన్నబాబు ఆరో వార్డ్ సెక్రటరీ నాగేశ్వరరావు, టీ.నగరపాలెం ఎక్స్ సర్పంచ్ పొట్నూరు రాము, ఎక్స్ ఎంపీటీసీ పొట్నూరు చిట్టిబాబు, సీనియర్ నాయకులు తమ్మిన రాము, పల్లా రామారావు, కోరాడ రామకృష్ణ, పళ్ళ అప్పారావు తదితర నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కేజపురంలో మెగా పొలంబడి



మాడుగుల ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

మాడుగుల మండలం కేజే పురం గ్రామంలో మండల వ్యవసాయ అధికారి ఎం వాసుదేవ రావు ఆధ్వర్యంలో సూరిశెట్టి గోవిందరావు రైతు పొలంలో గురువారం మెగా పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆత్మ పిడి ఆశా దేవి, డిఆర్‌సిఏ డి.దాసు, ఆత్మ ఐడియా గ్రామ సర్పంచు, ఎంపీటీసీ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మినప పంటలో చేసి వ్యవసాయ పర్యావరణ క్షేత్ర రైతులందరూ పరిశీలన చేసి పురుగు తెగుళ్లను చార్ట్ రూపంలో అందరికీ తెలియజేయటం జరిగింది. ఆత్మ పిడి వాటి ఉపయోగాలు రైతులకు ఇచ్చే సబ్సిడీల గురించి తెలియజేశారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొని అక్కడ రైతులకు అవగాహన కల్పించారు. ప్రకృతి వ్యవసాయం చేయటం వలన మనిషి ఆరోగ్యం ప్రకృతి ఆరోగ్యం వివరించడం జరిగింది పురుగులు తెగుళ్ళకు ఉపయోగించే తగులకు ఉపయోగించే కషాయాల గురించి డెమో చూపించారు. అలాగే ముకుందపురం గ్రామంలో శ్రీనాథ్ గోవిందమ్మ, రవి డ్రై సోయింగ్ క్షేత్రాన్ని విజిట్ చేశారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎన్‌టి రాము, అప్పన్న, చిన్ననాయుడు ఎల్‌టు పార్వతి మీర్ అభి, ఐసిఆర్‌పిలు పాల్గొన్నారు.

## చిరుధాన్యాలపై అవగాహన



మాడుగుల ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో గురువారం మాడుగుల మండలం కేజపురం గ్రామంలో చిరుధాన్యాలపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆత్మ పిడి ఎం ఆశా దేవి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ చిరుధాన్యాల ఆవశ్యకతను వాటి వినియోగం గురించి వివరిస్తూ చిరుధాన్యాలు సాగుమూలంగా తక్కువ ఖర్చుతో అధిక లాభం పొందవచ్చని, వరి పంట సాగునీటికి అయ్యే ఖర్చుతో చిరుధాన్యాలు సాగు చేసుకోవచ్చని సూచించారు. నిత్య అవసరాల్లో చిరుధాన్యాలను అలవర్చుకోవాలన్నారు. మండల వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం శిక్షణ కోఆర్డినేటర్ టి.దాసు చిరుధాన్యాల ప్రాముఖ్యత వివరిస్తూ వీటి వినియోగం వల్ల అనేక రుగ్మతలు అరికట్టవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ మోహన్‌రావుతోపాటు గ్రామ సర్పంచ్ జామి రమణ బాబు, మాజీ ఎంపీటీసీ సభ్యులు ఆడారి కన్నారావు, స్థానిక నాయకులు సూరిశెట్టి గోవిందు, అభ్యుదయ రైతు సూరిశెట్టి శ్రీనివాసరావు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## పాఠశాల మరమ్మతుకు చర్యలు



మాడుగుల ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

మాడుగుల మండలం చింతలూరు ప్రాథమిక పాఠశాల మరమ్మతుకు గురైన నేపథ్యంలో ఆ పాఠశాల మరమ్మతు చేపట్టేందుకు తగు చర్యలు తీసుకుంటున్నట్టు ఎంఈఓ బి.దేవుడమ్మ చెప్పారు. గురువారం ఆ పాఠశాలలో తల్లి దండ్రుల కమిటీ సమావేశం నిర్వహించినప్పుడు పాఠశాల భవనం మరమ్మతుకు గురైందని తల్లిదండ్రులు చెప్పడంతో వాటి మరమ్మతుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇందుకు గ్రామ సర్పంచ్ ముందుకు వచ్చి చర్యలు తీసుకుంటామని చెప్పారు. అలాగే పాఠశాలలో విద్యాబోధన మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ తదితరు విషయాల గురించి ఈ సమావేశంలో చర్చించారు. అలాగే స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో కూడా ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శకుంతల కళ్యాణ్ రాజు, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం డి ఆదినారాయణ, సిఆర్పి బి.అచ్యుతరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ ఇందుమతి, కమిటీ చైర్మన్ కే చిన్నప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## మాడుగుల మండలంలో మరో అందమైన గ్రామాలు




మాడుగుల ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

మాడుగుల మండలంలో మరో ఆరు అందమైన గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ప్రతిపాదించారు. ఆయా గ్రామాలను పరిశీలించేందుకు గురువారం డిపిఆర్‌సి నాగలక్ష్మి సందర్శించి పరిశీలించారు. మండలంలో గల కేజీపురం వీరవెల్లి ముకుందపురం గొటివాడ అగ్రహారం ఎం.కోటపాడు చింతలూరు గ్రామాలను అంద మైన గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు జిల్లా కలెక్టర్కు ఎండిఓ ప్రతిపాదన పంపారు. వాటిలో కేజే పురం వీరవిల్లి జి.అగ్రహారం ముకుందపురం గ్రామాలను పరిశీలించిన డిపిఆర్సి సంతృప్తి వ్యక్తం చేసినప్పటికీ ఈ గ్రామాలన్నీ మరింత పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని పరిశుభ్రత పర్యావరణ ఉట్టిపడి కనిపించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో సంపద తయారీ కేంద్రాలను పరిశీలించడమే గ్రామా ల్లో తడి పొడి చెత్తను, ప్లాస్టిక్ వ్యర్థాలను వేరువేరుగా సహకరించి వాటిని సంపద కేంద్రాలకు తరలించి వర్మి కంపోస్టు తయారుచేసి అమ్మకాలు జరపాలని తద్వారా గ్రామ పంచాయితీలకు ఆదాయం సమ కూర్చుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కేజీపురం గ్రామంలో మండల పంచాయతీ కార్యదర్శితో సమావేశం ఏర్పాటు చేసి గ్రామాలన్నీ అందంగా తీర్చిదిద్దాలని పరిశుద్యాన్ని మెరుగుపరచడంతోపాటు కాలువలు శుభ్రపరుచుకుని పూడికలు తొలగించాలని పరిశుభ్రమైన మంచినీరుని సరఫరా చేస్తూ గ్రామాలు ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పీఎస్ఎల్వీ మీనా కుమారి, గ్రామ కార్యదర్శులు, సచివాల సిబ్బంది గ్రీన్ అంబాసిడర్లు పాల్గొన్నారు.

## జీవీఎంసీ కమీషనర్‌తో మారథాన్ సమావేశం

విశాఖపట్నం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ (జివిఎంసి) కమీషనర్ పి.రాజాబాబు నేతృత్వంలోని ఉన్నత స్థాయి కమిటీ డ్రమ్ కార్యాలయాన్ని సందర్శించి డివిజనల్ రైల్వే మేనేజర్ అనూప్ సత్పతి, వాల్టెయిర్ డివిజన్ బ్రాంచ్ ఆఫీసర్లతో సమావేశమై అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన అనేక దీర్ఘకాల పెండింగ్ సమస్యలపై చర్చించింది. త్వరలో జరగనున్న జీ-20 దేశాల విదేశీ ప్రతినిధుల పర్యటన దృష్ట్యా భూ మార్పిడి, సేకరణ, సుందరీకరణ, చెత్త తొలగింపు, పెండింగ్‌లో ఉన్న బకాయిల క్లియరెన్స్ వంటి పలు అంశాలపై సమావేశంలో చర్చించారు. పరస్పరం ఆందోళన కలిగించే సమస్యలు చాలా వరకు పరిష్కరించబడినందున ఈ సమావేశం రెండు పార్టీలకు చాలా ఫలవంతమైనది. ఈ సమావేశంలో గత పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న భూసేకరణ అంశంపై ఏకాభిప్రాయం కుదిరింది. ప్రాజెక్ట్ కోసం రైల్వే భూమిని ఇచ్చింది దీని కోసం వాల్టెయిర్ డివిజన్ సమానమైన విలువైన భూమిని పొందవలసి ఉంది. అయితే ఈ సమస్య చాలా కాలంగా పెండింగ్‌లో ఉంది. కమీషనర్, జివిఎంసి సమస్యను త్వరగా పరిష్కరించేందుకు అంగీకరించారు. తద్వారా రైల్వే తన అభివృద్ధి కార్యకలాపాలకు భూమిని ఉపయోగించుకోవచ్చు. అనుప్ సత్పతి వినూత్న భావనలను అవలంబించడం ద్వారా నగరాన్ని టాప్ రేటింగ్ ఉన్న నగరాల్లో అత్యుత్తమంగా మార్చడానికి క్లీన్ సిటీ-గ్రీన్ సిటీ ప్రాజెక్ట్‌కు మద్దతు ఇస్తానని హామీ ఇచ్చారు. విశాఖపట్నంలో జరగనున్న జి-20 సమావేశాన్ని దృష్టిలో ఉంచుకుని నగరాన్ని బీటిఫికేషన్ చేయాలని ఆయన పలు సలహాలు ఇచ్చారు. పరస్పర ప్రయోజనాల చర్చలు జరిగాయి. ఇది ఉమ్మడి పనిని పెంచే దిశగా ముఖ్యమైన అడుగుగా పరిగణించబడింది. రైల్వేలకు చెల్లించాల్సిన జివిఎంసి దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న బకాయిలు కూడా సాధ్యమైనంత ఉత్తమమైన పద్ధతిలో క్రమ బద్ధీకరించబడ్డాయి. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారం కోసం జరిగిన భేటీపై ఇరు వర్గాలు సంతోషం వ్యక్తం చేశాయని సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఎ.కె.త్రిపాఠి తెలిపారు.

## ఘనంగా లక్ష కుంకుమార్చన



చోడవరం ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

చోడవరం స్వయంభు గౌరీశ్వరి స్వామి వారి ఆలయంలో ఏకాదశి, శివరాత్రి ఉత్సవాలు ప్రారంభం సందర్భంగా కార్యక్రమం నిర్వహించారు. కోరుకొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అనేక మంది మహిళలు పాల్గొని భక్తిశ్రద్ధలతో స్వామివారికి కుంకుమార్చన నిర్వహించారు.

## బుచ్చయ్యపేటలో కన్వీనర్లు గృహసారథిల సమావేశం



చోడవరం ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

బుచ్చయ్యపేటలో గురువారం గృహ సారథులు సచివాలయ కన్వీనర్ల సమావేశం నిర్వహించారు. మండలంలో గల మల్లం, ఆర్.శివరాంపురం, రాజం, తైపురం, తురకలపూడి, చింతపాక, పెదపూడి, పిపి అగ్రహారం, గుణెంపూడి, పెదమదిన, కేపీ అగ్రహారం బుచ్చయ్యపేట సచివాలయం పరిధిలో ఉన్న సచివాలయం కన్వీనర్లకు, గృహ సారదులకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో అనకాపల్లి జిల్లా అధ్యక్షులు ప్రభుత్వ విప్ చోడవరం శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ ఆధ్వర్యంలో బుచ్చయ్యపేట విశాఖ డైరీ కల్యాణ మండపంలో సచివాలయం కన్వీనర్లకు గృహ సారదులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. బుచ్చయ్యపేట మండల పార్టీ అధ్యక్షులు కొల్లిమల్ల అచ్చంనాయుడు, విశాఖ డైరీ డైరెక్టర్ గేదల సత్యనారాయణ, జడ్పిటిసి దొండా రాంబాబు, ఎంపీపీ దాక వరపూ నాగే శ్వరరావు దేవి నాగ రాజు, రాజాం సర్పంచ్ సర్పంచుల ఫోరం అధ్యక్షులు మరిచా నాని, వైస్ ఎంపీపీ దొండా నారాయణ మూర్తి, వైస్ ఎంపీపీ గొంప చినబాబు, సర్పంచులు ఎంపీటీసీలు కోపరేటివ్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## ఘనంగా భ్రమరాంబిక మల్లికార్జున ఆలయ వార్షికోత్సవ వేడుకలు



మాడుగుల ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

మాడుగుల నియోజకవర్గ పరిధిలో గల కె.కోటపాడు మండలం మేడిచర్ల గ్రామంలో గురువారం శ్రీ భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి వారి ఆలయం 16వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ మాడుగుల నియోజకవర్గం సీనియర్ నాయకులు పైలా ప్రసాదరావు పాల్గొన్నారు. వార్షికోత్సవ నిర్వాహకులు, ఎంపిటిసి మాజీ సభ్యులు పూడి నారాయణమూర్తి, అనకాపల్లి జిల్లా తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి పూడి శ్రీనివాస రావు తదితరులతో కలిసి స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన గుర్రపు పరుగు ప్రదర్శనల విజేత గుర్రాల యజమానులకు పైలా చేతుల మీదుగా నగదు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మాజీ సభ్యులు పూడి నారాయణమూర్తి, గ్రామ పెద్దలు పూడి కృష్ణమనాయుడు, పూడి అప్పలనాయుడు, సింగందొర పాలెం సర్పంచ్ వెలగల పైడంనాయుడు, కింతాడ మాజీ సర్పంచ్ బండారు నరసింహ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్ విద్యార్థునుల సమస్యలపై స్పందించిన మంత్రి

### సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ

### -విధి నిర్వహణలో అలసత్వం చూపిన సిబ్బందిపై సస్పెన్షన్ వేటు




ఎస్.రాయవరం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా, ఎస్.రాయవరం మండలం, లింగరాజుపాలెం మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల వసతి గృహాన్ని గురువారం బి.సి.వెల్ఫేర్, సినీ ఆటోగ్రఫీ, ఐ.ఎండ్.పి.ఆర్.మంత్రి చెల్లుబోయిన వేణు గోపాల కృష్ణ సందర్శించారు. బాలికలకు మౌలిక వసతులు లేవని వచ్చిన వార్తలపై మంత్రి స్పందించి వసతి గృహంలో గదులు, వంటగది, మరుగుదొడ్లను పరిశీలించి, ప్రిన్సిపాల్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వసతి గృహం ఆవరణ అంతా క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థునుల సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని, పాఠశాల భవనం చుట్టూ సిసి కెమెరాలు ఏర్పాటు చేయిస్తామని, రక్షిత మంచినీటి పథకం కింద ఆర్వో ప్లాంట్ ను ఏర్పాటు చేస్తామని, తక్షణమే ఈ భవనమును ఆధునీకరించడానికి రూ.6కోట్లు మంజూరు చేశామని మంత్రి తెలిపారు. నూతన భవనానికి 36 కోట్లు రూపాయలను సి.ఎం. జగన్మోహన్ రెడ్డి మంజూరు చేశారని, స్థలం పరిశీలనలో ఉన్నదని, ఈ ఘటనపై ప్రతిపక్ష పార్టీ రాజకీయం చేస్తున్నదని ఈ విద్యా వ్యవస్థ ఈ దుస్థితిలో ఉండడానికి చంద్రబాబే కారణమని, జగన్మోహన్ రెడ్డి విద్యకు ఎంత ప్రాధ్యానిత ఇస్తున్నారో అందరికి తెలుసునని ఇప్పటికైనా వాస్తవాలు గ్రహించాలని అన్నారు. జిల్లాలో ఉన్న బి.సి.వసతి గృహాల లిస్ట్, వాటి యొక్క సమస్యలు నాకు తెలియపరచాలని ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీచేశారు. విధి నిర్వహణలో అలసత్వంగా వ్యవహరించిన ప్రిన్సిపాల్, ముగ్గురు బోధనా సిబ్బందిని సస్పెండ్ చేస్తున్నామని, త్వరలో సిబ్బంది ని నియమిస్తామని ఆయన తెలిపారు. ఈయన వెంట పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబురావు, బీసీ వెల్ఫేర్ సెక్రటరీ ఏ.కృష్ణ మోహన్, పార్టీ నాయకులు, కార్యకర్తలు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ హాస్టల్‌ను తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్



ఎస్.రాయవరం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

మండలంలోని లింగరాజుపాలెం గ్రామంలో గల బీసీ వెల్ఫేర్ బాలికల పాఠశాలలో గల సమస్యలపై వార్తలు వచ్చిన నేపథ్యంలో అనకాపల్లి జిల్లా జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి ఆకస్మిక తనిఖీ చేపట్టారు. పాఠశాల తరగతి గదులను, వంటగది, మరుగుదొడ్లను పరిశీలించిన ఆమె విద్యార్థునులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల భవనం మార్చే దిశగా దార్లపూడి గ్రామంలో గల భవనాన్ని పరిశీలించారు. నివేదికను జిల్లా కలెక్టర్‌కు అందజేస్తామని, త్వరలో సమస్యను పరిష్కరిస్తామని ఆమె తెలిపారు. అధికారులు పాల్గొన్నారు.

## మండలంలో వినోద్‌రాజు జన్మదిన వేడుకలు



ఎస్.రాయవరం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

రాయవరం మండల మాజీ ఎంపీపీ, తెదేపా సీనియర్ నాయకులు యేజర్ల వినోద్ రాజు జన్మదిన వేడుకలు పెదగుమ్ములూరు తన స్వగృహంలో నాయకులు కార్యకర్తల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వినోద్ రాజు మాట్లాడుతూ శుభాకాంక్షలు తెలిపిన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఆయన అన్నారు.


## ప్రతీ రైతు ఈ కేవైసీ నమోదు చేసుకోవాలి



ఎస్.రాయవరం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

ఈ పంట వేసిన ప్రతి రైతు తప్పనిసరిగా ఈ నెల 25వ తేదీ లోగా ఈ కేవైసీ నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి బి. మోహనరావు తెలిపారు. మండలంలోని దార్లపూడి గ్రామంలో పర్యటించిన ఆయన రబీ ఈ పంట నమోదు చేసిన పొలాలను పరిశీలించారు. రబీ పంట కాలంలో తీసుకోవలసిన చర్యలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణి సౌజన్య, విస్తరణాధికారి నూకరాజు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అడవి రాజుల బాబు విగ్రహ ప్రతిష్ట



కోటవురట్ల, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

కోటవురట్ల మండలం కే.తంగేడు గ్రామంలో అడవి రాజులబాబు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహిం చారు. ముందుగా గ్రామంలో హరి భజనలతో, తప్పిడి గుళ్ళతో, మందు గుండు సామగ్రితో, గ్రామంలో ఊరేగింపుగా తీసుకువెళ్లి నూతనంగా నిర్మించిన అడవి రాజుల బాబు గుడి దగ్గర వేద పండితుల మంత్రాలతో నిష్ట పూజా కార్యక్రమాలతో గ్రామ పెద్దల సహకారంతో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు. అనంతరం భక్తుల కానుకలతో అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మండల వైస్ ఎంపీపీ ఆర్ఎస్ సీతారామరాజు (దత్తుడు) మాజీ శాసనమండ సభ్యులు డివి సూర్యనారాయణ రాజు, చంటి బాబు రాజు, రాంబాబు రాజు, సత్తిబాబు రాజు,ప్రవీణ్ రాజు, తంగేడు సర్పంచ్ కే.శివ ప్రసాద్, గ్రామస్తులు, పెద్దలు, పిల్లలు, యువకులు, గ్రామ మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

# రాష్ట్రంలో తుగ్లక్ పాలన నడుస్తుంది : మాజీ ఎమ్మెల్యే కోళ్ల

శృంగవరపుకోట, ఫిబ్రవరి 16 (లక్కవరపుకోట)



రాష్ట్రంలో ప్రస్తుతం తుగ్లక్ పాలన నడుస్తుందని ఎస్.కోట నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు. గురువారం లక్కవరపుకోటలోని మాజీ ఎమ్మెల్యే కోళ్ల నివాసం వద్ద టీడీపీ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బాలాజీ అప్పలరాంప్రసాద్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా పట్టభద్రుల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ అధినేత చంద్రబాబు ఎమ్మెల్సీ అభ్యర్థిగా బలపరిచిన ఉమ్మడి విశాఖ జిల్లా, రావికమతం మండలం, దొండపూడి గ్రామానికి చెందిన డిగ్రీ కళాశాల ఉపాధ్యాయులు వేపాడ చిరంజీవి పాల్గొని ముందుగా మాజీ ఎమ్మెల్యే కోళ్లను మర్యాద పూర్వకంగా కలుసుకుని ఎమ్మెల్సీగా తన గెలుపునకు కృషి చేయాలని కోరారు. అనంతరం జరిగిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కోళ్ల మాట్లాడుతూ ప్రస్తుతం వైసీపీ ప్రభుత్వంపై ప్రజలు విసిగిపోయి ఉన్నారన్నారు. సీఎం జగన్ పరిపాలన తుగక్ పాలన మరిపిస్తుందన్నారు. ధనార్జనే ధ్యేయంగా సీఎం జగన్ పరిపాలన సాగిస్తున్నారని తెలిపారు. సీఎం జగన్ రాష్ట్రాభివృద్ధి గాలికొదిలేశారని నిత్యావసర ధరలు పెరుగుదల, నిరుద్యోగంతో యువత భవిష్యత్తు అంధకారంగా తయారైందని తెలిపారు. సీఎం జగన్ ఉద్యోగస్థులకు అన్ని రకాలుగా నానా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో రౌడీరాజ్యం సాగుతుందన్నారు. సీఎం జగన్ పరిపాలనతో రాష్ట్రం 30 ఏళ్ళు వెనక్కి వెళ్లిందన్నారు. రాష్ట్రాభివృద్ధి ఒక్క చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ పార్టీని అధికారంలోకి తీసుకురావలసిన బాధ్యత ప్రతీ ఒక్కరూపై ఉందన్నారు. ఇక జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అధినేత చంద్రబాబు బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, అందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోనున్న విద్యావేత్తలు, పట్టభద్రులు, నిరుద్యోగ యువత, నియోజకవర్గంలో టీడీపీ నేతలు, మండల పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, ఐటిడిపి, టిఎన్ఎస్ఎఫ్, తెలుగు యువత, టీడీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ధాన్యం తక్షణమే కొనుగోలు చేయాలి

పార్వతీపురం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త



రైతుల ధాన్యం తక్షణమే కొనుగోలు చేయాలని, లేదంటే ఈనెల 25వ తేదీ నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద రిలే నిరాహార దీక్షలు చేపట్టడం జరుగుతుందని రైతు సంఘాల నేతలు హెచ్చరించారు. గురువారం జరిగిన రైతు కూలీ సంఘాలు జిల్లా రౌండ్ టేబుల్ సమావేశంలో ఈ తీర్మానం చేశారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అధ్యక్షతన జిల్లా రౌండ్ టేబుల్ సమావేశం ఎన్జీవో కార్యాలయంలో జరిగింది. రాజకీయ పార్టీలు, రైతు కూలి సంఘాల నాయకులు సమావేశం పాల్గొన్నారు. ఈ సందర్భంగా అరకు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుమ్మడి సంధ్యారాణి మాట్లాడుతూ ఫిబ్రవరి నెల గడుస్తున్నప్పటికీ రైతుల వద్ద ధాన్యం సేకరణ చేయకపోవడం పాలక పక్ష వైఫల్యానికి నిదర్శమన్నారు. తక్షణమే రైతుల వద్ద ఉన్న ధాన్యం సేకరణ చేసి రైతుల ఆదుకోకపోతే రాజకీయాలకు అతీతంగా రైతు పక్షాన జిల్లా ఉద్యమం చేపడతామన్నారు. జిల్లాలో రైతుల పండించిన పంట పండగ ముందు నుంచే బస్తాలలోకి ఎత్తి రైతుల కల్లాల్లో నెట్టి కట్టి ఉంచడం వల్ల ఒకవైపు ఎలుకలు, పందులు బెడదతో పాటు అప్పుడప్పుడు రైతు ధాన్యం దొంగల పాలు అవుతున్నాయన్నారు. కాపలా ఉంటున్న రైతుల ప్రాణాలకు రక్షణ లేకుండా పోతుందన్నారు. ఈ మధ్యకాలంలో ఏనుగులు రైతులను చంపేస్తున్నా ప్రభుత్వానికి కనికారం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే రైతు ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. రైతుల కోసం ఎటువంటి ఉద్యమం చేపట్టిన మద్దతు ఉంటుందని ఆమె తెలిపారు. రైతు కూలి సంఘం నాయకులు మాట్లాడుతూ రైతు ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకుంటున్న వారు ధాన్యం సేకరించక చేయకపోవడంతో రైతులు రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఐక్య ఉద్యమం ద్వారా రైతులకు అండగా నిలబడదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు, జనసేన పార్టీ నాయకులు వంగల దాలినాయుడు, ఆంధ్ర ప్రదేశ్‌రైతు సంఘం జిల్లా కార్యదర్శి బుడితి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్‌శాఖ అధికార్లపై ఎమ్మెల్యే ఆగ్రహాం

బొబ్బిలి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త



విద్యుత్‌శాఖ అధికారులపై ఎమ్మెల్యే శంబంగి వెంకటచినప్పలనాయుడు ఆగ్రహాం వ్యక్తం చేసారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సాధారణ సర్వ సభ్యసమావేశం ఎంపిపి శంబంగి లక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా ఎమ్మెలేయ శంబంగి పాల్గొన్నారు. అధికారులు మొదటి సమావేశంలో సభ్యులు అడిగిన సమస్యలను ఎంతవరకు తీర్చగలిగారని అడిగి తెలుసుకున్నారు. అధికారులు గైర్హజరు అయితే జిల్లా పరిషత్‌కు తెలియజేయాని ఎంపిడిఓను ఆదేశించారు. విద్యుత్ సమస్యలు గత సమావేశంలో తెలియజేసారని, అయినా ఒక్క సమస్యలు కూడా పరిస్కరించకపోవడం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేసారు. ధాన్యం కొనుగోలు గత సంవత్సరం కంటే బాగుందన్నారు. 20 రోజుల్లో రైతులు ఖాతాలలోకి సొమ్ము జమ అవుతుందన్నారు. ఆర్‌డబ్ల్యుఎస్ ఏఇ ప్రవీన్ మాట్లాడుతూ ఇంటింటి కుళాయిలు రెండు గ్రామాలకు పూర్తి చేసామని, మిగిలిన గ్రామాలకు పనులు మార్చిలోగా పూర్తి చేస్తామన్నారు. వీటికి బిల్లులు ఎప్పటికప్పుడు చెల్లింపులు జరుగుతున్నాయని వివరించారు.

ఈ కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిధి శంబంగి వేణుగోపాలనాయుడు, జెడ్పీటీసి సంకిలి శాంకుమారి, ఎంపిడిఓ అల్లు భాస్కరరావు, పలు శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## స్వయంఉపాధి శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



బొబ్బిలి ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

ప్రతీ మహిళ స్వయం ఉపాది శిక్షణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే శంబంగి వెంకటచినప్పలనాయుడు అన్నారు. గురువారం స్థానిక అభిమాని పౌండేషన్ ఆధ్వర్యంలో నూతనంగా ఏరా ్వటు చేసిన కుట్టు శిక్షణా కేంద్రాన్ని ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ మహిళ స్వతహాగా ఎదగడానికి ఇది ఒక అవకాశమన్నారు. సంస్థ నిర్వాహకుడు రెడ్డిరాజగోపాలనాయుడు మాటా ్లడుతూ 500 మంది మహిళలకు అవకావం కల్పించడానికి సిదం చేసామన్నారు.

## విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి



శృంగవరపు కోట, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

విధ్యుత్ షాక్‌కు గురై ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని కొట్టాం గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి... కొట్టాం గ్రామానికి చెందిన పిల్లా వెంకటరావు (40) అదే గ్రామంలో ఏడువాక అప్పలనాయుడుకు చెందిన విద్యుత్ మొటారును మరమ్మతు చేస్తుండగా ఒక్క సారిగా విద్యుత్ షాక్ గురయ్యాడు. దీంతో స్థానికులు అప్పలనాయుడును ఎస్.కోట ప్రభుత్వ ఆసుపత్రికి ట్రాక్టర్‌పై తరలించారు. అయితే అప్పలనాయుడు అప్పటికే మృతి చెందినట్లు ఆసుపత్రి వైద్యులు నిర్ధారించారు. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## శంబర పోలమాంబ హుండీ లెక్కింపు

మక్కువ, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త



శంబర పోలమాంబ అమ్మవారి 3, 4 వారాలకు సంబంధించి భక్తులు సమర్పించిన హుండీ ఆదాయం లెక్కించడం జరిగింది. చదురుగుడి వనం గుడి హుండీలు లెక్కించగా 11,93,917 రూపాయలు ఆదాయం వచ్చిందని ఆలయ కార్యనిర్వాహక అధికారి రాధాకృష్ణ తెలియజేశారు. సాలూరు దేవాదాయ గ్రూప్ అధికారి ఎం.ప్రసాదరావు, మక్కువ ఎస్ఐ పైడిరాజు, ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ పూడి దాలినాయుడు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల నిరసనకు సంఘీభావం

విజయనగరం, ఫిబ్రవరి 16 (ప్రభాతవార్త)





కె.ఎల్.పురంలో జర్నలిస్టులకు కేటాయించిన స్థలంలో ఆక్రమణలు తొలగించాలని, అర్హులైన జర్నలిస్టులకు ఇల్లు స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట జర్నలిస్టులు నిరసన దీక్ష చేపట్టారు. కె.ఎల్.పురంలో ఉన్న జర్నలిస్టులకు కేటాయించిన స్థలంలో బయట వారు వచ్చి ఆక్రమించుకొని నిర్మాణాలు చేపట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు న్యాయం చేయకపోగా, తమకు కేటాయించిన స్థలాన్ని ఆక్రమించుకోవడానికి రెవెన్యూ అధికారులు సహాయ పడడం అన్యాయమన్నారు. అనేక ఏళ్లుగా వృతిని నమ్ముకొని ఉన్న జర్నలిస్టులకు ఇల్లు స్థలాలు కేటాయించాలని, ఎవరైతే ఆక్రమణలు చేశారో వాటిని తొలగించాలని జర్నలిస్టులు డిమాండ్ చేశారు.

జర్నలిస్టుల నిరసన దీక్షా శిబిరాన్ని వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు సందర్శించి సంఘీభావం తెలియచేశారు. కె.ఎల్.పురం జర్నలిస్టుల కాలనీలో అక్రమ ఆక్రమణలు తొలిగించి, అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. టీడీపీ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షుడు కిమిడి నాగార్జున, జిల్లా ప్రధాన కార్యదర్శి ఐవీపీ రాజు, పట్టణ, మండల అధ్యక్షులు ప్రసాదుల ప్రసాద రావు, బొద్దుల నరసింగరావు, జనసేన పార్టీ నాయకులు గురాన అయ్యాలు, బాలు, ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షుడు దయానంద్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బుగత అశోక్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గొర్లి శ్రీనివాసనాయుడు, లోక్ సత్తా నియోజకవర్గ ఇన్‌ఛార్జి నాగభూషన రావు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుంకరి సతీష్, సీనియర్ జర్నలిస్టు ఇ.సురేష్, వివిధ జర్నలిస్టు యూనియన్ల ప్రతినిధులు తమ సంఘీభావం తెలిపారు. దీక్ష శిబిరంలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

## వ్యక్తి గత పరిశుభ్రత పాటించాలి



కురుపాం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

విద్యార్థులు వ్యక్తి గత పరిశుభ్రత పాటించాలని నీలకంఠాపురం వైద్యాధికారి పి.అభినవ్ కుమార్ అన్నారు. కురుపాం మండలంలోని ధర్మలక్ష్యం పురంలో 104 ఆధ్వర్యంలో గురువారం ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా నీలకంఠాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి పి.అభినవ్ కుమార్ 52 మందికి వైద్య సేవలు అందించారు. అనంతరం నీలకంఠాపురం గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర పాఠశాలలో పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. పరిసరాల శుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో 104 సిబ్బంది, స్కూల్ వార్డెన్ పి.మల్లేష్ ఎంఎల్‌హెచ్‌పి రోషిని, హెల్త్ ఎడ్యుకేటర్ సునీత, నీలకంఠాపురం మహిళా పోలీసు మేనక రవీనా, ఏఎన్ఎంలు జానకి, సుజాత, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## మస్టర్లలో తేడా వస్తే చర్యలు తప్పవు



కురుపాం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :

ఉపాధి హామీ పనులలో మస్తరులో ఏమాత్రం తేడా వచ్చినా సహించేది లేదని, వారిపై చర్యలు తప్పవని ఏపీడీచంద్రమ్మ హెచ్చరించారు. గురువారం కురుపాం జియ్యమ్మవలస మండలంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండు పూటలా పనులు చేయాలని ఉపాధి హామీ కూలీలకు సూచించారు. మట్టి గట్టిగా ఉన్న ప్రాంతాలలో కూలీలకు ఎగస్ట్రా అమౌంట్ అదనంగా ఇవ్వడం జరుగుతుందని ఆమె తెలిపారు.

## ఆన్‌లైన్ లావాదేవీలు పట్ల అప్రమత్తంగా ఉండాలి

### లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీనివాసరావు



విజయనగరం కార్పొరేషన్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :

ఆన్‌లైన్‌లో జరిపే డిజిటల్ లావాదేవీలు, డెబిట్,క్రెడిట్ వినియోగం పట్ల అప్రమత్తంగా ఉండాలని లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ఎ.శ్రీనివాసరావు అన్నారు. ముఖ్యంగా సైబర్ నేరాలు జరిగిన అవకాశాలు ఉన్నందున మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల్లో భాగంగా రాచకిండాం జిల్లాపరిషత్ హైస్కూల్ల్ ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ పొదుపు చేయడం విద్యార్థి దశ నుంచే అలవాటు చేసుకోవాలన్నారు. ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించిన ఆయన నేటి పొదుపు రేపటి మదుపు అనే విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. రిజర్వ్‌బ్యాంకు అధికారి (ఎల్.డి.ఒ) హనుమకుమారి మాట్లాడుతూ రుణాలు తీసుకునేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. సరైన ఆర్థిక వ్యవహారాలు సమర్థవంతంగా చేసినప్పుడే అవి కాపాడుతాయని ఆమె చెప్పారు. కార్యక్రమంలో డిఆర్‌డిఎ ఏపిఓ కె.సావిత్రి, హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు బి.అప్పన్న, సహాయ ప్రధానోపాధ్యాయుడు కె.ఎస్.రామారావు తదితరులు పాల్గొన్నారు.

## సమర్థవంతంగా సచివాలయ సేవలు అందించాలి

### నగరపాలక సంస్థ కమిషనర్ శ్రీరాములునాయుడు



విజయనగరం కార్పొరేషన్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

సచివాలయాల ద్వారా పౌరసేవలను సకాలంలో సమర్థవంతంగా అందించాలని నగరపాలక సంస్థ కమీషనర్ రెడ్డి శ్రీరాములునాయుడు ఆదేశించారు. నగరంలోని 17,60 నెంబర్ల సచివాలయాలను గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. స్పందన రికార్డులను సక్రమంగా నిర్వర్తిస్తున్నారా లేదా అనే విషయాలను గమనించారు. సచివాలయాల వారీగా రెవెన్యూ వసూళ్లపై ఆరా తీశారు. సఖీ గ్రూపులను అధిక సంఖ్యలో ఏర్పాటు చేసి తద్వారా కౌమార బాలికలు మానసిక, ఆరోగ్య పరంగా సంపూర్ణ అవగాహన కల్పించాలని ఆదేశించారు. ముఖ్యంగా సచివాలయాల పరిధిలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలను ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. ఉమెన్ ప్రొటెక్షన్ కార్యదర్శులను ఆయన ఆదేశించారు.

## రబీ సీజన్‌లో 4,350 ఎకరాలు పంట నమోదు



మక్కువ, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :

మండలంలో రబీ 2022-23 సీజన్‌లో 4,350 ఎకరాలు పంట నమోదు చేయటం జరిగిందని వ్యవసాయాధికారి శ్రీనివాసరావు తెలియజేశారు. నమోదు చేసిన రైతుల వివరాలు సరిగా ఉన్నాయా, లేదా అనేది వ్యవసాయశాఖ కమీషనర్ కార్యాలయంలో పని చేస్తున్న సహాయ వ్యవసాయ సంచాలకులు కె.లక్ష్మణ్‌బాబు తారుమామిడి గ్రామంలో 34 మంది రైతులు వివరాలు పొలంలోకి వెళ్ళి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ఎస్.దివ్య, గ్రామ రెవెన్యూ అధికారి రూప, రైతులతో మాట్లాడి రబీ పంట నమోదును పని చేయుటం జరిగింది. తనిఖీల్లో మొక్కజొన్న, పెసర పంట వేసిన రైతులు సర్వే నెంబర్లు, పంట విస్తీర్ణం నీటి ఆదారం సరిగా నమోదు చేశారా లేదా అనేది పరిశీలించడం జరిగింది.

## రాష్ట్ర వ్యాప్తంగా కార్మికుల నిరసన సెగలు



సాలూరు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం అమలు తలపెట్టిన ఏపి ఎఫ్.ఆర్.సి విధానం రిజిస్ట్రేషన్ ప్రక్రియను వెంటనే ఆపివేయాలని రాష్ట్రవ్యాప్తంగా కార్మికులు ఆందోళన చేపట్టారు.అందులో భాగంగా గురువారం పట్టణ మున్సిపల్ కార్మికులు, నాయకులు ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులు పురపాలక సంఘం కార్యాలయం ఎదురుగా నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే ఎ.ఫర్.సి. రిజిస్ట్రేషన్ విధానం నిలిపివేయాలని డిప్యూటీ సీఎం, కమీషనర్, పాలకవర్గానికి వినతిపత్రం అందించామని, యూనియన్ రాష్ట్రవ్యాప్తంగా చేస్తున్న ఆందోళనకు మద్దతు తెలుపుతున్నామన్నారు. కార్మికులకు జగన్ ప్రభుత్వం న్యాయం చేయకపోగ నష్టం తెచ్చే విధానాలలో అమలు చేస్తుందని ఆవేదన తెలిపారు. టి.రాముడు, శంకర్రావు, టి. ఇందు,రవి,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ భూదందా..!

**- రాజకీయ బ్రోకర్ల అవతారమెత్తిన వైనం..!**
**- స్థలం కనిపిస్తే కబ్జాకు సిఫార్సు..!**
**- ప్రజలారా బహు పరాక్..!**



విజయనగరం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

వారు అద్వితీయులు... అఖండ మేధాసంపత్తులు... గాలిని స్తంభింపజేయగలరు. అవసరమైతే అగ్నిని నీటిలో పుట్టించగలరు... టన్ను కొద్ది ఇనుమని ఎలుకలు తినేసాయని ధైర్యంగా నివేదించగలరు... తిమ్మిని బమ్మిని చేయగలరు.. బమ్మిని తిమ్మిని చేయగలరు.. సింహాన్ని సింగిల్ చేత్తో ఆడించగలరు.. కుందేటిని అడవికి రారాజుని చేయగలరు.. ఆక్సిజన్‌లో ఓజోన్ వాయువు ఉందని నమ్మించగలరు.. వారెవరనా... మీ అనుమానం, మీ ఆలోచన. వారే ఘనత వహించిన రెవిన్యూ అధికారులు. వీరిలో విజయనగరం మండల రెవెన్యూ కార్యాలయంలో పని చేస్తున్న అధికారులు, సిబ్బంది మరింత అగ్రగణ్యులు. వారి గొప్పతనం జనానికి తెలియనిది కాదు. అయితే.. ప్రజలారా జాగ్రత్త పడడండి, అప్రమత్తం కండి.. నగర పరిసరాలలో, విజయనగరం మండలం పరిధిలో మీకేమైనా ఒక అంగుళం స్థలం ఉందా..? ఉంటే హాంఫట్! ఘనత వహించిన విజయనగరం మండల రెవిన్యూ అధికారులు తమకు నచ్చిన ప్రజా ప్రతినిధులకు ఆ స్థలాన్ని రాసిచ్చేస్తున్నారు. ఖాళీ ఉంటే చాలు వెంటనే సమాచారాన్ని ప్రజా ప్రతినిధులకు అందిస్తున్నారు. అదిగదిగో ఖాళీ స్థలం... ఇదిగిదిగో సంతకాలు పెట్టిన ఖాళీ పట్టా కాగితం... ఎక్కడికెళితే ఆ పట్టా చేతికొస్తుందో ఆ సమాచారం కూడా ఇస్తున్నారు. ప్రజా ప్రతినిధులకు విశ్వాసంగా పనిచేస్తున్నారు. ఉప్పందిస్తున్నారు. వారే ప్రజాప్రతినిధులను కలిసి వివరాలన్నీ ఇచ్చి సంబంధీకుల పేరు చెబితే పట్టాలు రాసేస్తామని నమ్మబలుకుతున్నారు. రాసిస్తున్నారు కూడా! ఇప్పటికే మండలం పరిధిలోని పలు ఖాళీ స్థలాలు అన్యాక్రాంతమైపోయాయి. ప్రజా ప్రతినిధుల హస్తగతమైపోయాయి.

**వారే బ్రోకర్లు..!**

విజయనగరం మండల కార్యాలయంలో ఆ ఇద్దరే కీలక పాత్ర. ఒకరు సర్వే బాధ్యతలు నిర్వహిస్తుంటే, మరొకరు రికార్డును సరిచూస్తుంటారు. వారసలే రెవిన్యూ వారసులు. వారి వెనుక రెవిన్యూ అధికారి అండదండలు ఉండనే ఉన్నాయి. ఇంకేముంది రాజకీయ బ్రోకర్ల అవతారమే ఎత్తారు. ఉదయం లేచింది మొదలు మండలం పరిధిలో ఖాళీ స్థలాలను అన్వేషించడమే పని. ఎక్కడ ఖాళీ స్థలం ఉంటే వాటి వివరాలు సేకరించడం, ఎన్నాళ్ల నుంచి ఆ స్థలం ఖాళీ ఉందో వాకబు చేయడం వారి ప్రధాన విధి. ఆ సమాచారాన్ని ఓ ప్రజా ప్రతినిధి దృష్టికి తీసుకువెళతారు. సర్వే నెంబర్లు, కొలతలు వివరాలన్నీ ఇస్తారు. ఆ ప్రజా ప్రతినిధి అనుచరుల పేరు చెప్పమంటారు. ఆ అనుచరుని పేరుమీద పట్టా ఇచ్చేస్తారు. ఇంకేముంది... సదరు అనుచరుడు విజృంభిస్తాడు. స్థలం చుట్టూ సరిహద్దు నిర్మిస్తాడు. బోరు కూడా వేసేస్తారు. స్థల యజమాని వచ్చి లబోదిబోమన్నా పట్టించుకున్న నాధుడు లేడు. రెవెన్యూ రికార్డులు చూపించి బస్తీమే సవాల్ అంటారు. యజమాని రెవిన్యూ కార్యాలయానికి వెళితే......... ఇంకేముంది మనకు తెలిసిందే కదా! చిక్కరూ.. దొరకరు..! అన్నింటికీ మించి కనిపించరు. ఎలాగో అలా వారిని పట్టుకున్నా ఏమో తెలియదంటారు. రికార్డు చూడాలంటారు. రమ్మంటారు.. తిప్పించుకుంటారు.. విసిగేసి వేసారి వదిలేసుకోవడమే కానీ పట్టించుకునేవారు ఉండరు. అదీ రెవిన్యూ కీకారణ్యం. అక్కడికి వెళితే సామాన్యుడికి మిగిలేది అరణ్య రోదనే. ఇప్పటికే విజయనగరం మండలం పరిధిలో విస్తృతంగా స్థలాలు కబ్జాకు గురయ్యాయి. ప్రజాప్రతినిధి అనుచరులే ఈ ఆక్రమణల్లో పైచేయిగా నిలిచారు. మండల రెవిన్యూ అధికారి మాత్రం కిమ్మనడం లేదు. అసలు నోరుపడిపోయిందా అనిపిస్తుంది. అందుకే ప్రజలను హెచ్చరిస్తున్నాం.. మీ స్థలాలు ఎక్కడున్నాయో చూసుకోండి. అసలు ఉన్నాయో లేదో చూసుకోండి. ఇప్పటికే ఆక్రమణకు గురయ్యాయేమో గమనించడండి. లేదంటే ఏదోలా మీరే ఓ గుడిసేసుకుని ఉండండి. రెవిన్యూ కార్యాలయంలోని ఆ ఇద్దరు నిశాచర పిశాచాల్లా తిరుగుతున్నారు. ఖాళీ స్థలం కనబడిందో ఇంతే సంగతులు. రాజకీయ నాయకులకి ఊడిగం చేయడమే వారి దినచర్య. ఖాళీ స్థలాల సమాచారం వారికివ్వడమే వారి విధి నిర్వహణ. అందుకే ఏళ్ల తరబడి విజయనగరం మండల కార్యాలయాన్ని వదిలి వేరే ప్రాంతానికి బదిలీ కూడా కావడం లేదు. వీరెంతటి ఘనులంటే అటు చూసి ఇటు చూసి ఏకంగా నాలుగో స్తంభం పునాదులే కదిపేశారు. నాలుగో స్తంభంగా చెప్పుకునే మీడియాకే ఎసరుపెట్టారు. ప్రభుత్వం అధికారికంగా జర్నలిస్టులకు కేటాయించిన స్థలాన్నే రాజకీయ నాయకులకి అప్పగించేశారు. ఇదే అదనపుగా సదరు రాజకీయ నాయకులు తన అనుచరులకు ఆ స్థలాన్ని కొద్దికొద్దిగా రాసిచ్చేస్తున్నారు. నగరానికి కూతవేటు దూరంలో ఉన్న కె.ఎల్.పురం పరిధిలో జర్నలిస్టులకు ప్రభుత్వం ఇళ్ల స్థలాలను కేటాయించింది. కొంత నిర్ణీత మొత్తానికి విక్రయించింది. ఆ స్థలాల్లో ఖాళీగా ఉన్న వాటిపైన రెవిన్యూ రాజకీయ బ్రోకర్ల దృష్టి పడింది. రెవిన్యూ అధికారి అండదండలతో మొత్తం సమాచారమంతా రాజకీయ నాయకుడి చెంతకుచేరింది ఇంకేముంది.. ఖాళీగా ఉన్న స్థలాలని పంచేశారు. జర్నలిస్టుల స్థలాలని కూడా చూడలేదు. ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వుల రూపంలో స్థలాలను కేటాయించిందన్న విషయం కూడా పట్టించుకోలేదు. అందుకే ప్రజలను హెచ్చరిస్తున్నాం.. మీ స్థలాల సంగతి చూసుకోండి. కానిపక్షంలో ఆ స్థలాలు మీవి కావు. మీరు ఎక్కడకి వెళ్లినా ఫలితం లేదు.

## ఫ్యామిలీ ఫిజిషియన్‌తో ప్రజారోగ్యం ఎంతో మెరుగు

వీరఘట్టం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త



ఫ్యామిలీ ఫిజిషియన్ విధానంతో గ్రామీణ ప్రాంతాల్లో ఇంటి వద్దకే వైద్యం అందించి ప్రజారోగ్యం మెరుగు పర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ అన్నారు. మండలంలోని చలివేంద్రి గ్రామంలో గురువారం నిర్వహించిన ఫ్యామిలీ ఫిజిషియన్ శిబిరాన్ని సందర్శించిన సందర్భంగా మాట్లాడారు. ఎంత మందికి వైద్యం అందించింది, ఏఏ వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నది, అందుబాటులో ఎంత మేరకు మందులు నిల్వ ఉన్నవి అనే విషయాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఇప్పటి వరకు ఎఎన్ఎంలు నిర వ్హించిన సీడి, ఎన్‌సిడి సర్వే వివరాలను పరిశీలించారు. ఫ్యామిలీ ఫిజీషియన్ శిబిరం వద్ద రోగులకు అందుతున్న వైద్య సేవలపై అడిగి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం కోసం వ్యయ ప్రయాసలకు గురి కాకుండా ఇంటి వద్దకే వైద్యం చేరువ చేయాలన్న మంచి దృక్పదంతో ప్రభుత్వం ఫ్యామిలీ ఫిజీషియన్ విధానాన్ని ప్రవేశపెట్టిందని అన్నారు. ప్రజలు వైద్య పరీక్షలకు ముందుకు రావాలని, తద్వారా దీర్ఘకాలిక వ్యాధులు, సోకిన జబ్బులను గుర్తించి సకాలంలో మెరుగైన వైద్య సేవలు అందించవచ్చన్నారు. ప్రజలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. ఆరోగ్యకర గ్రామాలుగా రూపొందించేందుకు అందరిపైనా బాధ్యత ఉందని గుర్తు చేశారు.

**అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్:**మండలంలోని నడిమికెళ్ల గ్రామ అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంగన్వాడీ కేంద్రం పరిధిలోని ఎంత మంది చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం అందిస్తున్నది అడిగి తెలుసుకున్నారు. రక్తహీనతతో బాధ పడుతున్న అభూరి రామలక్ష్మికి పౌష్టికాహారం అందివ్వడం వలన రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయి పెరిగిందని తెల్పడంతో అంగన్వాడీ కేంద్రం నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. అంగన్వాడీ కార్యకర్తలు, రక్తహీనత వలన కలిగే ఇబ్బందులను విస్తృతంగా అవగాహన కల్పించాలని అన్నారు. కేంద్రంలోని సరుకుల నిల్వతో పాటు వండిన వంటకాలను, నాణ్యతను స్వయంగా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం గ్రామ సచివాలయాన్ని సందర్శించారు. సచివాలయం పరిధిలో అందుతున్న సేవలపై ఆరా తీశారు.

**ధాన్యం కొనుగోలుకు చర్యలు:**కళ్లాల్లో ధాన్యం బస్తాలు ఎక్కడికక్కడే ఉన్నాయని, వాటిని కొనుగోలు చేసి న్యాయం చేయాలని చలివేంద్రి గ్రామంలోని రైతులు జిల్లాకలెక్టర్ నిశాంత్‌కుమార్‌ను కోరగా ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి తదనుగుణంగా చర్యలు తీసుకుంటామని ఆయన రైతులకు అభయమిచ్చారు. ఇప్పటికే 30వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు అనుమతి మంజూరు చేసిందని ఆయన వివరించారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ బి.జగన్నాధరావు, డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓ పార్వతీ, ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఎం.వినోద్, ఇన్‌చార్జ్ జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి కె.విజయగౌరీ, ఎంపిడిఓ ఎ.ప్రభాకరరావు, తహాశీల్దార్ చందక సత్యన్నారాయణ, పౌరసరఫరాల శాఖ ఉప తహాశీల్దార్ ఈ.మల్లేశ్వరరావు, పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ప్రదీప్‌కుమార్, వైద్య ఆరోగ్య సిబ్బంది, గ్రామ సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రహదారి మంజూరు చేయాలి



పాచిపెంట, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

పాచిపెంట మండలం పెద్దగడ్డ జలాశయం నిర్వాసితుల గ్రామమైన కుమ్మరివలస గ్రామంకి రహదారి మంజూరు చేయాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. మండలంలో గల కొమరివలస గిరిజన గ్రామంలో గురువారం గిరిజన సంఘం సిఐటియు ఆధ్వర్యంలో నిరసన చేశారు. రహదారి నిర్మాణం ఈ సందర్భంగా గిరిజన సంఘం నాయకులు దీసరి వంశీకృష్ణ, కోకిళ్ళ త్రినాథ్, దీసరి బుచ్చియ్య మాట్లాడుతూ పెద్ద గడ్డ జలాశయంలో మా గ్రామం కుమ్మరివలస గ్రామం పూర్తిగా మునిగిపోయిందని ఇల్లు నిర్మాణం చేసిన తర్వాత మా గ్రామానికి ఆరు కిలోమీటర్ల దూరం ఉన్న పాచిపెంట మండల కేంద్రానికి రహదారి నిర్మిస్తామని హామీలు ఇచ్చిన నేటికీ మా గ్రామానికి రోడ్డు వేయకపోవడం చాలా ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న పట్టించుకోలేదని ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామానికి రహదారి సౌకర్యం ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. సొంతంగా డబ్బులు కూడా పెట్టుకుని రోడ్డు వేసుకుంటున్నామూ తప్ప మమ్మల్ని పట్టించుకోలేదని ఇప్పటికైనా రహదారి నిర్మాణం పై ప్రభుత్వ శ్రద్ధ పెట్టాలని ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అన్నారు . ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు నాయకులు కోరాడ ఈశ్వరరావు మాట్లాడుతూ పెద్దగడ్డ జలాశయంలో భూములు కోల్పోయి ఎంతోమంది త్యాగం చేశారని ఆయన అన్నారు కుమ్మరివలస గిరిజనుకు రోడ్డు లేకపోవడం దురదృష్టమని అధికారులు గిరిజనులను గాలికి వదిలేసారని ఎన్నిసార్లు చెప్పినా చెవిటి వాడి ముందు శంఖం ఊదినట్లుగా ఉందని, ఇప్పటికైనా వ్యవసాయ రంగానికి నీరు ఇచ్చి ఎన్నో త్యాగాలు చేసిన కుమ్మరివలస గిరిజనులకు రోడ్డు వేసి యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని లేదంటే ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పోరాటాలను కొనసాగిస్తామని తెలిపారు.

## చీడ, పీడలపై రైతులకు అవగాహన

బాడంగి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :



పినసాగరం గ్రామంలో మండల వ్యవసాయాధికారి కె.శిరీష ఆధ్వర్యంలో వి.ఎ.ఎ. బి.సతీష్ డాక్టర్ వైఎస్ఆర్ పొలంబడి కార్యక్రమం వరి పంట మీద నిర్వహించారు. వరి పంట ఎదుగుదల, చీడ పీడలపై రైతులకి ఏ.ఓ. అవగాహన కల్పించారు. పచ్చపురుగు, దోమ నివారణకు కాంబో ఫిరమోన్ ట్రాప్‌లు పొలంలో అమర్చే విధానం వాటి ఉపయోగాలు రైతులకి తెలియజేశారు. తెంటువలసలో వరి పొలాలను పరిశీలించి మందులు సిఫారసు చేశారు. రబీ ఈ పంట నమోదు చేసుకున్న రైతులు తప్పనిసరిగా పంట నమోదు ఈకేవైసీ చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వి.ఎ.ఎ.ఎస్ సతీష్, శరత్ పాల్గొన్నారు.

## భక్తులకు ఆధ్యాత్మిక ప్రాంతం పుణ్యగిరి క్షేత్రం

శృంగవరపుకోట, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :



ప్రకృతి ఒడి మధ్యన కొలువుదీరివున్న శ్రీ ఉమాకోటిలింగేశ్వరస్వామి ప్రాంతమే ప్రసిద్ధి చెందిన పుణ్యగిరి క్షేత్రం. పూర్వం అర్జునుడు శివుని కోసం తపస్సు చేసిన ప్రాంతంగా ఈప్రదేశం కీర్తి పొందింది. పూర్వం పాండవులు అరణ్యవాసం చేసే సమయంలో పుణ్యగిరి ప్రాంతంలో సంచరించినట్లు చరిత్ర చెబుతోంది. ఆసమయంలో అర్జునుడు పూజించిన శివుడు ఇక్కడే శ్రీ ఉమాకోటిలింగేశ్వరునిగా పూజలందుకుంటున్నాడని చరిత్ర కథనం. ఇక్కడ పుణ్యగిరి క్షేత్రం విశిష్టత, చరిత్ర పూర్తి స్థాయిలో తెలుసుకోవాలంటే మాటల్లో కాదు ఆప్రాంతాన్ని ప్రతి ఒక్కరూ సందర్శించాల్సిందే. మరి ఇంతటి చరిత్ర కలిగిన ఆలయంలో ప్రతి ఏటా శివరాత్రి జాతర వేడుకలు అత్యంత ఘనంగా జరుగుతాయి.

**పుట్టధార స్నానం :** ఆలయం ప్రాంతంలో ఉన్న పుట్టధార వద్ద స్నానం ఆచరిస్తే పునీతులను చేస్తుందని భక్తుల నమ్మకం. గర్భాలయ దిగువ స్వయంభువుడు అయిన శివుని స్మరిస్తూ గోముఖం ద్వారా వస్తున్న గంగలో వేలాది మంది భక్తులు స్నానం మాచరిస్తారు. మూలమూర్తికి కుడివైపున ఉన్న స్నాన ఘట్టాన్ని శివధార లేదా పుట్టధార అని పిలుస్తారు. ఇక్కడ నేలమట్టం నుంచి సుమారు 15 అడుగులు లోతున గోతిలో స్వయంభువుడైన శంకరుడు కొలువు దీరడై అలాగే అక్కడ ఉన్న కోటిలింగాలరేవు అస్థికలు నిమజ్జనానికి అనువైన ప్రదేశంగా పుణ్యగిరి ప్రాంతం ప్రసిద్ధి చెందింది. ఇక్కడ నిమజ్జనం చేసిన అస్థికలు కాలక్రమేణ శిలలుగా మారుతాయని పురాణాగాథ.

**ధారగంగమ్మలోయ :** ఇక్కడ లోయలో నుంచి జాలువారుతున్న జలపాతాలు చూడడం మహా అద్భుతం.ఈలోయలోనే భక్తులు స్నానాలు ఆచరిస్తారు.ఇక్కడ కొండ పాదం నుంచి నిత్యం జలధార ప్రవహిస్తూనే ఉంటుంది.

**అభివృద్దితో పర్యాటక కేంద్రం :** పుణ్యగిరి ప్రాంతాన్ని ఒకవైపు పుణ్య క్షేత్ర గాను మరోవైపు పర్యాటక కేంద్రంగాను చూడొచ్చు. చుట్టూ కొండలు, ఆహ్లాదకరమైన వాతావరణం, జాలువారుతున్న జలపాతం దింతో కొత్త అందాలతో పుణ్యగిరి ప్రాంతం కనువిందు చేస్తోంది. ఉత్తరాంధ్రలోనే ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రం గాను పర్యాటక కేంద్రంగాను పుణ్యగిరి ప్రాంతం చరిత్రలో లిఖించబడింది. ప్రతి ఏటా శివరాత్రి పర్వదినాన అలాగే వేసవికాలంలో అత్యధిక సంఖ్యలో పర్యాటకులు పుణ్యగిరి ప్రాంతాన్ని సందర్శిస్తారు.ఈ పుణ్యగిరి ప్రాంతం విజయనగరం జిల్లా, శృంగవరపుకోట పట్టణానికి సుమారు మూడు కిలోమీటర్ల దూరంలో కొండ ప్రాంతంలో ఉంది. పుణ్యగిరి ప్రాంతానికి చేరుకోవాలంటే శివరాత్రి పర్వదినాన ఎస్.కోట ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి ప్రత్యేక బస్సులను డిపో అధికారులు ఏర్పాటు చేయనున్నారు.ఇక మహాశివరాత్రి పర్వదినం ఆసన్నమవుతుంది మరి భక్తులు పుణ్యగిరి క్షేత్రాన్ని సందర్శించే సమయం కూడా ఆసన్నమైంది.

## ఆధ్యాత్మికతతోనే ప్రశాంతత




చీపురుపల్లి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:

ఆధ్యాత్మికత ద్వారా మానసిక ప్రశాంతత, ఆరోగ్యం సాధ్యమవుతుందని ప్రజాపిత బ్రహ్మకుమారిస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం సేవా కేంద్రాల జిల్లా ఇన్‌ఛార్జ్ రాజయోగిని బి.కె అన్నపూర్ణ అన్నారు. చీపురుపల్లి సేవా కేంద్రంలో శివ జయంతి మహోత్సవాలు గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ ఆధ్యాత్మికతతో సమాజం మంచి మార్గంలో ప్రయాణిస్తుందన్నారు. ఒత్తిడి, ఆందోళన, భయం నుంచి దూరం కావాలంటే ప్రతి ఒక్కరూ రాజయోగ అభ్యాసం చేయాలని సూచించారు. సర్వాత్మల తండ్రి పరమశివుని అవతరణకు గుర్తుగానే శివరాత్రి పండుగను జరుపుకుంటారని తెలిపారు. కేక్ కట్‌చేసి పరమాత్మ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో చీపురుపల్లి సేవా కేంద్ర ఇన్‌ఛార్జ్ బి.కె. శాంతి, చీపురుపల్లి చుట్టుపక్కల గ్రామాలకు చెందిన బ్రహ్మకుమారిస్, సత్యగీతా పాఠశాల బి.కె.విద్యార్థులు పాల్గొన్నారు.

## పదోతరగతిలో శతశాతం ఫలితాలు సాధించాలి

బాడంగి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :



జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల బాడంగిలో జిల్లా విద్యాశాఖాధికారి లింగేశ్వరరెడ్డి ఆదేశాలతో హెచ్ఎం సిద్ధాంతం త్రినాథరావు ఆధ్వర్యంలో ప్రస్తుతం పదోతరగతి చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ విద్యార్థుల మంచి మార్కులతో పదోతరగతిలో ఉత్తీర్ణులు కావాలంటే ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు భాగస్వామ్యం అవసరమని బాగా చదివిన విద్యార్థులకు సూపర్ 60 బ్యాచ్ ఏర్పాటు చేసి ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని వెనుకబడిన విద్యార్థులను ఉత్తీర్ణులు కావటానికి ప్రత్యేక తరగతులు నిర్వహించడం జరుగుతుందని, విద్యార్థులు ప్రతీరోజు ఉదయం 8నుండి సాయంత్రం 5వరకు స్టడీ ఉంటుందని అనంతరం ఇంటివద్ద తల్లిదండ్రులు రాత్రి 10 వరకు తెల్లవారుజామున లేపి చదివించాలని టీవీ,మొబైల్స్ వంటి వాటికి విద్యార్థులను దూరంగా ఉంచాలని తెలిపారు.విద్యార్థుల ప్రోగ్రెస్ కార్డులు అందించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మర్రి శాంతికుమారి,రమేష్, సిఆర్పి సర్వేశ్వరరావు, తల్లిదండ్రులు హాజరయ్యారు.

## జ్యూట్‌మిల్లు లాకౌట్‌తో కార్మికుల పాట్లు

సాలూరు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :



పట్టణ సమీపంలో ఉన్న జీగిరాం జ్యూట్‌మిల్లుపై ఎన్నో కుటుంబాలు ఆధారపడి ఉన్నాయి. గత కొన్ని నెలలుగా జ్యూట్‌మిల్ లాకౌట్‌తో మూతపడటంతో కార్మికుల పాట్లు వర్ణాతీతం అని రాష్ట్ర బీసీ సెల్ నాయకులు రాపాక మాధవరావు అన్నారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ సుమారు 15 వందల మంది జ్యూట్‌మిల్లు కార్మికులుగా విధులు నిర్వహిస్తున్నారని, అప్పట్లో కరోనా వచ్చినప్పుడు రెండేళ్లు ఇబ్బందులు పడ్డారన్నారు. తరువాత మిల్లు తెరచి కొన్నాళ్లు నడిపిన తరువాత మేనేజ్‌మెంటు నిర్వాకంతో గత ఏడాది జూన్ నెలలో లాకౌట్ పెట్టడంతో ఇప్పుడు కార్మికులు చిన్న చిన్న పనులు చేసుకుంటూ చాలీచాలని వేతనాలు, రోజువారీ కూలితో అర్థాకలితో కడుపునింపుకుంటున్నారు. కార్మికులు ఇంత దీనస్థితిలో ఉన్న లేబర్ అధికారులు ఉభయులు మధ్య చర్చలు జరుపకుండా పట్టించుకోకపోవడంతో జ్యూట్‌మిల్లు ఎప్పుడు తెరుచుకుంటుందో ప్రశ్నార్థకంగా మిగిలి పోయిందన్నారు. జిల్లా కలెక్టర్ లేబర్ అధికారులు దీనిపై దృష్టిసారించి మేనేజ్‌మెంటు, లేబర్ మధ్య చర్చలు జరిపే విధంగా చర్యలు తీసుకుని, కార్మికులను ఆదుకోవాలని కార్మికుల ఆకలి బాధలు తీర్చాలని కోరారు.

## కమనీయం శ్రీ సీతారామ,శ్రీ లక్ష్మీవెంకటేశ్వర కళ్యాణం

కొత్తవలస, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :



మండలంలో మంగళపాలెంలో కొలువైన శ్రీ సీతారామచంద్రస్వామీ వారి ఆలయ 21వ వార్షికోత్సవ వేడుకలు పురస్కరించుకుని గురుదేవా చారిటబుల్‌ట్రస్టు, శ్రీసీతారామ ఆలయ కమిటీ, గౌరీసేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉత్సవాల్లో భాగంగా గురువారం నిర్వహించిన శ్రీసీతారామ, శ్రీలక్ష్మీవెంకటేశ్వర కళ్యాణ మహోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా, కమనీయంగా జరిగాయి. ట్రస్ట్ చైర్మన్ రాపర్తి జగదీష్‌బాబు ఆధ్వర్యంలో అయోధ్య రామమందిర్ ప్రధాన అర్చకులు సత్యేంద్రకుమార్‌దాస్ పర్యవేక్షణలో జరుగుతున్న ఈ ఉత్సవాల్లో వేలాదిమంది భక్తులు కళ్యాణ వేడుకల్లో స్వామివారికి, అమ్మవార్లకు సారెను సమర్పించారు. వివిధ రకాల పండ్లు, ఫలహారాలు, మిఠాయిలు, పిండివంటలను భక్తితో సమర్పించి స్వామివారిని సేవించారు. 30 మంది వేదపండితులచే శాస్త్రోక్తంగా కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. అనంతరం ట్రస్ట్ చైర్మన్ రాపర్తి జగదీశ్ కుమార్, సత్యేంద్రకుమార్‌దాస్ స్వామీజీ చేతులమీదుగా 1000 మంది దంపతులకు వేద ఆశీర్వచనం, షష్ఠియద్ది మహోత్సవాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అయోధ్యరామ మందిర ప్రధాన అర్చకులు సత్యేంద్రకుమార్ దాస్ స్వామీజీని ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ జగదీశ్ బాబు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా భారీ ఎత్తున తీర్థప్రసాదాలు, అన్నసమారాధన కార్యక్రమాలు నిర్వహించారు. గురుదేవా చారిటబుల్ ట్రస్టు చైర్మన్ జగదీష్‌బాబు ఆధ్వర్యంలో 10వేల మంది భక్తులకు అన్న సమారాధన చేపట్టారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, గ్రామ పెద్దలు, గౌరీ సేవా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వంద మంది కార్మికులకు వైద్య పరీక్షలు




గరివిడి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :

ఇండిసిల్ హైడ్రోపవర్ అండ్ మాంగనీస్ సంస్థ కార్మికులకు గరివిడి ఈ.ఎస్.ఐ ప్రాంతీయ కార్యాలయం ఈఎస్ఐ డిస్పెన్సరీ సంయుక్త ఆధ్వర్యంలో, ఇండిసిల్ సంస్థ సౌజన్యంతో ఉచిత వైద్యాన్ని వైద్యాధికారులు అందించారు. ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించిన డిస్పెన్సరీ వైద్యులు డి.మురళీకృష్ణ కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్మికులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్మిక రాజ్యసంస్థ, ఈఎస్ఐ ప్రాంతీయ కార్యాలయ అధికారులు, బాపూజీ ఆసుపత్రి అధినేత వడ్డాది కిశోర్‌లకు ఇండిసిల్ సంస్థ గర్భాం యూనిట్ హెడ్ వాకాడ గోపి అభినందనలు తెలిపారు. కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు ఇండిసిల్ హైడ్రో పవర్, మాంగనీస్ పరిశ్రమ యాజమాన్యం ఎల్లప్పుడూ ముందు ఉంటుందని ఈ సందర్భంగా గోపి స్పష్టం చేశారు. ఉచితవైద్యశిబిరంలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని వైద్యం పొందారు. ఈ కార్యక్రమంలో ఇండిసిల్ సంస్థ స్టోర్స్ మేనేజర్ ఉప్పు శ్రీనివాసరావు,హెచ్.ఆర్. పక్కి శ్రీనివాసరావు, పి.ఎం (ఉత్పత్తి) బాస్కర్, లండా ప్రసాద్, గోపాల్, వై.పవన్ తదితరులు పాల్గొన్నారు. సుమారు వంద మంది కార్మికులకు వైద్య పరీక్షలు వైద్యాధికారి మురళీకృష్ణ, వైద్య సిబ్బంది అందించారు. కాగా ఈఎస్ఐ ప్రాంతీయ కార్యాలయ అధికారి చంద్రశేఖర్, సహాయ అధికారి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## లేరియా నిర్మూలనకు కృషి చేయాలి

రామభద్రపురం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :



మండలంలో హెడ్ క్వార్టర్‌లోగల పి.హెచ్.సిని గురువారం జిల్లా మలేరియా అధికారిణి తులసి, బృందం పరిశీలించారు. ఈమె మాట్లాడుతూ ఈ నెల 10వ తేదీ నుంచి విజయనగరం జిల్లాలో అన్ని ఆరోగ్య కేంద్రాలను సందర్శిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం బోధకాలు నివారణపై విస్తృతమైన ప్రచారం చేస్తున్నారన్నారు. డిఇసి మాత్రలు రెండు సంవత్సరాల నుంచి అన్ని వయస్సుల వారు ముందు జాగ్రత్త కోసం చర్యలు తీసుకుంటుందన్నారు. జిల్లాలో రోగ నిర్ధారణ కోసం రక్త పరీక్షలు నిర్వహిస్తున్నారన్నారు. ఈమెతో డాక్టర్ దిలీప్‌కుమార్, డాక్టర్ శిరీష, రాష్ట్ర పరిశీలకుడు శేషు, చిన్నికృష్ణ, వాసు సిబ్బంది పాల్గొన్నారు.

## తెదేపా పార్టీలోకి పలువురు చేరికలు



పార్వతీపురం, ఫిబ్రవరి 16 (ప్రభాతవార్త)

ఎమ్మెల్సీ శత్రుచర్ల విజయరామరాజు సమక్షంలో పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడ మండలం, గంగరేగువలస ఎంపిటీసీ (స్వతంత్ర అభ్యర్థి) జి.వెంకటనాయుడు, కుమ్మరిగుంట గ్రామం వైకాపా సర్పంచ్ గొర్లి లక్ష్మణరావు లతోపాటు సుమారు 100 కుటుంబాలు తెదేపా పార్టీలోకి చేరారు. వైసీపీ పాలన, అరాచకాలకు, కురుపాం ఎమ్మెల్యే పాముల పుష్ప శ్రీవాణి పాలనపై విసుగు చెంది టీడీపీలో చేరినట్లు వారంతా తెలిపారు. టీడీపీ మండల అధ్యక్షులు శనపతి ఉదయ్ శేఖర్ పాత్రుడు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తెదేపా పోలిట్ బ్యూరో సభ్యులు గుమ్మడి సంధ్యారాణి, కురుపాం నియోజకవర్గ ఇన్‌ఛార్జి తోయక జగదేశ్వరి, జియ్యమ్మవలస ఎంపీపీ బొంగు సురేష్, టీడీపీ సీనియర్ నాయకులు ఎన్.మధుసూదనరావు, డొంకాడ రామకృష్ణ, కోలా రంజిత్ కుమార్, మాజీ ఎంపీపీ ఎం.పురుషోత్తంనాయుడు, దేవకోట వెంకటనాయుడు, వెంపటాపు భారతి, పొట్నూరు వెంకటనాయుడు, లెంక గోపాలం, మరడాన తిరుపతిరావు, నందివాడ కృష్ణబాబు, ఐదు మండలాల కన్వీనర్లు, తెదేపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఈ క్రాఫ్ సక్రమంగా లేక ధాన్యం కొనుగోలులో ఇబ్బందులు




గుర్ల, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

ఈ క్రాప్ సక్రమంగా జరగలేని కారణంగా ధాన్యంకొనుగోలులో ఇబ్బందులు పడుతు న్నామని ఎంపిటిసి జోగి నాయుడు సభ దృష్టికి తెచ్చారు. గురువారం ఎంపిపి పొట్నూరు ప్రమీ ల అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం ఎంపిడిఓ కల్యాణి నిర్వహించారు. ముందుగా ఎంపిడిఓ కల్యాణి మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున సభలో ఎటువంటి నిర్ణయలను తీసికోవడం జరగదన్నారు. ముందుగా వ్యవసాయ శాఖ ప్రగతిని సభ్యులకు తెలియజేయాలని ఎఓకు సూచించారు. అనంతరం సభ్యులు ధాన్యం అమ్ముకోవడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రైతుల దగ్గరవున్న ధాన్యాన్ని ఇటీవల పరిశీలించి తరువాత కొంతమేరకు కేటాయింపులు వచ్చాయన్నారు. ఇంకా 850 మెట్రిక్ టన్నులకు పర్మిషన్ రావలసి ఉందన్నారు. గృహ నిర్మాణాలను మరింత వేగవంతం చేయడానికి సభ్యులు అందరూ సహకరించాలని సంబంధింత ఏఇని కోరారు. విద్యా, వైద్య, గ్రామీణ త్రాగునీటి విభాగాల అధికారులు తమతమ ప్రగతి నివేదికలను సభకు తెలియచేసారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉన్నందున సభ్యులు మాత్రమే సమావేశం భవనంలో ఉండాలని, ఇతరులు వెళ్లిపో వాలని ఎంపిడిఓ కల్యాణి సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సీర అప్పల నాయుడు, వైస్ ఎంపిపిలు తోట తిరుపతి రావు, అంబల్ల లక్ష్మి, వైసీపీ నాయకులు పొట్నూరు సన్యాసి నాయుడు, ఎంపీటీసీలు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిడిఓ కల్యాని, తహసీల్దార్ పద్మావతి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సీనియర్ల సేవలను పార్టీ అధిష్టానం గుర్తిస్తుంది

**టిడిపి జిల్లా అధ్యక్షుడు నాగార్జున**



నెల్లిమర్ల, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :

పార్టీకి సేవలు అందించిన సీనియర్‌లకు అధిష్టానం తగిన గుర్తింపు ఇస్తుందని టిడిపి జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జున అన్నారు. టిడిపి సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్, టిడిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి దంపతుల ఇంటికి జిల్లా అధ్యక్షుడు నాగార్జున గురువారం వచ్చారు. వారితో సుదీర్ఘంగా మాట్లాడారు. సీనియర్‌లను ప్రధానంగా రవిశేఖర్, వనజాక్షిలతో పాటు పార్టీ మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్‌ల సేవలను అధిష్టానం గుర్తించడంతో పాటు తగిన విధంగా గౌరవిస్తుందన్నారు. పార్టీ పటిష్టత కోసం మరింత చురుగ్గా పనిచేయాలని అన్నారు. పార్టీ విజయానికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని నాగార్జున సూచించారు. ఈ కార్యక్రమంలో నాగార్జున వెంట పార్టీ నాయకుడు మహంతి రమణమూర్తి, వాసు తదితరులు ఉన్నారు.

## జీతాలు సకాలంలో జరిగేలా చట్టం చేయాలి





నెల్లిమర్ల, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :

ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు, ఆర్థిక ప్రయోజనాలు సమయానికే అందజేయాలని ఏపి ప్రభుత్వ ఉద్యోగుల అసోసియేషన్ (ఎపిజిఇఎ) జిల్లా అధ్యక్షుడు పి.రామచంద్రరావు డిమాండ్ చేశారు. ఆ సంఘం నెల్లిమర్ల తాలూకా యూనిట్ ఆధ్వర్యంలో గురువారం జరిగిన 'జీతాలు – చట్టబద్దత' అంశంపై జరిగిన సమావేశానికి

రామచంద్రరావు ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. సంఘం నెల్లిమర్ల తాలూకా యూనిట్ అధ్యక్షుడు పి.వి.దొర అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ప్రతి నెలా ఒకటో తేదీన జీతాలు చెల్లింపు జరిగేలా చట్టం చేయాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ సమావేశంలో రామచంద్రరావు మాట్లాడుతూ సకాలంలో జీతాలు చెల్లింపు చేయాలని రాష్ట్ర నాయకులు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారని, పిఎఫ్ సొమ్మును ప్రభుత్వం వాడుకుందని బయట పెట్టడంతో అప్పటి నుంచే జీతాల చెల్లింపు సమస్య మరింత జాప్యం జరుగుతున్నదని అన్నారు.రాష్ట్ర నాయకులు రోసా నిబంధనలు అతిక్రమించలేదని ఉద్యోగుల సమస్యలను గవర్నర్‌కు నివేదించారని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి కంది వెంకటరమణ,కోశాధికారి వై.శంకరరావు, ఇఒపిఆర్‌డి హెచ్.భానోజీరావు, విఆర్‌ఓల సంఘం అధ్యక్షుడు టి.శివప్రసాద్, ఉమ, సర్వేశ్వరరావు, మురళీ మోహన్,పద్మగౌరి, బి.శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో రిటైర్డ్ రెస్కో ఎ.డి.ఇ మృతి

గరివిడి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త



రెస్కో రిటైర్డ్ ఎ.డి.ఇ గణపతిరాజు సూర్యనారాయణ వర్మ గురువారం మధ్యాహ్నం విశాఖపట్నంలో ఒక ప్రైవేటు ఆసుపత్రిలో మృతి చెందారు. మండలంలోని కోనూరు గ్రామానికి చెందిన వర్మ చీపురుపల్లి ఆర్ఈసిఎస్‌లో ఎ.డి.ఇగా పనిచేస్తూ ఉద్యోగ విరమణ పొందారు. ఈ నెల 12న విశాఖపట్నంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలకు గురయ్యారు. ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మధ్యాహ్నం కన్నుమూశారు. ఈయనకు భార్య, కుమారుడు ఉన్నారు. వర్మ మృతితో కోనూరులో విషాద ఛాయలు అలుముకున్నాయి. కోనూరు సర్పంచ్ బూడి శ్రీరాములునాయుడు, మాజీ సర్పంచ్ వెంపడాపు రమణమూర్తి, నియోజకవర్గ వైకాపా, తెలుగుదేశం, జనసేన నాయకులు, రెస్కో ఉద్యోగులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. వర్మ కుటుంబానికి వారు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. శుక్రవారం కోనూరులో వర్మ అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

# పాటల చిత్రీకరణలో 'కస్టడీ'

అక్కినేని నాగచైతన్య, వెంకట్ ప్రభు క్రేజీ కాంబినేషన్‌లో రూపొందుతున్న ప్రతిష్టాత్మక తెలుగు, తమిళ చిత్రం కస్టడీ.. ప్రస్తుతం హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్‌లో చిత్రీకరణ జరుపుకుంటోంది. లీడ్ పెయిర్ నాగచైతన్య, కృతిశెట్టిపై ఒక పాటను గ్రాండ్‌గా రూపొందిస్తున్నారు. ఈ పాట చిత్రీకరణ కోసం ఏడు విభిన్నమైన భారీసెట్లు వేశారు. ఇళయరాజా , యువన్ శంకర్ రాజా కలిసి ఈచిత్రానికి సంగీతం అందిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరిస్తున్న పాటకు శేఖర్ మాస్టర్



కొరియోగ్రఫీ అందిస్తున్నారు. సినిమాకు సంబంధించిన ప్రతి అప్‌డేట్ కు మంచి స్పందన వస్తోంది.. అరవింద్‌స్వామి విలన్‌పాత్రలో నటిస్తున్నారు ప్రియమణి పవర్‌ఫుల్ పాత్రలో కన్పించనుంది.. నాగచైతన్య కెరీర్‌లో అత్యంత ఖరీదైన చిత్రాల్లో కస్టడీ ఒకటిగా ఉంది.. శ్రీనివాస సిల్వర్‌స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాస చిట్టూరి ఈచిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. పవన్‌కుమార్ సమర్పిస్తున్నారు. ఈచిత్రం మే12న ప్రపంచ వ్యాప్తంగా విడుదలకానుంది

# 'వెయ్ దరువెయ్' టీజర్ రిలీజ్

సుప్రీం హీరో సాయిధరమ్‌తేజ్ చేతులమీదుగా 'వెయ్ దరువెయ్' టీజర్‌ను విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. ఈసినిమా టీజర్ చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉందన్నారు సినిమా చూడాలి అని కుతూహలాన్ని రేపుతోందన్నారు. సినిమా కచ్చితంగా తెలుగులో సక్సెస్





అవ్వాలని, సాయి అన్నకు, డైరెక్టర్, ప్రొడ్యూసర్‌కు మరిన్ని అవకాశాలు రావాలని కోరుకుంటున్నానని అన్నారు. సినిమాలో పనిచేసిన వాళ్ల అందరికీ ఆల్‌ది బెస్ట్ అని అన్నారు. హీరో సాయి రామ్ శంకర్ మాట్లాడుతూ, సాంగ్స్‌కు మంచి స్పందన వచ్చిందన్నారు. కోటికి పైగా వ్యూస్ రావటం చాలా ఆనందంగా ఉందన్నారు. సినిమా చాలా బాగా వచ్చిందన్నారు. అందరికీ తప్పకుండా నచ్చుతుందని అన్నారు. రద్శకుడు నవీన్‌రెడ్డి మాట్లాడుతూ, హీరో సాయి గారు నా మీద ఉంచిన నమ్మకాన్ని జయించానని అనుకుంటున్నానని అన్నారు. ఈ అవకాశం ఇచ్చిన ప్రొడ్యూసర్ గారికి థాంక్స్ అన్నారు కార్యక్రమంలో ప్రొడ్యూసర్ దేవరాజ్, హీరో కెరీర్‌లో మంచి హిట్ అవుతుందన్నారు. ఇది మేమంతా గట్టిగా నమ్ముతున్నామన్నారు. మార్చిలో రిలీజ్ చేయటానికి ప్లాన్ చేస్తున్నామని వెల్లడించారు.




# ఈ విజయం 'రైటర్ పద్మభూషణ్'కు రాసిపెట్టుంది: నాని



రైటర్ పద్మభూషణ్ చిత్రం యూనిట్‌ను నాచురల్‌స్టార్ నాని అభినందించారు. సుహాస్ హీరోగా నటించారు. షణ్ముఖ ప్రశాంత్ దర్శకత్వం వహించారు. ఈచిత్రాన్ని ఛాయ్‌బిస్కెట్ ఫిల్మ్స్, లహరి ఫిల్మ్స్ బ్యానర్లపై అనురాగ్‌రెడ్డి, శరత్ చంద్ర, చంద్రుమనోహర్ నిర్మించారు.. ఈచిత్రం పెద్ద విజయం అందుకుంది.. స్టార్‌హీరోలు ఈచిత్రంపై ప్రశంసల జల్లు కురిపించారు. తాజాగా నాచురల్‌స్టార్ నాని , రైటర్ పద్మభూషణ్ యూనిట్‌కు అభినందనలు తెలిపారు ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. ఇంతకుముందు చాలా సార్లు చెప్పానని, సుహాస్ నా ఫేవరేట యాక్టర్ అననఆనరు. ఈచిత్రం గొప్పగా ఆడుతోందన్నారు. ఇంత మంది నుంచి ప్రశంసలు వస్తున్నాయన్నారు.. చాలా ఆనందంగా ఉందన్నారు. సుహాస్‌కు అభినందనలు అని

# 'బంగారు తెలంగాణ' త్వరలో రిలీజ్

బిపిన్, రమ్య జంటగా షిరిడీ సాయి క్రియేషన్స్ పతాకంపై శ్రీమతి రమ్య సమర్పణలో సాయిచరణ్, సాయి త్రిశాంక్ నిర్మాణ సారధ్యంలో డాక్టర్ ఏవిస్వామి, డాక్టర్ ఏవీ అనురాధ కోప్రొడ్యూసర్స్‌గా బిపిన్ స్వీయ దర్శకత్వంలో రూపొందిన చిత్రం బంగారు తెలంగాణ.. సెన్సార్ పూర్తిచేసుకుంది. యు సర్టిఫికెట్ అందుకుంది. అతి త్వరలో తెలుగు రాష్ట్రాల్లో థియేటర్లలో విడుదల చేయనున్నారు. ఈసందర్భంగా



నిర్మాత, దర్శకుడు బిపిన్ మాట్లాడారు. ఫిబ్రవరి 17న పుట్టినరోజు జరుపుకుంటున్న ప్రజల మనిషి తెలంగాణ సిఎం కెసిఆర్ అని అన్నారు. బంగారు తెలంగాణ కోసం ఎంతో మంది విద్యార్థులు ఉద్యమాలు చేసి తమ ప్రాణాలను అర్పించారన్నారు. అలాగే కేసిఆర్‌గారు ఆమరణనిరాహార దీక్ష చేపట్టి ప్రాణాలకు సైతం లెక్కచేయ కుండా పోరాడారని అన్నారు. వారందరి సమష్టి కృషి కారణంగానే బంగారు తెలంగాణ సాధ్యమైందన్నారు. తెలంగాణ రాక ముందు, వచ్చిన తర్వాత విషయాలను ఈచిత్రంలో చూపించటం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేసేలా ఈచిత్రం ఉంటుందన్నారు.




# టివి రంగానికి తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుంది: మంత్రి 'తలసాని'

తెలంగాణ సిఎం కెసిఆర్ జన్మదిన వేడుకలను ఒకరోజు ముందుగానే గురువారం నాడు తెలుగు టెలివిజన్ అండ్ డిజిటల్ మీడియా టెక్నీషియన్లు, వర్కర్స్ ఫెడరేషన్ నిర్వహించింది.. యూసఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కరరెడ్డి స్టేడియంలో సిఎం కెసిఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.. ఈసందర్భంగా పలు సాంస్కృతిక ప్రదర్శనలు సాయంత్రం దాకా నిర్వహించారు. టివి ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడ నాగబాల సురేష్, ప్రస్తుత ఫెడరేషన్ అధ్యక్షుడు కె.రాకేష్, జనరల్ సెక్రటరీ పి.విజయ్‌కుమార్, ట్రెజరర్ కె.నరేందర్‌రెడ్డి, గ్రాఫిక్స్ యూనియన్ అధ్యక్షుడ మోహన్‌రాజు, మ్యూజిక్ యూనియన్‌అధ్యక్షుడు ఖుద్దూస్, డాన్సరీ యూనియన్ అధ్యక్షుడు ఇ.రమేష్ ఇలా అన్ని యూనియన్ల తాలుకూ అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులు




పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా తెలంగాణ మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ విచ్చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, సిఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన పథకాలను గుర్తుచేస్తూ రాసిన పాట చాలా బాగుందన్నారు. రచయిత, సంగీత దర్శకులకు అభినందనలు తెలిపారు. ఈరోజుల్లో టెలివిజన్ రంగానికి ఎంతోప్రాధాన్యత ఉందని, తెలుగు భాషలోనే అధిక సంఖ్యలో సీరియల్స్ నిర్మాణం జరుగుతున్నట్టు తెలుస్తోందన్నారు. ఫెడరేషన్‌వారు టివి నగర్, టివి భవనన కావాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారని అది ఇచ్చే సందర్భం కూడ త్వరలోనే వస్తుందన్నారు. ఈ రంగంలో వేలాది మంది ఉపాధి పొందుతున్నారని, అర్హులందరికీ ఆరోగ్యశ్రీ, కల్యాణలక్ష్మి పథకాలన్నీ ఏర్పాటు చేస్తామన్నారు. టివి రంగానికి తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, తెలంగాణ ఎఫ్‌డిసి ఛైర్మన్ అనిల్ కూర్మాచలం, తెలంగాణ ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ సముద్రాల వేణుగోపాలచారి, వివికె అధినేత విజయ్‌కుమార్, మల్కాజ్‌గిరి ఎమ్మెల్మే మైనంపల్లి హనుమంతరావు, ఎమ్మెల్సీ పురాణం సతీష్ పాల్గొన్నారు

**తమిళచిత్రం 96లో తనదైన నటనలో ఆకట్టుకున్న గౌరి జి.కిషన్ తర్వాత జాను అనే చిత్రంలో నటించి మెప్పించింది.. ఇపుడామె హీరోయిన్‌గా నటించిన తొలి తెలుగు చిత్రం 'శ్రీదేవి శోభన్‌బాబు'.. సంతోష్ శోభన్ హీరోగా నటిస్తున్నారు. ప్రశాంత్‌కుమార్‌దిమ్మల దర్శకత్వం వహిస్తున్నారు. గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై ఈచిత్రాన్ని సుస్మిత కొణిదెల , విష్ణుప్రసాద్ నిర్మిస్తున్నారు.. ఈసినిమాను ఫిబ్రవరి 18న విడుదల చేస్తున్నారు. ఈనేపథ్యంలో హీరోయిన్ గౌరి.జి.కిషన్ మీడియాతో మాట్లాడారు. ఆమె మాటల్లోనే..**



# అందుకే అన్నీ తెలుసుకుంటున్నా

2018లో 96తో కెరీర్ స్టార్ట్ చేశా.. అపుడు నేను 12 చదువుతునాన. నా బోర్డ్ ఎగ్జామ్స జరుగుతున్నపుడు 98 కోసం ఆర్టిస్టులు కావాలని ఆడిషన్స్ పోస్టర్ కన్పించింది.. నేనెపుడూ నటిగా అవ్వాలని అనుకోలేదు. కానీ ఆడిషన్ గురించి వినగానే మా పేరెంట్స్ చాలా సపోర్ట్‌చేశారు. బేసిగ్గా నేను ట్రెయిన్డ్ భరతనాట్యం డ్యాన్సర్‌ని. నాకు స్టేజ్‌మీద ఉపయోగ పడుతుందని అన్పిస్తే ఆడిషన్స్‌కు వెళ్లమని మా వాళ్లు చెప్పారు. అలాగే ఆడిషన్స్‌కు వెళ్లాను. అది వన్ ఇయర్ ప్రాసెస్ అయింది.. ఒకసారి ఆడిషన్ ఇచ్చాక ఇంకో నాలుగు రౌండ్స్ ఉన్నాయని అన్నారు. వెళ్లాను.. నిజానికి త్రిష చాలా టాల్‌గా ఉంటుంది.. అమె లుక్ ఎలా ఉంటుంది? ఈ అమ్మాయి ఆ లుక్‌కి మ్యాచ్ అవుతుందా. అనే విషయాలు గురించి మాట్లాడారు. అలా 96 మొదలైంది. శ్రీదేవి శోభన్‌బాబు సినిమా పక్కా కమర్షియల్ మూవీ.. ఇందులోనాది చాలా వైవిధ్యమైన పాత్ర. నాపాత్ర చాలా బావుంటుంది. 96లో చేసిన జాను పాత్ర తమిళ సినిమాలోనిదే అయినా.. తెలుగు రాష్ట్రాల్లో చాలా మంచి స్పందన వచ్చింది. ఈచిత్రంలో నా క్యారెక్టర్ అర్బన్ గర్ల్, మోడ్రన్‌గా ఉంటుంది. వైవిధ్య మైన జానుని చూస్తారు. ఫ్యామిలీ అంతా కలిసి చూసి ఎంజాయ్ చేసే సినిమా ఇది. నాకు మలయాళం చదవటానికి, రాయటానికి వచ్చు.. తమిళం ఇపుడు నేర్చుకుంటున్నా. భాష తెలిస్తే నటిగా ఎంతైనా ప్రూవ్ చేసుకోవచ్చు. ఏదైనా బయోపిక్ చేయాలన్నా, ఇంకేమన్నా చేయాలన్నా నేను రెడీగా ఉండాలి. అందుకే నేను అన్నీ నేర్చుకుంటున్నా.. స్క్రీన్ రైటింగ్ కోర్సు కూడ చేశా. కొన్ని ఇష్యూస్ గురించి ఓపెన్‌గా మాట్లాడగా.. మిలియన్ ఫాలోయర్లు ఉన్నపుడు నువ్వేం షేర్ చేయట్లేదని చాలా మంది అడిగారు. అలాంటిపుడు మా అంకుల్ నాకు కొన్ని విషయాల గురించి చెప్పారు. సోషల్‌మీడియాను ప్రెషర్‌గా తీసుకోను.. కానీ స్ట్రాంగ్‌గా ఏదైనా అన్పిస్తే దాని గురించి చెప్పమని అన్నారు. నేను ప్రస్తుతం దాన్ని అర్థం చేసుకోవటానికి ట్రై చేస్తున్నా. రామ్‌చరణ్ నా ఫేవరేట్ హీరో..

vaartha.com

## అన్నా క్యాంటీన్ ప్రారంభోత్సవం



మెళియాపుట్టి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

అన్నా క్యాంటీన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాత పట్నం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కలమట వెంకట రమణ గురువారం ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అన్నా క్యాంటీన్ ఎత్తివేయడం జరిగిందని ధ్వజమెత్తారు. అందుకు పేదవాడికి పట్టెడన్నం పెట్టాలనే ఆలోచనతో ఐదు రూపాయలకే అన్న క్యాంటీన్ ద్వారా భోజనం దొరుకుతుందంటే ఎంతో సంతోష పడతాడు అని ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమం ప్రజలకి మంచిదనిపించినట్లయితే తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు రెండు మూడు నెలలు తర్వాత కంటిన్యూ చేయడానికి ప్రయత్నం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, పార్టీ నాయకులు భాస్కర గౌడ్, బసవ భాస్కరరావు, పరమేష్‌రెడ్డి, వసంతరావు, శ్రీధర్‌రావు, తిళ్లార్ తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ తల్లి వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎంజీఆర్



పాతపట్నం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

పాతపట్నం మండలం కొరసవాడ గ్రామంలో శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ తల్లి ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ సామాజికవేత్త తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మామిడి గోవిందరావు ఆలయ కమిటీ, గ్రామస్తులు ఆహ్వానం మేరకు ఆలయాన్ని సందర్శించి ముత్యాలమ్మ తల్లిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులకు 25వేల రూపాయలు విరాళంగా అందజేశారు. అలాగే గ్రామస్తులు ఎవరికైనా విద్య, వైద్యం ఇతర సమస్యలపై తనను సంప్రదిస్తే తప్పక తన వంతు సహాయం ఉంటుందని భరోసా ఇచ్చారు.

## మాధవ్‌ను మెజారిటీతో గెలిపించండి



ఆమదాలవలస, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

పట్టభద్రుల ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పీవి ఎన్ మాధవ్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆ పార్టీ ఎమ్మెల్సీ నియోజ కవర్గ ఎన్నికల ఇన్‌చార్జ్ పేడాడ సూరపునాయుడు కోరారు. మండలంలో వివిధ గ్రామాల్లో పర్యటించి ఓటు వేయాలని పట్టభద్రులకు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సరుబుజ్జిలి మండల అధ్యక్షులు వెల్పుల గోవిందరావు, సింహాద్రి, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## హమ్మయ్య... డబ్బాను తొలగించారు



'ఆమదాలవలస, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

వార్త ప్రభావం

మున్సిపాలిటీలో 2వ వార్డు కృష్ణాపురం వద్ద రోడ్డుకు అడ్డంగా వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని గురువారం 'ప్రభాతవార్త'లో కథనం ప్రచురించడంతో ఇన్‌చార్జ్ కమిషనర్ కొల్లి అప్పలనాయుడు స్పందించి మున్సిపల్ సిబ్బందిని పంపించి చెత్త డబ్బాను తొలగించారు. దీంతో వాహనదారులతో పాటు కృష్ణాపురం గ్రామస్తులు 'వార్త'కు ధన్యవాదాలు తెలిపారు.

## మండాది రోడ్డు ప్రమాదం బాధాకరం



ఆమదాలవలస, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

ఆమదాలవలస మండలం మండాది గ్రామం వద్ద కొద్ది రోజుల క్రితం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు అండగా నిలిచి, ఆర్థికంగా ఆదుకుంటామని వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు, ఎంపీపీ ప్రతినిధి తమ్మినేని శ్రీరామ్మూర్తి పేర్కొన్నారు. ఉపాధి పనులు చేసేందుకు గాను శ్రీనివాసాచార్యులపేట పంచాయతీ పరిధిలోని మండాది గ్రామానికి చెందిన 200మంది ఉపాధి కూలీలు మండాదిలోని చెరువు పనులకు వెళ్తున్న సమయంలో గ్రామానికి చెందిన నలుగురు కూలీలను ఇసుక లారీ ఢీకొన్న విషయం విధితమే. బాధిత కుటుంబాలను మండల వైసీపీ ముఖ్య నేతలతో కలిసి ఆయన పరామర్శించారు. వివిధ గ్రామాల నుంచి బాధిత కుటుంబాలకు సేకరించిన ఆహార ధాన్యాలు, నిత్యావసర వస్తువులను మృతుల కుటుంబాలకు అందజేశారు. బాధిత కుటుంబాలను ఓదార్చారు. ఈ ఘటనలో గురివందల పాపమ్మ (50), లంబటి సత్తెమ్మ (55), కురమాల లక్ష్మి (50) అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారన్నారు. తీవ్ర గాయాలతో అమలపురపు గౌరమ్మ (55) ఆసుపత్రిలో మృతి చెందారు. ప్రమాద ఘటన జరిగిన వెంటనే స్థానిక శాసనసభ్యులు స్పీకర్ తమ్మినేని సీతారాం సత్వరం స్పందించారన్నారు. బాధిత కుటుంబాలకు ధైర్యం చెబుతూ, విషాదకర ఘటనలో వారికి అండగా ఆరోజు ఉన్నామన్నారు. తన సోదరుడు, సభాపతి తనయుడు చిరంజీవి నాగ్ వివాహం జరిగి ఆరునెలలు పూర్తవని కారణంగానే మృతదేహాల కుటుంబాలు వద్దకు స్పీకర్ రాలేకపోయారన్నారు. ప్రభుత్వం నుంచి అందాల్సిన ఎక్స్‌గ్రేషియా బాధిత కుటుంబాలకు అందేలా స్పీకర్ చర్యలు చేపట్టినట్లు ఆయన వివరించారు. సభాపతి సూచనల మేరకు బాధిత కుటుంబాలకు ధైర్యం చెబుతూ, విషాదకర ఘటనలో వారికి అండగా ఆ రోజు ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బెండి గోవిందరావు, పిఏసిఎస్ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీనివాసరావు తదితర వైఎస్సార్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పాతపట్నంలో ఫ్లెక్సీల తొలగింపు



పాతపట్నం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉండడంతో ఆయా రాజకీయ పార్టీలకు చెందిన పాతపట్నం ప్రధాన రహదారిలో ఉన్న ఫ్లెక్సీలు, కటౌట్లు రెవెన్యూశాఖ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది గురువారం తొలగించారు. ఇదిలా ఉండగా సిరిపురం తేజేశ్వరరావు, వైసీపీ నాయకులు, టీడీపీ నాయకులు స్వచ్ఛందంగా తొలగించారు.

## రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి



పాతపట్నం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

పాతపట్నం మండలం బడ్డుమర్రి పంచాయతీ సిస్టు జగన్నాధపురం గ్రామానికి చెందిన సందపు సీతయ్య (66) అనే వృద్ధుడు రోడ్డుపై ఉదయం నడుచుకుంటూ వెళ్తుండగా అదేగ్రామ సమీపంలో బుధవారం అంపురం నుంచి కొత్తపల్లి వెళ్తున్న మహేంద్ర బొలెరో లగేజీ వాహనం ఢీకొనడంతో శ్రీకాకుళం ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై ఎన్.కామేశ్వరరావు తెలిపారు.

## టీడీపీ ముఖ్య నాయకులతో పార్టీ శ్రేణులతో అత్యవసర సమావేశం



పాతపట్నం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

పాతపట్నం టీడీపీ క్యాంపు కార్యాలయం నందు గురువారం టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ ఆ పార్టీకి చెందిన ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు. మండల పార్టీ అధ్యక్షులు బాబ్జీ మరియు పట్టణ అధ్యక్షులు సైలాడ సతీష్ నేతృత్వంలో మండలం నుంచి పలు పంచాయతీల టీడీపీ పార్టీ శ్రేణులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలమట మాట్లాడుతూ పాతపట్నం నియోజకవర్గం టీడీపీ కంచుకోటని సైనికులు లాంటి పార్టీకి నాయకులు, కార్యకర్తలు,ప్రజలు ఉన్నారని ఇదేం ఖర్మ కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి ప్రతి ఓటర్‌ను కలిసి ఈ రాష్ట్రానికి భవిష్యత్తు లేకుండా చేసిన వైసీపీ పార్టీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేపడుతున్న ఆరాచక పాలనను గూర్చి వివరించాలని కోరారు. ఈ ప్రభుత్వంలో ఈ రాష్ట్రంలో పరిశ్రమలు నెలకొల్పాలని పెట్టుబడిదారులు ముఖ్యమంత్రి జగన్‌ను జడిసి రావడం లేదని ఈ నాలుగున్నరేళ్లలో ఒక్క పరిశ్రమ కూడా రాలేదని రాష్ట్రానికి భవిష్యత్తు లేదని, రాష్ట్రానికి భవిష్యత్తు కావాలంటే రానున్న ఎన్నికల్లో టీడీపీకే పట్టం కట్టి ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడును చేయాలని ప్రజలకు చైతన్య పరచాలని ఆయన కోరారు. వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రం పూర్తిగా భ్రష్టు పట్టిందని ఆరోపించారు. ఆరాచక పాలన అంతమొందించేందుకు ఇప్పుడు నుండే టీడీపీ కుటుంబ సభ్యులుకష్టపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన ప్రధాన నాయకులు, కార్యకర్తలు, టీడీపీ అభిమానులు హాజరయ్యారు. వారి వారి అభిప్రాయాలు వ్యక్తం చేశారు. టీడీపీకి పూర్వ వైభవం తెస్తామని భరోసా ఇచ్చారు.

## అడ్డంగి సర్పంచ్‌కు సహచర సర్పంచ్‌ల సాయం



కొత్తూరు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

పాతపట్నం నియోజకవర్గం పరిధిలోని కొత్తూరు మండలం అడ్డంగి గిరిజన గ్రామ పంచాయతీకి చెందిన సర్పంచ్ సవర కృష్ణ గడచిన రెండు నెలల కాలంగా కేన్సర్ వ్యాధి బారిన పడి బాధ పడుతూ విశాఖపట్నంలో చికిత్స పొంది ఇటీవల తిరిగి ఇంటికి చేరుకున్నారు. ఇదిలా ఉండగా విషయాన్ని తెలుసుకున్న మండలంలోని పలువురు సర్పంచ్‌లు ప్రధానంగా గురండి సర్పంచ్ బోర సింహాద్రినాయుడు, ఆకులతంపర సర్పంచ్ నాగళ్ల అప్పన్న, పారాపురం సర్పంచ్ కుంచాల రత్నంతో పాటు శిమ్మ మధులు గురువారం ఉదయం సదరు అడ్డంగి సర్పంచ్ సవర కృష్ణ ఇంటికి వెళ్లి సర్పంచ్ కృష్ణ ఆరోగ్యపరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వీరంతా గిరిజన సర్పంచ్ కృష్ణకు తమ వంతుసాయంగా మెరుగైన వైద్యం కోసం రూ.20వేల రూపాయలు ఆర్థికసాయాన్ని అందించారు. సహచర సర్పంచ్‌లు తన ఆరోగ్యస్థితి పట్ల చలించి స్పందించిన తీరుకు సర్పంచ్ కృష్ణ సర్పంచ్‌ల బృందానికి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో నలుగురు సర్పంచ్‌లతో పాటు కుంచాల రాంబాబు కూడా ఉన్నారు.

## సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్‌లతో సమీక్షా సమావేశం



సోంపేట, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

సోంపేట మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల లక్ష్యాలపై మరియు ఎస్‌డిజీ సర్వేపై మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్స్‌లతో ఎంపిడిఓ వెంకటరమణ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ మేరకు గురువారం మండల పరిషత్‌కార్యాలయంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో సచివాలయం ద్వారా అభివృద్ధి లక్ష్యాల అమలుపై ఎంపిడిఓ వెంకటరమణ చర్చించారు. ఈ సమావేశంలో ఎఓ పాల్గొన్నారు.

## కొత్తూరు పోలీసుల ఆధ్వర్యంలో ముమ్మరంగా వాహన తనిఖీలు



కొత్తూరు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ విధిగా హెల్మెట్లు ధరించి ప్రమాదాల బారి నుంచి తప్పించుకుని ప్రాణాలు కాపాడుకోవాలని ఎస్సై సింహాద్రి అన్నారు. గురువారం మండల ప్రధాన వాణిజ్య కేంద్రమైన కొత్తూరు నాలుగు రోడ్ల కూడలిలో ఎస్సై సిబ్బందితో కలిసి ముమ్మరంగా వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై సింహాద్రి మాట్లాడుతూ ఇటీవల కాలంలో జరుగుతున్న ప్రమాదాలు అలాగే ప్రమాదాల్లో జరిగిన ప్రాణనష్టాలు గురించి పలువురు వాహన చోదకులకు అవగాహన కల్పించారు. అదే విధంగా తమ సిబ్బందితో నాలుగు రోడ్ల కూడలిలో ముమ్మరంగా వాహన తనిఖీలు చేసి ద్విచక్ర వాహనాలకు సంబంధించి పత్రాలను పరిశీలించారు. పత్రాలు లేని వాహన చోదకులకు అపరాధ రుసుంలు విధించారు. దీంతో పాటు పలు వాహనాలకుపాత బకాయి పెనాల్టీలు ఉన్నాయా లేవా అనే సమాచారాలపై దృష్టి పెట్టి వారితో పాత పెనాల్టీలు కట్టించేలా చర్యలు చేపట్టారు. నిషేధిత వస్తువులు అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి సారించి అక్రమ రవాణాకు తావు లేకుండా పటిష్టమైన చర్యలు చేపడుతున్నట్లు స్థానిక విలేకర్లకు తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై సింహాద్రితో పాటు పలువురు కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్రలో పాల్గొన్న కంచిలి మండల నేతలు



కంచిలి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రలో కంచిలి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు. గురువారం శ్రీకాళహస్తిలో లోకేష్ పాదయాత్రలో పాల్గొని ఆయనను కలిసి అభినందనలు తెలిపారు. లోకేష్ పాదయాత్రకు విశేష స్పందన లభిస్తుందని ప్రజలు అడుగడుగునా జేజేలు పలుకుతున్నారని అన్నారు. కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు బొడ్డ హరిబాబు, పెద్దకొజ్జిరియా మాజీ సర్పంచ్‌బొడ్డ రాంకుమార్, బొడ్డ అశోక్‌కుమార్‌లు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య



కంచిలి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

కంచిలి మండలం శ్రీరాంపురం గ్రామంలో ఉరి వేసుకుని ఒక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నట్లు కంచిలి ఎస్సై చిరంజీవి పేర్కొన్నారు. ఫిర్యాది కాండ్లి చంద్రమ్మ తెలిపిన వివరాలు ప్రకారం చంద్రమ్మ భర్త అన్నదమ్ములకు గత కొంత కాలంగా ఆస్తుల విషయమై గొడవ జరుగుతున్నట్లు చెప్పింది. చనిపోయిన దేవదాసు (45) అక్క నర్తు నూకమ్మకు 15 సంవత్సరాల క్రితం తనఖాగా పెట్టిన 22 సెంట్లు భూమి తగువు విషయమై గతంలో పలుమార్లు గ్రామపెద్ద సమక్షంలో తగువులు జరిపినప్పటికి పరిష్కారం కాలేదు. బుధవారం మరలా పెద్దల సమక్షంలో దేవదాసుకు పెద్దలు చెప్పిన పరిష్కారం అంగీకరించి తర్వాత తనకు అధికంగా ఆర్థిక నష్టం కలుగుతుందని భావించి తగువు పరిష్కారం అనంతరం చంద్రమ్మ ఇంటికి దేవదాసు వచ్చి పెద్దలు చెప్పిన పరిష్కారం నచ్చలేదని చెప్పి రాత్రి 7.30 గంటల సమయంలో బహిర్భూమికి వెళ్తానని చెప్పి ఆర్థిక నష్టం కలుగుతుందనే భయంతో మనోవేదనకు గురై మనస్థాపం చెందుతూ చంద్రమ్మకు చెందిన కొబ్బరితోటలో గల మామిడిచెట్టుకు ఉరి వేసుకుని చనిపోయినట్లు తెలిపింది.

## ఎంపీని కలిసిన రైల్వే బాధితులు



కంచిలి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

జిల్లా ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడుకు కంచిలి రైల్వే బాధితులు గురువారం కలిసి న్యాయం చేయాలని వినతిపత్రం అందజేశారు. కంచిలి మెయిన్‌రోడ్డుకు ఆనుకుని ఉన్న రైల్వేస్థలంలో దశాబ్దాల నుంచి వ్యాపారాలు, నివాసాలు ఉంటున్న 200 కుటుంబాలకు ఇటీవల రైల్వే అధికారులు తొలగించమని ఆదేశాలు జారీ చేశారు. దీంతో బాధితులంతా రోడ్డున పడతారని తమకు తగు న్యాయం చేయాలని ఎంపీ రామ్మోహన్‌నాయుడుకు వినతిపత్రం ద్వారా కోరారు. రైల్వే లైన్‌కు సుమారు 200 మీటర్ల దూరంగా ఉంటూ నివశిస్తూ వ్యాపారాలు చేస్తున్నామని చెప్పారు. రైల్వే ఉన్నతాధికారులతో మాట్లాడి న్యాయం చేయాల్సిందిగా కోరారు.

## శివ సన్నిధిలో వైభవంగా జ్యోతిర్లింగ ప్రతిష్ఠ





సంతబొమ్మాళి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

మండలం కాపుగోదాయవలస గ్రామంలో శ్రీశివకోటి సన్నిధి ఆలయంలో గురువారం ఘనంగా జ్యోతిర్లింగ ప్రతిష్ట కార్యక్రమం వైభవంగా జరిగింది. వేద పండితులు సుసరాపు శ్రీనివాస్‌శర్మ ఆధ్వర్యంలో పలువురు వేద పండితులు హోమాలు జరిపి శివలింగం ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టెక్కలి ఎమ్మెల్యే దువ్వాడ శ్రీనివాస్ పాల్గొని శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే సంతబొమ్మాళి జెడ్పీటిసి పాల వసంతరెడ్డి, ఎంపీపీ ప్రతినిధి మేరుగు అప్పారావులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహిస్తున్న నియోజకవర్గం స్థాయి కబడ్డీ పోటీలను ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. జెడ్పీటిసి పాల వసంతరెడ్డి క్రీడాకారులతో కబడ్డీ ఆడి కబడ్డీ పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త శివప్రసాద్, వైస్ ఎంపీపీలు నక్క భీమారావు, మండల పార్టీ అధ్యక్షులు కోత సతీష్, సచివాలయ కన్వీనర్ మోడి భాస్కర్‌రెడ్డి, కాపు గోదాయవలస కన్వీనర్ మోడీ భాస్కర్‌రెడ్డి, కాపు గోదాయవలస సర్పంచ్ అంగ జనార్ధన, ఎంపీటీసీ అంగ జగది, మాజీ సర్పంచ్ లంగ రామ్మూర్తి, వాడరేవు పాలేసు, ఆనందరావు, సంతబొమ్మాళి సర్పంచ్ కళింగపట్నం అప్పారావు, మలగాం సర్పంచ్ సూరాడ వెంకటేష్, మేఘవరం సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## రాజమండ్రిలో ఐహెచ్‌సీఎల్ వివాంతా హోటల్

ఎల్.ఎన్.పేట, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

భారతదేశంలో అతిపెద్ద ఆతిథ్య కంపెనీ ఇండియన్ హోటల్స్ కంపెనీ (ఐహెచ్‌సిఎల్) నేడు ఆంధ్రప్రదేశ్‌లోని రాజమండ్రిలో తమ మొదటి హోటల్ కోసం ఒప్పందంపై సంతకాలు చేసింది. గ్రీన్‌ఫీల్డ్ హోటల్‌ను వివాంతా బ్రాండ్‌గా మార్చనున్నారు. ఐహెచ్‌సీఎల్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ రియల్ ఎస్టేట్ అండ్ డెవలప్‌మెంట్ సుమ వెంకటేష్ మాట్లాడుతూ భారతదేశంలో అభివృద్ధి చెందుతున్న మార్కెట్‌లలో తమ కార్యకలాపాలను బలోపేతం చేయాలనే ఐహెచ్‌సిఎల్ వ్యూహానికి అనుగుణంగా ఈ ఒప్పందం ఉంటుందన్నారు. భారీ పరిశ్రమలకు నిలయం రాజమండ్రి. అంతేకాకుండా భారతదేశంలో అతిపెద్ద అఫ్‌షోర్ గ్యాస్‌ఫీల్డ్స్‌కు సమీపంలో ఉందన్నారు. శైలజ హోటల్స్ అండ్ రిసార్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో ఈ నగరంలో వివాంతా హోటల్ ఏర్పాటు కోసం ఒప్పందం చేసుకున్నామన్నారు. రాజమండ్రి అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి అత్యంత సౌకర్యవంతమైన దూరంలో ఈ 120 గదుల హోటల్ ఉందని, ఈ హోటల్ దిగుమతి నౌకాశ్రయ నగరం కాకినాడకు సైతం దగ్గరగానే ఉంటుందని అధునాతన సౌకర్యాలతో తీర్చిదిద్దామని చెప్పారు.

## ఐసీసీ భాగస్వామిగా పాలిక్యాబ్ ఇండియా

సరుబుజ్జిలి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

సుప్రసిద్ధ విద్యుత్ ఉత్పత్తుల కంపెనీ పాలీక్యాబ్ ఇండియా లిమిటెడ్ (పిఐఎల్) నేడు ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) మ్యాచ్‌లకు అధికారిక భాగస్వామిగా వ్యవహరించనుంది. ఈ భాగస్వామ్యంలో భాగంగా పాలీక్యాబ్, ఐసీసీ యొక్క పురుషుల, మహిళల అంతర్జాతీయ ఈవెంట్లకు స్పాన్సర్‌గా వ్యవహరించనుంది. 2023 సంవత్సరాంతం వరకూ ఈ ఒప్పందం నిలిచి ఉంటుంది. దీనిలో భాగంగా దక్షిణాఫ్రికాలో జరగనున్న ఐసీసీ ఉమెన్స్ టీ20 వరల్డ్ కప్, యునైటెడ్ కింగ్‌డమ్‌లో జరుగనున్న ఐసీసీ వరల్డ్ టెస్ట్ చాంపియన్ షిప్ ఫైనల్, ఇండియాలో జరగనున్న ఐసీసీ మెన్స్ క్రికెట్ వరల్డ్ కప్ 2023 ఉంటాయని పాలీక్యాబ్ ఇండియా లిమిటెడ్ ప్రెసిడెంట్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ నిలేష్ మలానీ చెప్పారు. దేశీయంగా అభివృద్ధి చెందిన పాలీక్యాబ్ ఇప్పుడు 60కి పైగా దేశాలలో తమ కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్‌తో భాగస్వామ్యంతో మా అభిమానులకు మరుపురాని అనుభవాలను అందించనున్నాము అని అన్నారు.

## పరీక్షల నిమిత్తం తాగునీరు సేకరణ



కోటబొమ్మాళి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

మండలంలోని పట్టుపురం పంచాయతీ పరిధి సీతమ్మపేట గ్రామంలోని పలు తాగునీటి బావుల నుంచి పరీక్షల నిమిత్తం ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు తాగునీటిని సేకరించారు. గ్రామంలో కిడ్నీ వ్యాధులు ప్రబలుతున్నాయన్న సమాచారంతో వారు గ్రామాన్ని సందర్శించారు. సమస్యలు గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భనలో ఆర్‌డబ్ల్యుఎస్ డీఈఈ విజయరాజు, ఎఈ కావ్యశ్రీ, ల్యాబ్ సిబ్బంది, ఎఎన్ఎం, ఆశా వర్కరు, గ్రామస్తులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## ఎరువుల దుకాణ యజమానులు నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

కొత్తూరు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త



దుఖాణ యజమానులు నిబంధనలు అతిక్రమిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని చట్టపరమైన తప్పవని పలాస వ్యవసాయ సహాయ సంచాలకులు లింగాల వెంకట మధు అన్నారు. గురువారం ఆయన మండలంలోని కొత్తూరు మెట్టూరు నివగాం బలద తదితర ప్రధాన కూడళ్లలోని ఎరువుల అధీకృత డీలర్ల దుఖాణాల ఆకస్మిక తనిఖీలు చేపట్టినట్లు కొత్తూరు మండల వ్యవసాయాధికారి నర్సీపురం శ్రీనివాసరావు స్థానిక విలేకర్లకు తెలిపారు. తనిఖీల్లో భాగంగా ఎరువుల దుఖాణాల్లోని స్టాక్ రిజిస్టర్‌లు వ్యవసాయ శాఖ నిబంధనలు మేరకు ఉండాలని, రైతులకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని, ఎరువులు గరిష్ట టోకు ధరకు విక్రయించరాదని ఈ సందర్భంగా యజమానులకు సూచించడం జరిగింది. కార్యక్రమంలో పలాస వ్యవసాయ సహాయ సంచాలకులు లింగాల వెంకట మధు, కొత్తూరు వ్యవసాయ సహాయ సంచాలకులు బొడ్డేపల్లి రాజగోపాల్ మండల వ్యవసాయాధికారి నర్సీపురం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త 25



## ప్రపంచంలోని ఏ నాయకుడు చేయని సాహసం జగనన్న సొంతం



పాతపట్నం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యురాలు రెడ్డి శాంతి ఆధ్వర్యంలో సచివాలయం కన్వీనర్లు, గృహసారధులతో జగనన్నే మా భవిష్యత్తు అనే శిక్షణ కార్యక్రమం గురువారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా సమావేశంలో పాతపట్నం శాసనసభ్యురాలు రెడ్డి శాంతి మాట్లాడుతూ ప్రపంచంలో ఏ నాయకుడు చేయని సాహసం ఈ మూడున్నర సంవత్సరాల కాలంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి చేసి ప్రజలకు అందించిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఇంత వరకు మనం ఎన్నో పార్టీలను, ముఖ్యమంత్రులను చూసాం గాని మహాత్మాగాంధీ కోరుకున్న గ్రామ స్వరాజ్యం దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలతో నీతివంతమైన లంచం లేని కులం, మతం, ప్రాంతం, పార్టీ చూడని వివక్ష లేని పరిపాలన నేరుగా ప్రజలకే అందేలా సచివాలయ సిబ్బంది, వాలంటీర్లతో అందించడం జరిగిందని అలాంటి పరిపాలనను మా నమ్మకం నువ్వే జగనన్న, మా భవిష్యత్తు మీరే జగనన్న అనే నినాదంతో ప్రభుత్వం చేసే మంచి పనులను ప్రజల్లోకి తీసుకుని వెళ్లడానికి సచివాలయం కన్వీనర్‌లను గృహ సారధులను నియమించడం జరిగిందని మీరు ప్రజలకు ప్రభుత్వంకి వారదులుగా ఉండి రాబోయే ఎన్నికల్లో 175కి 175 గెలవాలన్న జగన్మోహన్‌రెడ్డి లక్ష్యం నెరవేర్చే విధంగా చిత్తశుద్ధితో బాధ్యతతో పని చేయాలని మీరంతా జగన్ మానస పుత్రులు, పుత్రికలు కనుక ప్రత్యర్థులు వైసీపీ ప్రభుత్వంపై చేస్తున్న విమర్శలకు ధీటుగా ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు ప్రచారం చేసి తిప్పి కొట్టాలని ప్రజాసేవ అంటే ప్రజల వద్దకు వెళ్లి సేవలు అందించాలని వైఎస్సార్ సీపీలో కష్టపడి పని చేసేవారికి తగిన గుర్తింపు ఉంటుందని, గృహసారధులుకు దిశ దశ నిర్దేశం చేస్తూ మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ అధ్యక్షులు ఎం.శ్యామసుందరరావు, పాతపట్నం వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్, ఎంపీపీ దొర సావిత్రమ్మ, ఎఎంసి చైర్మన్ కొండాల అర్జునరావు, మండల కన్వీనర్ల వ్యవస్థ అధ్యక్షుడు ఏనుగుతల సూర్యం, వాణిజ్య విభాగ రాష్ట్ర డైరెక్టర్ ఎరుకోల వెంకటరమణ, చేనేత సహకార రాష్ట్ర డైరెక్టర్ మంచు చంద్రయ్య, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గోకవలస రాము, ముద్ద తాతయ్య, నీలమణి దుర్గ ఆలయ కమిటీ చైర్మన్ నూలు ఈశ్వరరావు, బోరుభద్ర సర్పంచ్ సవిరిగాన శ్రీనివాసరావు, కాగువాడ సర్పంచ్ నల్లి రాజారావు, ఎజిపి గేదెల సూర్యం, కోడూరు సర్పంచ్ పనుకు మోహనరావు, సీతారాంపెల్లి సర్పంచ్ డి.కుమార్‌రెడ్డి, మండల పార్టీ కార్యదర్శి చీకటి పద్మరాజు, బెజ్జిపల్లి శ్రీధర్, హిరమండలం మండల పార్టీ అధ్యక్షుడు మీసాల రామకృష్ణ, ఎఎంసి అధ్యక్షులు ఎవి సురేష్, తూర్పు కాపు సంఘ జిల్లా నాయకులు టి.సుధాకర్, మజి వరదరాజు, ప్రదీప్ యువసేన సభ్యులు వైసీపీ కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## పేదరికం విద్యకు అడ్డు కాదు







జలుమూరు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం వార్షికోత్సవంనకు రిటైర్డ్ ప్రిన్సిపాల్ వానగాలి మోహనరావు, కృష్ణారావు ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్నారు. సభా అధ్యక్షులుగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రగడ దుర్గారావు వ్యవహరించారు. మోహనరావు, స్థానిక బాలుర ప్రధానోపాధ్యాయులకు కోటబొమ్మాళి ఎంఇఓ చందక గోవిందరావు, రిటైర్డ్ ప్రిన్సిపాల్ గాలి మోహనరావు కృష్ణారావు మాట్లాడుతూ పేదరికం విద్యకు అడ్డుకాదు. ప్రతిభ ఉండే అవకాశాలు మీ దగ్గరకు వస్తాయని తెలిపారు. పేద విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ ప్రగడ దుర్గారావు కళాశాలలో ప్రథమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఒక్కొక్క విద్యార్థికి 5వేలు చొప్పున ఇస్తున్నట్లు సభా ముఖంగా తెలిపారు. అదే విధంగా లెక్చరర్ నగేష్, గాలి మోహనరావు, కృష్ణారావులు కళాశాల విద్యార్థులకు ప్రతిభ కనబర్చిన ప్రథమ స్థానం సాధించిన వారికి రూ.1000 చొప్పున ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిమడాం స్కూల్ హెచ్‌ఎం కృష్ణారావు, కెజిబివి స్కూల్ ప్రిన్సిపాల్ శారద, జెడ్పీహెచ్ స్కూల్ చల్లవానిపేట హెచ్‌ఎం మరియు ఆయా స్కూల్‌సిబ్బంది, యలమంచిలి జెడ్పీహెచ్ స్కూల్ హెచ్‌ఎం రఘు మాస్టారు పాల్గొన్నారు. విద్యార్థులు నృత్య ప్రదర్శనలు చేసి మంత్రముగ్ధులను చేశారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి



జలుమూరు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

ప్రసిద్ధి గాంచిన ప్రముఖ శైవక్షేత్రం మండలంలోని శ్రీముఖలింగంలో మహా శివరాత్రి ఉత్సవాలను సక్రమంగా నిర్వహించాలని ఆయా శాఖల అధికారులకు ఆర్‌డిఓ బొడ్డేపల్లి శాంతి ఆదేశించారు. ఏర్పాట్లులో భాగంగా ఆలయం చుట్టూ చెత్తా చెదారం ఎక్కువ ఉండడంతో ఇప్పటి వరకు ఆలయ పరిసరాలు పరిశుభ్రంగా చేయలేకపోవుటకు గల కారణాలు అడిగి ఇంకను శివరాత్రి ఎన్ని రోజులు ఉన్నదని ప్రశ్నించారు. ఇఓపిఆర్‌డి ఉమామహేశ్వరరావు జోక్యం చేసుకుని శుక్రవారం సాయంత్రం లోపు పరిశుభ్రంగా చేయిస్తానని తెలిపారు. అదే విధంగా చెత్తను వేయుటకు చెత్తకుండీలను నిర్మించనున్నట్లు తెలియజేశారు. విఐపిల పేరిట భక్తులకు ఇబ్బంది కలగకుండా సామాన్య భక్తులకు సైతం స్వామి దర్శనం చేయించాలన్నారు. క్యూలైన్లు ఏర్పాట్లు, చక్రతీర్థ స్నానాలకు వెళ్లే మార్గంను పరిశీలించి కొన్ని సూచనలు చేశారు. అన్ని శాఖల వారు సమన్వయంతో దేవాదాయ శాఖ వారు చక్రతీర్థస్నానాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇఓ ప్రభాకరరావు, ఎమ్మార్వో బి.సత్యం, ఎంపిడిఓ రవికుమార్, డిటి శ్రీనివాసరావు, సిఎస్‌డిటి గణేష్, ఆర్.ఐ సతీష్, విఆర్వో విజయబాబు, రామారావు, ప్రధానంగా పూర్తి బాధ్యతతో గ్రామ సర్పంచ్ తమ్మన్నగారి సతీష్ నిర్వహిస్తున్నారు. ఎస్సై పారినాయుడు మాట్లాడుతూ 207 మందితో బందోబస్తు ఏర్పాటుచేసినట్లు తెలిపారు. దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు, అధికారులు, గ్రామ సర్పంచ్, ఆలయ పాలక మండలి చైర్మన్, సభ్యులు అందరు సమన్వయంతో నిర్వహించాలని ఆర్‌డిఓ తెలిపారు.



## విజయవెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న అచ్చెన్నాయుడు

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

మండలంలోని చిన్నబమ్మిడి పంచాయతీ పరిధి సుబ్బారావుపేట గ్రామంలో వేంచేసియున్న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవిజయ వెంకటేశ్వరస్వామి వారి దేవాలయ 21వ వార్షికోత్సవం మంగళవారం నుంచి అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. గురువారం టెక్కలి శాసనసభ్యుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు స్వామివారిని దర్శించుకున్నారు. కోటబొమ్మాళికి చెందిన పురోహితులు చంద్రశేఖరశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆయనకు తీర్థప్రసాదాలు అందజేశారు. అలాగే తర్లిపేట పంచాయతీ సర్పంచ్ వాద్రేవు శ్రీనివాస్‌నివాసానికి అచ్చెన్నాయుడు వెళ్లగా ఆ గ్రామ ప్రజలందరూ సాదరంగా స్వాగతించి పూలదండలు వేసి శాలువతో సత్కరించారు. గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాల్లో ఈయనవెంట మాజీ ఎంపీపీ తర్ర రామకృష్ణ, టీడీపీ మండల శాఖ అధ్యక్షులు బోయిన రమేష్, బి.ముఖలింగం, రెడ్డి అప్పన్న, తదితరులు ఉన్నారు.

**CHANGE OF NAME & DATE OF BIRTH**

I, **KURITI DURYODHANA,** Service No: 10329808K, Rank: NK, name of 125 INF Bn (TA) THE GUARDS, C/o 56 APO. My Mother's name is wrongly mentioned in my Army service records as **CHINNAMMUDU** instead of **KURITI CHINNAMMADU** and her date of birth is 01-01-1956 please rectify in my army all records vide affidavit dated: 16-02-2023 for all purpose.

**CHANGE OF NAME & DATE OF BIRTH**

I, **KURITI DURYODHANA,** Service No: 10329808K, Rank: NK, name of 125 INF Bn (TA) THE GUARDS, C/o 56 APO. My Father's name is wrongly mentioned in my Army service records as **KURITI SREERAMULU** instead of **KURITI SRIRAMULU** and his date of birth is 01-01-1951 please rectify in my army all records vide affidavit dated: 16-02-2023 for all purpose.

**పురపరిపాలన శాఖ**

**పలాస - కాశీబుగ్గ పురపాలక సంఘం**

**టెండరు నోటీసు**

రేఖా నం. 1432/2022/E1/-, 2nd Call BOQ No.795(MGF), తే 17/02/2023 దీ

పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం లో పురపాలక సంఘ సాధారణ నిధులతో చేపట్టు పనులకు ఇ-ప్రొక్యూర్మెంటు ద్వారా టెండర్లు పిలువబడుచున్నవి.

పనుల సంఖ్య: 1 అంచనా విలువ సుమారు రూ.4.90 లక్షలు

| | | |
|---|---|---|
| Bid Document Down load start Date & Time- | 17.02.2023 | 11.00 AM |
| Bid Document Down load End Date & Time- | 24.02.2023 | 03.00 PM |
| Bid Submission Closing Date & Time- | 24.02.2023 | 03.30 PM |
| Bid Document Open Date & Time- | 24.02.2023 | 04.30 PM |

మిగతా వివరములకు ఆఫీసు పనివేళలలో తెలుసుకొనవచ్చును మరియు అంతర్జాలములో https://tender.apeprocurement.gov.in

సం/- టి. రాజగోపాలరావు, కమీషనరు,
పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం




# ఢిల్లీ స్టేడియంలో ఢీ అంటే ఢీ

## ఆసీస్ వర్సెస్ భారత్ నేడు రెండో టెస్ట్‌మ్యాచ్

**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియాతో రెండో టెస్టు కోసం భారత్ సిద్ధం అయింది. నాలుగు టెస్టుల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో 1:0తో ఆధిక్యంలోఉన్న భారత్ రెండో టెస్టులోనూ విజయం సాధించేపట్టుదలతో ఉంది. ఇప్పటికే టెస్టుల్లో అగ్రస్థానానికి చేరువగా వచ్చినభారత్ తొలిస్థానం దక్కించుకోవాలంటే ఈ విక్టరీ ఎంతోకీలకం. ఈక్రమంలో ఢిల్లీ వేదికగా జరిగే మ్యాచ్‌ల్లో పలు రికార్డులు సొంతంచేసుకునే ఛాన్స్ ఉంది. ఐదేళ్ల తర్వాత ఢిల్లీలోని అరుణ్‌జైట్లీ స్టేడియంలో టెస్టుమ్యాచ్‌జరుగుతోంది. చివరిసారి గెలిచిన ఆసీస్ ఇప్పటివరకూ మరొక విజయం సాధించలేకపోయింది. ఛతేశ్వర్‌పుజారా, రవీంద్రజడేజా, అక్షర్‌పేటల్, అశ్విన్, నాథన్ లయన్, స్టీవ్‌స్మిత్‌లు అరుదైన ఘనతలను తమ ఖాతాలో వేసుకునేందుకు ఢిల్లీ స్టేడియం వేదిక అవుతోంది. జడేజా ఒక్క వికెట్‌తీస్తే టెస్టుల్లో 250 మార్క్‌ను చేరుకుంటాడు. 2500 పరుగులు, 250 టికెట్లు తీసిన రెండో వేగవంతమైన క్రికెటర్‌గా రికార్డుసాధిస్తాడు. ఇక మరో రెండు వికెట్లు తీస్తే అక్షర్‌పటేల్ ఫేరిట కూడా ఒకరికార్డు ఉంటుంది. తక్కువ టెస్టుల్లోనే 50 వికెట్ల మార్క్‌ను తాకిన రెండోబౌలర్‌గా వస్తాడు. అశ్విన్‌కేవలం తొమ్మిది టెస్టుల్లోనే ఈమార్క్ అందుకున్నాడు. రవిచంద్రన్ అశ్విన్‌కూడా మూడు వికెట్లు తీస్తే తన ఖాతాలో ఒక రికార్డువస్తుంది. ఆసీస్‌పై వంద వికెట్లుతీసిన రెండోబౌలర్‌గా ఉంటాడు. కుంబ్లేమాత్రమే ఆసీస్‌పై 100 వికెట్లు తీసాడు. మరో ఐదు వికెటున లతీస్తే కుంబ్లే రికార్డు బ్రేక్‌చేస్తాడు. అలాగే బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో వంద వికెట్లు తీసిన బౌలర్‌గా నాథన్ లయన్‌కు రికార్డురావాలంటే ఐదు వికెట్లు సాధించాలి. బ్రెట్‌లీమాత్రం 53 వికెట్లుతీసాడు. టెస్టు క్రికెట్‌లో ఆసీస్ బ్యాటర్ స్టీవ్‌స్మిత్ టాప్20 జాబితాలోకి వస్తున్నాడు. మరో 73 పరుగులుచేస్తే ఎబిడివిలియర్స్, వివిఎస్ లక్ష్మణ్‌లను దాటేసి టెస్టు క్రికెట్‌లో అత్యధిక పరుగుల టాప్20 జాబితాలోకి వస్తాడు. ఛతేశ్వర్‌పుజారా వందో టెస్టు ఆడుతున్న 13వ భారతీయ క్రికెటర్‌గా మారతాడు. ఇపుడున్న జట్టు సభ్యుల్లో విరాట్‌కోహ్లీమాత్రమే వంద టెస్టులు ఆడిన క్రికెటర్‌గా ఉన్నాడు. మరో వందపరుగులుచేస్తే ఆసీస్ పై రెండువేల పరుగులుచేసిన క్రికెటర్‌గా పుజారా రికార్డుసాధిస్తాడు. ఇప్పటికే రెండుజట్లు ఢిల్లీ స్టేడియంలో ప్రాక్టీస్ ముమ్మరంచేసాయి. ఆసీస్ క్రికెటర్లు మొత్తంగా స్పిన్‌పైనే దృష్టికేంద్రీకరించి ప్రాక్టీస్ ముమ్మరంచేసారు.

# దిగ్గజ ఫుట్‌బాలర్ తులసీదాస్ మృతి



**హైదరాబాద్:** భారత దిగ్గజ ఫుట్‌బాలర్, ఒలింపియన్ తెలుగు క్రీడాకారుడు తులసీదాస్ బలరం(87) గురువారం కన్నుమూసారు. కొంతకాలంగా అనారోగ్యసమస్యలతో బాధపడుతున్న ఆయన ఆసుపత్రిలోమృతిచెందారని కుటుంబసభ్యులు తెలిపారు. గత ఏడాది డిసెంబరు 26న అనారోగ్య సమస్యలపై ఆసుపత్రిలో జాయిన్ అయిన తులసీదాస్ బలరాం మూత్రవ్యాధులు, ఉదరభాగం సంబంధిత వ్యాధితో బాధపడుతూ చికిత్స తీసుకున్నాడు. గురువారం ఉదయం పరిస్థితి విషమించి ఆయన కన్నుమూసారు. అంతర్జాతీయ స్థాయిలో ఫుట్‌బాల్ ఆడి దేశఖ్యాతిని పెంచిన తులసీదాస్ 1936 అక్టోబరు4న సికంద్రాబాద్‌లోని బొల్లారంలో జన్మించారు. తన కెరీర్‌లో జాతీయ జట్టుతోపాటు హైదరాబాద్, ఈస్ట్‌బెంగాల్ ఫుట్‌బాల్‌జట్లకు ప్రాతినిధ్యం వహించాడు. దిగ్గజ ఫుట్‌బాలర్‌గాపేరున్న తులసీదాస్ బలరాం 1962లో జరిగిన ఏసియన్‌గేమ్స్‌లో గోల్డ్‌మెడల్‌గెలిచిన భారత జట్టులో సభ్యుడు. ఆసియా క్రీడల్లో బంగారు పతకం సాధించాడు. 1959లో మెర్డెకా టోర్నమెంట్‌రన్నరప్‌గా వచ్చాడు. ఈస్ట్‌బెంగాల్ తరపున 1598లో ఐఎఫ్ఎ షీల్డ్‌ట్రోఫీ, హైదరాబాద్ తరపున సంతోష్‌ట్రోఫీ, బెంగాల్ తరపున సంతోష్‌ట్రోఫీ, అర్జున అవార్డు కూడా పొందాడు. కలకత్తా ఫుట్‌బాల్‌లీగ్ టాప్‌స్కోరరుగా 1961లోనే రికార్డుసాధించాడు. ఆయన మృతిపట్ల క్రీడాసంఘాలు, అభిమానులు, స్నేహితులు ఒక దిగ్గజ ఫుట్‌బాలర్‌ను కోల్పోయామని సంతాపాలు ప్రకటించారు.

# పొరపాట్లు జరిగాయి క్షమించండి.. ఐసిసి




**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ క్రికెట్‌మండలి ఐసిసి మరోసారి తన తప్పులు బయటపెట్టుకుని క్షమాపణలు కోరింది. టెస్టుర్యాంకుల్లోను ఆల్‌ఫార్మాట్‌లలోను లీడింగ్ జట్ల పేర్లను తారుమారుచేసింది. ముందురోజు చేసిన తప్పులను సరిదిద్దుకుంటూ గురువారంమరో ట్వీట్‌చేసి క్షమాపణలుకోరింది. తమ రేటింగ్ పాయింట్ల లెక్కల్లో తప్పిదంతో ఈ గందరగోళం చోటుచేసుకుందని వివరణ ఇచ్చింది. టెస్టుర్యాంకింగ్స్‌లో ఆస్ట్రేలియా 126 పాయింట్లతోరేటింగ్‌లో టాప్‌ర్యాంకులో ఉంటే భారత్ 115 రేటింగ్‌తోరెండోర్యాంక్‌లో ఉన్నాయి. తమ తప్పిదానికి గురువారం క్షమాపణలు కోరింది. నిజానికి తొలిటెస్టుకుముందు టీమిండియా 111 పాయింట్లతోరెండోస్థానంలోను, 126 పాయింట్లతో ఆసీస్ తొలిస్థానంలోను ఉన్నాయి. తొలిటెస్టులో టీమిండియా 132 పరుగులతేడాతో విజయం సాధించిన తర్వాత ఐసిసి ర్యాంకింగ్స్ టేబుల్ అప్‌డేట్‌చేసింది. మ్యాచ్‌గెలిచిన భారత్‌కు నాలుగుపాయింట్లురాగా ఆసీస్‌కు ఎలాంటి పాయింట్లురాలేదు. అయితే ఐసిసి పొరపాటున టీమిండియా 115 పాయింట్లను టాప్‌గా పరిగణించి ఆసీస్‌కు 111 పాయింట్లు అంటూ చూపించింది. దీనితో టీమిండియా నంబర్‌వన్ అనిప్రకటించింది. ఐసిసి ర్యాంకుల్లో పొరపాట్లు కొత్తేమీకాదు. గతంలోకూడా ఇలాగే సాంకేతికలోపంకారణంగా 126 పాయింట్లతో వన్‌ప్లేస్‌లో ఉన్న ఆసీస్‌జట్టుకు 15 పాయింట్లుకోతపడటంతో రేటింగ్ 111కి పడిపోయింది. 115 పాయింట్లతో ఉన్న టీమిండియా నంబర్‌వన్ అని ప్రనకటించింది. రెండు గంటల్లోనే తప్పును సరిచేసుకుని ఐసిసి లెక్కసరిచేసింది. ఈ ఏడాదిలో నెలరోజుల్లోనే ఐసిసి రెండుసార్లు పొరపాట్లుచేసి ఆపై క్షమాపణలు కోరడం చర్చనీయాంశంఅయింది.



# ఆసీస్‌ను కంగారు పెడుతున్న కోహ్లీ రికార్డులు!

**న్యూఢిల్లీ:** టీమిండియాతో ఢిల్లీ గ్రౌండ్‌లో జరిగే రెండో టెస్టు ముంగిట ఆసీస్‌టీమ్‌లో కోహ్లీ రికార్డులు కంగారుపుట్టిస్తున్నాయి. ఢిల్లీ టెస్టులోనూ ఆజట్టు గెలవడం కష్టమేనని మాజీ క్రికెటర్లు చెపుతున్నారు. ఇందుకు ఢిల్లీ గ్రౌండ్‌లోపిచ్ ఒకటయితే రెండోది కోహ్లీ రికార్డులు. ఢిల్లీకి చెందిన విరాట్‌కోహ్లీకి అరుణ్‌జైట్లీ స్టేడియం కొట్టిన పిండి. చిన్నప్పటినుంచి అక్కడే మ్యాచ్‌లు ఆడుతూ పెరిగిన కోహ్లీకి పిచ్‌పైకూడా పూర్తిగా అవగాహన ఉంది. భారత్ తరపున ఢిల్లీ వేదికగా ఆడిన చివరిమూడు టెస్టుల్లో కలిపి కోహ్లీచేసిన పరుగులు 467. ఆస్టేడియంలో కోహ్లీ టెస్టు సగటు 77.83గా ఉంది. అలాగే విరాట్‌కోహ్లీ టెస్టుల్లో నమోదుచేసిన అత్యధిక స్కోరు 243పరుగులు కూడా ఇక్కడేచేసాడు.

శ్రీలంకతోజరిగిన టెస్టుమ్యాచ్‌లో ఆస్కోరు సాధించాడు. అది కూడా చివరిగా అక్కడ ఆడిన టెస్టుమ్యాచ్‌లోనే కోహ్లీచేసాడు. కోహ్లీ టెస్టుల్లో సెంచరీచేసి సుమారు మూడేళ్లవుతోంది. 2019లో బంగ్లాదేశ్‌పై ఐదురోజుల ఫార్మాట్‌లోసెంచరీచేసిన కోహ్లీ మళ్లీ మూడంకెలస్కోరుచేయలేదు. ఢిల్లీ మ్యాచ్‌లో కోహ్లీని కట్టడిచేయడం సులువు కాదని ఆస్ట్రేలియా మాజీలు తమ బౌలర్లను హెచ్చరిస్తున్నారు.

# సెల్ఫీలివ్వలేదని పృథ్వీషాపై దాడి



**ముంబయి:** యువక్రికెటర్‌పృథ్వీషా దాడికిగురయ్యాడు. తన స్నేమితుడితో కలిసి ఒక హోటల్‌కువెళ్లినపుడు ఈ సంఘటన జరిగింది. ముంబయిలోని ఓషివారా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుకూడాచేసాడు. తొలుత సెల్ఫీలను తిరస్కరించినందుకు దాడిచేసినట్లు భావించినా డబ్బు ఇవ్వకపోతే తప్పుడుకేసులు పెడతామని బెదిరించినట్లు కూడా ఫిర్యాదులో పృథ్వీషా స్నేహితుడు ఆశిశ్‌సురేంద్రపేర్కొన్నాడు. సురేంద్రతో కలిసి పృథ్వీషా శాంతాక్రూజ్‌లోని ఒక ఫైవ్‌స్టార్ హోటల్‌కువెళ్లాడు. నిందితులు సెల్ఫీకోసం పృథ్వీషాముందుకువచ్చారు. అయితే ఇద్దరితోమాత్రమే సెల్ఫీదిగేందుకు షా ఆసక్తిచూపించగా గ్రూప్‌లోని మిగతా వారుకూడా వచ్చి సెల్ఫీ ఇవ్వాలన్నారు. తాను స్నేమితులతోకలిసి భోజనానికి వచ్చానని ఇపుడు అందరితో సెల్ఫీ ఇవ్వడం కుదరదని పృథ్వీ షా వారికి సమాధానం ఇచ్చాడు. అప్పటికీ ఇవ్వాల్సిందేనని పట్టుబట్టడంతో షా స్నేహితుడు వెంటనే హోటల్‌మేనేజర్‌కు పిర్యాదుచేసాడు. హోటల్‌నుంచి వెళ్లిపోవాలని నిందితులకు మేనేజర్ హెచ్చరిచడంతో బయటకు వచ్చిన పృథ్వీషా ఆతడి స్నేహితుడి కారుపై బేస్‌బాల్ బ్యాట్లతో దాడికి పాల్పడ్డారు. బిఎండబ్ల్యు కారువెనుక ముందు భాగంలోని కిటికీలు ధ్వంసం అయినట్లు పోలీసులు తెలిపారు. సంఘటన సమయంలో కారులోనే పృథ్వీషా ఉన్నాడని, అయితే దీనిని వివాదంచేయకూడదనే ఉద్దేశ్యంతో ఆతడిని వేరేకారులో సురక్షితంగా ఇంటికి పంపించినట్లు సురేంద్రతెలిపాడు. ఒక మహిళ తన కారును వెంబడించి మరీ జోగేశ్వరి లోటస్ పెట్రోల్‌పంప్‌దగ్గర ఆపేసిందని అన్నారు. ఈ సమస్యను పరిష్కరించాలంటే 50వేలు ఇవ్వాలని డిమాండ్‌చేసిందని, లేదంటే తప్పుడు కేసులుపెడతామని బెదిరించారని వెల్లడించారు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు దర్యాప్తును వేగవంతంచేసారు. పృథ్వీషాను సెల్ఫీలు అడిగిన వివరాలను హోటల్‌సిబ్బందినుంచి రాబట్టిన పోలీసులు నిందితులిద్దరిని గుర్తించారు.సనా అలియాస్ సప్నాగిల్, శోభిత్ ఠాకూర్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఎనిమిది మందిపై ఐపిసి సెక్షన్స్ 143, 148, 149, 384, 437, 504, 506 పరిధిలోకేసులునమోదుచేసి వారికోసం గాలింపుచర్యలు షురూచేసారు.

# మూడు మార్పులతో ఆసీస్ రెండో టెస్ట్‌కు రెఢీ



**న్యూఢిల్లీ:**బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో రెండో టెస్టుమ్యాచ్‌కు సంబంధించి ఆసీస్‌జట్టులోకూడా మూడు మార్పులుజరిగాయి. మ్యాచ్‌కి టీమ్ సన్నద్ధతపై వివరిస్తూనే జట్టులోమార్పులుచేస్తున్నట్లు తెలిపాడు. సీనియర్ ఓపెనర్ డేవిడ్ వార్నర్‌పై వేటువేసే ఆలోచనలేదని కమ్మిన్స్ తెలిపాడు. నాగ్‌పూర్‌మ్యాచ్‌లో కేవలం 11 పరుగులుమాత్రమేచేసిన వార్నర్ టెస్టుల్లో రికార్డులు సాధించలేకపోయాడు. వార్నర్ సగటు 22.16 మాత్రమే. అయినా కూడా ఢిల్లీకే9పిటల్స్‌కి ఐపిఎల్‌లో ఆడుతున్న వార్నర్ ఆ టీమ్ సొంతగడ్డ జైట్లీ స్టేడియంలో మళ్లీ ఫామ్‌లోకి వస్తాడని కమ్మిన్స్ చెప్పాడు. టాపార్డర్ బ్యాటర్ మాట్ రెన్షాపై వేటుపడే ఛాన్స్ ఉంది. ఆతడిస్థానంలో ట్రావిస్ హెడ్‌ను టీమ్‌లోకి తీసుకునే ఛాన్స్ ఉంది. జట్టునుంచి బోలాండ్‌ను తప్పించి కామెరూన్‌గ్రీన్‌ను తుదిజట్టులోకి తసీఉకునే సూచనలున్నాయి. పిచ్‌పేస్‌కు అనుకూలంగా ఉంటే మర్ఫీనికూడా తప్పించి పేసర్ మిచెల్‌స్టార్క్‌ను తీసుకుంటాడని అంచనాలున్నాయి. తుదిజట్టులో పాట్‌కమిన్స్ మిచెల్‌స్టార్క్, కామెరూన్‌గ్రీన్, నాథన్ లయన్‌లరూపంలో నలుగురు ప్రొఫొషనర్స్ ఉన్నారు. ఆస్ట్రేలియా తుదిజట్టులో డేవిడ్ వార్నర్; ఉస్మాన్‌ఖ్వాజా, ట్రావిస్ హెడ్, మార్కస్ లబుషేన్, స్టీవ్‌స్మిత్, పీటర్ హ్యాండ్స్‌కబ్, కామెరూన్‌గ్రీన్, అలెక్స్ క్యారీ, పాట్‌కమిన్స్ నాథన్ లయన్, మిచెల్‌స్టార్క్ వంటివారున్నారు.

# ఎయిరిండియా భారీ డీల్..

## 840 కొత్త విమానాలు కొనుగోలుకు రెడీ

**ముంబై, ఫిబ్రవరి 16:** ఎయిరిండియా రికార్డుస్థాయిలో మొత్తం 840 కొత్త విమానాలు కొనుగోలుకు సిద్ధమవుతోంది. ఈ విషయాన్ని సంస్థ చీఫ్ కమర్షియల్ అండ్ ట్రాన్స్‌ఫర్మేషన్ ఆఫీసర్ నిపుణ్ అగర్వాల్ తాజాగా ధ్రువీకరించారు. ఇప్పటికే ఎయిరిండియా ఎయిర్‌బస్ నుంచి 250 విమానాలు, బోయింగ్ నుంచి 220 విమనాల కొనుగోలుకు ఒప్పందం చేసుకుంది. దీనికి అదనంగా వచ్చే




పదేళ్లలో 370 విమానాలు కొనుగోలుకు వీలుగా బోయింగ్, ఎయిర్‌బస్ సంస్థలతో ఆప్షన్స్ అండ్ పర్చేస్ రైట్స్‌ను కొనుగోలు చేశామని నిపుణ్ అగర్వాల్ పేర్కొన్నారు. ఈ ఒప్పందాలు పూర్తిస్థాయిలో కార్యరూపం దాలిస్తే ప్రపంచంలోని ప్రధాన నగరాలన్నిటికీ భారత్ నుంచి సర్వీసులు నడిపే అవకాశం చిక్కుతుందని అన్నారు. భారత వైమానిక రంగంలోనే ఈ ఒప్పందం ఓ కీలక మైలురాయిగా నిలిచిపోతుందని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. ఎయిరిండియా పగ్గాలు చేపట్టాక టాటా గ్రూప్ సంస్థ కార్యకలాపాలను భారీస్థాయిలో విస్తరిస్తున్న విషయం విదితమే. ఈ క్రమంలోనే కొత్త విమానాల కొనుగోలుకు సిద్ధమైంది. తొలుత ఆర్డర్ ఇచ్చిన 470 విమానాలు వచ్చే ఆరేడుయేళ్లలో సంస్థకు అందనున్నాయి. సంస్థ లాభాల బాట పట్టేందుకు కొత్త విమానాలు కీలకమని నిపుణులు చెబుతున్నారు. ఇక ఎయిర్‌బస్ నుంచి 210 ఎ320/321 నియో, ఎక్స్‌ఎల్ఆర్ విమానాలు, 40 ఎ350-900/1000 విమానాల కొనుగోలుకు ఎయిరిండియా ఒప్పందం చేసుకుంది. బోయింగ్ 190 బి737 మ్యాక్స్, 20 బి787ఎస్ మరియు 10 బి777 విమానాలు సరఫరా చేయనుంది.

# సిమెంట్ వ్యాపారాలకు బూస్ట్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:** దాదాపు మూడు వారాలుగా అదానీ గ్రూప్ కంపెనీల పరిస్థితి అస్తవ్యస్థంగా ఉంది. గ్రూప్ వ్యాపారాలపై వచ్చిన అనేక ఆరోపణల నేపథ్యంలో దేశీయ ఇన్వెస్టర్ల నుంచి అంతర్జాతీయ సంస్థల వరకు అందరూ అదానీకి దూరంగా జరుగుతూ ఉన్నారు. పైగా ఈ అంశం దేశంలో రాజకీయ అస్త్రంగా కూడా మారిపోయింది. చివరికి యవ్వారం కోర్టు మెట్లు కూడా ఎక్కింది. పరిస్థితులు పూర్తిగా వ్యతిరేకంగా ఉన్న ప్రస్తుత తరుణంలో అదానీ మంచి జాక్‌పాట్ కొట్టారు. ఇది ఆయన కొత్తగా కొనుగోలు చేసిన సిమెంట్ వ్యాపారానికి చాలా కీలకమైంది. అదానీకి చెందిన అంబుజా సిమెంట్ లిమిటెడ్ భారీ డీల్‌ను దక్కించుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఒడిశాలోని ఉస్కల్‌వాగు సున్నపురాయి బ్లాక్‌కు ప్రాధాన్య బిడ్డర్‌గా అదానీ కంపెనీ ఎంపికైనట్లు కంపెనీ తెలిపింది. మల్కన్‌గిరి జిల్లాలో ఉన్న సున్నపురాయి బ్లాక్ కోసం ఒడిశా ప్రభుత్వం ఈ-వేలం నిర్వహించింది. ఇందులో అదానీ గ్రూప్‌కు చెందిన అంబుజా సిమెంట్ కూడా బిడ్ దాఖలు చేసింది. అయితే బిడ్ ఎంతకు దాఖలు చేసిందనే విషయం వెల్లడికాలేదు. 547 హెక్టార్ల విస్తీర్ణంలో ఉన్న ఈ బ్లాక్‌లో మొత్తం 141 మిలియన్ టన్నుల సున్నపురాయి నిక్షేపాలు ఉన్నాయని అంచనా. బిడ్ పొందినట్లు అంబుజా సిమెంట్ స్టాక్ మార్కెట్లకు వెల్లడించింది. బిడ్ గెలిచిన వార్త వెలువడడంతో అంబుజా సిమెంట్ స్టాక్ 3శాతం మేర లాభపడింది. అంబుజా సిమెంట్స్ స్టాక్ ధర 348.85 రూపాయల వద్ద ఉంది. హిండెన్‌బెర్గ్ నివేదిక తర్వాత కంపెనీ స్టాక్ విలువ క్షీణించిన విషయం విదితమే.




# వాణిజ్యం

## వచ్చే యేడాదికి 15 కోట్ల 5జి యూజర్లు: నోకియా అంచనా

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:** టెలికం సంస్థలు భారత్‌లో క్రమం గా 5జి సేవలు విస్తరిస్తున్నాయి. ఇప్పటికే ప్రధాన నగరాల్లో 5జి నెట్‌వర్క్ అందు బాటులోకి వచ్చింది. ఈ యేడాది చివరకు దాదాపు దేశంలోని అన్ని ప్రాంతాల్లో 5జి సేవల్ని అందు బాటులోకి తీసుకు రావాలని జియో లక్ష్యంగా పెట్టుకుంది. మరోవైపు 5జి సేవలకు అనుగుణంగా యూజర్లు కూడా తమ హ్యాండ్ సెట్‌లను అప్‌గ్రేడ్ చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో దేశంలో 2024 నాటికి 15 కోట్ల 5జి మొబైల్ సబ్‌స్క్రైబర్లు ఉంటారని నోకియా అంచనా వేసింది. అదే సమ యంలో 2024 నాటికి దేశవ్యాప్తంగా 4జి, 5జి సబ్‌స్క్రైబర్ల సంఖ్య 99 కోట్లకు చేరుతుందని నోకియా




పేర్కొంది. అలాగే అప్పటికే 2జి వినియోగించే వారి సంఖ్య 99 కోట్లకు చేరుతుం దని నోకియా పేర్కొంది. అలాగే అప్పటికీ 2జి వినియోగించే వారి సంఖ్య 15 కోట్లుగా ఉంటుందని తెలిపింది. ప్రస్తుతం వొడాఫోన్ ఐడియా, ఎయిర్‌టెల్, బిఎస్ఎన్ఎల్‌లో 35 కోట్ల 2జి సబ్‌స్క్రైబర్లు ఉన్నట్లు తెలిపింది. మరోవైపు ప్రస్తుతం దేశవ్యాప్తంగా 2 కోట్ల 5జి కస్టమర్లు ఉన్నట్లు వెల్లడించింది. గత యేడాది అక్టోబరులో దేశంలో 5జి సేవలు ప్రారంభమైన విషయం విదితమే. 2023 -24 చివరికి 10 కోట్ల 5జి కస్టమర్లను జత చేసుకోవాలని జియో లక్ష్యంగా పెట్టుకుంది. నోకియా నివేదిక ప్రకారం 2022 లో భారత్‌కు ఏడు కోట్ల 5జి డివైజ్ దిగుమతి అయ్యాయి. మరోవైపు 73 కోట్ల యాక్టివ్ 4జియూజర్లలో 8.5కోట్ల మంది దగ్గర 5జిని సపోర్ట్ చేసే ఫోన్లు ఉన్నాయి. నెట్‌వర్క్ అందు బాటులోకి వస్తున్న కొద్దీ 5జి స్మార్ట్‌ఫోన్ల వినియోగం పెరుగుతుందని నివేదిక అభిప్రాయ పడింది. 5జి అమలు వల్ల దేశంలో డేటా వినియోగం గణనీయంగా పెరుగుతుందని నోకియా అంచనా వేసింది. 2027 నాటికి నెలకు ఒక్కో యూజర్ విని యోగించే సగటు డేటా 46 జిబికి చేరుతుందని తెలిపింది. ప్రస్తుతం అది 19.5 జిబిగా ఉన్నట్లు పేర్కొంది. ప్రపంచంలోనే అత్య ధికంగా డేటా వినియోగించే దేశంగా భారత్ నిలుస్తుందని తెలిపింది.

# స్వల్ప లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



**ముంబై, ఫిబ్రవరి 16:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం ఫ్లాట్‌గా ముగిసాయి. ఉదయం ఉత్సాహంగా ట్రేడింగ్ ప్రారంభించిన సూచీలు, ఇంట్రాడేలో గరిష్టాలను నమోదు చేశాయి. ఆద్యంతం లాభాల్లో కొనసాగిన సూచీలు చివరికి అమ్మకాల ఒత్తిడితో ఫ్లాట్‌గా ముగిసాయి. చివరికి సెన్సెక్స్ 44.42 పాయింట్ల లాభపడి 61,319.51 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 20 పాయింట్లు లాభపడి 18,035.85 పాయింట్ల వద్ద స్థిరపడింది. టెక్ మహీంద్రా, నెస్లే ఇండియా, టాటా స్టీల్, ఎన్‌టిపిసి, టిసిఎస్, ఏసియన్ పెయింట్స్, విప్రో వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఎంఅండ్ ఎం, హెచ్‌యూఎల్, బజాజ్ ఫైనాన్స్, టాటా మోటార్స్, మారుతి సుజుకీ, భారతీఎయిర్‌టెల్, ఎస్‌బిఐ, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. పిఐ ఇండస్ట్రీస్ డిసెంబర్ త్రైమాసికంలో నికర లాభంలో 58 శాతం వృద్ధిని నమోదు చేసిది. అదే సమయంలో ఆదాయం 18.9 శాతం పెరిగి రూ.1,613 కోట్లకు చేరింది. రానున్న త్రైమాసికాల్లోనూ వృద్ధి కొనసాగుతుందని ఆశాభావం వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో పిఐ ఇండస్ట్రీస్ షేరు ధర 8.11 శాతం పెరిగి రూ.3,375 వద్ద నిలిచింది.

# విప్రో ఉద్యోగులకు వేరియబుల్ పే

**ముంబై, ఫిబ్రవరి 16:** ఐటి పరిశ్రమలో టాప్ కంపెనీల్లో విప్రో కూడా ఒకటిగా కొనసాగుతోంది. ప్రస్తుతం ఐటి రంగంలోని కంపెనీలు ప్రపంచ ఆర్థికసంక్షోభం కారణంగా ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి. ఈ తరుణంలో కంపెనీ మూడో త్రైమాసికానికి సంబంధించి తన ఉద్యోగులకు వేరియబుల్ పే గురించి కీలక ప్రకటన చేసింది. ఐటి పరిశ్రమలో కంపెనీలు తమ ఉద్యోగులకు వేతనాన్ని రెండు భాగాలుగా చెల్లిస్తుంటాయి. ఒకటి నెలవారీ చెల్లించే ఫిక్స్‌డ్ వేతనం కాగా, మరొకటి త్రైమాసికానికి ఒకసారి కంపెనీ పనితీరు ఆధారంగా చెల్లించేది. దీనినే వేరియబుల్ పే అని పిలుస్తారు. ఇది ఒక్కో కంపెనీలో ఒక్కోలాగా ఉంటుంది. అయితే కంపెనీ పనితీరును బట్టి ఏ క్యాటగిరీలోని ఉద్యోగులకు దీనిని ఎంతమేర చెల్లించాలనే నిర్ణయాన్ని కంపెనీలు ప్రతి త్రైమాసికంలోనూ ప్రకటిస్తుంటాయి. టెక్కీలు కూడా వీటి కోసం ఆత్రుతగా ఎదురుచూస్తుంటాయి. విప్రోలో డిసెంబరుతో ముగిసిన త్రైమాసికానికి వేరియబుల్ పే ఫిబ్రవరి నెల జీతంతో విడుదల చేయాలని టెక్ దిగ్గజం నిర్ణయించిందని సమాచారం. దేశీయ ఐటి మేజర్ 2022-23 డిసెంబర్ ముగిసిన త్రైమాసికంలో ఎ నుంచి బి3 బ్యాండ్‌లలో పనిచేస్తున్న ఉద్యోగులకు 87శాతం వేరియబుల్ వేతనాన్ని చెల్లించనుందని కంపెనీ ఉద్యోగులకు పంపిన అంతర్గత ఇ-మెయిల్‌లో వెల్లడించిందని తెలుస్తోంది. ఉద్యోగుల వేరియబుల్ వేతనం కంపెనీ పనితీరుతో పాటు ఉద్యోగులు పనిచేస్తున్న వ్యాపార యూనిట్ పనితీరుపై ఆధారపడి ఉంటుందని అందులో తెలిపింది. 2022-23కి సంబంధించి డిసెంబర్ త్రైమాసికంలో కంపెనీ ఆదాయం 14.3శాతం పెరిగి రూ.23,229 కోట్లకు చేరినటులన విప్రో రెగ్యులేటరీ ఫైలింగ్స్‌లో తెలిపింది. ఐటి సేవల నుంచి వప్రో ఆదాయం యేడాది ప్రాతిపదికన 10.4 శాతం పెరిగింది.


# డిబి పవర్‌తో నిలిచిన అదానీ ఒప్పందం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:** డిబి పవర్‌కు చెందిన థర్మల్ విద్యుత్ ఆస్తుల కొనుగోలుకు అదానీ పవర్ కుదుర్చుకొన్న ఒప్పందం సమయం ముగిసింది. ఒప్పందంలో నిర్ణయించిన తేదీ నాటికి లావాదేవీ పూర్తికాకపోవడమే దీనికి కారణం. ఈ విషయాన్ని అదానీ పవర్ రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలియచేసింది. డిజి పవర్ థర్మల్ విద్యుత్ ఆస్తుల కొనుగోలుకు ఆ కంపెనీతో ఒప్పందం కుదుర్చుకొన్నట్లు అదానీ పవర్ 2022 ఆగస్టులో స్టాక్ ఎక్చేంజీలకు తెలియచేసింది. ఈ ఒప్పందం విలువ రూ.7,017కోట్లు. దీనికి సంబంధించిన లావాదేవీని 2022 అక్టోబరు 31 నాటికి పూర్తి చేయాలని నిర్ణయించారు. తర్వాత ఈ గడువును నాలుగు విడతలు పొడిగించి 2023 ఫిబ్రవరి 15 వరకు చేర్చారు. తాజాగా ఆ తేదీ కూడా ముగియడం తో ఒప్పందం ముందుకు సాగకుండానే ముగిసిపోయిం ది. అమెరికా షార్ట్‌సెల్లర్ హిండెన్‌బెర్గ్ రీసెర్చ్ ఆరోపణల నేపథ్యంలో అదానీ గ్రూప్ కంపెనీల షేర్లు తీవ్ర ఒడుదుడుకులు ఎదుర్కొంటున్న విషయం విదితమే ఈ తరుణంలో ఒప్పందం వీగిపోవడం చర్చనీయాంశంగా మారింది. తమ సూచీల్లో అదానీ గ్రూప్‌నకు చెందిన కంపెనీల వెయిటేజీని తగ్గిస్తున్నట్లు ఇటీవల మోర్గాన్ స్టాన్లీ కేపిటల్ ఇంటర్నేషనల్ ప్రకటించిన విషయం విదితమే. అయితే వీటిలో రెండింటి వెయిటేజీ సవరణను మే నెల వరకు వాయిదా వేస్తున్నట్లు ఎంఎస్‌సిఐ తాజాగా ప్రకటించింది. దీంతో కంపెనీ షేర్లు గురువారం పాజిటివ్‌గా ట్రేడయ్యాయి.




# శరవేగంగా భారత ప్రకటనల రంగం వృద్ధి

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:** ప్రస్తుత యేడాదిలో భారత ప్రకటనల వ్యయం 15.5 శాతం వృద్ధి చెంది రూ.1.46 లక్షల కోట్లకు చేరుకుంటుందని ఓ నివేదిక అంచనా వేసింది. గతీ యేడాది రెండంకెల వృద్ధి కారణంగా గత యేడాది తొమ్మిదో స్థానంలో ఉన్న దేశీయ ప్రకటనల వ్యయం ఈ యేడాది ఎనిమిదో స్థానానికి చేరుకోనుంది. ప్రధానంగా టెలికం, రిటైల్, బ్యాంకింగ్, ఫైనాన్స్,ట్రావెల్, టూరిజం ఈ యేడాది ప్రకటనల వృద్ధికి దోహదపడే కీలక రంగాలుగా ఉండనున్నాయి. ప్రపంచ వ్యాప్తం గా భారత ప్రకటనల పరిశ్రమ అత్యంత వేగంగా వృద్ధి చెందుతోందని గ్రూప్‌ఎంకు చెందిన అశ్విన్ పద్మనాభన్ అన్నారు. ఈ యేడాదిలో ప్రకటనల ఖర్చులో 56శాతం డిజిటల్ విభాగంలో ఉంటుందని నివేదిక తెలిపింది. ఇది గత యేడాది కంటే 20శాతం ఎక్కువగా ఇది మొత్తం పరిశ్రమ వృద్ధికి దోహదపడు తుందని ఆయన పేర్కొన్నారు. 2021 నుంచి ఇప్పటి వరకు డిజిటల్ ప్రకటనల ఖర్చులు 50శాతానికి పైగా పెరిగాయి. ముఖ్యంగా కరోనా మహమ్మారి ప్రభావం వల్ల ఈ విభాగంలో యాడ్స్ గణనీయంగా పెరిగాయి. ఆ తర్వాత టివి యాడ్స్ 30శాతం, ప్రింట్ విభాగంలో 10 శాతం వాటాను కలిగిఉన్నాయని నివేదిక పేర్కొంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.